సమావేశము - VIII
నాల్గవ విడత సమాగమం
వాల్యూం - 1
నెం. 5

వెల : 90.50
10 ఫిబ్రవరి, 2023
శుక్రవారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1. ప్రశ్నోత్తరాలు ... 01

2. ప్రభుత్వ బిల్లులు ... 34

3. వాయిదా ప్రతిపాదనలు ... 34

4. 2023-2024 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) ... 34

(a) 2023-2024 సంవత్సరానికి గాను గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై రెండవ రోజు ఓటింగ్

1. సమాచార మరియు పౌర సంబంధాలు
2. పరిశ్రమలు మరియు వాణిజ్యం
3. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్లు
4. పురపాలన మరియు పట్టణాభివృద్ధి
5. కార్మిక మరియు ఉపాధి కల్పన
6. మత సంబంధ ధర్మాదాయాల నిర్వహణ
7. అటవీ, శాస్త్ర, సాంకేతిక మరియు పర్యావరణం
8. న్యాయ పాలన
9. ఇంధనం
10. పాఠశాల విద్య
11. ఉన్నత విద్య
12. సాంకేతిక విద్య

5. ప్రభుత్వ బిల్లులు ... 175

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశపు నాల్గవ విడత సమాగమం: ఐదవ రోజు)

శుక్రవారం, ఫిబ్రవరి 10, 2023

(సభ ఉ.గం.10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

ప్రశ్నోత్తరాలు

(గౌరవ సభ్యులందరూ తమ సీట్లలోంచి లేచి నిలబడి గౌరవ సభాపతి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు)

MR. SPEAKER :- Thank you all. Please resume your seats.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి :- అధ్యక్షా, తమరికి 74వ జన్మదిన శుభాకాంక్షలు. తమరికి పరిపూర్ణ ఆయురారోగ్యాలతో ప్రశాంతమైన జీవనం భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మా అందరి పక్షాన మరొకసారి తమరికి జన్మదిన శుభాకాంక్షలు.

MR. SPEAKER :- Thank you.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- గౌరవ పెద్దలు, సీనియర్ శాసనసభ్యులు, తమరు ప్రతిపక్షంలో, అదేవిధంగా పాలకపక్షం వైపు ఉండి అనేకపదవుల్లో రాణించి ఈరోజు స్పీకర్‌గా చేస్తున్న మీ సేవలను మరింత ముందుకు తీసుకొనిపోయే ప్రయత్నంలో ఈరోజు మీకు జన్మదిన శుభాకాంక్షలు. మా తరఫున మరియు మా కాంగ్రెస్ పార్టీ తరఫున. ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో మీరు, మీ కుటుంబసభ్యులు బాగుండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

MR. SPEAKER :- Thank you.

శ్రీ యం. రఘునందన్ రావు :- స్పీకర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు. మీ సుదీర్ఘమైనటువంటి అనుభవం, మాలాంటి నూతన శాసనసభ్యులకి మార్గదర్శనం చేయాలని, భవిష్యత్తులో కొత్త తరహా రాజకీయాలకి సభా సాంప్రదాయాలు నెలకొల్పాలని, నిండు నూరేళ్లు సంపూర్ణ ఆయుష్షు, ఆరోగ్యాలతో మీరు విరాజిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకొంటూ మరొక్కసారి మీకు జన్మదిన శుభాకాంక్షలు.

MR. SPEAKER :- Thank you. గౌరవ సభ్యులందరికీ కూడా నిన్నటి మాదిరిగానే మరొక్కసారి విజ్ఞప్తి. డిమాండ్స్ కూడా 12 ఉన్నాయి. నిన్న రాత్రి ఎంత సమయం అయిందో అందరికీ తెలుసు. కాబట్టి, ప్రశ్నోత్తరాల సమయంలో మనం ఒక ప్రాక్టీస్ చేసుకుందాం. ప్రశ్నను సూటిగా అడగడం, దానికి జవాబు సూటిగా చెప్పడం. దానితో 10 ప్రశ్నలు పూర్తి చేసుకొని, మిగతా బిజినెస్‌ను కూడా పూర్తి చేసుకోగలుగుతాం. కాబట్టి, దయచేసి గౌరవ సభ్యులందరు కూడా గ్రహించి పూర్తి సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. Thank you. Now Question Hour. Question No,1096....

శ్రీ టి.హరీష్ రావు :- అధ్యక్షా, ముందుగా మీకు 74వ జన్మదిన శుభాకాంక్షలు. మీరు మీ అమ్మగారి రికార్డ్‌ను బ్రేక్ చేస్తూ నిండు నూరేళ్లు మంచి ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. నిజంగా మీ బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు మీరు చేసే సేవ, మీకు ప్రజలపట్ల ఉండే కన్‌సర్న్, గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల ప్రజలపట్ల మీ సేవాభావం, మీ పనితీరు మాలాంటి వారందరికి ఎన్నో అనుభవాలను ఇచ్చింది. మీరు మాకు ఎంతో స్ఫూర్తిగా నిలిచారు. మీకు మరొక్కసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రంలో వైద్య కళాశాలలు

ప్రశ్న నెం.1096(11) డా. ఆనంద్ మెతుకు, ఎం. సంజయ్ డాక్టర్, మర్రి జనార్ధన్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.లు :- గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు అందుబాటులో ఉన్న ప్రభుత్వ మరియు ప్రైవేటు వైద్య కళాశాలల సంఖ్య ఎంత ;

ఆ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా ఏర్పడిన వైద్య కళాశాలల సంఖ్య ఎంత ;

ఇ) రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్ని వైద్య యు.జి, పి.జి. సీట్లు లభ్యంగా ఉన్నాయి ;

ఈ) రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలకు మంజూరైన బోధన మరియు బోధనేతర పోస్టులు ఎన్ని ;

ఉ) కొత్త వైద్య కళాశాలల స్థాపన కోసం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత మరియు దానికి సంబంధించిన వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ టి. హరీష్‌రావు)

అ) ప్రభుత్వ : 05

ప్రైవేటు : 15

రాష్ట్ర ప్రభుత్వం	ఇఎస్ఐ	ప్రైవేటు
12	1	9

రాష్ట్రంలోని 17 ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఒక ఇఎస్ఐ కళాశాల, 24 ప్రైవేటు కళాశాలల్లో ఈ క్రింది పేర్కొన్న సీట్లు అందుబాటులో ఉన్నాయి.

సీట్లు	రాష్ట్ర ప్రభుత్వం & నిమ్స్	ఇఎస్ఐ	ప్రైవేటు
అండర్ గ్రాడ్యుయేట్ (ఎం.బి.బి.యస్)	2,790	125	3,800
పోస్టు గ్రాడ్యుయేట్	1,066 + 97 = 1,163	53	1,340
సూపర్ స్పెషాలిటీ	96 + 63 = 159	-	22

వరుస సంఖ్య	కేటగిరి	మంజూరైనవి
1	డాక్టర్లు	9,235
2	నర్సింగ్ సిబ్బంది	6,365
3	పారా మెడికల్ & ఇతర సిబ్బంది	11,803
	మొత్తం	27,403

12 వైద్య కళాశాలల స్థాపన కోసం రూ.6,005.00 కోట్ల రూపాయలను మంజూరు చేయడమైనది.

డా. మెతుకు ఆనంద్ :- ధన్యవాదాలు అధ్యక్షా, ముందుగా మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఇందాక గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, గతంలో ఎన్ని మెడికల్ కళాశాలలు ఉండేవి, కొత్తగా ఎన్ని మెడికల్ కళాశాలలు తీసకువచ్చామని చెప్పడం జరిగింది.

కొత్తగా ప్రారంభించినటువంటి మెడికల్ కళాశాలల్లో గానీ, ప్రారంభించబోతున్న కళాశాలల్లో గానీ కేంద్రానికి సంబంధించిన వాటా, రాష్ట్రానికి సంబంధించిన వాటా ఎంత ఉందనేది తెలియజేయాలని కోరుతున్నాను. డబుల్ ఇంజన్ సర్కారు లాంటి రాష్ట్రాల్లో గానీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గానీ మెడికల్ కళాశాలల పరిస్థితి ఏవిధంగా ఉందనేది తెలియజేయాలని కోరుతున్నాను. అదేవిధంగా డాక్టర్లని,

నర్సింగ్ స్టాఫ్, సిబ్బందిని రిక్రూట్‌మెంట్ చేశామని మంత్రివర్యులు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న డాక్టర్లకి కొంత ఇబ్బందికర పరిస్థితి ఉంది. ఎందుకంటే, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్నవారికి House Rent Allowance(HRA) ఎక్కువగా ఉండటం, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారికి హెచ్ఆర్ఏ తక్కువగా ఉండటం, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తే మళ్లీ బదిలీలు ఎప్పుడు అవుతాయో అనే సందిగ్ధ పరిస్థితి ఉంది. కాబట్టి, రెగ్యులర్ బదిలీలకు సంబంధించిన విషయం మరియు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న డాక్టర్లకి ఏమైనా ఇన్‌సెంటివ్స్ ఇస్తున్నారా? తెలియజేయాలని కోరుతున్నాను.

అలాగే ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నటువంటి డాక్టర్లు బయట ప్రైవేట్ ప్రాక్టీస్ చేయవద్దనే నిబంధన తీసుకువస్తుంది ప్రభుత్వం. కాబట్టి, వైద్యవిధాన పరిషత్తు నుండి గానీ, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ నుండి గానీ దాదాపు 30, 40శాతం డిఎంఈ సైడ్ సరెండర్ చేసుకుంటున్నాము. కాబట్టి, ఈ నిబంధనలు వారికి కూడా వర్తిస్తాయా? తెలియజేయాలని కోరుతున్నాను. ఎందుకంటే 1996 కంటే ముందు, subject to correction, 1996 కంటే ముందు సర్వీసులో వచ్చినవారికి వర్తించదు, తరువాత వచ్చిన వారికే ఈ నిబంధనలు వర్తిస్తాయి. వారు బయట ప్రాక్టీస్ చేయకూడదు అనేది ఉంది. కాబట్టి, దీనిమీద మరింత స్పష్టత ఇవ్వాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

అదేవిధంగా మెడికల్ కళాశాలల్లో కొత్తగా పారా మెడికల్ కోర్సులు ప్రవేశపెడుతున్నారని తెలిసింది. అలాగే ఇంకా ఏమేమి కోర్సులు ప్రవేశపెట్టబోతున్నారు? వాటిని ఎప్పటినుండి ప్రారంభిస్తున్నారో తెలియజేయాలని కోరుతున్నాను.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రాక్టీస్ చేస్తున్న డాక్టర్లకి, nativity లో కొంచెం ప్రాధాన్యతనివ్వాలని కోరుతున్నాను. ఉదాహరణకు మా వికారాబాద్‌కు మెడికల్ కళాశాల వచ్చింది. వికారాబాద్‌కి సంబంధించిన రామ్‌చందర్ అనే డాక్టర్ నిజామాబాద్‌లో సర్జన్‌గా పనిచేస్తున్నాడు. అలాగే నా మిత్రుడు డా.వేదవ్యాస్ అని మంచిర్యాలలో పని చేస్తున్నాడు. ఇలా సుదూర ప్రాంతాల్లో పనిచేస్తున్న వారికి nativityలో ప్రాధాన్యతనిస్తే సర్వీస్ బాగుంటుందేమోనని, అటువంటి వారిని consider చేయాలని కోరుతున్నాను.

అలాగే ప్రభుత్వం మెడికల్ కళాశాలలను చాలా పెంచింది, వైద్యం మెరుగు అవుతుంది. కానీ, డెంటల్‌కి సంబంధించిన కళాశాల రాష్ట్రంలో ఒకటే ఉన్నట్లు ఉంది. వాటిని కూడా ప్రభుత్వం పెంచే ఆలోచన చేస్తుందా తెలియజేయాలని కోరుతున్నాను. గౌరవ మంత్రివర్యులు శ్రీ హరీష్‌రావు గారు వచ్చిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు గానీ, సర్జరీలు గానీ చాలా బ్రహ్మాండంగా పెరిగాయి, మౌలిక వసతులు కూడా బాగా పెరిగాయి. surgical instrumentsకి సంబంధించి చిన్న విషయమే అయినప్పటికీ, ఒక్కొక్కసారి sterilizationలో ఇబ్బంది అయ్యేటువంటి అవకాశం ఉంటుంది. frequent గా సర్జరీస్ చేస్తున్నటువంటి surgical instruments మీద ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెట్టాలని కోరుతున్నాను. అలాగే వికారాబాద్ జిల్లాకి మెడికల్ కళాశాల మరియు మోమిన్‌పేట ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ.1.56కోట్లు మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు మంత్రివర్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

10.10 ఉ. మా మెడికల్ కాలేజీలో క్లాసులు ఎప్పటి నుంచి ప్రారంభిస్తారో తెలియజేయాలని కోరుతున్నాను అధ్యక్షా. మాకొక మెడికల్ కాలేజీ ఇచ్చారు కాబట్టి దానితోపాటూ ఒక నర్సింగ్, ఒక డెంటల్ కాలేజీలని కూడా ఇవ్వాలని కోరుతున్నాను. గతంలో మా కేరెల్లి, నాగారం, తోరుమామిడిలలో పల్లె దవాఖానాలు కావాలని అడిగాను. అందుకు గౌరవ మంత్రిగారు సానుకూలంగా స్పందించారు. మర్పల్లి మండలంలోని సిరిపురం, కల్కోడ అలాగే కోట్పల్లి మండలంలోని బార్వాదులల్లో కూడా ఈ పల్లె దవాఖానాలు పెడితే బాగుంటుందని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎం. సంజయ్ :- నాకీ అవకాశం ఇచ్చిన మీకు, మంత్రిగారికి ధన్యవాదాలు అధ్యక్షా. ఆనంద్ మాట్లాడిన తరువాత ఏమన్నా మాట్లాడాలంటే మెతుకులు ఏరుకున్నట్టే ఉంటుంది. అయినా కానీ కొన్ని విషయాలను మీద్వారా గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావు గారిని అడుగుతున్నాను. ఇంతకుముందు చెప్పిన విధంగా మెడికల్ కాలేజీలకు స్టాఫ్ ప్రొఫెసర్లు కావచ్చు, అసిస్టెంట్, అసోషియేట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లను సఫీషియంట్‌గా అలాట్‌మెంట్ ఇచ్చారు. కానీ వారిలో కొంతమంది పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండటం లేదు. గౌరవ మంత్రిగారి మార్గదర్శకంలో రాష్ట్రంలోనే మొట్టమొదట ఎన్.ఎం.సి పర్మిషను వచ్చింది జగిత్యాల మెడికల్ కాలేజీకే. అక్కడున్న ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ గార్ల నేతృత్వంలో ముఖ్యమంత్రిగారి నిర్దేశకత్వంలో రాష్ట్రంలోనే మొట్టమొదట ఎన్.ఎం.సి పర్మిషను వచ్చిన మెడికల్ కాలేజీ జగిత్యాలదే. ఆ సందర్భంలో మంత్రి హరీష్‌రావుగారు కూడా నాకు ప్రత్యేకంగా సూచనలు ఇచ్చారు. దానిమీద దృష్టిపెట్టి అది సాధించాము అధ్యక్షా. ఎనిమిది మెడికల్ కాలేజీలలో ఫస్టు పర్మిషన్ తెచ్చుకున్నాము. అయితే ఆసుపత్రుల ఆపరేషన్ థియెటర్లలో కొన్ని వసతులు అవసరం ఉన్నాయి. అక్కడ ఇ.ఎన్.టి సర్జన్లు ఉన్నారు, ఎండోస్కోప్స్ కావాలి. ఆప్తాల్మిక్స్ ఉన్నారు, కంటి వెలుగు కార్యక్రమం బ్రహ్మాండంగా జరుగుతుంది. ముగ్గురు ఆప్తమాలజిస్ట్‌లు ఉన్నారు. అక్కడ మంచి ఆపరేషన్ థీయెటర్ అవసరం ఉన్నది. ఆనంద్‌గారు చెప్పినట్లు ఇలాంటి కొన్ని వసతులు అవసరం ఉన్నాయి అధ్యక్షా. మిగతా విషయాలు హరీష్‌రావుగారు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు కాబట్టి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. జగిత్యాల ప్రజలందరి పక్షాన ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, వైద్య శాఖా మంత్రి హరీష్‌రావు గారికి మీ ద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కొన్ని చిన్న చిన్న ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. మా దగ్గర రాయకల్ సి.హెచ్.సి ఉంది. కొంత మంది ప్రతిపక్ష నాయకులు అక్కడకు వెళ్ళి ప్రెస్‌మీట్లు పెట్టి ఆసుపత్రుల్లో వసతులు లేవని మాట్లాడుతున్నారు. 2014వ సంవత్సరం కంటే ముందు అక్కడ ఒక్కరే డాక్టరు ఉండేవారు. ఆ డాక్టరు లేకపోతే కాంట్రాక్టు పద్ధతిలో ఒక డాక్టర్ని నియమించుకునే వారు. ఈరోజు వైద్య విధాన పరిషత్ ఇచ్చిన ఆ సి.హెచ్.సి లో 9 మంది డాక్టర్లు 24 గంటల సేవలు అందిస్తున్నారు. అయినా కానీ అప్పుడప్పుడు కొన్ని వసతులు లేవని మాట్లాడుతూ ఉంటారు. దాన్ని ఇంకా కొద్దిగా మెరుగుపరచడానికి రాయకల్ సి.హెచ్.సికి నిధులు కేటాయించవలసిందిగా గౌరవ మంత్రిగారిని ఈ సభ ద్వారా అడుగుతున్నాను.

రెండవది, బీర్పూరు మండలం నూతనంగా ఏర్పడింది. బీర్పూరు గురించి గౌరవ మంత్రిగారికి తెలియనిది లేదు. ఉద్యమ కాలంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు ఆయన కూడా వచ్చారు. అప్పటి నుంచి కూడా వారికి తెలుసు. అది నూతనంగా ఏర్పడిన మండలం. నూతన మండలాలకు ఎక్కువ కార్యాలయాలు రాలేదు. అక్కడ ఒక సబ్ సెంటరు ఉంది. అక్కడ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు భవనాలను మంజూరు చేస్తే మనకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఎందుకంటే అది అత్యంత బడుగు బలహీన, నివసిస్తున్న ప్రాంతం.

జగిత్యాలకు బస్తీ దవాఖానాలు, పల్లె దవాఖానాలు ఇచ్చినందుకు ధన్యవాదాలు. బస్తీ దవాఖానాలు బ్రహ్మాండంగా నడుస్తున్నాయి. ఇస్లాంపురా, తారక్‌రాం నగర్‌లో రెండు బస్తీదవాఖానాలు ఏర్పాటు చేశాం. దాదాపు 200 నుంచి 300 మంది బీద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు వాటినుంచి సేవలు పొందుతున్నారు. అలాగే జగిత్యాలకు టి హబ్ ఇచ్చినందుకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 57 రకాల పరీక్షలను అక్కడ నిర్వహిస్తున్నారు. సీటీస్కాన్ కూడా వచ్చింది. అయితే జగిత్యాల నియోజక వర్గంలో కొన్ని సబ్ సెంటర్లు ఉన్నాయి. వాటికి సొంత భవనాల కొరకు నిధులు ఇవ్వాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను. థాంక్యూ.

శ్రీమతి ఎం. పద్మాదేవేందర్ రెడ్డి :- ధన్యవాదాలు అధ్యక్షా. మీద్వారా గౌరవ మంత్రిగారికి, ప్రభుత్వానికి చిన్న

రిక్వస్టు చేస్తున్నాను. రాష్ట్రంలో కొత్తగా 17 ప్రభుత్వ కళాశాలలను ఇస్తూ, వాటిలో సీట్లను కూడా కేటాయించడం జరిగింది. అదనంగా 12 వైద్య కళాశాలల స్థాపన కోసం నిధులు కూడా కేటాయించారు. నా చిన్న రిక్వస్టు ఏమిటంటే, మెదక్ పట్టణం జిల్లాగా ఏర్పడింది కాబట్టి, మెదక్ జిల్లాకు కేటాయించిన కళాశాలకు ఎప్పుడు నిధులను కేటాయించి మంజూరు చేస్తారో తెలపాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ وزیر صحت کو یہ بتانا چاہتا ہوں کہ میرے حلقہ کاروان میں گولکنڈہ ایریا ہاسپٹل ہے جس کے بارے میں میں نے پہلے بھی کئی مرتبہ نمائندگی کی ہے۔ وہاں پر خاص طور پر ڈاکٹرس اور لیاب ٹکنیشنس کی ضرورت ہے۔ اس ہاسپٹل کی عمارت بوسیدہ حالت میں ہے۔ میں نے اس کیلئے بھی نمائندگی کی ہے۔ میں منسٹر صاحب سے یہ بھی بتانا چاہتا ہوں کہ آیوش اور یونانی علاج کے تحت میرے حلقہ کاروان کے اندر گولکنڈہ میں ایک یونانی دواخانہ ہے۔ ایسے ہی کاروان، مستعد پورہ میں ڈاکٹرس اور دواؤں کی ضرورت ہے۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔

శ్రీ దానం నాగేందర్ :- అధ్యక్షా, ముందుగా మరొకసారి మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ, మా నియోజకవర్గంలోని ఫిలింనగర్‌లో ఒక పి.హెచ్.సి ఉంది. సబ్జెక్టు కొంచెం డీవియేట్ అయినా కూడా.. ఫిలింనగర్‌లో ఉన్న పి.హెచ్.సి శిథిలావస్తలో ఉండి ఈ మధ్యకాలంలో అది కూలిపోయింది. నేను ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది. వెంటనే దాని మరమ్మత్తులకు కావలసిన నిధులను ఇచ్చి ఆ భవనాన్ని పున:నిర్మించాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

మా ఖైరతాబాద్‌లో ఉన్నటువంటి ఆసుపత్రిలో.. గతంలో మంత్రిగారు వచ్చి ఆ ఆసుపత్రిని ఇన్యాగురేట్ చేయడం జరిగింది. నేను హెల్త్ మినిస్టరుగా ఉన్నప్పుడు ఆ ఆసుపత్రి భవనాన్ని 11 కోట్ల రూపాయలతో నిర్మించాము అధ్యక్షా. అందులో సిబ్బంది కొరత, పరికరాల కొరత ఉందని అక్కడ పనిచేస్తున్న డాక్టర్లు చెప్పారు. ఖైరతాబాద్‌లో ఎం.ఎస్.మక్తా అని పెద్ద స్లమ్ ఏరియా ఉంది. అక్కడ 90 శాతం మైనారిటీలు ఉంటారు. అక్కడ ఉన్న బస్తీ దవాఖాన ఒక ప్రైవేటు భవనంలో ఉంది. మేము అక్కడ కొంత స్థలాన్ని ఐడెంటిఫై చేశాము, మీకు ఆ స్థలం చూపిస్తాము. దానికొరకు నిధులు కేటాయించాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు :- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యలో ఒక గుణాత్మకమైన, విప్లవాత్మకమైన మార్పును తీసుకువచ్చింది. రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ప్రాంతాన్ని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం, గత పాలకులు పట్టించుకోకపోవడం వల్ల తెలంగాణ ప్రాంతంలో వైద్య కళాశాలలు రాలేకపోయాయి. కానీ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి హయాంలో ఈరోజు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం, దానికనుగుణంగానే రాష్ట్రంలో అనేక మెడికల్ కాలేజీలు స్థాపించడం జరిగింది. రాష్ట్రం ఏర్పడ్డ నాడు ప్రభుత్వ రంగంలో కేవలం 850 మెడికల్ కాలేజీ సీట్లు ఉంటే ఈరోజు ఆ సంఖ్యను 2790కి పెంచుకోవడం జరిగింది. అంటే మూడింతలు పైగా ఈరోజు మెడికల్ కాలేజీలలో సీట్లు పెరిగాయి. అంటే 60,70 ఏళ్ళలో 850 మెడికల్ సీట్లు ఉంటే, ఆరేడేళ్ళలోనే ఆ సంఖ్యను 2790కి తీసుకుపోయిన ఘనత ఈరోజు బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిది, మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది. ఇంకోవిషయం కూడా గుర్తు చేసుకోవాలి అధ్యక్షా. సమైక్య రాష్ట్రంలో 60 ఏళ్ళలో తెలంగాణ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలు కేవలం మూడు. మూడంటే మూడే. అంటే 20 సంవత్సరాలకు ఒక కాలేజీ పెట్టారు. ఆనాటి కాంగ్రెసు పార్టీ ప్రభుత్వ హయాంలో 20 ఏళ్ళకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ తెలంగాణ ప్రాంతంలో వచ్చింది. కానీ ఈరోజు కేసీఆర్ గారి నాయకత్వంలో ఈ సంవత్సరం.. ఈ ఒకేఒక్క సంవత్సరం ఎనిమిది ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది. ఆనాడు 20 ఏళ్ళకు ఒక కాలేజీ వస్తే, ఒక

సంవత్సరమే ఎనిమిది ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసి, చరిత్రను సృష్టించినటువంటి ప్రభుత్వం మనది అధ్యక్షా. ఆరోజుల్లో పిల్లలు ఎం.బి.బి.ఎస్ చదవాలంటే అవకాశం లేక ఉక్రెయిన్, చైనా, రష్యా, ఫిలిప్పైన్స్ లాంటి దేశాలకు వెళ్ళి వ్యయప్రయాసలకు లోనై ఎన్ని కష్టాలు పడేవారో. ఆ కష్టాలకు కారణం ఎవరు అధ్యక్షా. ఆనాటి కాంగ్రెస్, తెలుగుదేశం పాలకులు కాదా? ఆ ప్రభుత్వాలు పట్టించుకుని ఉంటే ఆ పిల్లలు ఉక్రెయిన్, చైనా, రష్యాలకు పోవాల్సిన పరిస్థితి ఏమి వచ్చేది? కానీ ఈరోజు ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని మన పిల్లలు మన రాష్ట్రంలో, వారి వారి స్వంత జిల్లాలలో చదువుకునేటువంటి గొప్ప అవకాశాన్ని కల్పించారు. డా. సంజయ్‌గారు మాట్లాడినట్టు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో గత పాలకులు రెండు ప్రైవేటు మెడికల్ కాలేజీలు తెస్తే, ఈరోజు నాలుగు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కరీంనగర్‌లో తెస్తున్న ఘనత మా ముఖ్యమంత్రిగారిది. జగిత్యాలలో, రామగుండంలో మెడికల్ కాలేజీలను ఇప్పటికే ప్రారంభించారు. ఈ విద్యా సంవత్సరం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలలో కూడా ప్రారంభించబోతున్నాము. వరంగల్ జిల్లాలో ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు రాబోతున్నాయి. ఈరోజు ప్రతీ జిల్లాలో.. వెనకబడ్డ మహబూబ్‌నగర్ జిల్లాలో కలలో కూడా కనలేదు గావచ్చు, మహబూబ్‌నగర్‌లో ఇప్పటికే మూడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభం అయ్యాయి. ఆనాడు ఒక్కటి కూడా లేదు. ఈరోజు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలలో మూడు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అద్భుతంగా పనిచేస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఆ మూడింటితోపాటూ అదనంగా ఇంకొక రెండు కాలేజీలు మహబూబ్‌నగర్ జిల్లాలో వస్తాయి.

10.20 ఉ. రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ జిల్లాలో ఇంకో మూడు మెడికల్ కాలేజీలు వస్తాయి. ఒకటి నారాయణ్‌పేటలో రాబోతున్నది, మరొకటి గద్వాలలో రాబోతా ఉంది. Can we imagine Sir? మహబూబ్ నగర్‌లో ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయడమంటే ఒక చరిత్ర గదా? మా ముఖ్యమంత్రిగారిది ఎంత గొప్ప మనసంటే సంగారెడ్డిలో ప్రతిపక్ష శాసనసభ్యుడున్నా, మెడికల్ కాలేజీ ఇచ్చినారు. ములుగులో మా సీతక్క ఉన్నా, మెడికల్ కాలేజీ ఇచ్చినటువంటి ప్రభుత్వం మా బిఆర్ఎస్ ప్రభుత్వం అధ్యక్షా. పాపం వాళ్లకు మనసు రాదు. మంచి పని చేస్తే కూడా అభినందించి, ధన్యవాదాలు చెప్పే మనసు లేకపోయినా, మాకు మాత్రం ఎమ్మెల్యే ప్రతిపక్షం ఉండొచ్చుగాని, ములుగులో ఉండే వారు కూడా తెలంగాణ బిడ్డలు, మా ఆదివాసి బిడ్డలు అనే ప్రేమ మాత్రం మాకుంటుంది.

గౌరవ సభ్యులు చాలా విషయాలు అడిగారు. నేను వారు అడిగిన ప్రశ్నలకే సూటిగా సమాధానం చెప్పే ప్రయత్నం చేస్తాను. గౌరవనీయులు డా. ఆనంద్‌గారు కేంద్రం మన రాష్ట్రానికి మెడికల్ కాలేజీ ఇచ్చిందా అని అడిగారు. కేంద్ర ప్రభుత్వం ఈ మధ్య 157 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు దేశవ్యాప్తంగా మంజూరు చేస్తే, తెలంగాణకు ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వకుండా, ఈ బీజేపి ప్రభుత్వం తీవ్రమైనటువంటి అన్యాయం చేసింది. రాష్ట్రం నుండి ఆనాడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్‌గారు స్వయంగా దరఖాస్తులు పెట్టారు కేంద్ర ప్రభుత్వానికి. పోయి కలిసిండు. కాని ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఈ రాష్ట్రానికి ఇవ్వలేదు అధ్యక్షా. అప్పుడు వైద్య మంత్రిగా ఉన్న డా. లక్ష్మారెడ్డిగారు ఎన్ని ఉత్తరాలు రాసినా,ఎన్ని ప్రతిపాదనలు పంపినా తెలంగాణ పట్ల పక్షపాతంతో, కుట్రతో ఈ రాష్ట్రానికి ఒక్క కాలేజీ ఇవ్వకుండా దేశవ్యాప్తంగా 157 కాలేజీలు ఇచ్చినారు. కాని కేంద్రం ఇవ్వకపోయినా మన ముఖ్యమంత్రిగారు 33 జిల్లాల్లో 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేస్తూ, ప్రజలకు విద్యను, వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చినటువంటి నాయకుడు ఇవ్వాళ కేసీఆర్‌గారు.

అదే విధంగా సభ్యులు డబుల్ ఇంజన్ గవర్నమెంట్‌లో ఎట్లున్నయని అడిగారు. చెప్తే చాలా పెద్దగా ఉంటుందిగాని, మన హైదరాబాద్‌లో AIIMS అని ఒక మెడికల్ కాలేజీ పెట్టారు. నాలుగో సంవత్సరం స్టూడెంట్స్ వచ్చారు. AIIMS లో పరిస్థితి

ఎట్లుందంటే ఇవ్వాళ ఫోర్త్ ఇయర్ స్టూడెంట్స్ వచ్చారు, పి.జీ. స్టూడెంట్స్ వచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో బీబీనగర్‌లో నడుస్తున్న ఎయిమ్స్ పరిస్థితి ఏందంటే అక్కడొక బ్లడ్ బ్యాంక్ లేదు, ఆపరేషన్ థియేటర్ లేదు, పేషెంట్లు లేరు, పిల్లలు మాత్రం ఉన్నారు. ఆ పిల్లలు ఇక్కడ ఎందుకు జాయిన్ అయినామని బాధపడుతుంటే, కనీసం నేర్చుకోవడానికి ఏమీ లేదంటే నేనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున భువనగిరి ఆసుపత్రికి ప్రాక్టికల్స్‌కి పోవడానికి అనుమతించాము. కనీసం ఉండాల్సిన ఆపరేషన్ థియేటర్‌గాని, బ్లడ్ బ్యాంకుగాని లేవు. సర్జరీలు లేవు. కనీస వసతుల గురించి నాలుగేళ్ల తరువాత కూడా పట్టించుకునే నాథుడు లేడు. ఆ ఎయిమ్స్‌కు మనమిచ్చిన భవనం, మనమిచ్చిన కరెంటు తప్ప, అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవు.

ఇక రూరల్ ఏరియాస్‌కి వెళుతున్నటువంటి వారికి ఇన్సెంటివ్ గురించి గౌరవ సభ్యులు అడిగినారు. ఇవ్వాళ మేము ప్రమోషన్స్ ఇస్తున్నాము. ఒకప్పుడు రిటైర్ అయ్యేంతవరకు కూడా ప్రొఫెసర్ అయ్యేవాళ్లు కాదు. కాని నేడు ఇన్ని మెడికల్ కాలేజీలు రావడం వల్ల, వృత్తిలో చేరిన ఐదో సంవత్సరం, పదో సంవత్సరమే వాళ్లు ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందుతూ, అత్యధిక వేతనాలు కూడా ఈరోజు వాళ్లు పొందుతున్నటువంటి పరిస్థితి ఉంది. పారామెడికల్ కోర్సులు ఏవేం ప్రారంభిస్తున్నారు, ఎప్పటినుండి మొదలుపెడతారు అని చెప్పి గౌరవ సభ్యులు అడగడం జరిగింది. ఈ పారామెడికల్ కోర్సులు అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుగుణంగా ప్రతి జిల్లాలో ఒక నర్సింగ్ కాలేజీ, ఒక పారామెడికల్ కాలేజీని ప్రారంభించాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. 33 జిల్లాల్లో 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 33 నర్సింగ్ కాలేజీలు, 33 పారామెడికల్ కాలేజీలను ఈ రాష్ట్రంలో ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పారామెడికల్‌లో అన్ని కోర్సులు ప్రవేశపెడుతున్నాం. బి.ఎస్సీ అనస్తీషియాగాని, బి.ఎస్సీ. రేడియాలజీగాని, బి.ఎస్సీ క్రిటికల్ కేర్‌గాని ఇట్లా ఏ కోర్సులకైతే డిమాండ్ ఉందో దాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక్కొక్క కాలేజీలో ఒక్కొక్క కోర్సుని ప్రారంభిస్తున్నాము. డెంటల్ కాలేజీలను కూడా పెంచాలని డా.ఆనంద్‌గారు చెప్పారు. డెంటల్ డాక్టర్లకి డిమాండ్ అంతగా లేదు. ఇప్పటికే కాలేజీలు బాగా వచ్చి, చదువుకున్న పిల్లలకు ఉపాధి అవకాశాలు లేవు గనుక, అది అంతగా పిల్లలకు ఉపయోగం కాదుగనుక, పిల్లల నుండి డిమాండ్ కూడా లేదు కనుక పెంచలేదు. డిమాండ్ ఉన్న నర్సింగ్ కోర్సులు, పారామెడికల్ కోర్సులు పెంచుతున్నాము, మెడికల్ కాలేజీలు పెంచుతున్నాము, పి.జి. సీట్లు పెంచుతున్నాము, సూపర్ స్పెషాలిటీ సీట్లు కూడా పెంచుతా ఉన్నాము అధ్యక్షా.

ఇకపోతే డెలివరీలు, సర్జరీలు, వైద్య పరికరాల గురించి మాట్లాడినారు. దాని విషయంలోచాలా మంచి అంశం వారు లేవనెత్తారు. మేము ఈ విషయాన్ని సమీక్షించి, అన్ని ఆసుపత్రుల్లో కూడా అవసరమైనన్ని పరికరాలు ఒక పది, పది సెట్లు అదనంగా కొని పెట్టుకోవాలి అని చెప్పి, అందుకు అవసరమైనన్ని నిధులు మంజూరు చేసినాం. అదే విధంగా ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ చేయడానికి కార్పొరేట్ ఆసుపత్రులు వాడే ఎయిర్ శాంప్లర్స్ ఒక వంద అన్ని ఆసుపత్రులకు పంపించడం జరిగింది. అలాగే వారు కొన్ని పల్లె దవాఖానాలు, డాక్టర్ల గురించి చెప్పారు. దాన్ని కూడా మేము పరిశీలిస్తాము.

డాక్టర్ సంజయ్‌గారు చాలా మంచి డాక్టరు. వారు ట్యూటర్లు ఉండడం లేదు, సిబ్బంది పనిచేయడం లేదు అని చెప్పారు. దానికి ఈ మధ్య ఒక నిర్ణయం తీసుకున్నాము. అదేమిటంటే బయోమెట్రిక్ అటెండెన్సు పద్ధతి మరియు సీసీ కెమేరాలను కూడా ఈ మెడికల్ కాలేజీల్లో ఏర్పాటు చేస్తా ఉన్నాం. సో దట్, ఏ డాక్టర్ ఏ టైంకి వచ్చారు, ఎప్పటిదాకా ఆయన ఆసుపత్రిలో ఉన్నాడు అనే విషయాలను మానిటర్ చేయాలని టోటల్ బయో మెట్రిక్ అటెండెన్సుని, సీసీ కెమేరాలను ఏర్పాటుచేసే కార్యక్రమం చేస్తున్నాము. అన్ని ఖాళీలను కూడా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మధ్యనే 1457 అసిస్టెంటు ప్రొఫెసర్లకు నోటిఫికేషన్ ఇచ్చినాం, పెద్ద ఎత్తున అప్లికేషన్లు కూడా వచ్చినయ్, ఈ 1457 అసిస్టెంటు ప్రొఫెసర్ల ఉద్యోగాలు ఒక్క నెల

రోజుల్లోగా నియామకాలు పూర్తి చేసి మిగతా అన్ని మెడికల్ కాలేజీల్లో ఒక్క ఖాళీ కూడా లేకుండా భర్తీ చేసే కార్యక్రమం చేపడతామని కూడా మనవి చేస్తా ఉన్నా అధ్యక్షా.

అదే విధంగా వారు వసతులు ఒక ఎండోస్కోపు, ఈఎన్‌టి థియేటర్, ఆప్తమాలజీ థియేటర్ గురించి కూడా అడిగారు. తప్పకుండా మేము ఆదేశాలు ఇచ్చి, జగిత్యాల మెడికల్ కాలేజీలో వాటిని ఏర్పాటు చేయిస్తాము అధ్యక్షా. అలాగే వారు సబ్ సెంటర్ నిధుల గురించి, రాయకల్ పిహెచ్‌సి గురించి కూడా చెప్పారు. ఇవన్నీ కూడా ప్రభుత్వం తరఫున వీలైనంత త్వరగా చేసే ప్రయత్నం చేస్తాము.

గౌరవ సభ్యురాలు శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డిగారు మా మెదక్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటుచేస్తారా అని అడిగారు. ఇప్పుడే చెప్పాను 33 జిల్లాల్లో 33 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే మెదక్ కలెక్టర్‌కి ఆదేశాలు ఇచ్చాం. మెదక్‌లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు కొరకు స్థలాన్ని వైద్య, ఆరోగ్య శాఖకు ఇవ్వమని చెప్పాం. అది తీసుకుని, ఈ సంవత్సరంలోనే మెదక్ మెడికల్ కాలేజీని కూడా శాంక్షన్ చేయడం జరుగుతుందని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

ہمارے کوثر محی الدین صاحب نے گولکنڈہ دواخانہ کے بارے میں ذکر کیا۔ پرسوں ہی میرا review ہوا۔ آپ نے جو کہا کہ گولکنڈہ دواخانہ بہت بری حالت میں ہے، یہ بات صحیح ہے۔ سابقہ کانگریس حکومت نے یہ کام نہیں کیا، اس لئے لوگوں کو تکلیف ہو رہی ہے۔ اس کے لئے میں پرسوں پیسے منظور کر چکا ہوں۔ ایک یا دو دن میں نئی عمارت کی تعمیر کا جی او نکال کر آپ کو پہنچا دیتا ہوں۔ اگر آپ بولیں تو جلد سے جلد وہاں آ کر میں اس نئے دواخانہ کا سنگ بنیاد بھی رکھ دیتا ہوں۔ ایسے ہی آپ نے یونانی دواخانہ کے بارے میں بھی کہا۔ جو کچھ بھی کمی ہے، میں ہمارے محکمہ کو احکام جاری کر کے اس کا پورے طریقہ سے حل نکالنے کے لئے ہدایت دے دوں گا۔

అలాగే మా నాగేందర్ అన్న పిహెచ్‌సికి ఫిలిం నగర్‌లో ఒక కొత్త భవనం కావాలని అడిగారు. తప్పకుండా మా అధికారులకు ఆదేశాలిచ్చి, కొత్త భవనాన్ని ఫిలిం నగర్ పిహెచ్‌సికి మంజూరు చేస్తామని తెలియజేస్తూ, తమకు నమస్కారం.

ఆసరా పింఛన్ పథకం

ప్రశ్న నెం.1101 (12) శ్రీ గువ్వల బాలరాజు, శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి , శ్రీ జాజుల సరేందర్, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో ఆసరా పింఛను పథకం క్రింద ప్రతి నెల పింఛను పొందుతున్న లబ్ధిదారుల సంఖ్య ఎంత;

ఆ) కేటగిరి వారీ, జిల్లా వారి వివరాలేమిటి;

ఇ) 65 సంవత్సరాల నుండి 57 సంవత్సరాల వరకు పింఛన్ పొందడానికి గల వయోపరిమితిని తగ్గించిన తరువాత ఇంకా ఎంతమంది వ్యక్తులు లబ్ధి పొందారు;

ఈ) జిల్లా వారీ వివరాలేమిటి?

గౌరవనీయులు పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు) అ) ప్రస్తుతం రాష్ట్రంలో ఆసరా పింఛను పథకం క్రింద ప్రతి నెల 44,12,882 మందిలబ్ధిదారులు పింఛను పొందుతున్నారు.

ఆ) కేటగిరి వారీ, జిల్లా వారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) వయోపరిమితిని 65 సంవత్సరాల నుండి 57 సంవత్సాలకు తగ్గించిన తరువాత మరో 5,37,048 మంది వ్యక్తులు లబ్ధి పొందారు.

ఈ) జిల్లా వారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

రాష్ట్రంలో ఆసరా పింఛన్ పథకం క్రింద ప్రతి నెల పింఛను పొందుతున్న కేటగిరి వారీ, జిల్లా వారీ లబ్దిదారుల సంఖ్య

క్ర. సం	జిల్లా పేరు	మొత్తం	ఓఏపి	వితంతు	వికలాంగులు	గీత కార్మికులు	చేనేత కార్మికులు	హెచ్ఐవి	ఫైలేరియా	డయాలసిస్	బీడి కార్మికులకు ఎఫ్ఎ	ఒంటరి మహిళకు ఎఫ్ఎ
1	అదిలాబాద్	76195	30392	29054	7178	42	17	971	652	79	5538	2272
2	భద్రాద్రి - కొత్తగూడెం	119760	46926	51061	13782	152	17	1234	179	128	4	6277
3	హనుమకొండ	107432	40818	37694	14263	3039	2019	2868	559	64	3509	2599
4	హైదరాబాద్	275270	110081	111721	30903	0	8	10376	41	854	53	11233
5	జగిత్యాల	228582	64057	44904	17503	3452	2279	756	1795	83	89128	4625
6	జనగాం	80893	32985	27221	11165	3055	1557	494	730	77	2072	1537
7	జయశంకర్ భూపాల్‌పల్లి	58850	25500	22408	6963	1710	918	0	38	21	47	1245
8	జోగులాంబ- గద్వాల	73577	26989	30341	11886	401	1637	0	0	68	51	2204
9	కామారెడ్డి	171203	53464	53508	19029	765	595	1384	574	120	36991	4773
10	కరీంనగర్	141943	57258	38186	23805	3965	2889	2054	590	114	9591	3491
11	ఖమ్మం	192297	74284	72260	29049	3332	460	2769	1404	148	2	8589
12	కొమురంభీం ఆసిఫాబాద్	56910	24664	22251	6044	140	498	0	567	35	87	2624
13	మహబూబాబాద్	113348	47676	42752	15497	3065	400	0	372	71	15	3050
14	మహబూబ్‌నగర్	106290	38034	44324	14026	653	484	2428	52	120	1756	4413
15	మంచిర్యాల	100489	40298	41106	12582	947	293	0	0280	73	2353	2557
16	మెదక్	117704	40372	46536	8682	934	490	0	0485	88	15827	4290
17	మేడ్చల్- మంచిర్యాల	149645	61415	58983	22089	442	140	0	168	363	170	5875
18	ములుగు	40600	16492	17331	4178	238	216	0	25	13	92	1565
19	నాగర్‌కర్నూలు	113098	49311	45476	13355	785	240	0	11	84	23	3816
20	నల్గొండ	214468	77220	82718	32052	8203	3174	2031	1074	212	1	7783
21	నారాయణ్‌పేట	80438	29356	32008	10623	968	2749	0	169	52	1212	3301
22	నిర్మల్	152395	38687	37818	10655	277	45	0	232	58	62479	2147
23	నిజామాబాద్	279922	73966	76131	19754	1047	189	1634	384	198	96195	10424
24	పెద్దపల్లి	98312	43013	33405	13588	2340	833	1303	370	90	698	2672
25	రాజన్న-సిరిసిల్ల	120884	33857	24595	10283	2217	3592	0	991	73	43429	1847
26	రంగారెడ్డి	207576	83869	85485	28002	2457	833	0	60	346	14	6510
27	సంగారెడ్డి	163813	63630	73005	15230	865	736	2075	396	151	115	7610
28	సిద్దిపేట	192138	62856	56521	14460	3078	2356	991	2627	109	45649	3491
29	సూర్యాపేట	154601	57404	59038	19779	6999	939	1223	2160	109	0	6950
30	వికరాబాద్	113992	43212	51015	12936	439	151	1195	209	93	39	4703
31	వనపర్తి	76592	30525	29478	11848	439	633	0	6	57	985	2621
32	వరంగల్	127916	49056	47866	16231	3012	2347	0	326	149	5712	3217
33	యాదాద్రి - భువనగిరి	105749	39752	38626	13786	6087	3372	0	521	110	923	2572
	మొత్తం	4412882	1607869	1564826	511656	65545	37106	35786	18047	4407	424757	142883

65 సం॥ల నుండి 57 సం॥లకి వయోపరిమితిని తగ్గించిన తర్వాత లబ్ధిపొందుతున్న జిల్లా వారీ సంఖ్య

క్ర. సం	జిల్లా పేరు	65 నుండి 57 సం॥లకి వయోపరిమితిని తగ్గించిన తర్వాత మంజూరైన వృద్ధాప్య పింఛన్ల సంఖ్య
1	ఆదిలాబాద్	11125
2	భద్రాద్రి - కొత్తగూడెం	15604
3	హనుమకొండ	12932
4	హైదరాబాద్	52392
5	జగిత్యాల	19381
6	జనగాం	10542
7	జయశంకర్ భూపాల్‌పల్లి	6514
8	జోగులాంబ- గద్వాల	7331
9	కామారెడ్డి	16336
10	కరీంనగర్	16987
11	ఖమ్మం	25079
12	కొమురంభీం ఆసిఫాబాద్	7861
13	మహబూబాబాద్	14202
14	మహబూబ్‌నగర్	12302
15	మంచిర్యాల	12453
16	మెదక్	11474
17	మేడ్చల్-మంచిర్యాల	32617
18	ములుగు	4604
19	నాగర్‌కర్నూలు	12461
20	నల్గొండ	25342
21	నారాయణ్‌పేట	6306
22	నిర్మల్	12730
23	నిజామాబాద్	27865
24	పెద్దపల్లి	15102
25	రాజన్న-సిరిసిల్ల	10107
26	రంగారెడ్డి	32217
27	సంగారెడ్డి	18871
28	సిద్ధిపేట	14393
29	సూర్యాపేట	20117
30	వికారాబాద్	15073
31	వనపర్తి	8644
32	వరంగల్	14873
33	యాదాద్రి - భువనగిరి	13211
	మొత్తం	537048

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు :- అధ్యక్షా తమకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎందుకంటే మీతో కలిసి పనిచేసిన రోజులు గుర్తుకొస్తూ ఉంటాయి. 1987 లో మీరూ డిసిసిబి బ్యాంకు ప్రసిడెంటుగా ఉన్నారు, నేను కూడా డిసిసిబి బ్యాంకు ప్రసిడెంటుగా ఉన్నాను. అప్పుడు మీరు జిల్లా పార్టీ అధ్యక్షులు, నేను కూడా జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నాను. అప్పుడు ఎన్టీ రామారావుగారు నాతో చెప్పేవారు– శ్రీనివాస్‌రెడ్డిగారిని చూసి నేర్చుకోవయ్యా, సభ్యత్వాలు బాగా చేస్తాడు, నువ్వెందుకు చేయడం లేదని ఒకప్పుడు నన్ను కోప్పడ్డారు కూడా. మీరు బాగా పని చేశారని పేరు కూడా ఉంది. మీరు మంచి ఆరోగ్యంతో ఉండాలని భగవంతుణ్ణి కోరుతున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు :- అధ్యక్షా, మరొక్కసారి మీకు జన్మదిన శుభాకాంక్షలు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కాలంలోనే పది లక్షల అదనపు పింఛన్లు ఇవ్వడం జరిగింది. దానికి ధన్యవాదాలు తెలియజేస్తూనే, ఇంకా కూడా మంత్రిగారు దృష్టికేంద్రీకరించినట్లయితే సాఫ్ట్‌వేర్ కారణంగా సైట్ ఓపెన్ కావడం లేదనే కారణంగా అర్హత కలిగిన వారు, ఒక జిల్లాకు, సగటున ఐదారు వేల మందికి అదనంగా పింఛన్లు ఇవ్వాల్సి వస్తుందేమో.

10.30 ఉ. ఈ విషయంలో ఎటువంటి సాఫ్ట్‌వేర్‌పైన ఆధార పడకుండా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి అర్హత కలిగిన వాళ్లందరికి పెన్షన్లు ఇచ్చే ఆలోచన చేయాలని కోరుతున్నాను. డెత్ సర్టిఫికేట్ ఆధారంగా భర్తను కోల్పోయిన మహిళకు వెంటనే పెన్షన్ ఇచ్చే పద్ధతిని తీసుకొనిరావాలని కోరుతున్నాను. మేము ఈ మధ్య కాలంలో ఒక విషయం విన్నాము. ఇంట్లో ఎవరైనా పెన్షన్‌దారు చనిపోతే వెంటనే తర్వాత అర్హత కలిగిన వాళ్లకు ఆ పెన్షన్ ఇచ్చే ఆలోచన చేయాలి. అదేవిధంగా సదరమ్ సర్టిఫికేట్ కలిగిన వాళ్లందరిని కూడా ఆ సర్టిఫికేట్‌ను క్రైటీరియాగా తీసుకుని ఎటువంటి సాఫ్ట్‌వేర్ పైన ఆధారపడకుండా వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం చాలా ఉదారంగా ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఉన్న అధికారుల నిర్లక్ష్యం వలనైనా కానీ వాళ్లు సుదీర్ఘంగా ప్రభుత్వానికి రిపోర్టు పంపించాల్సిన సమయంలో పంపించని కారణంగా, ట్యాక్సీపైన డిపెండ్ అయ్యే వాళ్లకు కూడా ఫోర్ వీలర్ పేరట పెన్షన్ అక్కడక్కడ ఆగిపోయింది. బ్రతుకుదెరువు కోసం లోన్ ద్వారా ట్రాక్టర్లు తెచ్చుకున్న వాళ్లు మంచి జీవనాన్ని కొనసాగిస్తున్నట్లుగా భావించి వారికి పెన్షన్ ఇవ్వడం లేదు. అటువంటి వారికి కూడా పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నాను. డయాలసిస్ పేషంట్లకు ఈ ప్రభుత్వం పెన్షన్లు ఇస్తుందని ప్రకటన చేసింది కాబట్టి ఎప్పటి నుంచి అమలవుతుందో తెలియజేయాలని కోరుతున్నాను.

ఇతర రాష్ట్రాలలో పెన్షన్‌కు వయోపరిమితి ఎంత ఉన్నది. ఎన్ని రూపాయలు పెన్షన్ రూపంలో పేదలకు ఇస్తున్నారో తెలిసినట్లయితే మన రాష్ట్ర ప్రజలకు మన ముఖ్యమంత్రిగారు ఎంత గొప్పగా ఆలోచించి సేవ చేస్తున్నారనే విషయం తెలుస్తుందని నేను భావిస్తూ, ఈ వివరాలన్నీ మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్. పద్మా దేవేందర్‌రెడ్డి :- అధ్యక్షా, నేను ఐదు ప్రశ్నలు సూటిగా మంత్రిగారిని అడుగుతున్నాను. ఇవి తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులందరికీ ఉపయోగపడుతాయి. భార్యాభర్తలలో ముందుగా ఒకరు మరణిస్తే అర్హత ఉంటే మరొకరికి పెన్షన్ ఇవ్వడానికి శ్రీకారం చుట్టినందుకు మంత్రిగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. మొదటి ప్రశ్న ఏమంటే 57సంవత్సరాల వయస్సు గల వారికి ప్రభుత్వం పెన్షన్లు ఇస్తున్నది అది చాలా ఆనందదాయకం. అయితే మీ–సేవలో, ఎమ్‌పిడిఓ లాగిన్‌లలో రెండింటిలలో పెన్షన్‌దారులు అప్లై చేసుకున్నారు. మీ–సేవలో అప్లై చేసుకుంటే అందులో 57 సంవత్సరాలు అనే నంబర్‌ను ఫీడ్ చేయడం వల్ల 57 సంవత్సరాలు ఉన్న వారికే పెన్షన్ వచ్చింది. 60 సంవత్సరాలు పైబడిన వారు అప్లై చేసిన అప్లికేషన్లు అన్నీ రోల్ బ్యాక్‌లోకి వెళ్లిపోయాయి. అప్లై చేసుకుని అర్హత ఉన్నా కూడా వాళ్లకు పెన్షన్ రాలేదు. ఎమ్‌పిడిఓలో లాగిన్‌లో 60 సంవత్సరాల పైబడిన వారు అప్లై చేసుకుంటే వారికి పెన్షన్లు వచ్చాయి. దయచేసి రోల్‌బ్యాక్‌లో ఉన్న పెన్షన్లు అన్నీ మంజూరు చేయలసిందిగా కోరుతున్నాను.

రెండవ ప్రశ్న ఏమంటే, బీడీకార్మికులకు సంబంధించి 2014 ఫిబ్రవరి కంటే ముందు పి.ఎఫ్ ఉన్న వాళ్లకు పెన్షన్లు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. ఆ తర్వాత 2018 వరకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చినప్పటికీ చాలా మందికి పెన్షన్ రాలేదు. ఎందుకంటే 2018 వరకు ఎక్స్‌టెన్షన్ చేసినట్లు అఫీషియల్‌గా లాగిన్‌లో లేకపోవడం వల్ల చాలా లిమిటెడ్ బీడీకార్మికులకు పెన్షన్ రాక మిగిలిపోయారు. దయచేసి వాళ్లకు పెన్షన్లు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

మూడో ప్రశ్న ఏమంటే, వితంతువుల పెన్షన్లకు సంబంధించి గత సంవత్సరం జనవరి కంటే ముందు ఎంపిడిఓలో లాగిన్‌లో ఉన్న అప్లికేషన్లన్నీ మంజూరయ్యాయి. అదేవిధంగా జనవరి నుంచి డిసెంబర్ వరకు ఎంపిడిఓలో లాగిన్‌లో ఉన్న వితంతువుల పెన్షన్ అప్లికేషన్లు ఏవీ మంజూరు కాలేదు. మీ సేవలో ఉన్న అప్లికేషన్లకు పెన్షన్లు వచ్చాయి. అవి పిడీ గారి రోల్ బ్యాక్‌లో ఉన్నాయి. వాటిని కూడా మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

దివ్యాంగులకు సంబంధించి వారి సర్టిఫికేట్‌ను రెండు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలనే నిబంధనను ప్రభుత్వం పెట్టింది. ఆ రెన్యువల్ కోసం వాళ్లు వెళ్లినప్పుడు వాళ్లకు మళ్లీ సదరమ్ క్యాంపులు ఉండకపోవడం వల్ల పెన్షన్లు కంటిన్యూ అవడం లేదు. మధ్యలో గ్యాప్ రావడం వల్ల వారి పెన్షన్లు పోయాయని బాధపడుతున్నారు. అర్హత ఉన్న వాళ్లకు సర్టిఫికేట్లు ఇచ్చి పెన్షన్లు కొనసాగించాలని కోరుతున్నాను.

ఐదవ ప్రశ్న ఏమంటే, ప్రయోగాత్మకంగా అక్కడక్కడ సోషల్ ఆడిట్ చేశారు. నా నియోజకవర్గంలోని రామాయంపేట మండలంలో సోషల్ ఆడిట్ చేసి అర్హత ఉన్న వాళ్లందరినీ పెన్షన్లు రాకుండా తీసివేశారు. ప్రతి ఊరికి సోషల్ ఆడిట్ పేరిట 10,20 మందిని తీసివేశారు. ఈ విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకెళితే దానిని ఆపివేశారు. ఆ తీసివేసిన వాళ్లకు కూడా పెన్షన్లు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

ప్రభుత్వం దళిత బంధు పథకంలో భాగంగా కార్లను మంజూరు చేయడం జరిగింది. దళితబంధు పథకం ద్వారా మన ప్రభుత్వమే వారికి ట్రాక్టర్లు మంజూరు చేస్తున్నది. వాళ్ల పెన్షన్ తీసివేస్తే ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి కార్లు, ట్రాక్టర్లు మంజూరు చేసిన వాళ్లందరికి కూడా పెన్షన్లు ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జాజల సురేందర్ :- అధ్యక్షా, ముందుగా తమరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. భారతదేశంలో జాతీయ పార్టీలని చెప్పుకునే బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా ఆయా రాష్ట్రాలలో పెన్షన్లు ఎంత ఇస్తున్నారు? గుజరాత్‌లో ఎంత ఇస్తున్నారో తెలియజేయాలి. అదే విధంగా ఇతర రాష్ట్రాలలో ఏ విధంగా పెన్షన్లు ఇస్తున్నారు, మన రాష్ట్రంలో మాదిరిగానే ఇస్తున్నారా తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు పెన్షన్‌దారులకు పెన్షన్లు ఇస్తూ వారి బ్రతుకు మీద భరోసా ఇచ్చారు. ఇందులో చిన్న చిన్న ఇబ్బందులున్నాయి. దళిత బంధు పథకంలో భాగంగా కార్లు, ట్రాక్టర్లు మంజూరు చేసిన వాళ్లకు పెన్షన్లు రావడం లేదు. దయచేసి వాళ్లందరికీ పెన్షన్లు మంజూరు చేయాల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు :- అధ్యక్షా, ఈ రోజు ఏ రాష్ట్రంలో చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదవర్గాలకు సామాజిక భద్రత వ్యూహంలో భాగంగా పేదలందరికి మన ముఖ్యమంత్రిగారు 2014వ సంవత్సరం నుంచి ఆసరా పెన్షన్లు ప్రవేశపెట్టిందంటే......

(కొంతమంది ఎమ్ఐఎం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- ఒక్క నిమిషం మంత్రిగారూ.. జాఫర్‌గారూ మీరు మాట్లాడండి.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): صاحب! پہلی چیز تو میں آپ کی سالگرہ کے موقع پر آپ کو مبارکباد دیتا ہوں اور آپ کا شکریہ ادا کرنا چاہتا ہوں۔ میں سیدھا سوال کرنا چاہتا ہوں۔ یوم آزادی کے موقع پر سی ایم صاحب نے 57 سال کے افراد کے لئے آسرا پنشن شروع کرتے ہوئے انہیں پنشن کارڈس جاری کئے تھے۔ چار پانچ مہینوں سے کئی افراد کو پنشن حاصل ہو رہا ہے، لیکن کئی لوگوں کو وہ پنشن نہیں مل رہا ہے۔ ہم چاہتے ہیں کہ آپ اس پنشن کو جلد سے جلد جاری کروائیں۔ ایسے ہی آج کئی خواتین بیوا ہوگئی ہیں۔ آپ ان کے لئے بھی آن لائن پنشن شروع کیجئے۔ ایک اور چیز یہ ہے کہ فی الوقت پنشن کی سائٹ بند ہے۔ ہم چاہتے ہیں کہ آپ اس سائٹ کو شروع کروائیے۔ بہت بہت شکریہ۔

శ్రీ దానం నాగేందర్ :- అధ్యక్షా, ఆసరా పెన్షన్ల కార్యక్రమం పేద ప్రజల ఆరాధ్యదైవంగా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టారు. ఇది శాచ్యురేషన్ పద్ధతిలో మొదలుకాలేదు. ఇటీవల దళితబంధు కార్యక్రమం ద్వారా చాలా మంది ఆ నిధుల ద్వారా కారు కొనుగోలు చేశారు. దీని ద్వారా పెన్షన్ వస్తున్న వారి ఇంటి ముందు కారు ఉందని పెన్షన్‌లు కట్ చేస్తున్నారు. శాచ్యురేషన్ పద్ధతి అంటే అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇవ్వాలని అర్థం. ఇదే ముఖ్యమంత్రిగారి ఆలోచన కూడా. దయచేసి మంత్రిగారు ఈ విషయాన్ని అర్థం చేసుకుని ఈ శాచ్యురేషన్ పద్ధతిని అమలు చేస్తూ, దళితబంధు పథకం ద్వారా కార్లు కొనుగోలు చేసిన వారికి పెన్షన్లు కట్ అవుతున్నందున ఈ విషయంపై ఆలోచించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు :- అధ్యక్షా, శాసనసభ్యులు ఈ ప్రశ్నపై మాట్లాడుతూ అనేక సూచనలు చేశారు. అందరికి కూడా ఈ విషయం తెలిసి ఉండాలి. మన రాష్ట్రంలో వివిధ వర్గాలకు ఇచ్చినంత పెన్షన్లు ఏ రాష్ట్రంలో ఇవ్వడం లేదు. గత ప్రభుత్వాలు కూడా ఇవ్వలేదు. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, కల్లుగీత కార్మికులకు, చేనేత కార్మికులకు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులకు, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు, బి.డి.కార్మికులకు, ఒంటరి మహిళలకు, ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు పెన్షన్లు ఇవ్వడం జరుగుతున్నది. గతంలో ఈ పెన్షన్లు ఎంత ఉండేవి, ఇప్పుడెంత ఉన్నదో మీరందరికి ఐడియా ఉండే ఉంటుంది.

10.40 ఉ. ఈ పెన్షన్ విధానం ఇతర రాష్ట్రాల్లో ఏ రూపంలో ఉందనేది చాలా మంది ఎమ్మెల్యేలు అడగడం జరిగింది. ఈసారి ప్రభుత్వం 9,08,409 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడం జరిగింది. మొత్తం 44 లక్షల పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది. దేశంలో ఎక్కడా కూడా ఇన్ని పెన్షన్లు ఇవ్వడం లేదు. అలాగే 4,944 మంది డయాలసిస్ రోగులను కూడా గుర్తించడం జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో ఆసరా పెన్షన్ క్రింద తెలంగాణ ప్రాంతానికి సంబంధించి రూ.29లక్షలు బడ్జెటులో కేటాయించేది, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కేసీఆర్ గారి నాయకత్వంలో రూ.44లక్షలకు పెరగడం జరిగింది. అప్పుడు లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి రూ.200/-ల చొప్పున పెన్షన్ ఇచ్చేది. ఈరోజు మన కేసీఆర్ గారి నాయకత్వంలో వృద్ధులు, వికలాంగులకు రూ.2,016/- నుంచి రూ.3,016/-కు పెంచడం జరిగింది. అందరికీ కూడా తెలిసి ఉండాలి, ఆనాడు తెలంగాణలో అన్ని రకాల పెన్షన్లకు రూ.861కోట్లు ఇచ్చేది, ఈనాడు మన రాష్ట్రంలో రూ.12,000కోట్లకు పెరిగింది. రూ.861కోట్లు ఎక్కడా రూ.12,000కోట్లు ఎక్కడా? మన తెలంగాణ రాష్ట్రంలో నెలకు రూ.941కోట్లు ఇస్తే, ఆనాడు సంవత్సరానికి రూ.861కోట్లు ఇచ్చారు. తేడా కూడా తెలుసుకోవాలి మీరు. ఆనాడు సంవత్సరం బడ్జెట్ ఎంత ఉన్నదో మన నెల బడ్జెట్ అంత ఉన్నది. కొంతమంది బిజెపి వాళ్లు అంటారు, ఈ పెన్షన్లలో మా పొత్తు కూడా ఉన్నది, ఆ పెన్షన్లను మేమే ఇస్తున్నామని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్ లబ్ధిదారులకు ఇచ్చేది రూ.200/-లు. ఆ రూ.200/-లను కూడా 6.60లక్షల మందికే ఇస్తారు. మనం ఇచ్చేది 44 లక్షల మందికి. వాళ్లు ఇచ్చేది 6.60లక్షల మందికే, చనిపోయినా పెన్షన్లు పెంచరు, వికలాంగులలైనా పెంచరు, ముసలోళ్లైనా పెంచరు. మేము ఇంతే ఇస్తాం, అదే తీసుకొని పో అని వెళ్లగొడతారు వాళ్లు. వాళ్లిచ్చే బడ్జెట్ కూడా తెలిసి ఉండాలి.

మనం సంవత్సరానికి రూ.12,000కోట్లు ఇస్తుంటే, వాళ్లు సంవత్సరానికి ఇచ్చేది రూ.217కోట్లు. అంటే మనం నెలలో ఖర్చు పెట్టేదానికంటే సగంలో సగం కూడా లేదు. మేము ఇస్తాం, మేము ఇస్తామని అక్కడొకరు, ఇక్కడొకరు మాట్లాడుతుంటారు. ఇది రూ.100/-లకు లెక్కవేసుకుంటే రూపాయి 80 పైసలు. అంటే వాళ్లు ఇచ్చే శాతం ఎంత ఉంటుందో మీకు తెలిసి ఉండాలి. ఇవ్వాళ బిజెపి పరిపాలించే రాష్ట్రాల గురించి కొంతమంది ఎమ్మెల్యేలు అడిగారు. అందరూ అడుగుతున్నారు. వాళ్లకు ఇచ్చేది సేమ్ ఇదే పర్సంటేజ్. దాదాపు వెయ్యి మంది ఉంటే, ఒక 60 నుంచి 70 మందికే పెన్షన్లు వస్తాయని ఆ రాష్ట్రాల్లో మేము సర్వే చేస్తే తెలిసింది. మన దగ్గర ఒక వెయ్యి మంది ఓటర్లుంటే, దాదాపు 400 నుంచి

500 మందికి పెన్షన్లు ఇస్తున్నాం. వాళ్ల దగ్గర వెయ్యి మంది ఉంటే, ఒక 60, 70 మంది కంటే ఎక్కువ ఇచ్చే అవకాశం లేదు. వాళ్లిచ్చిన రూల్స్. బిజెపి పరిపాలించే రాష్ట్రం మణిపూర్‌లో లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇచ్చే పెన్షన్ రూ.200/-లు. వికలాంగులకు రూ.500/-లు. అస్సాంలో రూ.250/-ల నుంచి రూ.350/-లు. నాగాలాండ్‌లో రూ.200/-లు వికలాంగులకు రూ. 500-లు. మిజోరాంలో రూ.500/-లు, వితంతువులకు రూ. 400/-లు. గొప్పగా చెప్పుకునే ఉత్తరప్రదేశ్‌లో రూ.1,000/-లు. ఇక మోడీ గారి గుజరాత్ రాష్ట్రంలో రూ.1,000/-ల పెన్షన్. ఇక్కడికి వచ్చి, మా రాష్ట్రంలో పెన్షన్ పొందే లబ్ధిదారులకు ఎక్కువగా ఇస్తున్నాం, మా ప్రభుత్వం వస్తే రూ.3,000/-లు ఇస్తామని అంటున్నారు. వాళ్ల రాష్ట్రంలో ఇస్తే మాట్లాడాలి. మా సీతక్క నియోజకవర్గం పక్కనే ఉన్న చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో రూ.350/-ల నుంచి రూ.650/-ల వరకు పెన్షన్లు ఇస్తున్నారు, ఘోరం. కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రాల్లో గాని, బిజెపి పరిపాలించే రాష్ట్రాల్లో గాని అక్కడ, ఇక్కడ పెన్షన్‌లు ఇచ్చే విధానాన్ని ఇక్కడున్న కాంగ్రెస్, బిజెపి ఎమ్మెల్యేలు గాని, నాయకులు గాని ఒకసారి రెవ్యూ చేసుకోవాలి. ముఖ్యమంత్రిగారు మనసున్న మారాజు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది. మీకు ఒకసారి ఐడియా ఉండాలని నేను ఈ విషయాలు తెలియజేస్తున్నాను. ఒక్కరినీ కూడా వదిలిపెట్టకుండా అందరికీ పెన్షన్లు ఇచ్చిన మారాజు. ఆఖరికి డయాలసిస్ రోగులకు కూడా పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించింది ఈ రాష్ట్రంలోనే అనే విషయాన్ని ఈ సందర్భంగా మీద్వారా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు బాలరాజు అడిగారు. ఆన్‌లైన్ పద్ధతి ఇంకా మొదలుకాలేదు. దాన్ని కూడా పరిశీలిస్తున్నాం. డెత్ సర్టిఫికెట్‌ను బేస్ చేసుకొని భర్త చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ ఇచ్చే విధానాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి గారు ఆదేశమిచ్చి ఉన్నారు. అలాగే ట్రాక్టర్లు ఇచ్చే విషయంలో వాళ్ల ఆదాయాన్ని చూసి డిసైడ్ చేస్తున్నాం. కొన్ని చోట్ల కొద్దిగా ఇబ్బందైంది. దీని గురించి ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు. కలెక్టర్లకు ఇవ్వాలా, ఎమ్మెల్యేలకు ఇవ్వాలా, మంత్రులకు ఇవ్వాలా అనేది రెవ్యూ చేసి, అక్కడక్కడ మిగిలిపోయిన పెన్షన్లను కూడా త్వరలో ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి గారు కూడా అడిగారు. దివ్యాంగులకు రెండు సంవత్సరాలకొకసారి సర్టిఫికెట్లు రెన్యువల్ చేసే విధంగా నెలకు ఒకసారి సదరన్ క్యాంపు ఉంటుంది. నేను హరీషన్నతో మాట్లాడి అవసరమైతే తొందరగా పెట్టే విధంగా ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కొన్ని అనారోగ్య కారణాల వల్ల కొంతమంది మొదలు కుంటుతూ నడుస్తారు, రాను రాను వారికి మంచిగా అవుతుంది. మొదట్లో సర్టిఫికెట్ వస్తుంది, మళ్లీ ఆరోగ్యం బాగైమంచిగా నడిచిన తర్వాత, నాకు అప్పుడు వచ్చింది, ఇప్పుడు రాలేదంటే అందుకు డాక్టర్ సర్టిఫికెట్ కావాలి. ఆ డాక్టర్ సర్టిఫికెట్ లేనిది మనమేమి చేయలేం. అవసరమైతే సదరన్ క్యాంపులు స్పీడప్ చేసే విధంగా ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

వేరే రాష్ట్రాల్లో పెన్షన్లు ఏ విధంగా ఇస్తున్నారని సురేందర్ గారు కూడా చెప్పడం జరిగింది. జాఫర్ హుసేన్ గారు కూడా కొత్త పెన్షన్ల గురించి అడగడం జరిగింది. కొత్త పెన్షన్లు ఇవ్వడం దాదాపు అయిపోయింది. అక్కడక్కడ కొద్దిగా మిస్ అయింది. ఆన్‌లైన్‌లలో, వివిధ స్థాయిల్లో చేసుకోకుండా ఆగిపోయింది, త్వరలో ఆ సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దానం నాగేందర్ గారు కూడా అడిగారు. వాటన్నింటికి జవాబులు కూడా చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :- ప్రశ్న నెం.1086

శ్రీ ఎస్. నిరంజన్ రెడ్డి :- గౌరవనీయ అధ్యక్షా, ముందుగా తమరి జన్మదిన సందర్భంగా నా హృదయపూర్వకమైన శుభాకాంక్షలు. గతంలో తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేశారు కాబట్టి మా శాఖ అధికారులు, ఉద్యోగుల పక్షాన కూడా తమరికి జన్మదిన శుభాకాంక్షలు.

మిస్టర్ స్పీకర్ :- థాంక్యూ.

రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుబడి

ప్రశ్న నెం.1086(13) సర్వశ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి, బాల్క సుమన్, గువ్వల బాలరాజు, ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ విషయంలో రైతులకు ఇచ్చిన మద్దతు వివరాలేమిటి;

ఇ) ఈ సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు క్రింద వర్తించాలని ప్రతిపాదిస్తున్న ఎకరాల విస్తీర్ణం ఎంత; దానికి సంబంధించి జిల్లా వారీగా తయారు చేసిన కార్యాచరణ ప్రణాళిక ఏమిటి?

ఈ) ఆయిల్ పామ్ సాగుపట్ల రైతులకు అవగాహన కల్పించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎస్. నిరంజన్‌రెడ్డి) :- అ) అవునండీ.

ఆ) ఆయిల్ పామ్ సాగు నిమిత్తం రైతులకు ఇచ్చిన మద్దతు వివరాల పట్టికనొకదానిని అనుబంధం-I గా సభా సమక్షంలో ఉంచడమయింది.

- కేంద్ర ప్రతిపాదిత కార్యక్రమమైన ఎన్ఎంఇఓ-ఓపి క్రింద మొదటి 4 సంవత్సరాల పాటు కొత్త ప్రాంత విస్తీర్ణాన్ని చేపట్టడం, ఆయిల్ పామ్ గార్డెన్ల నిర్వహణ, అంతర్ పంటల నిమిత్తం సహాయాన్ని ఇవ్వడమవుతుంది.
- దీనికి తోడు, సూక్ష్మ సాగు నిమిత్తం పిఎంకెఎస్‌వై-పర్ డ్రాప్ మోర్ క్రాప్ క్రింద అర్హత మేరకు రైతులకు 80 శాతం నుంచి 100 శాతం చొప్పున సహాయం.

వరుససంఖ్య	అంశం / వివరణ(రూపాయలలో)	ఎకరానికి సహాయం
1	2	3
1	**మొదటి సంవత్సరం**	
ఎ	ఆయిల్ పామ్ – ప్లాంట్ మెటీరియల్	11600
బి	ఇన్‌పుట్స్ – మొదటి సంవత్సరానికి అంతర్ పంట	4200
సి	టిఎస్ఎంఐపి ప్రమాణాల ప్రకారం బిందు సేద్యం	22518
	మొదటి సంవత్సరం మొత్తం	**38318**
2	రెండవ సంవత్సరానికి ఇన్‌పుట్స్, అంతర్ పంట	4200
3	మూడవ సంవత్సరానికి ఇన్‌పుట్స్, అంతర్ పంట	4200
4	నాలుగవ సంవత్సరానికి ఇన్‌పుట్స్, అంతర్ పంట	4200
	వెరశి మొత్తం :	**50918**

ఇ) నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ పామ్ (ఎన్‌ఎంఇఓ–ఓపి) కార్యక్రమం క్రింద 2022–23 సంవత్సరంలో 1.20 లక్షల ఎకరాలు వర్తింప చేయాలని ప్రతిపాదించడమయింది.

03.02.2023 నాటికి ఆయిల్ పామ్ ప్రాంత విస్తరణ క్రింద జిల్లా వారీ లక్ష్యం, సాధించిన వివరాలను తెలిపే ఒక పట్టికను అనుబంధం – II గా సభా సమక్షంలో ఉంచడమయింది.

వరుస సంఖ్య	జిల్లా పేరు	2022–23 లక్ష్యం (ఎకరాలలో)	03–02–2023 నాటికి పూర్తయిన మొక్కలు నాటే పని	
			రైతుల సంఖ్య	విస్తీర్ణం ఎకరాలలో
1	*2*	*3*	*4*	*5*
1	కొత్తగూడెం	16860	2608	11819.00
2	ఖమ్మం	12100	1947	8302.02
3	సిద్ధిపేట్	8000	1131	3946.07
4	మహబూబాబాద్	4250	753	3199.73
5	నిర్మల్	8420	1124	3146.62
6	వనపర్తి	3000	717	2530.00
7	గద్వాల్	4690	588	2375.92
8	నిజామాబాద్	6000	827	2362.00
9	నల్గొండ	3500	447	2269.48
10	నాగర్ కర్నూల్	3000	531	2203.68
11	జనగాం	4000	592	2244.00
12	వరంగల్	4018	582	2157.50
13	నారాయణపేట్	4047	521	2035.04
14	మహబూబ్ నగర్	3000	323	1523.75
15	భూపాలపల్లి	5000	473	1489.25
16	సూర్యాపేట	2500	276	1340.00
17	మంచిర్యాల	2442	326	1139.08
18	పెద్దపల్లి	2600	343	1060.49
19	హనుమకొండ	1100	268	1026.00
20	ఆదిలాబాద్	3400	271	941.17
21	సిరిసిల్ల	1600	237	845.00
22	యాదాద్రి భువనగిరి	4800	147	756.00
23	ములుగు	825	154	743.52
24	కామారెడ్డి	800	181	580.34
25	ఆసిఫాబాద్	1048	57	277.26
26	కరీంనగర్	4700	72	271.63
27	జగిత్యాల	4300	0	0.00
	మొత్తం :	**120000**	**15496**	**60584.535**

ఈ) శాఖ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తూ రైతులకు ఎక్స్‌పోజర్ సందర్శనాలను నిర్వహిస్తున్నది. దీని నిమిత్తం కంపెనీల సమన్వయాన్ని, ప్రజా ప్రతినిధుల ప్రమేయాన్ని, భారతీయ ఆయిల్ పామ్ పరిశోధన సంస్థ (ఐఐఓపిఆర్) మద్దతును తీసుకుంటున్నది.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి :- అధ్యక్షా, ముందుగా మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో అనేక చర్యలు చేపడుతున్నట్లుగా గౌరవ మంత్రిగారు చెప్పారు. ఈ ఆయిల్ పామ్ పూర్తి స్థాయిలో విస్తరించాలంటే హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు జిల్లాల్లో సరైన సిబ్బంది లేరు.

10.50 ఉ. గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరేదేమంటే, అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్‌ను ఒకటిగానైనా చేయండి లేదా ఈ యొక్క స్కీం సక్సెస్‌ఫుల్‌గా ఉండాలంటే వారికి నిర్దిష్టమైన ఆదేశాలిచ్చి వారి యొక్క సహకారం ఇస్తే బాగుంటుంది. ప్రతి మండలంలో HK, HDK ఉన్నారు, క్లస్టర్‌కు ఒక ఏఈఓ ఉన్నారు. ఒక హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు ఒక అధికారి, ఒక అసిస్టెంట్ మాత్రమే ఉన్నారు, ఇద్దరి కంటే ఎక్కువ అధికారులు లేరు. ఇది సక్సెస్ కావాలంటే ఈవిధంగా చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ఈ స్కీం ద్వారా ఎవరైతే డబ్బులు కడుతున్నారో వారికి డ్రిప్ ఇచ్చే దగ్గర డ్రిప్ యాజమాన్యాలు కొంత జాప్యం చేస్తున్నాయి. కాబట్టి రైతుకు ఇన్‌టైమ్‌కు వచ్చే విధంగా టైమ్‌బౌండ్ ఫిక్స్ చేయాలి, రైతు కట్టిన తరువాత వారికి డబ్బులు వచ్చిన తరువాత ఒక పదిహేను రోజుల్లో, ఒక నెలరోజులకో వారికి కావలసిన డ్రిప్‌కు సంబంధించి పరికరాలు అందచేసే కార్యక్రమం చేస్తే బాగుంటుంది. అంతేకాకుండా ఈ స్కీం కొత్తగావచ్చింది కాబట్టి రైతులకు కొన్ని అనుమానాలున్నాయి. ఈ అనుమానాలు నివృత్తి చేయడానికి ఇది వరకే పెట్టిన ఖమ్మం జిల్లాలో ఉండేటటువంటిదాన్ని విస్తృతంగా చాలా మంది రైతులను ఒకేసారి కాకుండా మండలాల వారీగా తీసుకెళ్లడానికి జిల్లాలో ఉన్న హార్టికల్చర్ డిపార్టుమెంట్ వారికి రెగ్యులర్‌గా కొంత ఫండ్స్ కూడా ఇచ్చి మానిటరింగ్ కూడా చేస్తే బాగుంటుంది.

ఈ రోజు అంతర్ పంటలుగా వేసే కోకో గాని, శాండల్‌వుడ్‌గాని, టేక్‌వుడ్ గాని వేయడానికి ఏమైనా సబ్సిడీ ఉందా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బాల్క సుమన్ :- అధ్యక్షా, తమరికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. లాస్ట్ టర్మ్‌లో తమరి నాయకత్వంలోనే ఆయిల్‌పామ్ మిషన్‌ను రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారి సారథ్యంలో వారి మార్గనిర్దేశంతో ప్రారంభించడం జరిగింది. మంత్రిగారి సమాధానంలో కొన్ని విషయాలు వివరంగా వచ్చాయి. మీ సారథ్యంలో మంత్రిగారిని రెండు, మూడు విషయాలు అడగాలని అనుకుంటున్నాను. ముందుగా భారతదేశ ప్రభుత్వం యొక్క బ్యాడ్ పాలసీ వల్ల భారతదేశంలో వంటనూనెల దిగుమతిపై సంవత్సరానికి లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఇండోనేషియా, మలేషియా ఇతరత్రా చాలా దేశాలకు ఖర్చు పెడుతున్నాము. భారతదేశంలో ముఖ్యంగా దిగుమతి చేసుకునేవి మూడు నాలుగు వస్తువులు ముడి చమురు, వంటనూనెలు, సుగంధ ద్రవ్యాలు, పప్పుదినుసులు. వీటిలో ముడి చమురును మన దేశంలో ఉత్పత్తి చేసుకోలేము. వంటనూనె, పప్పుదినుసులు, సుగంధ ద్రవ్యాలు మన దేశంలో ఉత్పత్తి చేసుకోవచ్చు. కానీ గతంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా, ప్రస్తుతం ఉన్న బిజేపి ప్రభుత్వమైనా ఈ రెండు ప్రభుత్వాల ఆలోచనా విధానంలో లోపాలుండడం వలన ఈ విధానాలలో ఎటువంటి ఆలోచనతో ఒక మంచి పాలసీని కూడా తీసుకురాలేదు. విదేశీమారక ద్రవ్యం లక్షల కోట్ల రూపాయలు ఇతర దేశాలకు కట్టాల్సి వస్తుంది. ఇదే విషయాన్ని మన ముఖ్యమంత్రిగారు గుర్తించి ఆయన దార్శనికుడు కాబట్టి, ఒక విజనరీ నాయకుడు కాబట్టి తెలంగాణ ప్రభుత్వం వచ్చాక మిషన్ మోడ్‌లో దీనిని తీసుకొని బ్రహ్మాండంగా ముందుకు పోవడం జరుగుతుంది. ఇంతమంచి కార్యక్రమం అద్భుతంగా సక్సెస్ కావాలంటే మూడు, నాలుగు విషయాలపై దృష్టి పెట్టాలి.

గ్రౌండ్ నుండి మాకు వస్తున్న ఫీడ్ బ్యాక్ ఏంటంటే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు , డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి గానీ, రైతులకు సంబంధించి గానీ ఒక టైమ్ బౌండ్ అనేది పెట్టుకొని తొందరగా ఇచ్చేలా ప్రభుత్వం ఏమైనా కార్యాచరణ ప్రణాళిక పెట్టుకుందా అని గౌరవ మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

గండ్ర వెంకటరమణారెడ్డి గారు చెప్పినట్టు అధికారులు తక్కువగా ఉన్నారు. కాబట్టి హార్టికల్చర్ అధికారులను పెంచాలని కోరుతున్నాను. పెంచడమే కాకుండా వారికి ట్రైనింగ్ కూడా ఇప్పించాలి, ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో రైతులు కొత్త పంటలు వేసి సాగు ముందుకు వస్తున్న తరుణంలో ఖచ్చితంగా అధికారులకు కొత్త పంటల విషయంలో అవగాహన కల్పించడం చాలా అవసరం. తదనంతరం మనకు రెండు వేల ఆరు వందల పైచిలుకు రైతు వేదికలున్నాయి. ఒక మంచి కార్యచరణ కార్యక్రమం తీసుకొని రాష్ట్రంలో ఉన్న రైతు వేదికలన్నింటిలో ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించి అవగాహన కల్పించే కార్యాచరణ ఉంటే బాగుంటుందని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

అన్నింటికంటే ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు అన్ని జిల్లాలను జోన్‌లుగా విభజించి కొన్ని జోన్‌లను రాష్ట్రప్రభుత్వ ఆయిల్ ఫెడరేషన్‌కి ఇవ్వడం జరిగింది. కొన్ని ప్రైవేట్ వాళ్లకివ్వడం జరిగింది. గౌరవ మంత్రిగారిని నేను ముఖ్యంగా కోరేదేమంటే రాష్ట్రస్థాయిలో ఎంటైర్ సబ్జెక్టు ఒకసారి రివ్యూ పెట్టి జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలందరిని పిలిచి కూర్చోపెట్టి ఎక్కడెక్కడ ఏఏ జిల్లాలు ఏజెన్సీలకు ఇచ్చారు, అక్కడ వాళ్లు నర్సరీలు పెట్టారా లేదా, మొక్కల సరఫరా సవ్యంగా జరుగుతుందా లేదా, వాళ్లు ఫ్యాక్టరీస్ ఎప్పటిలోగా పెడుతారు, వారికి ల్యాండ్స్ అలకేట్ అయ్యాయా, గవర్నమెంట్ దగ్గర వాళ్లు కొనుకున్నారా, ఫ్యాక్టరీలు ఎప్పటిలోగా పెడుతారు ఇలాంటి విషయాలపై రైతులకు పూర్తి విశ్వాసం కలిగించేలా ఆయా సంస్థలు తీసుకునే చర్యలు ఏంటి, రాష్ట్ర స్థాయిలో మంత్రిగారి అధ్యక్షతన ఒక రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి సంబంధిత ఎమ్మెల్యేలను పిలిచి వారిని ఇందులో భాగస్వాములను చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అటువంటిదేమైనా చేసే ఆలోచన ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ గువ్వల బాలరాజు :- ధన్యవాదాలు అధ్యక్షా, చాలా విషయాలు సుమన్ గారు మాట్లాడారు, ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా పామాయిల్ పంటకు సంబంధించి విస్తీర్ణం ఎంత, ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారనే విషయం తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా రైతులందరికి సబ్సిడీ ఎంత ఇస్తున్నారు? ఎస్సీ, ఎస్టీ, రైతులకు ఎంత సబ్సిడీ ఇస్తున్నారో వివరంగా తెలియపరచాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. నిరంజన్‌రెడ్డి :- అధ్యక్షా నేను పరిమితంగా సమయం తీసుకొని విషయాల వివరణ పూర్తి చేస్తాను. గౌరవ స్పీకరు గారి నుండి సూచన ఉంది, కాబట్టి చెబుతున్నాను. ప్రస్తుతం మన రాష్ట్రంలో అమలవుతున్న పామాయిల్ కల్టివేషన్ గురించి ఇప్పుడు గత 36 సంవత్సరాల నుండి ఈ సంవత్సరం వరకు మొత్తం తీసుకుంటే ఒక లక్షా ముప్పై నాలుగు వందల ఎకరాలు ఉంది. అందులో 62,300 ఎకరాలు కేవలం ఈ ఒక్క సంవత్సరంలోనే చేశాము కానీ ఈ సంవత్సరానికి మనం పెట్టుకున్న టార్గెట్ వాస్తవంగా ఒక లక్షా డెబ్బై ఐదు వేల ఎకరాలు మళ్లీ దాన్ని కుదింపు చేసుకొని ఒక లక్షా ఇరవై ఐదు వేల ఎకరాలు అధిక వర్షాల కారణంగా నవంబర్ మాసం చివరి వరకు కూడా గుంతలో నీళ్లు రావడం వలన రైతులు పెట్టుకోవడానికి ఇబ్బంది పడ్డారు అందుకే మార్చి 15th వరకు ఒక లక్ష ఎకరాలు అచీవ్ చేయాలని పెట్టుకున్నాము. అందరి సహకారంతో తప్పకుండా రీచ్ అవుతాము.

గౌరవ శాసన సభ్యులు సుమన్‌గారు, గండ్ర వెంకటరమణారెడ్డి గారు, గువ్వల బాలరాజు గారు ముగ్గురు లేవనెత్తిన అంశాలు గురించి చెబుతాను. ఆల్‌రెడీ ఇంప్లిమెంటేషన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ రెండు శాఖలు కలిసి సమన్వయంతో క్షేత్రస్థాయిలో ఏఈఓలు, హార్టికల్చర్ అధికారులు గాని కంబైన్డ్‌గా ఈ వర్క్‌ని ఎగ్జిక్యూట్ చేయాలని శాఖపరంగా ఆదేశాలు ఇచ్చాము అ

పని జరుగుతుంది. అదేవిధంగా డ్రిప్‌గాని, ఇతరత్రా ప్లాంట్ మెటీరియల్ గాని, రైతులకు ఇచ్చే విషయంలో నిర్దిష్ట కాల గడువు కానీ , జాప్యం జరగడానికి ఆస్కారం ఉందా అనే సందేహం లేవనెత్తారు. ఏ రకమైన జాప్యానికి ఆస్కారం లేదు, రైతులు మేము ఆయిల్‌పామ్ పెట్టుకుంటాం అని దరఖాస్తు పెట్టుకుంటే వారు దరఖాస్తు పెట్టిన నెల రోజుల లోపు వారికి ప్లాంట్ మెటీరియల్ ఇవ్వడం గానీ, డ్రిప్స్ ఇవ్వడం గానీ, పిట్స్ తీపియ్యడం గానీ, వారికి కావలసిన సలహాలు, సూచనలు వందశాతం ఒక నెల లోపు ఎన్స్యూర్ చేస్తున్నాము. గౌరవ శాసనసభ్యులు బాలరాజు గారు అడిగినట్లు మహబుబ్‌నగర్ జిల్లా వరకు 345 మంది రైతులకు గాను 1564 ఎకరాలు ఈ సంవత్సరంలో చేశాము, వనపర్తి జిల్లాలో 2600ఎకరాలు సాగు విస్తీర్ణం చేశాము.ఈ విధంగా జిల్లాల వారి పట్టిక సభ ముందు ఉంచడం జరిగింది. గతంలో రాష్ట్రంలో ఏ జిల్లాలో ఎంత సాగు విస్తీర్ణం ఉందనేది ఇప్పుడు ఈ సంవత్సరం మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఏ జిల్లాలో ఎంత సాగు విస్తీర్ణం జరిగిందనే విషయాన్ని మొత్తం పట్టికలో చూపించాము. దయచేసి సభ్యులు గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇంకొక విషయమేమిటంటే ఈ ఒక్క సంవత్సరమే కనుక తీసుకుంటే భారతప్రభుత్వం వారు ఆలస్యంగా గుర్తించిన కఠినమైన వాస్తవం ఏంటంటే, సగటున మనం దిగుమతి చేసుకునే వంటనూనెలు ఒక్కోసంవత్సరం లక్షా ముప్పై వేల కోట్లు, లక్షా ఇరవై వేల కోట్లు ఇక్కడ పండిన నూనె గింజల మీద ఆధారపడి ఉంటుంది.

11.00 ఉ. సాలీన సగటున లక్ష కోట్ల రూపాయల విలువైన వంట నూనెలను భారత ప్రభుత్వం ఇంపోర్ట్ చేసుకుంటుంది. ఇది ఎంతకాలమనే ప్రశ్న వచ్చినప్పుడు అంతిమంగా వాళ్లు గ్రహించి, నిర్ణయించింది ఏమిటంటే ఈ దేశంలో వంట నూనెల విషయంలో మనం స్వయం సమృద్ధి సాధించాలంటే కనీసం 65, 70 లక్షల ఎకరాలల్లో నూనె గింజల ఉత్పత్తి జరగాలి. అందులో ప్రధానమైన పంట ఆయిల్ పామ్‌గా ఉంటే సరిపోతుందని గుర్తించిన తర్వాత మనం ముందుగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎక్కువ చొరవతీసుకొని, గౌరవ ముఖ్యమంత్రిగారి సారథ్యంలో ఈ రాష్ట్రం అనుకూలమని చెప్పి ఈ రాష్ట్రానికి ప్రాజెక్టును అప్రూవ్ చేయమని కోరాము. కేంద్రం పెద్దగా ఇచ్చేది దీంట్లో ఏమీ లేదు. కాకపోతే ఈ ప్రాసెసింగ్, ప్రొడక్షన్ ప్రాసెసింగ్, రెగ్యులేషన్ అంతా ఒక యాక్టు ప్రకారం జరుగుతుంది. యాక్టు ప్రకారం జోనల్ అలాట్‌మెంట్ జరుగుతుంది. అయితే ఈ ఒక్క సంవత్సరంలో మొత్తం దేశంలో వంట నూనెలు సాగు అయిన విస్తీర్ణంలో 68 శాతం తెలంగాణలోనే సాగు అయింది. And in the rest of the Country it is 32%. ఓఈఆర్ (Oil Extraction Rate) ఏదైతే ఉంటుందో తెలంగాణలో ఇదివరకే వస్తున్న ఆయిల్‌పామ్ గెలల నుంచి ఉత్పత్తి అవుతున్న నూనెలో తెలంగాణ శాతం వచ్చేసి 19.32 శాతం, ఇది భారతదేశంలోనే నెం.1. మొత్తం దేశంలో తెలంగాణ ఆయిల్‌పామ్‌కు అనువైనది అనడానికి ఇది ఒక తాజా ఉదాహరణ.

మన స్వయంసమృద్ధి ఈ దేశ అవసరాలను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ప్రతి మనిషిసగటున ప్రతి రోజు తినే నూనె 30 గ్రాములు. భారతదేశంలో ఉండే మొత్తం జనాభా అవసరాలకు ఎంత నూనె అవసరం పడుతుంది అంటే సుమారు 26,00,000 మెట్రిక్ టన్నుల నూనె అవసరం. 26,00,000 మెట్రిక్ టన్నుల నూనెలు, తినే నూనెలు, అవి తొమ్మిది రకాల నూనెలు తమరికి తెలుసు, అందులో ప్రధానంగా మన దేశంలో ఎక్కువ పండే దాంట్లో మొదట వరుసలో సోయాబీన్, ఆ తరువాత ఆవాలు, ఆయిల్ పామ్ ఆ తర్వాత ఇతర నూనె పంటలు నువ్వులు, వేరుశనగ, కుసుములు ఇవన్నీ కూడా వస్తాయి. మన దేశంలో అవసరమైన నూనెల కంటే చాలా తక్కువ 26,00,000 మెట్రిక్ టన్నుల గాను మనకు అన్ని రకాల నూనె గింజల కలిపి భారతదేశంలో సాగవుతున్నది కేవలం 15,00,000 మెట్రిక్ టన్నులు మాత్రమే. సుమారు 11, 12 లక్షల మెట్రిక్ టన్నుల నూనెను, 9 రకాల తినే నూనెలు అవసరం పడితే విదేశాల నుంచి తెప్పించుకుంటున్నాము. దానికోసమే లక్షల కోట్ల రూపాయలు మనం కడుతున్నాము. అందుకే వంట నూనెల విషయంలో

స్వయంసమృద్ధి సాధించాలంటే మనం తెలంగాణ రాష్ట్రంలో కనీసం 20 లక్షల ఎకరాలల్లో ఈ సాగును చేపడితే రైతాంగానికి ఆర్థికంగా లాభసాటి పంట అవుతుంది, పంట మార్పిడి జరుగుతుంది, వాతావరణానికి అనుకూలము. మన రాష్ట్ర స్వయం పోషకత్వంతోపాటు భారతదేశ స్వయం పోషకత్వానికి వంట నూనెల విషయంలో మనం కాంట్రిబ్యూట్ చేసిన వాళ్లమవుతాము. దూరదృష్టితో నిర్ణయం తీసుకొని రాష్ట్రంలో ఇప్పటికే ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ తరఫున రెండు ఫ్యాక్టరీలు ఆల్‌రెడీ ఫంక్షనింగ్‌లో ఉన్నాయి. మిగతా ఫ్యాక్టరీలు మనం అలాట్‌మెంట్ ఇచ్చాము, వాళ్లందరూ కూడా ప్రైవేట్ లేదా ప్రభుత్వం భూములలో వాళ్ల ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం కోసం ముందుకు పోతున్నారు.

ఇటీవల కాలంలో గత కేబినెట్‌లో గౌరవ ముఖ్యమంత్రిగారికి దరఖాస్తులు వచ్చిన మూడు జిల్లాలలో ఇండస్ట్రీని ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ భూమిని ఇవ్వడం జరిగింది. అక్కడ ఫ్యాక్టరీలు వస్తున్నాయి, మిగతావి వస్తున్నాయి. వారు సూచించినట్లు పీరియాడికల్‌గా, రెగ్యులర్‌గా డిపార్టుమెంటు పరంగా రివ్యూస్ అవుతున్నాయి. వారు కోరేది ఏమిటంటే, ఆయా జిల్లా వారిగా ఏ జిల్లాలు అయితే ఈ ఆయిల్‌పామ్ జోనల్ ఫ్యాక్టరీ జోన్స్ అలాట్‌మెంట్ ఉందో ఆ జోనల్ పరిధిలో ఉండే గౌరవ ప్రజాప్రతినిధులందరి సమక్షంలో చేస్తే బాగుంటుందన్నారు. తప్పకుండా తరువాత సమావేశం జోనల్ జూరిస్‌డిక్షన్‌లో పెట్టి గౌరవ శాసనసభ్యులు, గౌరవ పార్లమెంటు సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులను కూడా ఇన్వాల్వ్ చేసి వాళ్లందరినీ కూడా ఆయా సమావేశాలల్లో, చర్చల్లో భాగస్వామ్యం చేస్తాము.

గౌరవసభ్యులు కొన్ని వివరాలు అడిగారు. మనం పంటకు ఏమిస్తావు, ఏం చేస్తావని అడిగారు. పంట ప్రారంభమైనప్పుడు నాలుగేళ్ల వరకు మొదటి సంవత్సరం ఇచ్చే ప్లాంట్ మెటీరియల్, పిట్స్, డ్రిప్‌తోపాటు వరుసగా మూడేళ్లు, మొదటి సంవత్సరం తర్వాత అంతర్ పంట కోసం ప్రతి ఎకరాకు, ప్రతి రైతుకి మనం రూ.4,200 ఇస్తాము. ఏ సామాజిక వర్గానికి చెందిన రైతులైనా అందరికీ సమానంగా ఇస్తున్నాము. డ్రిప్ అనేది ఎస్సీ, ఎస్టీ రైతులకు ఆల్‌రెడీ 95 శాతం సబ్సిడీతో ఉంది, ఆల్‌మోస్ట్ 100 శాతం ఇస్తున్నాము. 5 శాతం కూడా తీసుకోవడంలేదు. డ్రిప్ మీద ఇతర రైతాంగానికి ఇచ్చేదానికి భిన్నంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు మనం 100 శాతం సబ్సిడీ ఇస్తున్నాము. అంతర్ పంట కోసం సంవత్సరానికి రూ.4,200 ఇస్తున్నాము, ప్లాంట్ మెటీరియల్ కోసం మొదటి సంవత్సరం రూ.11,600లు, డ్రిప్ కోసం రూ.22,518లు ఇస్తున్నాము. డ్రిప్‌కు, ప్లాంట్ మెటీరియల్‌కు ఇచ్చేది మొదటి సంవత్సరం మాత్రమే. అంతర్ పంటకు ప్రతి ఏడూ రూ.4,200ల చొప్పున ఇస్తున్నాము. ఈ రకంగా వెరసి ఒక్క ఎకరాలో రైతు ఆయిల్ పామ్ సాగుచేసుకోవడం కోసం ప్రభుత్వం నుంచి మొత్తం నాలుగేళ్ల వరకు రూ.50,918లు ఈ రాష్ట్ర రైతాంగానికి మనం ఇస్తున్నాము. రైతులు చాలా పెద్ద ఎత్తున ముందుకు వస్తున్నారు. రాబోయే రోజులల్లో ఇంకా చాలా పెద్ద ఎత్తున ఈ పంటను ముందుకు తీసుకు వెళ్లడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవన్నీ కూడా మనం ప్రయత్నం చేస్తున్నాము. రెండు కంపెనీలు మాత్రమే చాలా స్లోగా ఉన్నాయి. రుచి సోయా, గోద్రెజ్ అనే రెండు కంపెనీలు మాత్రమే వాళ్లకు నిర్దేశించిన టార్గెట్‌ను చేయలేకుండా ఉన్నారు. ఆ రెండు కంపెనీలు స్పీడ్‌గా పోకపోతే చట్టపరమైన చర్యలు ఏం తీసుకోవాలి, వాళ్లను టర్మినేట్ చేయాలా, ఇంకొకరికి అలాట్ చేయాలా అనే విషయం ప్రభుత్వం పరిశీలనలో ఉంది. మిగతా కంపెనీలు అన్నీ కూడా యాక్టివ్‌గా ముందుకు పోవడం కోసం వాళ్లకు అవసరమైన అన్ని సపోర్టులను మనం అందిస్తున్నాము. ఈ పంటను సాగు చేయడం మూలంగా రైతాంగానికి ఆర్థిక లాభసాటి పంటనే కాకుండా వారి ప్రాంతంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా నీటి ఆదా అవుతుంది, కరెంటు ఆదా అవుతుంది, పెట్టుబడి ఆదా అవుతుంది. ఆదాయం రెండింతలు, మూడింతలు వస్తుంది. కాబట్టి అందరూ కూడా దీన్ని ప్రోత్సహించాలని మరొకసారి ఈ సభా వేదిక ద్వారా తమరి అనుమతితో విజ్ఞప్తి చేస్తున్నాను.

పోడు భూముల సమస్యలు

ప్రశ్న నెం.1077 (14) శ్రీ పోడెం వీరయ్య, శ్రీమతి దన్సరి అనసూయ, సర్వశ్రీ భట్టి విక్రమార్క మల్లు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాధవనేని రఘునందన్ రావు ఎమ్మెల్యేలు:- గౌరవనీయులైన షెడ్యూల్డు తెగల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ)మంచిర్యాల జిల్లా, దండేపల్లి మండలం, కోయపోచగూడ వద్ద పోడు సాగు రైతులను కొట్టి అరెస్టు చేసి, ఆదిలాబాదు జైలుకు పంపిన విషయం వాస్తవమేనా;

ఆ) పోడు రైతులకు పట్టా పాస్ పుస్తకాలు జారీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

షెడ్యూల్డు తెగల సంక్షేమ శాఖ మంత్రిగారు (శ్రీమతి సత్యవతి రాథోడ్) అ) దండేపల్లి మండలం, మాకులపేట గ్రామ పంచాయతి, కోయపోచగూడ గ్రామస్థులు కవాల్ పులుల అభయారణ్యంలో తాజాగా ఆక్రమణలకు పాల్పడుతున్నట్లుగా నివేదించడమయింది. తాజా ఆక్రమణలను నిరోధించడానికి అటవీ శాఖ 12 మంది వ్యక్తులపై అటవీ, వన్యప్రాణుల చట్టం క్రింద కేసులు నమోదు చేయడమైనది. పరిస్థితిని స్నేహపూర్వకంగా పరిష్కరించడానికి కౌన్సిలింగ్ ప్రయత్నాలను అటవీ, రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖల ద్వారా సంయుక్తంగా చేపట్టడమయింది.

ఆ)అవునండీ.

ఇ) పోడు రైతులకు పట్టా పాస్ పుస్తకాలను జారీ చేయడానికి ఈ క్రింది చర్యలను చేపట్టడమయింది.

2006, షెడ్యూల్డు తెగలు, ఇతర సాంప్రదాయక అటవీ నివాసుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టం ప్రకారం, 4,953 అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేయగా, 28 జిల్లాలలో వున్న 2,856 గ్రామ పంచాయతీలలో 4.14 లక్షల క్లెయిందారుల నుండి క్లెయిమ్‌లు అందాయి.

అటవీ హక్కుల కమిటీలు (ఎఫ్ఆర్‌సిలు) క్లెయిమ్‌లను పరిశీలించి, విస్తీర్ణాలను సర్వే చేసి, హద్దులను నిర్ధారించి సాక్ష్యాలను నమోదు చేయడమైనది.

గ్రామ సభలను నిర్వహించడమైంది. ఎఫ్ఆర్‌సి అభిప్రాయాలననుసరించి, తీర్మానాలను చేసి, సంబంధిత సబ్-డివిజనల్ స్థాయి కమిటీ (ఎస్‌డిఎల్‌సిలు)లకు సమర్పించడమయింది. సబ్-డివిజనల్ స్థాయి కమిటీలు కూడా తమ సమావేశాలను నిర్వహించాయి.

చట్టం, నియమావళిల ననుసరించి క్లెయిమ్‌లను ఖరారు చేసే ప్రక్రియ జిల్లా స్థాయి కమిటీల (డిఎల్‌సిలు) వద్ద ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయి.

శ్రీ పోడెం వీరయ్య :- అధ్యక్షా, తమరికి జన్మదిన శుభాకాంక్షలు. ఇప్పుడు మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం, కోయపోచగూడ గ్రామంలో జరిగిన ఈ సంఘటన గురించి ట్రైబల్ వెల్ఫేర్ మంత్రిగారు చెప్పారు.

11.10 ఉ. అక్కడ రకరకాలైన చట్ట వ్యతిరేక కార్యక్రమాలను చేయడం మూలంగానే 12 మంది గిరిజనులపైన కేసులు పెట్టడం జరిగిందనడం తప్పు, ఇది నిజం కాదు, శుద్ధ అబద్ధమని తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. అక్కడ మొత్తం 39 కుటుంబాలే ఉన్నాయి. వారందరు కూడా పోడు భూముల మీదనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. వారు అడవులల్లో ఎలాంటి దుస్సంఘటనలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయలేదని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి అదే విధంగా గిరిజన శాఖ మంత్రి గారికి కూడా తెలియజేస్తున్నాను.

మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఏ గ్రామంలో గాని ఏ జిల్లాలో గాని, ఏ మండలంలో గాని, ఏ గిరిజన ప్రాంతాలలో గాని చూస్తే దాదాపుగా 50 లక్షల మంది గిరిజన కుటుంబాలున్నాయి. ఇప్పటివరకు వారికి ఒక్కపాస్ పుస్తకం ఇచ్చిన సందర్భం లేదు. పోడు భూములకు సంబంధించి దరఖాస్తులు తీసుకున్నవి ఇంకా ప్రభుత్వం దగ్గర పరిశీలనలోనే ఉన్నాయి తప్ప ఎక్కడ కూడా వాటిని పరిశీలించి

గిరిజనులకు మేలు చేసిన దాఖలాలు లేవు. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు సంబంధించి తక్షణమే చర్యలు చేపట్టి గిరిజనులకు పోడు భూముల పట్టాలను తక్షణమే ఇవ్వాలని కోరుతున్నాను. ఉదాహరణకు నా నియోజకవర్గంలో మానగట్టు అనే గ్రామం ఉన్నది. వాళ్ల దగ్గర సర్వే చేశారు, అన్ని చేశారు కానీ ఇప్పటివరకు పట్టాలు మాత్రం ఇవ్వలేదు.

అదే విధంగా మా దుమ్ముగూడెం మండలంలో చింతగుప్ప అనే గ్రామం ఉన్నది. ఇలాంటి ప్రాంతాలలో నివసించే మా గిరిజనులందరూ పోడు భూములకు ప్రభుత్వం పట్టాలిస్తుందని ఎదురు చూస్తున్న సందర్భంలో ప్రభుత్వం ఇంకా దానిని తాత్సారం చేస్తూ 4 సంవత్సరాలు పూర్తయింది. ఎన్నికలకు ఇది చివరి సంవత్సరం కాబట్టి దయచేసి ఇప్పటికైనా అతి తొందరలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ ఏవైతే 12మంది గిరిజనుల మీద అక్రమంగా కేసులు పెట్టారో వాటిని ఎత్తివేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా అశ్వారావుపేట నియోజకవర్గంలో గిరిజనులకు మరియు ఫారెస్టు అధికారులకు జరిగిన కొట్లాటలో సంబంధిత ఫారెస్టు అధికారి మరణించడం జరిగింది. ఇలాంటి దుస్సంఘటనలు జరగడానికి రాష్ట్రప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సిన అవసరమున్నదని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, గిరిజన శాఖ మంత్రి గారికి తెలియజేస్తున్నాను. ఎప్పటిలోగా ఈ గిరిజనులకు సంబంధించిన పోడు భూముల సమస్యను పరిష్కరిస్తారనే ఒక నిర్ణీత తేదీని ఖరారు చేయాలని కోరుకుంటూ ఎన్నో పర్యాయాలు ఈ శాసనసభలో ముఖ్యమంత్రి గారిని అడిగితే ముఖ్యమంత్రి గారు కూడా వారే జిల్లాలవారీగా తిరిగి తప్పనిసరిగా గిరిజనులకు పోడు పట్టాలిస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వకపోవడం కూడా చాలా బాధాకరమని తమరి ద్వారా ఈ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను. నేనొక గిరిజనుడిగా, ఒక ఆదివాసీగా అడగాల్సిన బాధ్యత నాపైన ఉన్నందున అడుగుతున్నాను. కాబట్టి వీలైనంత త్వరగా సమస్య పరిష్కారం కోసం ఒక తేదీని ఖరారు చేసి చెప్పాల్సిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి డి. అనసూయ :- అధ్యక్షా, ముందుగా మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మంత్రిగారు చెప్పిన సమాధానం చూస్తే సామరస్యంగా దండపల్లి మండలంలోని కోయపోచగూడ ఇష్యూను మేం డీల్ చేశామంటే వాళ్లందరు కూడా ఆదివాసీ నాయకపోడుకు సంబంధించిన వారు. మహిళలను అదే పొలంలో బండబూతులు తిట్టి ఫారెస్టు రేంజర్, ఎఫ్‌డిఓ మరియు అక్కడున్న టీం ఒక దుశ్శాసన పర్వాన్ని కొనసాగించిందంతా టి.విలలో వచ్చింది. ఆ తరువాత నిరుపేదలైన వారు చిన్న, చిన్న గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న వారి మీద వన్యప్రాణి యాక్టును పెట్టి చిన్న, చిన్న పిల్లలను కూడా తల్లులకు దూరం చేసి జైలులో అన్ని రోజులు పెట్టడం సమస్య సామరస్యంగా పరిష్కరించినట్లు అవుతుందా అని అడుగుతున్నాను. అదే విధంగా నేను ప్రత్యక్షంగా ఇష్యూ జరిగిన దగ్గరికి వెళ్లి చూశాను, జైలుకు కూడా వెళ్లి చూశాను. వాళ్లు 2002 నుండి పోడు చేసుకున్నారు, తరువాత కేసు కూడా పెట్టబడింది, మధ్యలో ఆగిపోయింది. ఇప్పుడు మళ్లీ అత్యంత ఘోరంగా అంటే మరొక్కసారి ఆ జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు తెప్పించుకొని చూడాలని కోరుతున్నాను. మా జీవనమే అటవీ ప్రాంతం మీద ఆధారపడి సహజంగా దొరికే వాటిని తిని బ్రతుకు కొనసాగిస్తుంటాము. జన్నారం మండలం ఇందనపల్లిలో కొందరు చేపలు పట్టుకోవడానికి వెళితే వారి మీద కూడా కేసులు పెట్టారు, ఈరకంగా కేసులు పెట్టారని విలేఖరులు పత్రికలలో రాస్తే విలేఖరులపైన ఫైన్‌లు వేయడంతోబాటు కేసులు కూడా పెట్టడం జరిగింది. నేను ప్రత్యక్షంగా అక్కడికి వెళ్లి చూశాను కాబట్టి నాకు తెలుసు, మీరు కూడా ఆ సమాచారాన్ని తెలుసుకోవాలని కోరుతున్నాను.

నిన్న గాక మొన్న ఆసిఫాబాద్‌లో మా గిరిజనులకు గ్యాస్ కనెక్షన్‌లు లేక వంటచెరకు కోసం అడవికి కోవ లింభారావు

అనే వ్యక్తి వెళ్లాడని అతనిని కొడితే అతను ఆసుపత్రి పాలయ్యాడు. ములుగు, ఆదిలాబాద్, మహబూబాబాద్, ఉత్తర తెలంగాణలోని అటవీ ప్రాంతాలలోని గిరిజనులను అటవీ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. భద్రాది కొత్తగూడెంలో కూడా ఇబ్బంది పెడుతున్నారు. ఇది ఇద్దరి మధ్య సమస్య మాదిరిగా కాకుండా ప్రభుత్వం క్లారిటీగా ఇప్పుడు సాగులో ఉన్న భూముల జోలికి రావద్దని ఫారెస్టు అధికారులను ఆదేశించాలని కోరుతున్నాను. ఆ తరువాత చట్టం తెస్తారా లేదంటే భవిష్యత్తులో అధికారంలోకి వచ్చే ప్రభుత్వం తెస్తుందా అనేది చూద్దాం. 2006 వరకు మా కాంగ్రెస్ పార్టీ చట్టాన్ని తెచ్చింది. 2009 నుంచి దున్నుకునే వాళ్లకు కూడా చట్టాన్ని తేండని మేం భవిష్యత్తులో ఒక అప్పీల్ చేస్తాము. కాబట్టి రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా ఒక నిర్ణయం తీసుకోవాలి తప్ప గిరిజనులను కొట్టి, ఇబ్బంది పెట్టి వాళ్లను అడవుల్లో ఉండొద్దని అంటే వారు ఎక్కడికి పోవాలి, ఎవరికి చెప్పుకోవాలి. ప్రభుత్వం, పోలీసులు, ఫారెస్టు అధికారులు అందరూ ఒకటై చిన్నా, చితక, బలహీన వర్గాల మీద పేదల మీద, దళితుల మీద, ఆదివాసీల మీద ఈ రకంగా కొడుతుంటే అలాంటి వారి మీద ఎస్.సి., ఎస్.టి కేసులు పెట్టాలి, ఎందుకు పెట్టరని అడుగుతున్నాను. అడవులలో ఘర్షణలు జరిగినప్పుడు వాళ్లకేమో వీడియోలు ఉంటాయి, మా గిరిజనులను కొట్టినప్పుడు మాత్రం వీడియోలు ఉండవు కాబట్టి ఈ సమస్యను సానుకూలంగా అర్థం చేసుకొని సమస్య పరిష్కరించాలి. ఎలాగూ ప్రభుత్వం కూడా పోడు భూముల సమస్యను పరిష్కరిస్తామనే ఒక మాట చెబుతున్నందున ఒక ఆర్డర్ పాస్ చేసి సమస్య పరిష్కరించాలని కోరుతున్నాను. ఇప్పటివరకు సాగులో ఉన్న భూములను మాత్రం దున్నుకోనివ్వండి, కొత్తవి కొట్టనివ్వకండి. బుల్డోజర్లు పెట్టి మా గిరిజనులను ఇబ్బంది పెట్టడం కరెక్టు కాదు....

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి :- అధ్యక్షా, ముందుగా మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పోడు భూముల సమస్య పరిష్కారం కోసం గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇటీవల తగు ఆదేశాలివ్వడం వల్ల గ్రామాలలో ఎఫ్ఆర్‌సి కమిటీలు ఏర్పాటై రాజకీయాలకు అతీతంగా నిజమైన పోడు హక్కుదారులు ఎవరైతే ఉన్నారో మా నర్సంపేట నియోజకవర్గంతోబాటు, వరంగల్ జిల్లాతోబాటు తెలంగాణ వ్యాప్తంగా ఎఫ్ఆర్‌సి కమిటీలు పోడు హక్కుదారులు ఎవరని గుర్తించడం జరిగింది. ఎఫ్ఆర్‌సి కమిటీ గుర్తించినటువంటి వారందరూ సబ్ డివిజనల్ లెవల్ కమిటీలలో కూడా వారిని గుర్తించి తదుపరి చర్యల కోసం డిఎల్‌సి కూడా సిఫార్సు చేసిన తరువాత రేపో, మాపో హక్కు పత్రాలు వస్తాయని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చేతుల మీదుగా తీసుకుంటామని రైతులందరూ ఎదురు చూస్తున్నారు కాబట్టి తప్పకుండా ఆ కార్యక్రమాన్ని చేపడతారనే విశ్వాసం మాకున్నది.

ఇందులో భాగంగా గౌరవ మంత్రిగారిని ఒక క్లారిఫికేషన్ అడుగుతున్నాను. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒకసారి హక్కు పత్రాలు ఇచ్చామని పదే, పదే మాట్లాడుతున్న వాళ్లు కూడా ఒకసారి పునరాలోచన చేయాలి. గతంలో ఇచ్చిన హక్కు పత్రాలు ఏ రైతు ఎక్కడైతే సేద్యం చేసుకున్నాడో అక్కడే సేద్యం చేసుకుంటున్నాడు గాని హక్కు పత్రంలో చూపెట్టిన బ్లాక్ వేరు, లాంగిట్యూడ్, ల్యాటిట్యూడు వేరు. గతంలో పాలకులు డీటైల్డ్ సర్వే చేయకుండా గతంలో పాత హక్కు పత్రాలు ఇవ్వడం వలన ఫారెస్టు అధికారులు అక్కడ కరెంటు సప్లై చేయాలన్నా, బోరుబావి తవ్వాలన్నా అభ్యంతరాలు వ్యక్తం చేయడం ద్వారా పూర్వం హక్కుపత్రాలు తీసుకున్న వాళ్లకు కూడా ఇబ్బందులున్నాయి. ఆనాడు ఓట్లు దగ్గరికొస్తున్నాయని కేవలం ఓట్ల కొసమే ఇచ్చారు. కానీ ఈ ప్రభుత్వం డిటైల్డ్ సర్వే చేసి ఎఫ్ఆర్‌సి కమిటీ స్వయంగా ఎవరైతే కాస్తు చేసుకుంటున్నారో వారి కన్‌సెంటు మేరకే సర్వే చేయడం జరిగింది. అయితే, పూర్వం ఇచ్చిన హక్కు పత్రాలు ఏ రైతుల దగ్గరనైతే ఉన్నాయో ఆయా రైతుల వివరాలను సేకరించి వారు దున్నుకునే దగ్గరనే మళ్లీ హక్కు పత్రాలను ఒకసారి సమీక్షించాల్సిన పరిస్థితి ఉన్నది. ఎందుకంటే ఎప్పటికి కూడా క్షేత్రస్థాయిలో రైతులు, ఫారెస్టు అధికారుల మధ్య సమన్వయ లోపం రావడానికి అది ప్రధాన

కారణం అయినందున క్షేత్ర స్థాయిలో సమీక్ష చేయాలి. మా దగ్గర 65 గ్రామాలుంటే ఈ 65 గ్రామాలకు సంబంధించిన క్షేత్రస్థాయి సమీక్షలలో నేను ప్రత్యక్షంగా పాల్గొన్నాను. చాలామంది రాతపూర్వకంగా ఫిర్యాదులిచ్చారు. ఆ ఫిర్యాదులన్నింటిని జిల్లా కలెక్టరు గారికి, జిల్లా డిఎఫ్ఓ గారికి కూడా రాతపూర్వకంగా ఇచ్చాము. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్య. పూర్వం ఇచ్చినటువంటి హక్కు పత్రాలు ఏ అక్షాంశాలు, రేఖాంశాల మధ్య రైతులు సేద్యం చేసుకుంటున్నారో మరొక్కసారి సమీక్ష చేసి, రీ సర్వేచేసి మళ్లీ కాస్తులో కూర్చోబెట్టే ప్రక్రియను చేపట్టాలని గౌరవ మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీమతి సత్యవతి రాథోడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు పోడెం వీరయ్య గారు, సీతక్క గారు, సుదర్శన్‌రెడ్డి గారు కొన్ని సూచనలు చేశారు. వారికి ఎంత ఆవేదన ఉంటుందో మాకు కూడా అంత ఆవేదన ఉంటుంది. ఎందుకంటే మేమందరం కూడా అడవి బిడ్డలం, వాళ్లకే హక్కు ఉన్నట్లు, వాళ్లకే ప్రేమ ఉన్నట్టు మాట్లాడుతున్నారు, అది సరైంది కాదు. సుదర్శన్‌రెడ్డి గారు చెప్పినట్లుగా 2006లో చట్టం వస్తే 2008 09 ఎన్నికల ముందు దానిని పంచే ప్రయత్నం చేసి సరైన హద్దులు నిర్ణయించకవాళ్లు ఎక్కడ ఉన్నారనేది కూడా వారికి తెలియనందుకు ఇంకా మరింత పోడు జరిగే ఆస్కారం ఏర్పడింది. ఏదైతే దండేపల్లిలో ఈ సంఘటన జరిగిందో అది అభయారణ్యం.

11.20 ఉ. కాబట్టి, అనేకసార్లు అటవీశాఖ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు కౌన్సిలింగ్ చేసి నచ్చజెప్పినా, వారు వినకుండా తిరిగి అలా చేస్తున్నప్పుడు కేసులు నమోదు అయినట్లుగా నివేదికలు ఉన్నాయి. కేసులు ఎత్తివేయడానికి గానీ, లేదంటే వారిమీద ఎలాంటి చర్యలు లేకుండా చేసే ప్రయత్నం మా శాఖ చేస్తుందని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ పోడెం వీరయ్య గారు మాట్లాడుతూ, దుమ్ముగూడెం మండలంలో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు అందజేసినా కూడా పనులు సాగనీయకుండా అడ్డుకుంటున్నారని అన్నారు, తప్పకుండా దానిని కూడా సమీక్షిస్తాము. హద్దులు సరిగ్గా నిర్ణయించకపోవడం వల్ల, ఇచ్చింది ఒకదగ్గర, సాగు చేసుకుంటుంది మరో దగ్గర. కాబట్టి, ఇబ్బందులు వస్తున్నాయి. కాబట్టి, దానిపైన కూడా సమీక్షిస్తామని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. జిన్నారంలో కూడా చేపలు పట్టేందుకు వెళ్లే వారిమీద కేసులు పెడుతున్నారని చెప్పారు. ఆ విషయంపై నివేదిక తెప్పించుకొని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి గారు అన్నట్లు, గతంలో ఇచ్చిన మూడు లక్షల పదివేల ఎకరాలకు ఆర్ఓఎఫ్ఆర్ ఇస్తే రైతుబంధు అలాగే ఎవరైనా దురదృష్టం కొద్ది చనిపోతే రైతుబీమా, ఆ భూముల్లో వ్యవసాయం చేసుకోడానికి గిరి వికాస్ పథకం ద్వారా త్రీఫేజ్ కరెంట్, బోర్లు ఇస్తున్నాం. కానీ, నిజంగా వారన్నట్లుగా ఆరోజు రెండు ఎకరాలు, మూడు ఎకరాలు తీసుకున్న వాళ్లు ఇప్పుడు ఇంకా ఐదారెకరాలు పెంచుకుంటున్నారు. వాళ్లకే ఎందుకు అన్ని ఉండాలి, మాకు ఎందుకు ఉండకూడదు? ఇది మాదీ, మీది అని చెప్పి వాళ్లల్లో కూడా అంతర్గతంగా గొడవలు ఉన్నాయి. తప్పకుండా వాటిని కూడా తిరిగి రీసర్వే చేస్తాం, హద్దులు నిర్ణయిస్తామని తెలియజేస్తున్నాను. నిన్ననే నేను సభా ముఖంగా తెలియజేశాను. ఎంత వీలైతే అంత తొందరగా పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు :- అధ్యక్షా, ఈ పోడు భూములు, అటవీ భూములు వాటి పరిరక్షణ, ప్రపంచమంతా కూడా గ్లోబల్ వార్మింగ్ అనే అనేక రకాల విపత్కర పరిస్థితులు వస్తున్నాయి అని చెప్పి మాట్లాడుతున్నటువంటి సందర్భంలో మనమంతా కూడా గమనిస్తున్నాం. కార్బన్ గ్యాసెస్‌ను తగ్గించడానికి అంతర్జాతీయ స్థాయిలో యుఎన్ఓలో ప్రత్యేకమైన ఫండ్స్ పెట్టి రేడియేషన్ లెవెల్ తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఇక్కడ మనందరం గిరిజనుల గురించి మాట్లాడటం చాలా తేలిక, చాలా తమాషాగా ఉంటుంది. అందంగానే అనిపిస్తుంది. ఎవరేమైనా మాట్లాడవచ్చు, అందరం కూడా మాట్లాడవచ్చు. గతంలో పోడెం వీరయ్య గారు, నేను

భద్రాచలం వెళ్లినప్పుడు అక్కడ కలిస్తే నేను చెప్పాను. పోడు భూములంటే, పోడు భూములేదో గిరిజనుల హక్కులాగా మాట్లాడుతున్నారు మీరు, హక్కు కాదండీ అది, ఒక రకంగా చెప్పాలంటే ఆక్రమణ, దురాక్రమణ. మేము అటవీ బిడ్డలం కాబట్టి మాకు ఇవ్వాలంటే, మరి మొత్తం అడవులు నరికేస్తే పీడ పోతుంది కదా అధ్యక్షా, ఇంకేముంటుంది. అడవి అంతా కొట్టేసి మరి అందరికీ పంచేస్తే అయిపోతది, అంతేకదా. నేను ఏమంటున్నానంటే, గతంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు సరియైన పంథాలో, సరియైన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ఇదో పెద్ద కాంప్లికేటెడ్ ఇష్యూలాగా తయారైపోయింది. కొన్ని పార్టీలకు ఇదొక ఆట వస్తువులాగా కూడా తయారైపోయింది. మాట్లాడితే పోడు భూమి అని నలుగురిని వేసుకొని కలెక్టరేట్ ముందు ధర్నాలు చేయడం, జండాలు పట్టుకోవడం, వాళ్లేదో హీరోలం అన్నట్లుగా ప్రవర్తించడం అంతా జరుగుతోంది.

రెండవది ఏమంటే–శాసనసభ్యులుగా, ఒక రాష్ట్రాన్ని నడిపేటువంటి పెద్దలుగా మనమీద ఒక బాధ్యత కూడా ఉంటుంది. తప్పకుండా గిరిజనులు అడవి బిడ్డలు, వాళ్ల హక్కులు కాపాడవలసిందే, వాళ్లమీద ఎవరూ దౌర్జన్యం చేయకుండా చూడాల్సిందే, అందులో ఎవరికీ సందేహం ఉండదు. కాబట్టి, అక్కడ ఒపీనియన్‌లో క్లాష్ లేదు. కానీ, రాష్ట్రంలో అటవీ సంపద ఉండాలా, కనుమరుగు కావాలా? This is the point. మీరందరు చూస్తున్నారు. బ్రెజిల్, చైనా తరువాత చాలా కష్టపడి, నిబంధనలు పెట్టి సర్పంచ్‌లకు, కౌన్సిలర్లకు, మున్సిపల్ ఛైర్మన్‌లకు మీ ఉద్యోగాలు పోతాయనే స్థాయిలో ఇదే సభలో చట్టం చేసి, పంచాయతీరాజ్ కార్యదర్శులకు ప్రొబేషన్ పెడితే తప్ప, మనం మొక్కలు నాటలేని పరిస్థితి ఏర్పడ్డది.

మొత్తం అడవులు ఎవరి పుణ్యంతో నాశనమైనాయో, మనం ప్రయాణం చేసినటువంటి ఈ నర్సాపూర్‌లో ఎటువంటి సినిమా షూటింగ్స్ అవుతుండెనో, మనందరి కండ్ల ముందనే, మనందరి సాక్షిగానే నర్సాపూర్ అటవీ ప్రాంతం ఏవిధంగా ఎడారైపోయిందో మనందరం కండ్లారా చూశాం. మొత్తం దానినంతా తిరిగి rejuvenate చేయాలని చాలా అద్భుతమైన కృషి రాష్ట్ర ప్రభుత్వం చేస్తా ఉంది. దానికి అనేకమైనటువంటి అవార్డులు వచ్చాయి. అంతర్జాతీయంగా రాష్ట్రానికి పేరు, ప్రతిష్టలు పెరిగాయి. అనేక వేల కోట్ల రూపాయలు దానిమీద ఖర్చు చేస్తున్నాం. తిరిగి చాలా గొప్పగా అడవులను పునరుజ్జీవింప చేసే ప్రక్రియ జరుగుతా ఉంది. దానిమీద National Forest కు సంబంధించినటువంటి శాఖ గానీ, అంతర్జాతీయ స్థాయిలో గానీ, 7.8% green coverage తెలంగాణలో పెరిగిందని చెప్పి మనకు ప్రశంసలు ఇస్తున్నారు.

నేను ఒకటే మాట మనవి చేస్తున్నాను. నా దగ్గరికి కమ్యూనిస్టు మిత్రులు వచ్చినప్పుడు గానీ, మిత్రులు భట్టి విక్రమార్క గారు వచ్చినప్పుడు గానీ చెప్పాను. పోడు భూముల విషయంలో మాకు ఒక స్పష్టత ఉంది. గిరిజనులకు తప్పకుండా, ఇప్పుడు ఏదైతే వారు సాగు చేసుకుంటున్నారో వాళ్లకు ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు, తప్పకుండా ఇస్తాం. సర్వే కూడా చేశాం. సిద్ధంగా పెట్టాం. తమరికి కూడా తెలుసు అధ్యక్షా, కొన్ని సమావేశాల్లో తమరు కూడా ఉన్నారు. ఎందుకంటే, తమరి జిల్లాలో, తమరి నియోజకవర్గంలో కూడా ఈ సమస్య ఉంది. పోడు వ్యవహారం ఇదేవిధంగా కొనసాగుతుండాలా లేక దీనికైనా ముగింపు రావాలా? అందుకే ఇటీవల హైదరాబాద్‌లోని ఎన్‌టిఆర్ స్టేడియంలో మా గిరిజన శాఖ మంత్రి గారు, ఇతర మిత్రులంతా కలిసి నిర్వహించినటువంటి, ఈమధ్యన గిరిజన పెద్దల యొక్క మీటింగ్ జరిగితే నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. మనం భావించినట్లుగానే మన రాష్ట్ర రెవెన్యూ బాగుంది. మన స్థితిగతులు బాగున్నాయి. ఈ పోడు భూముల పంపిణీ తరువాత ఎవరైనా ఇంకా భూమి లేకుండా, భుక్తి లేకుండా, ఎటువంటి అవకాశాలు లేకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా గిరిజన బిడ్డలు గనుక మిగిలి ఉంటే, దళితబంధు తరహాలో గిరిజన బంధు పథకాన్ని కూడా ప్రారంభిస్తామని నేనే స్వయంగా ప్రకటించాను. ఈ రాష్ట్రంలో గిరిజనులు వేరు, వాళ్లు వేరు, ముస్లింలు వేరు, హిందువులు వేరు అని

కొందరికి ఉంటాయి గానీ అవి మాకు లేవు అధ్యక్షా, మాకు బేషజాలు లేవు. తెలంగాణలో ఉన్న ప్రతి బిడ్డ తెలంగాణ బిడ్డనే. ఎవరమైనా, ఎవరైనా అందరూ అభివృద్ధి అయితేనే తెలంగాణ అభివృద్ధి అయితదని మా ఉద్దేశం. కుండ బద్దలు కొట్టినట్లు అనేకసార్లు దశాబ్దాల తరబడి ఇక్కడ చెబుతా ఉన్నాం. ఉద్యమ సందర్భంలో అదే చెప్పాం, ఇప్పుడు కూడా అదే చెబుతున్నాం. ఖచ్చితంగా మేము సర్వే చేస్తే అధ్యక్షా, సుమారు పదిన్నర, పదకొండు లక్షల ఎకరాల భూమి, అటవీ శాఖ వాళ్లకు నేను కౌన్సిలింగ్ చేశాను. వాళ్లకు నేను సీరియస్‌గా చెప్పాను. ఏం చెప్పానంటే, అధ్యక్షా, ఒక లెక్కలో ఏందంటే, అంతపోను 66 లక్షల ఎకరాల భూమి మన రాష్ట్రంలోఅటవీ భూమి ఉందని ఒక లెక్క. ఈ 66 లక్షల ఎకరాలల్లో మీరు అడవిని కాపాడాలంటే నేను వాళ్లకు చెప్పిందేమంటే మీరు పిచ్చి బేషజాలు పెట్టుకొని, గిల్లి కజ్జాలు పెట్టుకొని, వారిని ఇబ్బందులు పెడితే ఆ గిరిజనులు వచ్చి ఎమ్మెల్యేల మీద పడితే, ఎమ్మెల్యేలు వచ్చి మంత్రి మీద పడితే, మంత్రులు వచ్చి మా మీద పడటం అనేది బాగుండదు కాబట్టి ఒకసారి నిర్ణయం చేసి చేద్దామని చెప్పాను.

ఇప్పుడు మన చీఫ్ సెక్రటరీగారే ఫారెస్టు సెక్రటరీగా కూడా ఉన్నందున వారి ఆధ్వర్యంలోనే మొత్తం ఎంక్వైరీ జరిగి సర్వే కూడా అయిపోయింది. గ్రామ కమిటీలు, మండల కమిటీలు, జిల్లా కమిటీలు, డివిజన్ కమిటీలు అయిపోయి జిల్లా కలెక్టర్లు కూడా పూర్తిగా ఫైనల్ నివేదికలను సిద్ధం చేసి పెట్టారు. కానీ, మేం ఆ గిరిజనులకు పట్టాలు ఇవ్వమని, ఈ విషయంలో కఠినంగా చెబుతున్నాను. ఈ విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలియాలని నేను మీ పర్మిషన్ తీసుకొని మాట్లాడుతున్నాను. మేము ఇవ్వం గాక ఇవ్వం. ఎప్పటి వరకు ఇవ్వమంటే సర్పంచి స్థాయి నుంచి అక్కడ ఉండబడే సర్పంచి, ఎంపిటిసి, అక్కడ ఉండబడే గిరిజన ప్రతినిధులు, అఖిలపక్ష రాజకీయ నాయకులు సంతకాలు పెడితేనే, no further పోడు భూములు, ఇక భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో అడవుల నరికివేత ఉండదని ఒప్పుకుంటేనే ఈ పదకొండున్నర లక్షల ఎకరాల పోడు భూములను పంపిణీ చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఎవరైతే గిరిజనులు ఈ రోజు వరకు భూములు దున్నుకుంటున్నారో వారి గురించి నాకు కొంత మంది చెబితే నేను కొంచెం లిబరల్‌గా పొమ్మని కూడా మా అధికారులకు చెప్పడంతోబాటు చాలా విషయాలు కూడా చెప్పడం జరిగింది. కొన్ని స్ట్రాటజీలు కూడా చెప్పాం. నిజంగా కూడా గిరిజనులు బ్రతకాలనే ఆరాటం మాకు కూడా ఉన్నది. కొంత మంది ఇంకా చాలా దుర్మార్గంగా పనిగట్టుకొని ఛత్తీస్‌ఘడ్ నుంచి గుత్తికోయలను తీసుకొచ్చి రాత్రులు, రాత్రులు అడవులను నరకడమే కాకుండా వారు చాలా దుర్మార్గంగా వయలెంటుగా అటవీ అధికారులను కూడా నరికేస్తున్నారు.

ఇందాక ఒక ఎమ్మెల్యే గారు మాట్లాడుతుంటే నేను నా ఛాంబర్‌లో కూర్చొని విన్నాను. తమరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి సభకు వచ్చే ముందు నా ఛాంబర్‌లో కూర్చొని టి.వి చూస్తుంటే వారు ఎవరినో కొట్టారు, హింసించారని చెబుతున్నారు. మరి చనిపోయిన ఫారెస్టు అధికారి శ్రీనివాసరావును ఎవరు చంపారు? ఆ విధంగా అటవీ అధికారుల మీద దాడి చేసి చంపేయవచ్చా? దానిని మనం సమర్థిద్దామా అని అడుగుతున్నాను. ఎవరైనా మన బిడ్డలే కాబట్టి తప్పకుండా గిరిజనులకు న్యాయం చేసేది చేద్దాం. ఇది న్యాయమా, అన్యాయమా అనేది కాదు. వాస్తవానికి వారు అడిగేది న్యాయపరమైన డిమాండు కూడా కాదు. అటవీ భూములను నరికేసి వారికి పట్టాలివ్వాలంటే ప్రభుత్వం ఎలా ఇస్తుంది? వాస్తవానికి చెప్పాలంటే ఇది చట్ట వ్యతిరేకమైనది. ఒకవేళ ప్రభుత్వం దయదలిచి ఇస్తే దానిని తీసుకోవాలి. మేం ఎంతవరకు దయదలిచామంటే.. మిత్రులు మా ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్నగారు, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గారు, మా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుగారు ఇంకా ఇతర ప్రాంతాల గిరిజన ఎమ్మెల్యేలు, వరంగల్ జిల్లా ఉట్నూరు ప్రాంతానికి చెందిన ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలందరూ కలిసి నా దగ్గరికి వచ్చి ఒత్తిడి పెట్టారు. గతంలో వారికి ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలిచ్చారు,వారికి రైతుబంధు

ఇవ్వాలి, సహాయం చేయాలని చెబితే మేము లిబరల్‌గా ముందుకుపోయి రైతుబంధు ఇచ్చి కూడా ఆదుకుంటున్నాము. ఈమధ్య కాలంలో నాకు ఎవరు రెకమెండ్ చేయలేదు అధ్యక్షా, ఎవరు దరఖాస్తు కూడా ఇవ్వలేదు. నేనే కోపానికి వచ్చి అప్పుడు సోమేశ్ కుమార్ గారు చీఫ్ సెక్రెటరీగా ఉన్నారు.

11.30 ఉ. నేనే వారిని పిలిపించి ఎక్కడైతే గిరిజన ఆవాసాల్లో త్రీ ఫేజ్ కరెంటు లేదో, దానికై 400 కోట్ల రూపాయలు శాంక్షను చేశాను. భద్రాచలం నియోజకవర్గం ప్రాంతంలో కావచ్చు, గిరిజన ఆవాసాలల్లో త్రీ ఫేజ్ కరెంటు కోసం 400 కోట్ల రూపాయలతో పైలట్ ప్రాజెక్టు పెట్టి నేనే మానిటర్ చేసి వారందరికీ త్రీ ఫేజ్ కనెక్షన్లు ఇప్పించాము. దగ్గర దగ్గర అవి పూర్తి కూడా అవుతున్నాయి. ఇందాక మంత్రిగారు గిరిజనుల వికాసం కోసం ఏమి చేస్తున్నామో వివరించారు. గౌరవ సభ్యులతో నా మనవి ఏమిటంటే, ఇప్పుడు సర్వే చేయబడ్డ పదకొండు, పదకొండున్నర లక్షల ఎకరాల పోడు భూములను మీ సమక్షంలోనే మనందరం కలిసి పంచిపెడదాము. ఫిబ్రవరి మాసంలో మేము ఈ కార్యక్రమాన్ని పెట్టుకున్నాము. ఫిబ్రవరిలో ఏదో ఒక వారంలో మన అసెంబ్లీ ముగిసిన తరువాత.. నా ఉద్దేశం ఏంటంటే ఒకసారి అఖిలపక్షసమావేశం ఏర్పాటుచేసి.. ఇంకో లెక్కకూడా తేలాలి అధ్యక్షా. మేము అందరియొక్క అభివృద్ధి కోరతాము. ఏదో ఆకతాయిగా ఎలక్షన్ల కోసం తూతూ మంత్రంగా ఎలక్షన్లు వస్తున్నాయి కాబట్టి పోడు భూములకు సర్టిఫికెట్లు, ఒక్క ఎకరానికి 10 ఎకరాలని సర్టిఫికెట్లు ఇవ్వడం ఇలా దందాలు మేము చేయము. గతంలో చేశారు, దాని పెంటంతా ఇంతున్నదిప్పుడు. ఎవరు చేశారో, ఏ పార్టీలు చేశారో, ఎవరు కారకులో అందరికీ తెలుసు. ఏ విధంగా ఇష్టం వచ్చినట్టు పట్టాలు ఇచ్చారో, ఎట్లా ప్రజలను మోసగించారో అవన్నీ చరిత్రలు ఉన్నాయి. మేము ఆ విధంగా చేయదలచుకోలేదు. మేము చేయదలచుకున్నదేంటంటే, ఇది షెడ్యూల్డ్ ట్రైబ్, షెడ్యూల్డ్ ట్రైబ్ అంటే జనాభా గణన ఉంది, వీళ్ళ కుటుంబాల సంఖ్య ఉంది. కాబట్టి ఈ పోడు భూములు కావచ్చు, లేదా వంశపారంపర్యంగా వారి తాతలు, తండ్రులు సంపాదించిన సొంత ఆస్తుల భూములు కావచ్చు, ఇప్పుడు ఈ పదకొండున్నర లక్షల ఎకరాల పోడు భూములు ఇచ్చిన తరువాత, భూమి కలిగినటువంటి గిరిజనులు ఎందరు, పదకొండున్నర లక్షల ఎకరాల పోడు భూములే ఇవ్వము మేము., పోడు భూములిస్తాము, దానికి కరెంటు కనెక్షను ఇప్పిస్తాము. దానికి రైతు బంధు కూడా ఇస్తాము. That is our commitment. మేము ఆ విధంగా ఇస్తాము. ఏదో తమాషాకు చేసేటువంటి రకం కాదు మేము. మేము భయపడము అధ్యక్షా. సత్యాన్ని, వాస్తవాన్ని కుండ బద్దలు కొట్టినట్టు ప్రజలకు మేము చెపుతాము. మేము ఓట్ల కోసం ఒకమాట, ఓట్లప్పుడు ఒకమాట, ఓట్ల తెల్లారి ఒకమాట మాట్లాడే బాపతు పార్టీ కాదు మాది. మాకు ఆ అవసరం కూడా లేదు. కాబట్టి మేము స్పష్టంగా మనవి చేస్తున్నాము. ఫిబ్రవరి నెలాఖరులో తప్పకుండ పోడు భూముల పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తాం. పోడు భూమిలీయడమే కాదు వారికి రైతుబంధు సదుపాయాన్ని కూడా కల్పిస్తాం. వారికి కరెంటు సదుపాయాన్ని కూడా కల్పిస్తాం. అవసరమైతే గిరివికాసం కార్యక్రమం క్రింద తీసుకుని వాటికి నీటి సరఫరా సదుపాయం కూడా కల్పిస్తాం. ఇవన్నీ చేస్తాం కానీ వారు మాకు వ్రాతపూర్వకంగా ఏమివ్వాలంటే.. ఏ గిరిజన బిడ్డలైతే పోడుభూములు పొందుతారో వాళ్ళే అడవిని కాపాడే కాపలాదారులు కూడా కావాలి. మన అటవీ సంపదను కాపాడే కాపలాదారులు కూడా వాళ్ళే కావాలి. వాళ్ళతోని కూడా మేము వ్రాతపూర్వకంగా తీసుకుంటాము అధ్యక్షా. వాళ్ళు మళ్ళీ అడవులను కొడితే, వాళ్ళ పట్టాలను కూడా క్యాన్సిల్ చేస్తామని కూడా నేను చెప్తున్నాను. నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. దీనికి ఎక్కడో ఒక దగ్గర ముగింపు రావాలి. మనం రాజకీయాలు చేసుకోవచ్చు, రాజకీయాలకు 66 అంశాలున్నాయి. వాటిమీద చేసుకోవచ్చు. కానీ ప్రత్యేకంగా పోడు భూములే తప్ప ఇంకేమీ లేదు, రాజకీయంగా అంతా

అయిపోయింది. కొన్ని పార్టీలు ఉన్నాయధ్యక్షా, వారికి ఏమి పనిలేదు. అన్నీ ఇష్యూలు అయిపోయాయి, ఇక ఈ పోడు భూములని జెండాలు పట్టుకుని కలెక్టరేట్ల దగ్గర ధర్నా, మంత్రిపోతే ధర్నా, ఎం.ఎల్.ఏ పోతే ధర్నా, ఇదో పెద్ద డ్రామాలాగ తయారుచేశారు. ఇదొక అంశం. రెండవ అంశం అధ్యక్షా, నేను ఇక్కడ తప్పకుండా చెప్పాలి. టైం టు టైం మాకు కూడా ఇన్ఫర్మేషను వస్తా ఉంటది. మా ఎం.ఎల్.ఏ కోనప్ప గారి బ్రదర్‌కూడా ఒక దగ్గర ఇంటర్‌ఫియర్ అయితే అటవీ అధికారులు ఆయనమీద కూడా కేసు పెట్టి జైలుకు పంపారు. వాళ్ళ దురుసు ప్రవర్తన కూడా కొంత ఉంది. తప్పకుండా ఉంది. నేను గతంలోనే గట్టిగా చెప్పాను, మళ్ళీ కూడా చెపుతాను. నేనేమంటున్నానంటే ఇప్పుడు ఇచ్చే పోడుభూములు, గతంలో ఆక్రమించుకుని ఇవ్వబడిన ఆర్.ఒ.ఎఫ్.ఆర్ పట్టాలు వెరసి ఎన్ని లక్షల ఎకరాలల్లో పోడు భూములు ఉన్నాయి? ఒకసారి లెక్క చూసుకుని ఇద్దాము. దాన్ని అసెంబ్లీలో చెపుదాము. గౌరవ శాసనసభ్యులందరికీ ఉత్తరాలు రాద్దాము. ఆ పద్ధతిలో చెప్పిన తరువాత ఒక గజం అటవీ భూములను కూడా ఎవ్వరూ కూడా ఆక్రమించడానికి వీలులేదు. దాన్ని మాత్రం ప్రభుత్వం అంగీకరించదు. ఎందుకంటే వాతావరణ సమతుల్యం దెబ్బతింటే, వర్షాలు పడకపోతే, ఆ గ్రీన్‌కవర్ లేకపోతే, మొత్తం వన్య ప్రాణులన్నీ నశిస్తే మొత్తం మన సమాజానికే పెద్ద ప్రమాదం కాబట్టి మా కమిట్మెంటు ఏంటంటే అటు అడవుల పరిరక్షణ జరగాలి, ఇటు ప్రజలను కాపాడుకోవాలి.

ఇంకొక్క మాట నేను మళ్ళొక్కసారి చెపుతున్నాను. మళ్ళీ మళ్ళీ చెపుతున్నాను. ఈ పోడు భూములను ఇచ్చిన తరువాత– ఆ కుటుంబాల ఎన్యూమరేషన్ ఉంది., జనాభా గణన ఉంది. దాని ప్రకారంగా ఎక్కడ ఉపాధి అవకాశాలు లేకుండా గిరిజన కుటుంబాలు ఉంటాయో వారికి గిరిజన బంధు పథకాన్ని కూడా ప్రారంభిస్తాము. రైతుబంధు లాగా వారిని కూడా ఆదుకుంటాము. ఈ పద్ధతులలో అఖిల పార్టీ సభ్యుల యొక్క సంతకాలు, ఆ గ్రామాలలో ఉన్న గ్రామ కమిటీల సంతకాలు, గ్రామ ఎం.పి.టి.సి, సర్పంచుల సంతకాలతోపాటు ఆ గ్రామ గిరిజనుల సంతకాలు కూడా, వీరందరి అండర్‌టేకింగ్ తీసుకుని ఇస్తాము. దానికి అందరూ కూడా సిద్ధం కావాల్సిందే. ఈ విషయంలో ప్రభుత్వం రాజీపడదు. ఆవిధంగా అయితేనే ఇస్తాము. అట్లా ముందుకు రాని గ్రామాలల్లో పట్టాలు ఇవ్వము అని కూడా నేను మనవి చేస్తున్నాను. We are very specific. ఇది నెం.1. నెం.2–ఎవరైతే భూమిలేని గిరిజన బిడ్డలుంటారో వారికి గిరిజన బంధు కూడా మొదలుపెడతాము. 3. నేను ఒకటే మాట మనవి చేస్తున్నాను. గిరిజన బిడ్డలకు కూడా గిరిజన ఎం.ఎల్.ఏలతోపాటూ అందరు ఎం.ఎల్.ఏలు కూడా చెప్పాల్సి ఉంటుంది. ఆ తరువాత ప్రభుత్వం క్షమించదు. చాలా కఠినమైన చర్యలు తీసుకుంటారు. వారెవరైనా కావచ్చుకాక. లేకపోతే అడవులు రక్షించబడవు. చట్టం తన పని తాను చేయాలి. మొన్న జరిగిన సంఘటనలో ఉన్న గుత్తి కోయలు మన రాష్ట్రం వాళ్ళు కాదు. వాళ్ళు ఛత్తీస్‌ఘడ్ నుంచి వచ్చారు. వాళ్ళని అడ్డుకోడానికి పోతే ఒక అటవీ అధికారిని నరికేశారు అధ్యక్షా. అది ఎంతవరకు కరెక్టు? దాన్ని సమర్థిద్దామా మనం? నిటారున, నిట్టనిలువునా, పట్టపగలే అతని ప్రాణాలే పోయాయి. ఆ కుటుంబానికి మేము రూ.50 లక్షలు ఇచ్చి వారి కుటుంబంలో ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబాన్ని ఈ ప్రభుత్వం ఆదుకున్నది. ఈ గుండాగిరి కూడా మంచిదికాదు కదా! గిరిజనుల మీద పోలీసులు దాడి చేయొద్దు, అటవీ అధికారులు దాడి చేయొద్దు. అలాగే గిరిజనులు కూడా వారి కంట్రోల్‌లో వారు ఉండాలి. వారి బ్రతుకుతెరువు వేరు. కానీ మేము హత్యాకాండ చేస్తాము, మేము అధికారులను చంపేస్తాం అని గిరిజనులు అంటే కూడా ప్రభుత్వం, చట్టం చేతులు ముడుచుకుని కూర్చోదు. అదికూడా కరెక్టు కాదు. కాబట్టి బ్యాలెన్సు చేసుకుని పోవాలి. గిరిజనులను రెచ్చగొట్టడం, గిరిజనుల తరఫున మాట్లాడినట్టు నటించడం కాదు. గిరిజనులను బ్రతికించేటట్లు చూడాలి, అటవిని రక్షించేటట్లు చూడాలి, రాష్ట్ర సంపద కాపాడాలి, రాష్ట్రం బాగుండాలి. పోడు భూముల పంపిణీ ఇప్పుడు చివరి దశలో ఉంది., తరువాత పోడు లేదు, భూముల పంపిణీ లేదు.

అధ్యక్షా ఒక్క ఇంచు కూడా ఆక్రమించనీయం. అక్కడ సాయుధ గస్తీ కూడా ఏర్పాటు చేయాలి అనుకుంటున్నాము. అటవీ బౌండరీలు పెట్టి సాయుధ గస్తీ కూడా ఏర్పాటు చేస్తాం. ఒక్క చెట్టుని కూడా ఎవరినీ కొట్టనీయం. వారు ఎవరైనా సరే. ఎందుకంటే కొంతమంది దుర్మార్గులు.. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకే భూములు వస్తాయి కాబట్టి, గిరిజనులకే పట్టాలు దొరుకుతాయి కాబట్టి, ఈ పోడును చేసుకునే అవకాశం గిరిజనులకే ఉంటుంది కాబట్టి, కొంత మంది అగ్రకులాల వాళ్ళు కూడా గిరిజన అమ్మాయిలను పెళ్ళి చేసుకుని వారి పేరుమీద కబ్జాలు చేస్తావున్నారు. పోడు కొట్టుకోవడం అంటే 20,30 ఎకరాలు ఉంటుందా అధ్యక్షా. ఖమ్మం జిల్లాలో ఇలాంటి ఉదంతాలు చాలా ఉన్నాయి. భద్రాచలం ప్రాంతంలో ఉన్నాయి. అటువంటి ఉదాహరణలను నేను సభ ముందు పెట్టమంటే పెడతాను. ఆ వివరాలన్నీ ఉన్నాయి. వాళ్ళని సమర్థిస్తామా మనం? కాబట్టి ఈ పోడు భూముల పేరిట, గిరిజనుల పేరున ఎవరైతే అక్రమార్కులు చెలరేగి గిరిజన అమ్మాయిలను పెళ్ళిచేసుకుని అటవీ సంపదను గిరిజనులకు కాకుండా దోపిడీ చేస్తావున్నారో అదికూడా అరికట్టబడాలి. దానికి ఎం.ఎల్.ఏలు అందరూ కలిసి కృషి చేయాలి. నిజంగా గిరిజనుల హక్కులను కాపాడటానికి ఎంత ఉద్వేగంగా ఉంటామో, అడవులను కాపాడటానికి కూడా మనమంతా అంతే ఉద్వేగంగా ఉండాలి. అది మనందరి సామాజిక బాధ్యత. అడవులు మొత్తం పోతే గందరగోళం ఏర్పడుతుంది కాబట్టి, అది కూడా మన బాధ్యతే కాబట్టి, ఇప్పుడు నాకున్న సమాచారం మేరకు కొంచెం అటుఇటుగా సుమారు పదకొండున్నర లక్షల ఎకరాల పోడు భూములు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. ఖచ్చితంగా ఈనెలాఖరులో ప్రారంభించి, ఈ సంతకాలు తీసుకుని అవి పంపిణీ చేస్తాం. వారికి పంపిణీ చేయడమే కాదు వారికి రైతుబంధు కూడా ఇస్తాం, ఈ సంవత్సరం నుంచే ఇస్తాం, దానికై బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించాం. కొంత ఎక్కువ కూడా పెట్టాము, అదే ప్రకారం వారికి కరెంటు కనెక్షన్లు కూడా ఇప్పిస్తాం. కానీ భవిష్యత్తులో ఎట్టి పరిస్థితులల్లో మళ్ళీ అటవీ దురాక్రమణ జరగడానికి వీలులేదని నేను మనవి చేస్తూ, అటవీ అధికారులకు కూడా నేనే పిలిచి స్వయంగా ఆదేశాలు ఇస్తాను. అటవీ శాఖ మంత్రిగారు, నేను కూర్చుని ఉన్నత స్థాయి మీటింగు పెట్టుకుని చెప్తాం. మేము గిరిజనులను కంట్రోలు చేస్తాం గానీ మీరు అనవసరంగా వారి మంచికి చెడ్డకి, వేరే కార్యకలాపాలకు పోతే.. కొన్ని సందర్భాలలో అటవీ అధికారుల ఎక్సెస్ ప్రవర్తన కూడా ఉంది. మనుషులు చనిపోతారు. వారు అడవిలో ఉంటారు కాబట్టి అక్కడ ఆ పుల్ల, ఈ పుల్ల, కర్రలు తెచ్చి మామూలుగా శవ దహనం చేస్తారు., అట్లా చేసిన వారిమీద కూడా కొంతమంది అధికారులు దౌర్జన్యం చేస్తున్నారు, which is not correct. ఇలాంటి చిల్లర ప్రయత్నాలు లేకుండా అటవీ శాఖ అధికారులను కూడా కంట్రోల్ చేస్తాం. ఇక్కడ నుంచి ఇక పోడు అనేదే లేదు. అటవీ దురాక్రమణ ఉండదు. కాబట్టి మీరు బెంబేలు ఎత్తాల్సిన అవసరం లేదు. అనవసరంగా మీరు గిరిజనుల మీద దౌర్జన్యం చేయాల్సిన అవసరం లేదని వాళ్ళకు కూడా చెప్తాం. వాళ్ళని కూడా కంట్రోల్ చేస్తాం. ఆ రకంగా సమస్యకు మంచిగా ముగింపు పలుకుదామని చెప్పి తమరికి మనవి చేస్తున్నాను అధ్యక్షా.

MR SPEAKER:- Remaining questiones are deemed to have been answered.

KCR Nutrition Kit Scheme to Pregnant Women

***L.A.Q.N0.1100** – Smt. Haripriya Banoth, Smt. Gongidi Sunitha, Smt. Ajmera Rekha and Dr. Anand Methuku, MLAs :- Will the Minister for Finance & Medical & Health be pleased to state:

a) whether it is a fact that the Government is implementing KCR Nutrition Kit Scheme to provide nutritious food to the pregnant women;

b) if so, the number of such kits distributed so far in the State;

c) the District-wise details thereof:

d) the benefits incurred by the said kits;

e) the quantum of funds being planned to spend for the said scheme?

MINISTER FOR HEALTH, MEDICAL AND FAMILY WELFARE (SRI THANNEERU HARISH RAO) :- a) Yes Sir,

b) So far 30,283 nutrition kits are distributed in 9 districts, since the launching of programme on 21.12.2022.

c) Details are placed before the House.

d) The contents of the kit are benefiting the eligible pregnant women with foods that are calorie and protein rich along with the micronutrients supplements which are needed to correct gaps in the details recommended nutrients for weight gain during pregnancy, anemia prevalence among pregnant women.

e) An amount of Rs.50.00 crore has been allocated.

Annexure to Clause – C OF LAQ No. 1100 (Starred)

Sl. No	District	Total No. of Nutrition KITs distributed (from 21.12.2022 to 02.02.2023)
1	Adilabad	2,806
2	Bhadradri Kothagudem	5,564
3	Jayashankar Bhupalpally	1,648
4	Jogulamba Gadwal	3,977
5	Kamareddy	3,980
6	Kumuram Bheem Asifabad	2,492
7	Mulugu	1,253
8	Nagarkurnool	4,262
9	Vikarabad	4,301

Filling of vacancies in Police Department

LAQ No. 1081 (Starred) – Sri Madhavaneni Raghunandan Rao, MLA:- Will the Hon'ble Minister for Home be pleased to state:

a) the number of Notifications issued to fill up the vacancies of SI and Constable posts in the State;

b) whether any amendments have been made in the said notifications;

c) if so, the details thereof?

MINISTER FOR HOME (SRI MOHD. MAHMOOD ALI) :-

a) Total 6 Notifications issued in April, 2022.

b) After Government issued orders raising upper age limit for the posts of SIs and Constables etc., supplementary Notification was issued on 20th May, 2022.

c) After Government issued orders raising upper age limit for the posts of SIs and Constables etc., supplementary Notification was issued on 20th May, 2022.

Rythu Bima Scheme

L.A.Q. No. 1208 (starred) – Sarvasri Manchireddy Kishan Reddy, Baji Reddy Goverdhan, and Aroori Ramesh, MLAs :- Will the Minister for Agriculture be pleased to state:

a) whether it is a fact that the State Government is implementing Rythu Bima Scheme to rescue the families of farmers, who died naturally or by any other reason;

b) if so, the number of farmer families benefitted so far by implementing the said Scheme;

c) the quantum of funds being spent for the said Scheme;

d) the district-wise details thereof?

MINISTER FOR AGRICULTURE AND COOPERATION (SRI SINGIREDDY NIRANJAN REDDY)

a) Yes Sir,

b) 95,717 families are benefited.

c) Rs. 5,383.83 Crores spent for Rythu Bima Scheme,

d)The details are placed on the table of the House.

Answer to Clause (d) of LAQ No.1208(S)

District wise No. of families benefitted under Rythu Bima Scheme

S.No.	District	Nos. of families benefitted	Total Insurance claim amount paid (Rs. in crores)
1.	Adilabad	2982	149.10
2.	Bhadradri Kothagudem	2603	130.15
3.	Hanmakonda	1780	89.00
4.	Jagtial	3115	155.75
5.	Jangaon	2210	110.50
6.	Jayashankar Bhupalpalli	1371	68.55
7.	Jogulamba Gadwal	2467	123.35
8.	Kamareddy	4968	248.40
9.	Karimnagar	2198	109.90
10.	Khammam	4060	203.00
11.	Kumuram Bheem Asifabad	1885	94.25
12.	Mahabubabad	2677	133.85
13.	Mahabubnagar	3485	174.25
14.	Mancherial	1650	82.50
15.	Medak	4495	224.75
16.	Medchal-Malkajgiri	417	20.85
17.	Mulug	889	44.45
18.	Nagarkurnool	4124	206.20
19.	Nalgonda	6066	303.30
20.	Narayanpet	3262	163.10
21.	Nirmal	2598	129.90
22.	Nizamabad	4246	212.30
23.	Peddapalli	1783	89.15
24.	Rajanna Sircilla	1679	83.95
25.	Ranga Reddy	4109	205.45
26.	Sangareddy	5968	298.40
27.	Siddipet	4204	210.20
28.	Suryapet	3225	161.25
29.	Vikarabad	4098	204.90
30.	Wanaparthy	2547	127.35
31.	Warangal	1911	95.55
32.	Yadadri Bhuvanagiri	2645	132.25
	Total :	**95717**	**4785.85**

AROGYA LAXMI SCHEME

L.A.Q. No. 1174 (starred) – Smt. Gongidi Sunitha, Smt. Haripriya Banoth, Sri M. Sanjay Doctor, MLAs.

Will the Hon'ble Minister for Scheduled Tribes Welfare, Women & Child Welfare be pleased to state:

a) whether it is a fact that pregnant and lactating women and children are being provided nutritious food under Arogya Laxmi Scheme in the State;

b) if so, the number of pregnant and lactating women and children benefitted so far under the said Scheme;

c) the quantum of funds being spent for the said Scheme;

d) the details thereof?

MINISTER FOR WOMEN, CHILDREN, DISABLED & SENIOR CITIZENS (SMT. SATYAVATHI RATHOD):

a) Yes Sir,

b) The details of the beneficiaries are as follows:

Year	7m – 3y Children	3-6y Children	Malnourished Children	Pregnant & Lactating Women	Grand Total
2014-15	1055591	631534	28637	523031	2238793
2015-16	1004676	580300	18225	435764	2038965
2016-17	963384	540231	16457	387840	1907912
2017-18	933707	506310	17706	365617	1823340
2018-19	898030	474610	15105	347190	1734935
2019-20	884516	460351	18894	337684	1701445
2020-21	973108	591823	14492	432366	2011789
2021-22	973108	638251	18195	437668	2129129
2022-23	1035015	514373	12678	380243	1907693
Total:	**1000399**	**4937783**	**160389**	**3647403**	**17494001**

c) An amount of Rs.1,53,846.29 Lakhs incurred so far from January, 2015 upto December, 2022 towards Arogyalakshmi Scheme.

d) The details are as follows:

(Rs. in Lakhs)

Sl.No	Year	Expenditure
1	2014-15	12095.56
2	2015-16	23992.00
3	2016-17	18007.00
4	2017-18	17631.76
5	2018-19	9791.00
6	2019-20	11673.00
7	2020-21	14068.00
8	2021-22	27528.25
9	2022-23	19059.72 (upto 31.12.2022)
	Total:	**153846.29**

SHE TEAMS IN DISTRICT AND MANDAL HEADQARTERS

L.A.Q. No. 1192 (starred) – Sri B. Krishna Mohan Reddy, MLA.

Will the Hon'ble Minister for Home be pleased to state:

a) whether the Government is contemplating to extend the SHE Teams to District and Mandal Headquarters in the entire State;

b) if so, the time by which the said teams will be extended?

MINISTER FOR HOME DEPARTMENT (SRI MOHAMMED MAHAMOOD ALI):-

a) The Telangana State has extended the SHE Teams operations to each and every district. Presently She Teams are operational in each District Head Quarters:

b) The District She Teams extend their operations upto Mandal Headquarters whenever required.

DEGREE COLLEGE IN BOATH MANDAL HEADQUARTERS

L.A.Q. No. 1182 (starred) – Sri Bapu Rao Rathod, MLA.

Will the Minister for Education be pleased to state:

a) whether there is any proposal to establish Degree College in Boath Mandal headquarters;

b) if so, the time by which it will be established;

c) if not, whether the Government will now consider to establish the degree college at Boath Mandal?

MINISTER FOR HIGHER EDUCATION (SMT. P. SABITHA INDRA REDDY):- a) Yes, Sir.

b) Sir, the proposal to establish a Government Degree College in Boath Mandal Headquarters is under active consideration by the Government.

c) Does not arise.

MR SPEAKER :- I request the Chief Minister to move the resolution.

11.40 ఉ. **శ్రీ కె. చంద్రశేఖర్ రావు** :- అధ్యక్షా, ఇంతకు ముందు తమరి ఛాంబర్‌లో నేను తమకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. సభ కొలువై ఉంది కాబట్టి సభా నాయకుడిగా నా బాధ్యతగా భావించి తమరికి మా అందరి పక్షాన, మొత్తం శాసనసభ పక్షాన హృదయపూర్వకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. భగవంతుడు తమరికి నిండు నూరేళ్ల ఆయుష్షు, ఆరోగ్యం ప్రసాదించి, తెలంగాణ ప్రజల యొక్క సేవలో తమ జీవితం గొప్పగా తరించే విధంగా భగవంతుడు తమరిని దీవించాలని ఈ సందర్భంగా భగవంతుణ్ణి నేను ప్రార్థిస్తున్నాను.

అధ్యక్షా, తమరి అనుమతితో ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నాను.

"వాల్మీకి బోయ, బేదర్, కిరాతక, నిషాది, పెద్దబోయలు, తలయారి, చుండువాళ్ల మరియు ఖయితి లంబాడ, భాట్ మరియు మధురాలు మరియు చమర్ మధురాలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చవలసిందిగా 2016వ సంవత్సరంలో షెడ్యూల్డ్ తెగల (ఎస్.టి) విచారణ సంఘం చేసిన సిఫారసును తెలంగాణ ప్రభుత్వం ఆమోదించి, అట్టి ప్రతిపాదనను భారత ప్రభుత్వానికి సమర్పించినది. కాని ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదు.

కావున, ఈ సామాజిక వర్గాలను షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది.

అదే విధంగా ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసీఫాబాద్ మరియు మంచిర్యాల జిల్లాల్లో నివసిస్తున్న మాలీ సామాజిక వర్గం గత అనేక సంవత్సరాలుగా తమను ఎస్టీలుగా పరిగణించమని కోరుతున్నారు. వారి ఆర్థిక, సామాజిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని వారిని షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితాలో చేర్చవలసిందిగా కోరుతూ ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తున్నది".

MR. SPEAKER :- Resolution moved. The question is:

"That this House unanimously resolves to recommend to the Government of India to include Valmiki Boya, Bedar, Kirataka, Nishadhi, Pedda Boyas, Talayari, Chunduvallu and Khaithi Lambada, Bhaat Mathuras and Chamar Mathuras for their inclusion in the Scheduled Tribes list, which was accepted by the Government of Telangana and submitted to Government of India.

This House also resolves unanimously to include Mali Community, which inhabitates in Adilabad, Kumaram Bheem, Asifabad & Mancheriayal Districts in the Scheduled Tribes List."

(PAUSE)

The Motion was carried and the Resolution was adopted.

వాయిదా ప్రతిపాదనలు

శ్రీ మల్లు భట్టివిక్రమార్కగారు మరియు ఇతరులు పంజాగుట్ట కూడలిలో డా.బి.ఆర్. అంబేద్కర్‌గారి విగ్రహాన్ని ప్రతిష్టించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

శ్రీ ఎం. రఘునందన్‌రావు గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల గురించి చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now Government bills........

GOVERNMENT BILLS

MR.SPEAKER :- I request the Minister for Panchayat Raj to move the Motion for leave to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023.

SRI ERRABELLI DAYAKAR RAO:- Speaker Sir, I beg to move :

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Amendment) Bill, 2023"

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

2023–2024 సంవత్సరానికి గాను వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెట్)
ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 2023-2024

MR.SPEAKER:- Now Second day of Voting of Demands for Grants for 2023-2024:

I request the Minister for Municipal Administration and Urban Development on behalf of the Hon'ble Chief Minister to move Demand No. XIX (19) – Information and Public Relations.

SRI K. TARAKA RAMARAO:- **(MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, INDUSTIRES AND INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS)** (Deputizing the Hon'ble Chief Minister) :- Speaker Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 1088,17,98,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

MR.SPEAKER :- I request the Minister for Municipal Administration and Urban Development to move Demand No. XXXVI (36) – Industries and Commerce, Demand No. XXXIX (39) – Information Technology, Electronics and Communications, Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

SRI K. TARAKA RAMARAO:- **(MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, INDUSTIRES AND INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS)**:- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 2490,07,21,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce."

Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 365,54,46,000/- under Demand No. XXXIX (39) – Information Technology, Electronics and Communications."

Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 11082,50,78,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

MR.SPEAKER :- I request the Minister for Labour & Employment, Factories and Skill Development to move Demand No. XX (20) – Labour and Employment.

SRI C. MALLA REDDY (MINISTER FOR LABOUR & EMPLOYMENT, FACTORIES AND SKILL DEVELOPMENT) :- Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 542,19,58,000/- under Demand No. XX (20) – Labour and Employment."

తీర్థ లాంటి ఇన్‌స్టిట్యూట్స్, న్యాక్ లాంటి సంస్థలున్నప్పటికీ కూడా వారికి మనం కొంత డబ్బు ఇచ్చాము. నా రిక్వెస్ట్ ఏంటంటే ఇక్కడ ఉన్న ఐటి సెక్టార్‌లో మన పిల్లలకు ఎందుకంటే మనం అనేక రకాల రాయితీలు సబ్సిడీలు ఇస్తున్నాము కాబట్టి , వేరే కంపెనీలు వస్తే సంతోషిస్తున్నాము, సంపద సృష్టించబడితే మనం ఆనందిస్తున్నాం కాబట్టి దయచేసి రూరల్ బేస్డ్ ఉన్న ఆ కుటుంబాల పిల్లలకు ఎంప్లాయిమెంట్ జనరేషన్‌కు మనం కొంత సేఫ్‌గార్డ్ చేసి మనం ఏదైనా ప్రొవైడ్ చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మన ముఖ్యమంత్రిగారు, కేటిఆర్ గారు ఏం చెప్పారంటే ఈ రాష్ట్రాన్ని ఎవరి మీద ఆధారపడకుండా, ఎవరి అవసరం లేకుండా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోయే సత్తా మా ప్రభుత్వానికి ఉందని చాలా సార్లు చెప్పడం జరిగింది. కాబట్టి ఈ ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు, ఆ ప్రభుత్వం చేస్తలేదని మాట్లాడటం ఎందుకు? కొత్త రాష్ట్రం గొప్పగా ముందుకు పోతున్న రాష్ట్రం అని చెప్పుకున్నప్పుడు వేరే వారి మీద నెపం ఎందుకు, వేరే వారి మీద డిపెండెన్సీ, వేరే ప్రభుత్వాల మీద బురద చల్లే ప్రయత్నం ఎందుకని నేను కోరుతూ కేవలం సూచన చేస్తున్నాను.

3.40 మ. ఎండోమెంటు డిపార్ట్‌మెంటుకు సంబంధించి అందరికి అనుభవముంది. ఈరోజు గ్రామ దేవతలను నిలుపుకోవాలంటే పదిహేను లక్షలో, ఇరవై లక్షలో ఖర్చు పెడుతున్న అనుభవం మనందరికీ ఉంది. ఎమ్మెల్యేల దగ్గరకు చందా పుస్తకాలు పట్టుకొని వచ్చి, మేము మా గ్రామంలో గ్రామ దేవతలను ప్రతిష్టిస్తున్నాం, రూ.50 వేలు చందా రాయండి, లక్ష రూపాయలు చందా రాయండి, గుడికి సిమెంటు బస్తాలివ్వండి అని అడుగున్న సందర్భాలున్నాయి. గ్రామాలలో ఈ మధ్యకాలంలో గుళ్లు కట్టడమనేది పెరిగిపోతోంది, భక్తి పెరిగిపోతోంది. 3 నెలలకొకసారి, 6 నెలలకొకసారి మీటింగులు పెట్టి వాళ్లకు డబ్బులిస్తామని గతంలో ఏదైతే మనం చేసే వాళ్లమో, ఇప్పుడు ఆ మీటింగులు జరగడం లేదు, ఆ శాంక్షన్స్ రావడం లేదు. కాబట్టి మనము సంవత్సరానికి ఒక 200 కోట్లో, లేదా 300 కోట్లో నిధులు కేటాయించుకొని, వాళ్లు చందా పుస్తకాలు పట్టుకొని మన లాంటి వాళ్ల చుట్టూ తిరగకుండా ఉండే పద్ధతిని ఏర్పాటు చేయాలి. చిన్న చిన్న గుళ్లు ఏవైతే కట్టుకుంటున్నారో వాటికి మనం ఆల్‌రెడీ 12 లక్షల 50 వేల రూపాయల చొప్పున ఇస్తున్నాం.

ఇవాళ, రేపు ధరలు పెరిగిపోయి కట్టిన వాళ్లకు కూడా సరిపోతలేవు, కాబట్టి దానిని 25 లక్షలో, 30 లక్షలో పెంచుకుంటే గనుక మన ప్రజాప్రతినిధుల మీద భారం తగ్గే ఆస్కారం ఉంటుంది, కాబట్టి దయచేసి దానిని పెంచాలని, ఎక్కువ బడ్జెట్ కేటాయించి వాళ్లు చందా పుస్తకాలు పట్టుకొని తిరిగే దుస్థితి లేకుండా చేయాలి. ఎందుకంటే పుణ్యకార్యం, గొప్ప కార్యం కాబట్టి అలాంటి వాటికి కొంత డబ్బులు కేటాయించాలని తమరి ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు- ఎలక్ట్రిసిటీలో మనమందరం ఇది అయితలేదు, అది అయితలేదు అంటున్నాము కానీ, వాళ్లకు చేయాల్సిన సాయం అందించలేకపోతున్నాము. నేను మొన్న చూశాను,

రూ.11,000 కోట్లు ఎలక్ట్రిసిటీ సబ్సిడీ కోసం పెట్టారని చూశాను. గతంలో రూ.4,900 కోట్లు, రూ.5,000 కోట్లు ఇచ్చేది కానీ ఇవాళ ఎప్పుడైతే కాళేశ్వరం ప్రాజెక్టు వచ్చిందో రూ.3,500 కోట్ల కరెంటు వాడుకున్నా వాడుకోకపోయినా ఫిక్స్‌డ్ చార్జెస్ కిందనే కట్టాల్సి వస్తుందని పేపర్‌లలో చూస్తున్నాము, ఇంజనీర్ల ద్వారా వింటున్నాము. ఇప్పటికే వేల కోట్ల రూపాయలు లిఫ్ట్‌లకు డబ్బులు మనం చెల్లించ లేకపోతున్నామని మనం చూస్తున్నాము, కాబట్టి 101 యూనిట్ల వరకు దళిత బిడ్డలకు, గిరిజన బిడ్డలకు, నాయి బ్రాహ్మణుల షాపులకు, రజకులకు సబ్సిడీ ఇచ్చాము. 19 లక్షల పంపుసెట్ల నుంచి 25 లక్షల పంపుసెట్లకు పెరిగినవని చెబుతున్నప్పుడు, ఇంత పెద్ద మొత్తంలో మనం సబ్సిడీ ఇస్తున్నప్పుడు, ఇండస్ట్రీస్‌కి కూడా యూనిట్ రూ.2 చొప్పున సబ్సిడీ ఇస్తున్నామని చెబుతున్నప్పుడు, ఇంత పెద్ద మొత్తంలో మనం సబ్సిడీలు ఇస్తున్నప్పుడు ఆ డిపార్టుమెంటుకు నిజంగా రావాల్సిన బకాయిలు గనుక రాకపోతే ఆ డిస్కంలు అన్నీ

కూడా అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని మనం వింటున్నాం. ఇంత పెద్ద ఎత్తున కరెంటు ఉత్పత్తి పెంచుకున్నప్పటికీ 7,000 మెగావాట్ల నుంచి 18,000 మెగావాట్లకు పెంచుకున్నప్పటికీ రేపు 24,000 మెగావాట్లకు తీసుకుపోతామని చెప్పినప్పటికీ ఆ డిస్కంలు అన్నీ అప్పులపాలు అవుతాయి. దయచేసి నేను ఒకటే కోరుతున్నాను, ప్రభుత్వం పరంగా ఆ డిపార్టుమెంటుకు మనం ఒప్పుకున్న సబ్సిడీ సకాలంలో ఇస్తే గనుక తప్పకుండా నాణ్యమైన కరెంటు, కంటి రెప్పపాటు పోని కరెంటు, మోటార్లు కాలిపోని కరెంటు ఇచ్చే ఆస్కారం ఉంటుంది. దయచేసి గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయాల మీద సంపూర్ణంగా మంత్రిగారితో చర్చించి అది ఫుల్‌ఫిల్ చేయాలని నేను కోరుతున్నాను.

24/7 కరెంట్ ఇస్తామని మనం చెప్పినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం అది అమలు కావడంలేదు. ఒక చిన్న విషయం అర్థం చూసుకోవాల్సింది ఏమిటంటే ఇవాళ 24/7 కరెంటు వస్తుందని రైతులు నాట్లు వేసుకున్నారు, గ్రౌండ్ వాటర్ బ్రహ్మాండంగా పెరిగింది, ప్రాజెక్టులల్లో నీళ్లు కావచ్చు, వర్షాల వల్ల కావచ్చు, బ్రహ్మాండంగా భూగర్భ జలాలు పెరిగాయి. గతంలో మూడు ఎకరాలు ఉంటే ఒక ఎకరం మాత్రమే సాగు చేసుకునే పరిస్థితి ఉండే, కానీ ఇవాళ మూడు ఎకరాలకు మూడు ఎకరాలూ సాగుచేసుకునే పరిస్థితి వచ్చింది కాబట్టి 20 లక్షల, 30 లక్షల ఎకరాల నుంచి 70 లక్షల, 80 లక్షల ఎకరాలకు సెకండ్ పంటలో కూడా మనం పంట పండించుకునే పరిస్థితి వచ్చింది, ఇవాళ కరెంట్ వినియోగం బాగా పెరిగింది. దయచేసి ఆ రైతాంగానికి వేసుకున్న పంటలు ఎండిపోకుండా, ఎన్ని కష్టాలు పడతారో, ఎట్లా కొంటారో తెలియదు కానీ, పంటలు ఎండిపోకుండా కరెంట్ సప్లై చేయాలని తమరి ద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇప్పటికి కూడా దళిత కాలనీలల్లో మీటర్లు లేని మాట వాస్తవం. ఇప్పటికీ విద్యుత్తు తీగలకు కొండ్లు తగిలించి ఇల్లీగల్‌గా గుంజుకుంటున్నారు. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఏదైనా ఒక పద్ధతి పెట్టి వాళ్లకు పర్మినెంట్‌గా కరెంట్ ఇవ్వడం ఒక యాస్పెక్ట్. రెండవ యాస్పెక్ట్ ఏమిటంటే... ఇప్పటికీ నేను చూస్తున్నాను మొత్తం కాలనీలకు కాలనీలు ఫ్యూజులు పీకేయడం, కాలనీలకు కాలనీలు కరెంట్ కట్ చేసే పద్ధతితో మనకు నెగిటివ్ వచ్చే ఆస్కారం ఉంటుంది. మీకు తెలుసు పెద్ద ఏసీలు ఉన్న వాళ్లు కాదు, పెద్ద వినియోగం ఉన్న వాళ్లు కాదు. చిన్న వాళ్లు 101 యూనిట్లలోపు కరెంటు కాల్చేవాళ్లు, ఇంకా కొంచెం ఎక్కువ కాల్చుకునే వారు ఉండవచ్చు కానీ కాలనీలకు, కాలనీలు నిర్దాక్షిణ్యంగా NPDCL పరిధిలో కరెంట్ తీసేస్తున్నారు. ఆ దళిత బస్తీలకు, కాలనీలకు కరెంటు తీసేయకుండా దయచేసి మానవతా కోణంలో వాళ్లకు ఏదైనా మార్గాన్ని అన్వేషించాలని కోరుతున్నాను.

నా దగ్గర భీంపల్లి, మద్రిపల్లిగూడెం, కన్నూరు, కమలాపూర్ ఊర్లల్లో కరెంట్ కట్ చేశారు. ఉత్తగనే ఏదో గాలిమాటలు, విమర్శించాలనే పద్ధతిలో మాట్లాడేవాళ్లం కాదు. ఖచ్చితంగా సమస్య ఉంటే మాత్రమే మాట్లాడతాము తప్ప గాలిమాటలు మాట్లాడేవాళ్లం కాదు. మీరు ఆ బిడ్డ అయి ఉండి ఎక్కడో చెప్పమని చెబితే అది సమంజసంగా ఉండదు. దయచేసి మీ లాంటి వాళ్లు కూడా నిజమే, సరిచేయాల్సిన బాధ్యత ఉందనేట్లుగా ఫీల్ కావాలి తప్ప ప్రతిదానికి అడ్డం తగిలే పద్ధతి మంచిది కాదని మనవి చేస్తున్నాను.

సాగునీటి ప్రాజెక్టులలో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్స్ పెట్టి విద్యుత్ ఉత్పత్తి చేయాలని మీరు నిర్ణయం తీసుకున్నారు. అధ్యక్షా, తమరికి తెలుసు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ జలయజ్ఞం ఈ ప్రాజెక్టులు మొదలైన తర్వాత గొప్ప బ్లూ రెవల్యూషన్ వస్తదని చెప్పారు. బ్లూ రెవల్యూషన్ మిడ్ మానేరు కావచ్చు, గతంలో కట్టిన ఎల్ఎమ్‌డీ కావచ్చు, ఇవాళ కట్టిన గోదావరి ప్రాజెక్టులు కావచ్చు, వాటిల్లో ఇవాళ లోయర్ మానేరులో సోలార్ పవర్ ప్లాంట్ పెట్టాలని సింగరేణి నిర్ణయం తీసుకొని, సామగ్రి అంతా అక్కడికి తీసుకువస్తే, నేను అన్నా .. అట్లా మంచిది కాదు, ఎందుకంటే కొంత ఏరియా కడితే ఆ చేపలు కూడా వాటి కిందికి పోయే ఆస్కారం ఉంటుంది, కంప చెట్లు ఉంటేనే చేపలు పట్టడానికి రాదు, అందులో బాయి, బొందలు ఉంటేనే చేపలు పట్టడానికి రాదు.

అలాంటిది సక్కగ పైన ఫ్లోటింగ్ సోలార్ తీసుకువచ్చి పెడితే మత్స్య సంపదకు విఘాతం కలిగే ఆస్కారం ఉంది, మత్స్యకారులు రోడ్లమీద పడే ఆస్కారం ఉంది. ఇవి అనాదిగా వస్తున్న కులవృత్తులు కాబట్టి, ఎట్లా బతికే వాళ్లను అట్లా బతికనివ్వాలి, అందరికీ ప్రభుత్వ పరమైన ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి దయచేసి ఆ ఫ్లోటింగ్ పద్ధతి ప్రభుత్వపరంగా గానీ, సింగరేణి పరంగా గానీ ఇట్లాంటి నిర్ణయం మంచిది కాదు. మత్స్యకారులను ఇబ్బంది పెట్టకూడదని, దానిని వెనక్కి తీసుకోవాలని కోరుతున్నాను. గతంలోనూ గౌరవ సభ్యులు రఘునందన్‌రావుగారు చెప్పారు, మెదక్ జిల్లాలో అట్లాంటి ప్రతిపాదన వస్తుందని చెప్పారు. ఏ నీళ్ల ప్రాజెక్టుల్లో కానీ మత్స్యకారులను డిస్టర్బ్ చేసే పద్ధతిలో ఈ సోలార్ పవర్ ప్లాంట్ పెట్టకూడదని తమరి ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎడ్యుకేషన్ విషయంలో ఇప్పటిదాక అక్బరుద్దీన్ ఓవైసీ గారు 28 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ బడులలో చదువుతున్నారు, 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ బడులలో చదువుతున్నారు, 7 లక్షల పైచిలుకు విద్యార్థులు రెసిడెన్షియల్ స్కూల్స్‌లలో చదువుతున్నారు అని అన్నారు.

MR. SPEAKER :- Please Conclude రాజేందర్‌గారు.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా తమరికి తెలుసు రెసిడెన్షియల్ స్కూల్‌లలో చదువుకున్న పిల్లలు ఎవరైతే ఉన్నారో వారికి క్వాలిటీ ఎడ్యుకేషన్ వస్తుందని అంటున్నాము. ఇక్కడ నేను ఒక చిన్న సూచన చేస్తున్నాను. గతంలో మండలానికి ఒక స్కూలో, రెండు స్కూల్లో పురాతనమైన గొప్ప స్కూళ్లు ఉండేవి. ఇవాళ గ్రామ గ్రామాన ప్రైవేట్ స్కూల్స్, హైస్కూల్స్ ఉన్నాయి. ఒక్కొక్క గ్రామంలో రెండు రెండు, ప్రైమరీ స్కూల్లు ఉన్న ఊర్లు మనం చూస్తున్నాము, కానీ గతంలో మండలంలో పెద్ద ఊర్లల్లో మాత్రమే ఈ హైస్కూల్స్ ఉండేవి. ఆ హైస్కూళ్లకు ఐదు ఎకరాలు, పది ఎకరాలు భూములు ఉన్నాయి. నా సూచన ఏమిటంటే ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి ఐదు ఎకరాలు, పది ఎకరాలు గ్రౌండ్ ఉండి పురాతనమైన పేరు ఉన్న స్కూల్స్ ఏవైతే ఉన్నాయో, ఐదు వందల మంది నుంచి వెయ్యి మందికి చదువు చెప్పగల సత్తా ఉన్నదో, గవర్నమెంటు స్కూళ్లల్లో పదేసి పదిహేను మంది క్లాసు రూములలో వయబిలిటీ కాలేదని మనం అంటున్నాము. అలాంటి స్కూళ్లకు అటాచ్డ్‌గా ఒక హాస్టల్ కడితే, వాటికి అటాచ్డ్‌గా గ్రౌండ్ ఉంది, స్కూల్ ఉంది, టీచర్లు ఉన్నారు అదనంగా పెద్దగా ఖర్చు అయ్యే ఆస్కారం లేదు కాబట్టి అట్లాంటి స్కూళ్లకి ఏమైనా హాస్టల్ గనుక ఇస్తే ఆ స్కూలు గొప్పగా ఉండే ఆస్కారం ఉంది, కాబట్టి ఆవిధంగా ఆలోచన చేయమని నేను కోరుతున్నాను.

మనందరం చదువుకునేటప్పుడు పీఈటీ మాస్టారు ఉండేది, డిసిప్లిన్ ఆయన ద్వారానే వచ్చేది. డ్రాయింగ్ మాస్టారు ఉండేది, ఒక్కటి కాదు ఇవాళ ప్రైవేట్ స్కూళ్ల కంటే కూడా గొప్పగా సకల సౌకర్యాలతో వర్ధిల్లిన స్కూళ్లన్నీ కూడా గవర్నమెంటు స్కూళ్లు. ప్రభుత్వ బడులలో పీఈటీ టీచర్లు లేరు, ప్రభుత్వ బడులలో ఇప్పటికీ కూడా రూ.1,623లకు కంటింజెంట్ వర్కర్లు పనిచేస్తున్నారు. 30 సంవత్సరాల తర్వాత వాళ్లు ఏం బెనిఫిట్ లేకుండా పోతున్నారు. నేను ఆర్థిక మంత్రిగా ఉన్న నాడు నాలుగు వేల రూపాయలకు కొంతమందికి పెంచాము, కొంతమందికి పెంచలేకపోయాము. 20, 30 ఏళ్లుగా స్కూళ్లను నమ్ముకొని పార్ట్‌టైమ్ ఉద్యోగం ఎవరైతే చేస్తున్నారో వాళ్లకు కనీసం మానవతా కోణంలో వాళ్లు కొద్దిమందే ఉన్నారు. రెండు, మూడు వేల మందే ఉన్నారు కాబట్టి అలాంటి స్కూళ్లల్లో పని చేసే కంటింజెంట్ ఎంప్లాయిస్ అందరికీ జీతాలు కనీసం ఎనిమిది వేలు, పది వేల రూపాయల చొప్పున పెంచండి.

(అధికార పార్టీ సభ్యులు శ్రీ బాల్క సుమన్ అభ్యంతరం వ్యక్తం చేశారు.)

నేను ఏమి మాట్లాడుతున్నాను, ఇది రాష్ట్రానికి ఉపయోగపడని సబ్జెక్టా, వాళ్లను ఏమైనా విమర్శించే సబ్జెక్టా, వారికి ఏమైనా ఇబ్బందయ్యే సబ్జెక్టా ఆ, ఏంటి ఇది మంచిది కాదు. మీరు గొంతునొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు చూస్తారు, నేను ఏం మాట్లాడుతున్నాను, నేను ఇప్పుడే మొదలు పెట్టాను. 33 జిల్లాలు ఉంటే 21 జిల్లాలల్లో DEOలు లేరు, 605

మండలాలు ఉంటే MEOలు లేరు. ప్రతి మండలంలో పని చేసే MEO ఆ మండలంలో ఉన్న హెడ్ మాస్టారు మాత్రమే ఇన్‌చార్జ్‌గా పని చేస్తున్నారు తప్ప MEO లు లేరు. ఇవాళ నేను ఒకటే కోరుతున్నాను, ఇవాళ గవర్నమెంటు స్కూళ్లని మన ఊరు-మన బడి అని ఇంత సంస్కరించే ప్రయత్నం చేస్తున్నారు, దయచేసి పైసలు పెట్టడమే కాదు, ప్లాన్ చేసి కనీస సౌకర్యాలు కలిగించి ఆ వ్యవస్థను బాగు చేయాలని కోరుతున్నాను.

3.50 ప. ఇక్కడ మన జనగాం ఎమ్మెల్యే గారు ఉన్నారు. వారి జిల్లాలో 12 మండలాలుంటే ఒకే ఒక్క MEO ఉన్నారు. ఇవన్నీ వాళ్లు అనుభవిస్తున్న విషయాలు కావా అని అడుగుతున్నాను. అధికారుల పర్యవేక్షణ లేకపోతే ఎలా ఉంటుందనేది మనందరికీ తెలుసు. మన చిన్నప్పుడు నాజర్ సాబ్ అని పాఠశాలల తనిఖీ కోసం వచ్చేవారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రాజేందర్ గారు కంక్లూడ్ చేయండి.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, నాకు పది నిమిషాల సమయం ఇస్తే నేను కంక్లూడ్ చేస్తాను. మన దగ్గర 1654 మంది గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. ఒకసారి గెస్ట్ లెక్చరర్‌గా నియమింపబడిన తరువాత వారు ఇంకొక దగ్గరికి వెళ్లి పనిచేయరు. ఆగస్టు, సెప్టెంబరు మాసాలలో వాళ్లకు రెన్యువల్ చేస్తున్నందున వారికి ఏడెనిమిది నెలల జీతమే వస్తున్నది. కాంట్రాక్టు లెక్చరర్లకు స్కేల్స్ ఇస్తున్నారు కానీ గెస్ట్ లెక్చరర్లకు మాత్రం స్కేల్ ఇవ్వడం లేదు. కాబట్టి గెస్ట్ లెక్చరర్లకు 12 నెలల జీతమివ్వడంతోబాటు వారికి ప్రతి సంవత్సరం రెన్యువల్ అవుతుందో లేదో అనే బాధ లేకుండా ప్రభుత్వం కొంత గ్యారంటీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఈ మధ్య కాలంలో గౌరవ మంత్రి కేటీఆర్ గారు బాసర ట్రిపుల్ ఐటికి వెళ్లిన సందర్భంలో అక్కడ మాట్లాడుతూ విద్యార్థుల చైతన్యానికి, ఐక్యతకు జోహార్లు అని చెప్పారు. సోదరుడు బాల్క సుమన్ గారు చదువుకున్న ఉస్మానియా విశ్వ విద్యాలయంలో వారికంటే సీనియర్ విద్యార్థులు ఎలాంటి ఆహారం తిన్నారో వారికి తెలుసు, వారి సీనియర్లకు ప్రతి నిత్యం మటన్‌తో భోజనం ఉండేది. ప్రతి గురువారం, ఆదివారం క్వార్టర్ చికెన్ ఉండేది. 95 శాతం మంది పేద విద్యార్థులు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో చదువుకుంటున్నారు. ఇప్పుడు ఉన్నవాళ్ల విశ్వవిద్యాలయాలు వేరయ్యాయి, లేనివాళ్ల విశ్వవిద్యాలయాలు వేరయ్యాయి. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో కూడా నూటికి 90 మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారి పిల్లలే వస్తున్నారు. గతంలో నేను విశ్వవిద్యాలయాలలో చదువుకున్నప్పుడు కడుపు నిండా బువ్వ పెట్టడమే కాకుండా నెలకు 15 రూపాయల పాకెట్ మనీని కూడా గత ప్రభుత్వాలు ఇచ్చేవి.

గ్రామాలలో జీవనం కొనసాగించే విద్యార్థులు వారి తల్లి దండ్రుల మీద ఆధారపడకుండా మెస్ చార్జీలు కట్టే విధంగా లేకుండా సంపూర్ణమైన భోజనం పెట్టే ఏర్పాటు చేయాలి. ఇంకొకటి ఆ విద్యార్థులకు పాకెట్ మనీ కింద వంద, రెండు వందల రూపాయలు చెల్లించాలని కోరుతున్నాను. విశ్వవిద్యాలయాలలో పర్మినెంట్ స్కేల్‌టెన్ స్టాఫ్ కూడా ఉండటం లేదు. ఇప్పుడు అనేక రకాలైన ప్రైవేటు విశ్వవిద్యాలయాలు వస్తున్నాయి, వీటిలో ధనవంతుల పిల్లలు చదువుకుంటారు. కానీ మనం ఆలోచించాల్సింది పేదవాళ్ల కోసమే కాబట్టి పేదవాళ్లు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో చదువుకుని వాళ్లు గొప్పవాళ్లుగా ఎదిగితే ముఖ్యమంత్రిగారికే మంచి పేరు వస్తుంది. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు కూడా ఒకానొక సందర్భంలో చెప్పిందేమంటే మా కేటీఆర్ గొప్ప చదువు చదివాడు కాబట్టే గొప్పగా ఎదిగాడని అన్నారు. కాబట్టి మా కొమరయ్య కొడుకో, మల్లయ్య కొడుకో కేటీఆర్ మాదిరిగా చదువుకుంటే వాళ్లు తెల్ల రేషన్ కార్డు కోసమో, ఇంకొక కార్డు కోసమో పోటీపడే అవసరముండదు కాబట్టి వాళ్ల కాళ్ల మీద వాళ్లు బ్రతికేటట్లు వేల సంఖ్యలోనే ప్రభుత్వ విశ్వ విద్యాలయాలలో చదువుతున్నందున అంటే అవి ట్రిపుల్ ఐటి, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు, పిజి కళాశాలలు వంటి వాటిల్లో చదువుకునే విద్యార్థులకు దయచేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని

కోరుతున్నాను. ఈ ప్రభుత్వం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది.

శ్రీ బాల్క సుమన్(చెన్నూరు) :- అధ్యక్షా, సదరు సభ్యులు మాట్లాడుతున్న పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నది. భారతదేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో పేద విద్యార్థులు మరీ ముఖ్యంగా రీసెర్చ్ స్కాలర్స్ ఉన్నటువంటి ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి గతంలో యూపీఏ ప్రభుత్వం ఇస్తున్న రాజీవ్‌గాంధీ ఫెలోషిప్‌ను ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఇవ్వడం లేదు. కానీ మన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర చరిత్రలో 500 కోట్ల రూపాయలను యూనివర్సిటీలకు ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. రెండవది భారతీయ జనతా పార్టీ ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలి. కానీ ఇప్పటివరకు దానికి అతీ, గతీ లేదు. కేంద్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా రాష్ట్రప్రభుత్వం ఇది చేయాలి, అది చేయాలని సలహాలు ఇవ్వడం కంటే వారి పార్టీ ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నందున తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ఎన్ని నిధులు ఇచ్చింది, తెలంగాణలో పెట్టాల్సిన గిరిజన విశ్వవిద్యాలయం సంగతేంటి, తెలంగాణ యువతకు సంబంధించి ఐటిఐఆర్‌ను గతంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఇస్తే దానిని రద్దు చేయడం జరిగింది, ఇప్పుడు దానిని పునరుద్ధరిస్తారా లేదా అనేది తెలియజేయాలి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ రావాలి, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రావాలి, వెనుకబడిన జిల్లాలకు బ్యాక్‌వర్డ్ రీజియన్ ఫండ్ రావాలి, అదే విధంగా నీతి ఆయోగ్ సిఫార్సు మేరకు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథకు 24వేల కోట్ల రూపాయలు రావాలి, వాళ్లు చేయాల్సిన పనులు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇది చేయాలి, అది చేయాలి అని సూచించడం కరెక్టు కాదు. ఇప్పటికే గౌరవ సభ్యుడికి మాట్లాడటానికి చాలా సమయం ఇచ్చారు. మా సభ్యులు మాట్లాడుతుంటే మీరు కంట్రోల్ చేస్తూ, వారికేమో ఎక్కువ సమయం ఇస్తున్నారు, దయచేసి ఇక కంక్లూడ్ చేయించాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- రాజేందర్ గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, ఇక్కడ చదువుకునే విద్యార్థులు తెలంగాణ విద్యార్థులు తప్ప బీహార్ వారు ఇక్కడికి రారు. సుమన్ గారు చెప్పిన అంశాల గురించి నేను ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కూడా కేంద్రంతో మాట్లాడతాను. ఎక్కడైనా అన్యాయం జరిగిందంటే ఫలానా దగ్గర అన్యాయం జరిగిందని చెప్పగలిగే శక్తి ఉన్నవాడిని తప్ప పట్టిగనే కేంద్ర ప్రభుత్వానికి సపోర్టు చెయ్యడానికి నేను ఇక్కడ లేను. నేను మాట్లాడుతున్నది కేవలం ఈ రాష్ట్రవిద్యార్థుల భవిష్యత్తు కోసం తప్ప వేరే దాని కోసం మాట్లాడటం లేదు. దయచేసి ప్రతిసారి నన్ను డిస్టర్బ్ చేయకు మిత్రమా.

సింగరేణి సంస్థ ఉత్తర తెలంగాణకు ప్రాణ ప్రదాయిని. సింగరేణిలోని కార్మికులు రిటైర్ అయిన తరువాత ఒక మంచి బంగ్లా కట్టుకోవడంతోబాటు నాలుగైదు ఎకరాల భూమిని కొనుక్కునే ఒక గొప్ప సాంప్రదాయం కలిగిన ప్రాంతం మా నాలుగు జిల్లాల ప్రాంతం. అయితే అలాంటి సింగరేణిని ప్రవేటైజ్ చేస్తున్నారని మాట్లాడుతున్నారు. ఒక లక్షా 20వేల మందితో కళకళలాడిన సింగరేణి ,10 లక్షల మందికి ఇన్‌డైరెక్టుగా అన్నం పెట్టిన సింగరేణి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిననాడు 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉత్పత్తి చేసేటటువంటి సింగరేణి ఇప్పుడు 65 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగినప్పటికి కూడా 43వేల మంది కార్మికులకు పడిపోయిన మాట వాస్తవం.

రెండవది నేను టీఆర్ఎస్ పార్టీలో మంత్రిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి గారు ఏమన్నారంటే నా సింగరేణి ఒక్క తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా మైనింగ్ చేస్తుంది, అవసరమైతే ఆస్ట్రేలియాలో కూడా మైనింగ్ చేస్తుందని చెప్పినందున సింగరేణికి ఆ చరిత్ర, ఆ సత్తా ఉన్నందున

ఇవ్వాళ దేశంలోనే గొప్ప శక్తి కలిగిన సంస్థ సింగరేణి. ఇవ్వాళ సింగరేణికి ఒరిస్సాలో నైనీ బ్లాక్ వచ్చింది. 2022లో కొన్ని మైన్స్‌కు సంబంధించి మాకు అక్కర లేదని లెటర్ రాశారు, ఆ లెటర్‌ను గౌరవ మంత్రి గారికి పంపిస్తాను. అన్నీ లాభ నష్టాల కోసమే కాదు, నేను స్వయంగా కోల్ మినిస్టర్ దగ్గరికి వెళ్లి అడిగి ఆ లెటర్‌ను తీసుకొచ్చాను. ఎక్కడ కూడా సింగరేణిని ప్రైవేట్‌పరం చేయాలనే ఆలోచన కేంద్రానికి లేదు. యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 200 పైచిలుకు మైన్స్‌ను కట్టబెడితే సుప్రీం కోర్టు ఇన్‌వాల్వ్ అయి దానిని రద్దుచేసి ఆ మైన్స్‌ను అన్నింటిని కూడా ఇవ్వాళ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నవాళ్లకే ఇస్తున్నందున అందులో భాగంగానే మనకు కూడా ఒరిస్సాలో ఉన్న పెద్ద మైన్స్ కూడా వచ్చినందుకు ఆ మైన్స్‌ను ప్రైవేటు కాంట్రాక్టర్లకు కట్టబెట్టకుండా దయచేసి సింగరేణి మాత్రమే చేయాలని కోరుతున్నాను.

రెండవది ప్రభుత్వం తరఫున సింగరేణి ద్వారా ఈ మైన్స్ మాకు అవసరం లేదని చెప్పి ఏదైతే లెటర్ పంపించారో అలాంటి పనులు చేయకూడదని, ఆ మైన్స్ మనకే ఉండే విధంగా చూడాలని కోరుతున్నాను. మూడవది, ఇవ్వాళ సింగరేణిలో కూడా అవుట్ సోర్సింగ్ ఎంప్లాయ్‌మెంటు తగ్గిపోయింది. ఒకనాడు కేవలం ఓవర్ బర్డెన్‌కు సంబంధించి మాత్రమే ప్రయివేటు వ్యక్తులకు ఇచ్చేది. బొగ్గుకు సంబంధించి కూడా ప్రైవేటు వాళ్లకు ఇస్తాము. ఒక్కమాటలో చెప్పాలంటే 40, 50 శాతం మంది ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉండే సింగరేణి కాంట్రాక్టులు ఇవ్వాళ 90, 95, 100 శాతానికి వెళ్లే ఆస్కారమున్నది...

4.00 సా. | **శ్రీ కె. తారక రామారావు(సిరిసిల్ల)** :- అధ్యక్షా, గౌరవనీయులు ఈటల రాజేందర్ గారు సింగరేణి మీద చాలా ఆవేదనతో, ఆర్తితో బొగ్గుకు, బొగ్గుగని కార్మికులకు సంబంధించి చాలా చక్కగా వ్యక్తం చేసినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారికి నా విజ్ఞప్తి ఏమిటంటే, సింగరేణికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నాలుగైదు మైన్స్ ఏవైతే ఉన్నాయో వాటిని ప్రైవేటు వ్యక్తులకు కాకుండా వాటిని సింగరేణి ద్వారా మైనింగ్ చేయించాలి అనే మాట వారు ఇప్పుడే అన్నారు. వారు ఇప్పుడు భారతీయ జనతా పార్టీలో ఉన్నారు, వారి పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్నది. కాబట్టి, దయచేసి వారు మాట్లాడే ప్రతి మాట సంయమనంతో, ఒకటికి రెండు సార్లు ఆలోచించి కేంద్ర ప్రభుత్వం యొక్క విధానం ఏమిటి? కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది? బొగ్గు గనుల విషయంలో ఏమి చేస్తున్నది? ప్రైవేటు వ్యక్తుల విషయంలో ఏమి చేస్తున్నది? imported coal విషయంలో ఏమి చేస్తున్నది? అనేది వారికి అవగాహన ఉన్నదని నేను అనుకుంటున్నాను. లేకపోతే నేను ఒకసారి చెప్పే ప్రయత్నం చేస్తాను.

అధ్యక్షా, మా ముఖ్యమంత్రి గారు చాలా సూటిగా, స్పష్టంగా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగారు. ప్రధానమంత్రి గారు ఇక్కడికి వచ్చే ఒకరోజు ముందు యశ్వంత్ సిన్హా గారు రాష్ట్రపతి అభ్యర్థిగా ఇక్కడికి వస్తే మొత్తం మా శాసనసభ్యుల సమావేశం పెట్టి, గౌరవ ఓటర్ల సమావేశం పెట్టి సూటిగా కేంద్ర ప్రభుత్వాన్ని అడిగినారు. ఈరోజు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు, రాష్ట్ర ప్రభుత్వంలో ఉండే డిస్కంలకు ఉత్తరాలు వ్రాసింది అధ్యక్షా. దేశీయ బొగ్గును కొనవద్దు, ఇక్కడ దేశీయ బొగ్గు 25శాతం ఖర్చయితే మాత్రం కూడా దానిని ప్రక్కనబెట్టి, విదేశాల నుండి బొగ్గును ఖచ్చితంగా మీరు దిగుమతి చేసుకోవాలి. నాలుగురెట్లు విలువైన బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఎవరికోసం, ఎవరి ప్రయోజనం కోసం చేసింది వారు చెప్పాలి.

అలాగే రెండవది - ప్రధానమంత్రి గారు ఆస్ట్రేలియాకు పోతాడు. పోగానే, పోయిన రెండు నెలల్లోపు వారి దోస్తీకి పెద్ద బొగ్గు గని వస్తుంది, రెండు నెలల్లోపే వస్తుంది. ప్రధానమంత్రి గారు ఇండోనేషియాకు పోతాడు. వెనకనే వారి దోస్త్ అక్కడికి పోతాడు, వారికి బొగ్గుగని వస్తుంది. అధ్యక్షా, ఈరోజు ఈ దేశంలో జరుగుతున్నది ఏమిటో మాకంటే, వాస్తవం ఏమిటనేది వారి మనసుకు కూడా తెలుసు. We

are industry friendly State. We are not one industrialist friendly Government like them. ఒకరి కోసమే, తమరి దోస్తుల కోసం పనిచేసే ప్రభుత్వం ఇక్కడ లేదు. అధ్యక్షా, వారు బొగ్గుగని కార్మికుల గురించి ఇంత ఆవేదనగా చెప్పారు. వారి ఆధీనంలో పని చేసే కోల్ ఇండియా కంటే, ఈరోజు సింగరేణి మెరుగైన ఫలితాలు సాధిస్తున్నది వాస్తవం కాదా? సింగరేణి ఆధ్వర్యంలో పనిచేస్తున్న జెన్‌కో, అదేవిధంగా అక్కడున్న బొగ్గు ఉత్పత్తి కేంద్రాలు 91.6శాతం పి.ఎల్.ఎఫ్.తో, భారతదేశంలోనే ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల కంటే, ప్రభుత్వ రంగ విద్యుత్ కేంద్రాల కంటే, కోల్ ఇండియా దగ్గర ఉండే సంస్థల కంటే, అత్యధిక పిఎల్ఎఫ్ సాధిస్తూ కేంద్ర ప్రభుత్వ అవార్డ్స్ వరుసగా ఆరుసార్లు సాధించిన మాట వాస్తవం కాదా? కొంతమందికి వారు వత్తాసు పలుకుతుండవచ్చు, వారి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతుండవచ్చు, కొంతమంది వారి పల్లకి మోస్తుండవచ్చు, పెద్దవాళ్లను చేస్తుండవచ్చు. ప్రపంచంలో ఒక వ్యక్తి కుబేరుడైతే దేశమంతా బాగుపడిందని వాళ్లు అనుకోవచ్చు, మేము అట్లా అనుకుంటలేము. కాబట్టే, సింగరేణి విషయంలో ఎంత ఏమేమి చేశామో ఎనర్జీ మినిష్టర్ గారు సావధానంగా చెబుతారు. కానీ, వారి హృదయానికి, వారి మనసుకు కూడా తెలుసు. ఈ దేశంలో ఏమి జరుగుతుందీ? ఎవరి ఒత్తిడివల్ల అవసరం లేకపోయినా బొగ్గు దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిస్తున్నది. కాబట్టి, జాగ్రత్తగా ఆలోచించి మాట్లాడాలి వారు. వారు ఈరోజు సర్వస్వతంత్రమైన యొక్క విధానం ఏమిటీ? ఆ పార్టీ విధానంలో ఉన్న లోపాలేందీ? లొసుగులేందీ? ఎవరికోసం పనిచేస్తుంది? ఇవన్నీ కూడా ఆలోచించి సంయమనంతో మాట్లాడాలి. ఎందుకంటే, మీరు ఒక్కరు మాట్లాడితే ఇక్కడ సింగరేణి ప్రాంతాలనుండి ప్రాతినిధ్యం వహిస్తున్న 13మంది శాసనసభ్యులున్నారు. వారు ఒక్కొక్కరు పుంఖాను పుంఖాలుగా చెప్పే శక్తిసామర్థ్యాలు వారికి ఉన్నాయి. రాజేందర్ గారిని చివరగా నేను ఒక్కటే అడుగుతున్నాను. వారు మాట్లాడుతూ వారు ఏమంటున్నారంటే, ప్రైవేటైజేషన్ చేసే ఆలోచన మాకు లేదు, నేను కేంద్ర మంత్రిని అడిగాను ఆయన నాకు చెప్పాడు, ప్రధానమంత్రి స్వయంగా చెప్పారని ఆయన అంటున్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని తుక్కు కింద అమ్ముతున్నది ఎవరు? కేంద్ర ప్రభుత్వం కాదా? విశాఖ ఉక్కును ఏ కారణంచేత అమ్మాల్సివస్తుంది? ఇదే పద్ధతుల్లో గనులు అలాట్ చేయకుండా ముందు ఖతం చేస్తారు. ఏదైతే ఆక్సిజన్ ఉంటుందో దానిని కట్ చేస్తారు. కట్ చేశాకా, ఆఖరికి పేషెంట్ సిక్ అయ్యాడని అమ్మేస్తారు. అధ్యక్షా, ఇది కూడా గదే కథ. విశాఖ ఉక్కును తుక్కు కింద అమ్మే క్రమంలో ఆనాటి ప్రభుత్వం అనుసరించిన విధానం ఏమంటే, మొదలు గనులు ఇవ్వలేదు. గనులు ఇవ్వకుండా ఆక్సిజన్ కట్ చేసి తరువాత నష్టాల్లో పడ్డదని చెప్పి, దివాళ తీసిందని చెప్పి ఒక బోర్డ్‌ను తగిలేసి, ఒక కుక్కను చంపేముందు పిచ్చి కుక్క అనే ముద్ర వేసినట్లు అదే strategy, అదే వ్యూహం సింగరేణి విషయంలో వారి ప్రభుత్వం అవలంబిస్తున్నది.

వారిని నేను సూటిగా అడుగుతున్నాను. గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి నామినేషన్ బేసిస్‌లో గనులు ఇస్తారు. తెలంగాణలోని సింగరేణికి ఎందుకు ఇవ్వరని వారిని అడుగుతున్నాను. వారికి అంత చిత్తశుద్ధి ఉంటే, వారికి అంత ప్రేమ ఉంటే, సింగరేణి కార్మికుల తరఫున కేంద్రంలో గల్లపట్టి అడగండి గుజరాత్‌కు ఎందుకు ఇస్తావ్? తెలంగాణకు ఎందుకు ఇవ్వవు అని అడగండి. అదే పద్ధతిలో ఇంకో మాటగా విశాఖ ఉక్కును ఎందుకు అమ్ముతున్నారో అడగండి. అక్కడ గనులు ఇవ్వకుండా ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారో అడగండి. అంతేగానీ, ఇక్కడనేమో ప్రేమ కురిపిస్తూ, చేతల్లో కేంద్రం ఇంకోలాగా చేస్తే మీ పార్టీని గానీ, మీ నాయకులను గానీ, మీ నాయకత్వాన్ని గానీ తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా సింగరేణి కార్మికులు ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించరు, అంగీకరించరని వారికి గుర్తు చేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, వారు కోల్ ఇండియా గురించి మాట్లాడారు కాబట్టి చెబుతున్నాను. కోల్ ఇండియాలో కాంట్రాక్ట్ కార్మికులకి రోజువారి వేతనం

రూ.935/- ఉంటుంది. మన దగ్గర ఉన్నటువంటి సింగరేణి కార్మికులకి రోజువారి వేతనం రూ.435/- మాత్రమే ఉంటుంది. ఇన్ని ఫలితాలు సాధించిన సంస్థ కాబట్టి, దయచేసి సరి చేయమని కోరుతున్నాను. అధ్యక్షా, వారు గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ గురించి మాట్లాడారు. నాకు అంత డీప్‌గా తెలియదు. కానీ, ఒక్కటి మాత్రం తెలుసు. ఈ దేశంలో కోల్ మైన్స్ కావాలని చెప్పి సింగరేణి దరఖాస్తు చేసుకున్నా, లేదంటే గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేసుకున్నా, అలకేట్ చేసిన రెవెన్యూలో వారికి 14శాతం రెవెన్యూ ఇవ్వాలి. ఒకవేళ గనుక అట్లా దరఖాస్తు చేసుకోక, ఓపెన్ టెండర్‌లో గనుక పాల్గొంటే నాలుగు శాతం మాత్రమే కట్టే అక్కెర ఉంటుంది. అందుకని ఈమధ్య కాలంలో ఏమి చేస్తున్నారంటే, అలొకేషన్స్ కోసం కాకుండా నచ్చిన మైన్స్ టెండర్స్‌లో పాల్గొని తీసుకుంటున్నారు. నూటికి నూరు శాతం నేను ఏదో ఉత్తగా చెప్పడం లేదు. సింగరేణి గనుక పది మైన్స్ కావాలని దరఖాస్తు చేసుకుంటే, ఇవ్వడానికి సిద్ధంగా లేకపోతే ఇక్కడ నేను ఉన్నాను అధ్యక్షా. మనకు కొన్ని వయబుల్ కాకపోతే అది వేరు. ఇప్పుడు సామనపల్లి ఉంది, దానిని మనకు వయబుల్ కాక వదులుకుంటున్నాం. సభ్యులు సుమన్ గారికి బాగా తెలుసు. ఒక టన్ను బొగ్గుకి, 12 టన్నుల మట్టి కావచ్చు. ఇట్లా ఓవర్ బర్డెన్‌బట్టి లాభనష్టాలు ఉంటాయి. మన దగ్గర, అలాగే అక్కడక్కడ అండర్ గ్రౌండ్ మైనింగ్ చేయాల్సిన అక్కెర ఉంటుంది. అధ్యక్షా, మనదగ్గరి కొన్ని మైన్స్ ఓపెన్‌కాస్ట్ కొరకు పనికి రావు. కాబట్టి, అండర్ గ్రౌండ్ కోసమే చేయవాల్సిన అక్కెర ఉంటుంది. కాబట్టి, underground mines మనకు viable కాదని మనం అనుకుంటున్నాం. కాబట్టి, నేను ఏమంటున్నానంటే, అన్నీ మనం లాభనష్టాల కొరకు చేయం. కాబట్టి, ఓపెన్ కాస్ట్‌తోపాటుగా అండర్ గ్రౌండ్ మైన్స్ కూడా మనం చేసుకుంటే మన దగ్గరి పిల్లలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగే ఆస్కారం ఉంటుంది. ఆ దిశగా ఎందుకు అడుగులు వేయవద్దు. కార్మికులకు వచ్చే డబ్బులు వ్యర్థం కావు, కొన్ని కుటుంబాలు బ్రతుకుతారనే కాన్సెప్ట్ ఉంటుంది. ఇక్కడున్న సంపద, ఇక్కడున్న వనరులు పేదవారికి ఉపయోగపడితే లాభమే కదా. అందుకనే దయచేసి, ప్రతిదానికి ఏదో ఎదురుదాడి చేసే పద్ధతి కాకుండా. సరే, నాకు కొన్ని తెలియకపోవచ్చు. నాకు ఇంకా ఆ సిస్టమ్ కూడా తెలియకపోవచ్చు. కానీ, నేను అడుగుతున్నది, తెలంగాణ కోసం, తెలంగాణ ప్రజల కోసం అడుగుతున్నాను. కాబట్టి దయచేసి ఆలోచన చేయమని కోరుతున్నాను.

అధ్యక్షా, సింగరేణికి ఒకనాడు బ్రహ్మాండంగా రూ.5,000కోట్లు, రూ.10,000కోట్లు డిపాజిట్స్ ఉంటుండేవి. ఈరోజు రూ.10,000కోట్లు అప్పు చేసింది. వారికి రావాల్సిన బొగ్గు డబ్బు రాకపోవడం, వాళ్ల ఆధ్వర్యంలో ఉన్నటువంటి జెన్‌కో స్టేషన్స్ డబ్బులు ఇవ్వకపోవడం వల్ల ఇది అవుతుంది. రూ.25,000కోట్లు సింగరేణికి రావాల్సిన బకాయిలు రాకపోవడం వల్ల వాళ్లే స్వయంగా డిపాజిట్స్ అన్నీ కరగదీసుకొని రూ.10,000కోట్లు సింగరేణి అప్పు తెచ్చుకొని నడుస్తోంది. అప్పు తెచ్చుకొంటేనే ఇవాళ్ల జీతాలు ఇచ్చే పరిస్థితి ఉంది. దయచేసి సింగరేణికి పడ్డ రూ.25,000కోట్ల బకాయిలు అన్నీ కూడా వెంటనే చెల్లించాల్సిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

4.10 సా.

MR.DEPUTY SPEAKER :- Discussion on Demands for Grants is over. I request the Minister for Information Technology, Electronics & Communications, Municipal Administration & Urban Development, Industries & Commerce to move the motion for leave to introduce the Telangana Municipalities (Amendment) Bill, 2023.

SRI K. TARAKA RAMA RAO (MINISTER FOR INFORMATION TECHNOLOGY, ELECTRONICS & COMMUNICATIONS, MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT, INDUSTRIES AND COMMERCE) :- Speaker Sir, I beg to move :

"That leave be granted to introduce the Telangana Municipalities (Amendment) Bill, 2023."

MR.DEPUTY SPEAKER :- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Municipalities (Amendment) Bill, 2023"

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

MR. DEPUTY SPEAKER :- I request the Minister concerned to give reply one after another to the discussion on voting and on Demands for Grants.

I request Minister for Municipal Administration & Urban Development on behalf of the Chief Minister to give reply to the Demands for Grants (Information and Public Relations).

I request the Minister for Municipal Administration and Urban Development to give reply to the Demands for Grants (Industries and Commerce and the Demand – Information Technology, Electronics and Communications and also the Demand – Municipal Administration and Urban Development).

శ్రీ కె. తారక రామారావు(సిరిసిల్ల) :- అధ్యక్షా, గౌరవనీయ శాసన సభ్యులు శ్రీ బిగాల గణేష్, సతీష్‌కుమార్, శ్రీధర్‌బాబు, అక్బరుద్దీన్ ఓవైసీ, నన్నపనేని నరేందర్, ఈటల రాజేందర్ అందరూ కూడా ఈ డిమాండ్ల మీద ప్రసంగించినందుకు ముందుగా వారికి నా ధన్యవాదాలు. వారు చాలా విషయాలు చెప్పారు. అధ్యక్షా, నేను దాదాపు ఆరు సబ్జెక్టుల మీద వివరణ, వాటికి సమాధానం ఇవ్వాలి. దయచేసి తమరు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా భారతదేశంలో వ్యవసాయం తరువాత అంతమందికి ఉపాధి కలిపించే రంగం చేనేత మరియు జౌళి రంగం. ఇప్పటిదాకా పెద్దలు రాజేందర్‌గారు నేత కార్మికుల గురించి, వారికి ఇంకా జరగాల్సిన కార్యక్రమాల గురించి మాట్లడుతున్నప్పుడు నేను చాలా జాగ్రత్తగా విన్నాను. ఈ రాష్ట్రంలో మన ప్రభుత్వం ఏర్పడక ముందు చేనేత మరియు జౌళి శాఖలకు ఆనాడు ఉన్న కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో వారుపెట్టిన చివరి బడ్జెట్ 2013-14 సం.లో కేవలం రూ.70 కోట్లు మాత్రమే. మొత్తం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి వారు పెట్టిన బడ్జెట్ 70 కోట్ల రూపాయలు. కానీ మన ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో రికార్డు స్థాయిలో చాలా పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయింపులే కాకుండా వారిని ఆదుకోవడానికి బ్రహ్మాండంగా అద్భుతమైన కార్యక్రమాలను కూడా తీసుకువచ్చిందని ఈరోజు గొప్పగా చెప్పుకోవచ్చు. మనం పాజిటివ్ కార్యక్రమాలు చేస్తూ చేనేత, పవర్‌లూమ్ కార్మికులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నాము. కానీ ఈ రంగం మీద గౌరవ ప్రధాన మంత్రిగారు, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ కత్తికట్టినట్టుగా వ్యవహరిస్తుంది. ఈ ఎనిమిదేళ్ళలో వారు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు నిజంగా ఎన్నున్నాయంటే .. వాటికి ఇంత పెద్ద లిస్టు ఉంది. నేను కొన్నింటిని సభ్యుల దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాను.

అధ్యక్షా, ప్రస్తుతం ఉన్న ప్రధానమంత్రిగారి కంటే ముందు 14 మంది ప్రధానమంత్రులు ఈ దేశంలో పనిచేశారు. కానీ ఏ ప్రధానమంత్రి కూడా చేయని ఒక ఆలోచన ఈ ప్రధానమంత్రిగారు చేశారు. వారు చేనేత ఉత్పత్తుల మీద 5% పన్ను విధించాలనే ఒక నిర్ణయం తీసుకోవడమే కాకుండా ఎన్ని సార్లు, ఎంతమంది చెప్పినా, లక్షల ఉత్తరాలు రాసినా ఇంతవరకు ఉలుకూ, పలుకూ లేకుండా ఉండటం నిజంగా చాలా శోచనీయం. 5% పన్ను వేయడమే కాదు, 5% సరిపోదు దాన్ని 12% పెంచాలి, చేనేత కార్మికులను చావగొట్టాలనే ఆలోచన కూడా వారు చేస్తున్నట్టుగా వినిపిస్తుంది. ఇకనైనా ఈ 5% పన్నును విరమించుకుని, దాన్ని జీరో చేసి గతంలో ఉన్న సాంప్రదాయాన్ని కొనసాగించాలని మరొకసారి మా గౌరవ సభ్యులందరి తరఫున, ఈ రాష్ట్రంలోని చేనేత కార్మికుల తరఫున కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వకంగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. వారు ఎన్ని తప్పుడు నిర్ణయాలు చేశారంటే కళాకారుల కోసం All India Handicrafts Board ఉంటుంది. దాన్ని 07.07.2020 నాడు రద్దు చేశారు. All India Powerloom Boardని 11.09.2020 నాడు రద్దు చేశారు. రద్దు

చేయడం వల్ల దానిక్రింద పనిచేసే 8 టెక్స్‌టైల్స్ పరిశోధనా సంస్థలు కూడా నిర్వీర్యం అయిపోయాయి. All India Handloom Board రద్దు, All India Jute Board స్థానిక కార్యాలయం ఇక్కడ హైదాబాదులో ఉండేది, దాన్ని కూడా ఇక్కడ నుంచి తొలగించారు. చేనేత సహకార సంఘ సభ్యుల థ్రిఫ్ట్ ఫండు పథకం Co-operative Thrift Fund Saving cum Security Scheme లో కేంద్రవాటా నాలుగు శాతం ఉండేది. అది రద్దు. చేనేత కార్మికుల కోసం ఉద్దేశించిన Lambard Health Insurance Scheme రద్దు, చేనేత కార్మికుల కోసం ఉద్దేశించిన Ankur bheema Yojana పథకాన్ని 2014 సం.లో రద్దు చేశారు. చేనేత కార్మికుల కోసం ఉద్దేశించిన House cum Work sheet పథకాలు 2014 సం.నుంచి రద్దు. కేంద్రప్రభుత్వం Marketing incentive పథకం నిబంధనలను కూడా తొలగించి అందని ద్రాక్ష పండులా తయారుచేశారు. శుష్క వాగ్దానాలు, రిక్త హస్తాలు అన్నట్టు కేవలం తెలంగాణానే కాదు దేశ వ్యాప్తంగా ఉండే రైతన్నలందరి కడుపులు కేంద్ర ప్రభుత్వం కొడతావుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరులోని వెంకటగిరిలో Indian Institute of Handloom Technology ఉండేది. రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ఇక్కడ ఉండే నేతన్నల భవిష్యత్తుకు, వారి పిల్లలకు కొత్త జనరేషన్ రావాలంటే Indian Institute of Handloom Technology ఏర్పాటుచేయండి అని ఒక్కసారి కాదు చేనేత, జౌళి శాఖ మంత్రిగా నేను స్వయంగా పదిసార్లు కోరాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రిగారిని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఫలితం శూన్యం. అదేవిధంగా National Textile Research Institute కావాలని కోరాము. ఒక్క స్పందన లేదు. వారి పార్టీ యొక్క రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎం.పిగా ఉన్నారు. ఆయన ఎం.పి. గా ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే మూడునాలుగు ప్రధానమైన స్థావరాలలో ఒకటి సిరిసిల్లలో పెద్దఎత్తున నేతన్నలుంటారు, కమలాపూర్‌లో, జమ్మికుంటలో, హుజూరాబాద్ నియోజకవర్గంలో ఉంటారు. అదేవిధంగా మా చొప్పదండి నియోజకవర్గంలో గర్షకుర్తి ఆ ప్రాంతంలో ఉంటారు, ఇంకా కొన్ని పాకెట్‌లలో కూడా ఉంటారు. ఒక్కసారి కాదు అధ్యక్షా. ఎనిమిదేళ్ళుగా ఎక్కని కొండలేదు, మొక్కని బండలేదు అన్నట్టు, కేంద్రంలో ఎవరు మంత్రులుగా ఉంటే వారిని కలిసాము. ఒక మెగా పవర్లూమ్ క్లస్టర్‌ని సిరిసిల్లలో మంజూరు చేయండని, మా జమ్మికుంటకు, కమలాపూర్‌కు హ్యాండ్లూమ్ క్లస్టర్లు మంజూరుచేయండి మొత్తుకోని మొత్తుకోని అరచి గీపెట్టినా స్పందన లేదు. పార్టీ అధ్యక్షుడు అక్కడ నుంచి ఉన్నా ఫలితం మాత్రం శూన్యం అని నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం నేతన్నలకు వ్యతిరేకంగా పోతూ, మన నేతన్నలకు వాతలు పెడుతూ ఉంటే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో.. ముఖ్యమంత్రిగారు దుబ్బాకలో చదువుకున్నారు, దుబ్బాకలో ఉండే నేత కార్మికుల కష్టాలు తాను స్వయంగా చూశారు. అందుకే పూర్తి స్థాయిలో లెక్కలు తీసుకుని, పూర్తి స్థాయిలో గణాంకాలు సేకరించి కొత్త కార్యక్రమాలు తీసుకువచ్చాము. చేనేత మిత్ర పథకం క్రింద భారతదేశం మొత్తంలో నూలు, రసాయనాల మీద 50% సబ్సిడీని ఇస్తున్న ఒకేఒక ముఖ్యమంత్రి, ఒకేఒక రాష్ట్రం తెలంగాణ అని నేను గుర్తు చేస్తున్నాను. నేతన్నకు చేయూత అనే కార్యక్రమం - ఒక వ్యక్తి చేనేత కార్మికుడైతే, ఒక రూపాయి చేనేత కార్మికుడు వేసుకుంటే రెండు రూపాయలు ప్రభుత్వం వేసి వారి పొదుపులో, వారి సామాజిక భద్రతకు ఉపయోగపడేవిధంగా ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని తెచ్చింది తెలంగాణ ప్రభుత్వం. అదే పవర్లూమ్ అయితే ఒకరూపాయి తాను వేసుకుంటే మరొక రూపాయి ప్రభుత్వం జోడించి థ్రిఫ్ట్ పథకం తెచ్చింది తెలంగాణ ప్రభుత్వం. ఈ థ్రిఫ్ట్ పథకం వల్ల కరోనా సమయంలో ఒకటి, రెండు కాదు 100 కోట్ల రూపాయలు బక్కచిక్కిన 26,000 మంది నేతన్నల కుటుంబాలకు లాభం చేకూరిందని గర్వంగా, సంతోషంగా ఈ వేదిక ద్వారా నేను ప్రకటిస్తున్నాను. నేతన్నకు చేయూత అనే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ముందుకు తీసుకువెళుతున్నాము. వ్యక్తిగత రుణమాఫీ చేశాము. గతంలో సొసైటీలలోనే రుణమాఫీలు చేసేది, కానీ ఈ ప్రభుత్వం

దాదాపు 39కోట్ల పైచిలుకు వ్యక్తిగత రుణాలను నేతన్నలకు మాఫీ చేసింది. భారతదేశంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చేయలేదు, కనీసం ఆలోచన కూడా చేయలేదు. నేతన్నలు చనిపోతే వారి కుటుంబాలు దీనావస్థలో రోడ్డున పడొద్దని భూదాన్‌పోచంపల్లిలో ఆనాడు ఏడుగురు చేనేత కార్మికులు ఒకటే వారంలో చనిపోతే జోలెపట్టి రూ.3 లక్షల 50 వేల రూపాయలు విరాళాలు సేకరించి కుటుంబానికి రూ.50 వేల చొప్పున ఇచ్చిన చరిత్ర మాది అధ్యక్షా. మా జిల్లా పార్టీ అధ్యక్షుడుగా ఈటెల రాజేందర్‌గారున్నప్పుడు సిరిసిల్లలో ఒకటే వారంలో తొమ్మిదిమంది నేత కార్మికులు చనిపోతే కేసీఆర్‌గారు పార్లమెంటు సభ్యుడిగా ప్రభుత్వాన్ని ఎంత డిమాండు చేసినా స్పందన లేకపోతే 50 లక్షల రూపాయలు మా పార్టీ తరఫున ఇచ్చిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీది, గౌరవనీయులు కేసీఆర్‌గారిదనే మాట నేను గుర్తుచేస్తున్నాను. ఒక సూక్ష్మ నిధిని ఏర్పాటు చేసి దాని ద్వారా ఇప్పటికే 2000 మందికి సూక్ష్మ రుణాలు ఇచ్చిన చరిత్ర టిఆర్ఎస్ పార్టీది. అందుకే ఆ కష్టం తెలిసిన బిడ్డ కాబట్టే, నేతన్నల కష్టాలు తెలిసిన నాయకుడు కాబట్టే గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు నేతన్నకు బీమా అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చి ఈరోజు ఐదు లక్షల రూపాయలు నేత కార్మికుడికి జీవితబీమా అందిస్తున్న భారతదేశంలో ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే. దయచేసి మిత్రులు గుర్తెరగాలని నేను కోరుతున్నాను. ఇది మాత్రమే కాదు కొత్తగా కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరుమీద నేత కార్మికులకు అవార్డులు ఇచ్చినా లేదా వారికోసం ఇంకా ఎన్నో కార్యక్రమాలు వచ్చాయి.. చెప్పాలంటే ఇంకా చాలా పెద్ద లిస్టు ఉంది. ఎప్పటికప్పుడు వారి ఉత్పత్తులు కొనుగోలు చేయడం, వారికి అన్ని రకాలుగా అండగా ఉండటం.. కొత్త పార్కులు కట్టడం, కొత్తగా ఉపాధి అవకాశాలు కూడా సృష్టించే ప్రయత్నం చేస్తున్నాము. అధ్యక్షా గర్వకారణమేమిటంటే, ఎక్కడ గొప్పగా అనిపిస్తుందంటే ఏ ఆశయంతోనైతే తెలంగాణ సాధించుకున్నామో, ఆ ఆశయం నెరవేరి ఫలితం మన బిడ్డలకు దక్కుతున్నప్పుడు అందరికంటే ఎక్కువ సంతోషపడేది మేమే. ఎందుకంటే ఉద్యమంలో ముందుండి నడిచిన వాళ్లం ఈ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నాయకత్వంలో.

4.20 స్పా. (ప్యానల్ స్పీకర్ శ్రీ హనుమంత్ షిండే అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, ఈ ప్రభుత్వం నేత కార్మికులకు ఏమి చేసింది అనంటే, ఇదొక్కటే ఆన్సర్.

(ఒక దినపత్రిక కాపీని సభలో ప్రదర్శించారు)

ఇది మాకు సంబంధించిన పత్రిక కాదు. ఇది ఈనాడు దినపత్రిక. ఇందులో వాళ్లు రాసిన వార్త. శ్రామికులుగా వెళ్లి, పారిశ్రామికులుగా తిరిగి వచ్చినారు అని. అలాగే ఒక ఇంగ్లీషు దినపత్రిక Times of India.. 364 weaver families come back in Warangal. వరంగల్ నుండి వలసపోయిన నేత కార్మికులు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇక్కడ దిక్కు లేక, అవకాశాలు లేక, అవకాశాలు మృగ్యమై సూరత్‌కి, షోలాపూర్‌కి, ఇతర ప్రాంతాలకి వలస పోయిన 364 కుటుంబాలు శ్రామికులుగా, అంటే ఒక వర్కర్‌గా పోయి, ఈరోజు ఓనర్‌గా తిరిగివచ్చారంటే ఇది కేసీఆర్ ప్రభుత్వం యొక్క ఘనత కాదా అని నేను అడుగుతున్నాను. ఇది వాస్తవం కాదా? మడికొండలో వాళ్లు యూనిట్లు ఏర్పాటుచేసుకున్న మాట వాస్తవం కాదా అని నేను మిత్రులను అడుగుతున్నాను. ఇది అధ్యక్షా కమిట్‌మెంట్ అంటే. మాటలు బొచ్చెడు చెప్పొచ్చు అధ్యక్షా. మాటలది ఏముంది? ఎటుపడితే అటు మాట్లాడొచ్చు. కాని పని చేసేటప్పుడు తెలుస్తది. ఇవ్వాళ కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పార్టీ. మాటలు వారు ఏమైనా చెప్పొచ్చు. కాని చేతలు చూస్తే– వారేమో ఉన్నవన్నీ రద్దు చేస్తుంటే మేమేమో ఈ రకంగా పోరు గడ్డ పై పేగు బంధమున్న మా నేతన్నలందరినీ బతికించుకునే ప్రయత్నం చేస్తున్నాము. ఒక్కొక్కరుగా సంతృప్తికర స్థాయిలో లేకపోవచ్చు. మీకు అనిపించవచ్చు. ఇంకా చేస్తే బాగుంటుందని. కాని బ్రహ్మాండంగా కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు పోతున్నామనే విషయాన్ని గౌరవ సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను.

వారు పత్రికా విలేఖరుల గురించి కూడా అడిగినారు. నేను వారిని సూటిగా ఒక విషయం అడుగుతున్నాను. భారతదేశంలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. ఏ ఒక్క రాష్ట్రంలోనైనా 16 వేల అక్రెడిటేషన్ కార్డులు ఉన్న చరిత్ర ఉందా అధ్యక్షా? గుజరాత్ రాష్ట్రంలో 3 వేల అక్రెడిటేషన్ కార్డులు ఉన్నాయి. సమాచారం నేను తెప్పించుకున్నాను. భారతదేశంలో ఎక్కడా కూడా రెండు వేలు, మూడు వేలకి మించి అక్రెడిటేషన్ జర్నలిస్టులు లేరు. మనకంటే నాలుగు రెట్లు, ఐదు రెట్లు పెద్దవైనా రాష్ట్రాల్లో కూడా ఇంత పెద్ద ఎత్తున అక్రెడిటేషన్ కార్డుల సంఖ్య లేదు. అదే ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారు, ఎందుకంటే జర్నలిస్టులు ఉద్యమంలో మాతోపాటు నడిచిన వాళ్ళు, కలం వీరులు. వాళ్ల యాజమాన్యాలు మాకు అనుకూలంగా లేకపోయినా ఆ జర్నలిస్టు సోదరులు మాతోపాటు కలిసి నడిచిన వాళ్లు. అందుకే వారి మీద ఉన్న ప్రేమతో, నేను అడుగుతా ఉన్నా సూటిగా, భారతదేశంలో ఏ ముఖ్యమంత్రయినా వంద కోట్ల సంక్షేమ నిధిని జర్నలిస్టుల కొరకు కేటాయించిన దాఖలాలు ఎక్కడైనా ఉన్నాయా? 75 సంవత్సరాల స్వాతంత్ర్యానంతరం ఏ ఒక్క రాష్ట్రంలో నైనా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు జర్నలిస్టుల కోసం చేసిన ముఖ్యమంత్రి ఉన్నారా, కేసీఆర్ తప్ప? కాబట్టి చేసిన దాన్ని కూడా చెప్పకుండా కేవలం ఉద్దేశపూర్వకంగా ఇంకేదో జరగలేదన్నట్లు, అసలు ఏమీ జరగడం లేదు అన్నట్లు మాట్లాడ్డం భావ్యం కాదని నేను గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. కేవలం వంద కోట్లు కేటాయించడమే కాదు, ఇప్పటికే తెలంగాణ మీడియా అకాడమీకి 42 కోట్లు విడుదల చేయడం జరిగింది. జర్నలిస్టుల కుటుంబానికి సంక్షేమ నిధి క్రింద, ఎవరైనా మరణిస్తే, ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరుగుతా ఉన్నది. అనారోగ్యం గాని, పెద్ద ప్రమాదం జరిగి, విధులు నిర్వహించలేని స్థితిలో అలాంటి జర్నలిస్టులందరికీ కూడా యాభై వేలరూపాయల ఆర్థిక సహాయం జరుగుతా ఉంది. మరణించిన జర్నలిస్టు కుటుంబానికి మూడువేలరూపాయల చొప్పున ఐదు సంవత్సరాల పాటు పెన్షన్ ఇచ్చే కార్యక్రమం కూడా జరుగుతా ఉంది.

అలాగే ఇద్దరు పిల్లలకు నెలకి వెయ్యి రూపాయలతో ఎల్‌కేజీ నుండి పదవ తరగతి వరకు ట్యూషన్ ఫీజు కూడా చెల్లించడం జరుగుతుంది. అదే విధంగా మన దేశంలో ఉన్నత విద్యను అభ్యసించదలచుకున్న జర్నలిస్టు పిల్లలు ఎవరన్నా ఉంటే ఒక లక్ష రూపాయల చొప్పున వారికి ఈ నిధి నుంచే సహాయం అందించడమే కాకుండా, విదేశాలలో ఎవరైనా గుర్తించబడిన జర్నలిజం కోర్సులు చదవడానికి పోదలచుకుంటే ఐదు లక్షల రూపాయల వరకు దీని నుండి కేటాయించడం జరుగుతా ఉంది.

అలాగే కొవిడ్ సమయంలో కూడా జర్నలిస్టు మిత్రులు చాలా ధైర్యంగా వారి వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి, ఆనాడు అందరం ఇళ్లలో ఉన్నప్పుడు కూడా వారు బయటకు పోయి వార్తలు సేకరించారు. ఆనాడు జర్నలిస్టు మిత్రులు కొందరు చనిపోయినారు కూడా. కోవిడ్-19లో మరణించిన వారుగాని అదే విధంగా అనారోగ్యం పాలైనవారు గాని వారి కోసం ఆరుకోట్ల ఎనభై లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేసిన మాట నేను గుర్తు చేస్తున్నాను.

భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రైవేటు స్కూల్ టీచర్లని ఆదుకున్న ఒకే ఒక్క రాష్ట్రం, ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు మాత్రమే. మానవీయత అనేది కేసీఆర్‌గారి ప్రభుత్వానికి ఉన్న ట్యాగ్ లైన్ అధ్యక్షా. మానవీయ కోణం అనేది మొదటినుండి మేము అవలంబిస్తున్న విధానం. లాయర్లయినా, ప్రైవేటు స్కూల్ టీచర్లయినా మేము వారందరినీ మానవీయంగా ఆదుకున్నాము. అమానవీయంగా ఇక్కడ పని చేస్తున్న కూలీలను రైలులో చార్జీలు వసూలు చేసి, తోలు తీసి, వారు స్వస్థలానికి పోవడానికి పాపం దిక్కులేని పరిస్థితిలో ఉంటే తోలు తీసింది మీ ప్రభుత్వం, మీ పార్టీ. దయచేసి రాజేందర్‌గారు గుర్తుపెట్టుకోవాలి.

ఎందుకంటే ఇవన్నీ కూడా వాస్తవాలు. ఎవరూ మరిచిపోలేదు. ఇప్పటివరకు జర్నలిస్టు సంక్షేమ నిధి నుండి

5,509 మంది జర్నలిస్టు మిత్రులకు మీడియా అకాడమీ ద్వారా 17 కోట్ల 61 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందనే విషయాన్ని కూడా నేను వారికి గుర్తు చేస్తున్నాను. 15 కోట్ల రూపాయలతో బ్రహ్మాండమైన మీడియా అకాడమీ భవన నిర్మాణం జరిగింది. బహుశా రాబోయే నెలరోజుల్లో అది పూర్తవుతుంది. అదే విధంగా ఇంకా చాలా కార్యక్రమాలు ఉన్నాయి. జర్నలిస్టులకి శిక్షణా కార్యక్రమాలు చేస్తా ఉన్నాం, జర్నలిస్టులు ఒకవేళ ఎంసిజేకోర్సు చేయదలచుకుంటే 25 శాతం ఫీజు రాయితీ మీద మన తెలుగు యూనివర్శిటీలో రెండు సంవత్సరాల పాటు అవకాశం కల్పించాము. దానితోపాటు బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో సురవరం ప్రతాపరెడ్డిగారి పేరు మీద ఒక ఆడిటోరియం ఉంది. దాన్ని పునరుద్ధరించడానికి కూడా రూ.2.30 కోట్లు కేటాయించిన ప్రభుత్వం మనది. సోమాజిగుడా ప్రెస్ క్లబ్ కోసం కూడా రూ.83 లక్షలు కేటాయించింది తెలంగాణ ప్రభుత్వం. చాలా జిల్లా కేంద్రాల్లో ఇప్పటికే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వడం జరిగింది. ఇంకెక్కడైనా ఇవ్వకపోతే, తప్పకుండా వాటిని కూడా ఇచ్చే బాధ్యత కూడా మాది. మొత్తంగా అక్రెడిటెడ్ జర్నలిస్టులు ఎవరైతే 16,337 మంది ఉన్నారో వారు మాత్రమే కాకుండా, వారి కుటుంబ సభ్యులను కలుపుకుంటే 48 వేల 692 మందికి హెల్త్ కార్డులు జారీ చేయడం జరిగింది. మొత్తంగా 65,029 మందికి హెల్త్ కార్డులు జారీ చేయడం జరిగింది. వివిధ చికిత్సలు, ఆపరేషన్ల కోసం 2015 నుండి ఇప్పటివరకు రూ.33.44 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇది దేశంలో ఎక్కడా లేదు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కాని, బీజేపి పాలిత రాష్ట్రాల్లో కానిఇంత పెద్ద ఎత్తున అక్రెడిటెడ్ జర్నలిస్టులు లేరు, వాళ్ల సంక్షేమం లేదు. నేను అన్నది తప్పయితే, మీరు తీసుకురండి, సాకల్యంగా మాట్లాడుకుందాం. ఇంకేదన్నా మంచిగా చేయడానికి ముందుకు రండి. మీరు బాగా చేస్తున్నారనే మాట చెబితే బాగుండేది. కాని ఏమీ జరగడం లేదు అన్నట్లు అభాండాలు వేసే విధంగా మాట్లాడడం వారికి మంచిది కాదని కూడా నేను గుర్తు చేస్తా ఉన్నా అధ్యక్షా.

గౌరవనీయులు శ్రీధర్‌బాబుగారు, రాజేందర్‌గారు కూడా మాట్లాడినారు. వారు ఐటి రంగం గురించి మాట్లాడినారు. ఐటిలో ఏం జరుగుతున్నది, మన పిల్లలకు ఉద్యోగాలు రావాలి అన్నారు. మన పిల్లలకు ఉద్యోగాలు రావాలనేది వాస్తవం. ప్రభుత్వం తీసుకువచ్చే విధానాలు ఏవైతే ఉంటాయో, పారిశ్రామిక విధానాలుగాని, సెక్టార్ పాలసీలుగాని ఏవైనా సరే, పెట్టుబడిదారులకు ఎందుకు రాయితీలిస్తామంటే ఈ ప్రాంతంలో పరిశ్రమలు పెడితే రాష్ట్రానికి ఆదాయం వస్తుంది, మన పిల్లలకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయి ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రూపంలో సమకూరే సంపదతో సమతుల్యమైన అభివృద్ధిని సాధించొచ్చనే ఆలోచిస్తాము.

దుర్మార్గం ఏమిటంటే, అన్యాయం ఏమిటంటే ఇప్పుడే మా తమ్ముడు బాల్క సుమన్ చెప్పినట్లు వారు చేయవలసిన పనేమో చేయరు, కాని ఇక్కడ బ్రహ్మాండమైన లెక్చర్ ఇస్తే కుదరదు. ఎందుకంటే మీరు చేయాల్సిన పని చేయకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, కనీసం శాంక్షన్ అయిన ప్రాజెక్ట్‌నైనా ముందుకు తీసుకుపోకుండా తుంగలో తొక్కి, రాష్ట్రయువత నోట్లో మట్టికొట్టి ఇక్కడికొచ్చి మాకు ఉపదేశాలిస్తే అదెట్లా సమంజసమని నేను అడుగుతున్నాను. గౌరవనీయులు కేంద్ర ఐటి మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటి రాజీవ్ చంద్రశేఖర్‌గారు మొన్న, అంటే 2022 జూలై 27నాడు పార్లమెంటులో ఇచ్చిన సమాధానం అధ్యక్షా. ఇక్కడనేమో ఒకలాగా మాట్లాడతారు. బయట వీళ్లసహచరుడు రఘునందన్ రావుగారు నిన్న గాకమొన్న మాట్లాడిన సభ్యుడు సభలో ఇవ్వాళ ఇంత పెద్ద డిస్కషన్‌లో ఆయన లేడు. వాళ్ల కమిట్‌మెంట్ ఏందో, ఎక్కడ పోతడో నాకు తెలవదు. ఆయన మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చినారు. ఐటిఐఆర్ రద్దు పైన బహిరంగ చర్చకు మీరు సిద్ధమేనా అని మొన్న అన్నాడు. దుబ్బాకలో వాగ్దానాలిచ్చావు, ఏమాయె, తప్పించుకుపోయావు, అవతల పడ్డావు అంటే ఆవేశం పట్టలేక నా మీద మాటల దాడి చేసే ప్రయత్నం చేశాడు. వారు ఇక్కడుంటే బాగుండేది. వారి సహచరుడు రాజేందర్‌గారు ఉన్నారు కాబట్టి వారు చెబుతారని నేను ఆశిస్తున్నాను.

ఐటిఐఆర్ ప్రాజెక్టు 2013, జూన్ 26వ తేదీ నాడు రెండు ప్రాంతాల్లో, అప్పుడున్న యుపిఏ ప్రభుత్వం నోటిఫై చేసింది. కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూరు, తెలంగాణలోని హైదరాబాద్ ప్రాంతాలని నోటిఫై చేస్తూ, దాంతో పాటు ఒక ఐదు ప్రపోజల్స్ వచ్చినయి. అందులో రెండు మాత్రం నోటిఫై చేస్తున్నాం. ఆ ఐదు ఎక్కడ నుండి వచ్చినాయంటే – వారు చెప్పింది, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ హైదరాబాద్, కర్నాటక బెంగుళూరు, తమిళనాడులో చెన్నై దగ్గర, ఒడిశాలో భువనేశ్వర్ ఇలా ఐదు చోట్ల నుండి ప్రతిపాదనలు వచ్చాయి, ఐదు రాష్ట్రాల నుండి. రెండు చోట్లని మాత్రం నోటిఫై చేస్తున్నామని చెప్పారు.

ITIR was notified in the State of Karnataka and in the State of Telangana on 26th June, 2013 and on 13th November 2013.

4.30 సా. 2013లో నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం మారింది. యుపిఏ ప్రభుత్వం పోయి ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చింది. 2014వ సంవత్సరంలో ఏప్రిల్ నెలలోనో, మే నెలలోనో ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చింది. తెలంగాణ రాష్ట్రం జూన్ 2, 2014 నాడు వచ్చింది. అదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారి దయతో మొదటిరోజే నేను ఐటిశాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టాను. మొదటి రోజు నుండి కనీసం ఒక వంద సార్లు కేంద్రప్రభుత్వాన్ని ఐటిఐఆర్ మీద మీ విధానం ఏమిటో చెప్పండని 2014వ సంవత్సరం నుండి అడుగుతూనే ఉన్నాము. ఇంకా ఆలోచిస్తాము, చూస్తాం, చేస్తాం తప్ప వారికి మాట రాదు. ఐటిఐఆర్ ఒక మంచి ఉద్దేశంతో తీసుకున్న ప్రాజెక్టు. Governance is a continuous process. ప్రభుత్వాలు మారుతుండచ్చు, నడిపేవాళ్లు మారుతుండచ్చు, కానీ పరిపాలన నడవాలి, కంటిన్యుటీ ఉండాలి, ముఖ్యంగా పాలసీ కంటిన్యుటీ ఉండాలని అడిగాము. గతంలో కేంద్రంలో ఐటి మంత్రిగా రవిశంకర్ ప్రసాద్‌గారు ఉండేవారు. ప్రస్తుతం కేంద్రంలో ఐటి మంత్రిగా అశ్విని వైష్ణవ్‌గారు ఉన్నారు. 2014వ సంవత్సరం నుంచి అడిగినా 2018వ సంవత్సరం వరకు సమాధానం చెప్పలేదు. 2018 జూన్ నెలలో రవిశంకర్ ప్రసాద్‌గారు హైదరాబాద్ నగరానికి వచ్చారు. 2018వ సంవత్సరం సమాధానం చెప్పకపోగా మధ్యలో మా మీద బదనాం చేసేవారు.

బండారు దత్తాత్రేయ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఒకరోజు మీరు డిపిఆర్ సమర్పించలేదని మాతో అన్నారు. నేను స్వయంగా దత్తాత్రేయగారి వద్దకు వెళ్లాను. ఆయన పెద్దమనిషి మా అందరికి నచ్చుతారు. మంచి మనిషి, సాత్వికుడు. నేను డిపిఆర్ తీసుకొని కేంద్రానికి వెళ్లాను. దత్తన్న మేము డిపిఆర్ సమర్పించాము, మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు దయచేసి మీరన్న కొంత చొరవ చూపించండని అడిగాము. ఏమి కాలేదు. ఆ తర్వాత మళ్లీ బయట మాదే తప్పు అన్నట్లు మాట్లాడుతూనే ఉంటారు. మేము చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేశాము. కానీ కేంద్రప్రభుత్వం ముందుకు రాలేదు. చివరకు 2018 జూన్1వ తేదీ నాడు కేంద్ర ఐటి మంత్రిగారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు Centre gives thumbs down to ITIR. అంటే మన రాష్ట్రంలోనే కాదు. బెంగళూర్‌లో రద్దు చేశారు. మన దగ్గర కూడా రద్దుచేశారు. నేను గాలి వార్త, పేపరు వార్త చెప్పడం లేదు. అదే విషయాన్ని ధృవీకరిస్తూ కేంద్రమంత్రి ఇటీవల జులై 27వతేది నాడు పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పారు. ITIR Policy Resolution 2008 has been discontinued and all activities under the policy have been closed. ఇది ఆయన ఇచ్చిన సమాధానం. అంటే ఒక వైపు తప్పంతా వారే చేసి, రద్దు కూడా వారే చేసి ముందుకు రాక తెలంగాణ యువత నోట్లో మట్టి కొట్టి, ఇక్కడ ఉండే ఐ.టి. రంగం, ఐ.టి. విద్యార్థుల నోట్లో మట్టికొట్టి నేడు ఇక్కడ నిల్చొని ఐ.టి. రంగంలో మన పిల్లలకు ఉద్యోగాలు రావాలి, ఐ.టి.రంగంలో ఇంకా ఇది చేస్తే బాగుంటుంది, అది చేస్తే బాగుంటుందంటే ఇది ఎంత వరకు సమంజసమని నేను అడుగుతున్నాను. చేయాల్సిన పని చేయకుండా ఇక్కడ ఉండే నిరుద్యోగుల నోట్లో మట్టి కొడుతూ, ఇక్కడ ఉండే పిల్లల అవకాశాలకు గండి కొడుతూ చేయాల్సిన పని చేయకుండా

కక్ష్య కట్టి కత్తి కట్టి ఈ రకంగా చేయడం ఎంత వరకు సమంజసమని నేను అడుగుతున్నాను. నేను వారిని ఒకటే అడుగుతున్నాను. వారి సహచరుడు మిత్రుడుని కూడా అడగమనండి. తెలంగాణలో ఐ.టి.ఐ.ఆర్. కేసీఆర్ వల్ల, కేసీఆర్ ప్రభుత్వం వల్ల ముందుకు పోలేదని ఒకాయన అంటాడు. మరి కర్ణాటక రాష్ట్రంలో ఎందుకు ముందుకు పోలేదు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్‌గారు చేయలేదన్న మాట మీదుప్రచారం నిజమేనని ఒకసెకండ్ అనుకుందాము. కర్ణాటక రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా మరి అక్కడ ఎందుకు ముందుకు పోలేదు. అక్కడెందుకు తట్టెడు మట్టి తీయలేదు. అక్కడెందుకు ఒక్క అడుగు ముందుకు పడలేదు. అంటే కేంద్రం చేయాల్సిన పని చేయకుండా ఇంత అన్యాయంగా ఇంత ఛండాలంగా.. మళ్లీ ఇక్కడ ఛండాలంగా అని నేను వారిని అనడం లేదు, వారు బయట మాట్లాడే మాటలు .... ఇప్పుడే మిత్రులు చెబుతూ ఉన్నారు. సరే నేను ఇప్పుడు వాటి జోలికి పోవడం లేదు.

బయట చాలా దారుణంగా మాట్లాడుతున్నారు. నిన్నొకాయన ప్రగతి భవన్ కూలగొడతానన్నాడు, ఇప్పుడొకాయన సెక్రటేరియట్‌ను కూలగొడతాడంటా. నిర్మాణాలు చేద్దాము, పునాదులు తవ్వదామని మేమంటున్నాము. వాళ్లల్లో ఒకాయన సమాధులు తవ్వుతామంటారు. మరొకాయన బాంబులు పెట్టి పేలుస్తామంటాడు. ఈ అరాచక శక్తులు, నీళ్ల చేతుల్లో రాష్ట్రం పడితే ఏమవుతుందో ఆలోచించాలని నేను మిత్రులందరిని అడుగుతున్నాను. పచ్చగా ఉన్న తెలంగాణ, పచ్చని మాగాణంగా మారిన తెలంగాణ, పిచ్చోళ్ల చేతిలో పెట్టవద్దని నేను కచ్చితంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఈ వేదిక ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అరాచక శక్తులు, అరాచకమైన మాటలు, పేలుస్తాం, కూలుస్తాం అనడం తప్ప నిర్మాణాత్మక వైఖరి లేని పార్టీలను తిరస్కరించవలసిందిగా ఈ వేదిక ద్వారా నేను కోరుతున్నాను.

నిర్మాణాత్మకం అంటే మరి మీరు ఏమి చేశారు అని వారు అడగవచ్చు. మా ప్రతిపక్షాలకు అనుమానాలు ఎక్కువ. అందుకే నేను ఈ రోజు మాటలు తక్కువ కొద్దిగా వాళ్లకు సదృశ్యంగానే చూపించాలని ఎక్కువ ఫోటోలు తెచ్చుకున్నాను. దయచేసి మీరు అనుమతివ్వాలి. They say that a picture is worth thousand words. అంటే ఒక ఛాయా చిత్రం వెయ్యి శబ్దాలతో, వెయ్యి పదాలతో సమానం అంటారు. నేను చూపించే ప్రతి ఛాయా చిత్రం గూగుల్‌లో ఉన్నది కావాలంటే మీ ద్వారా గౌరవ సభ్యులకు పంపుతాను చూసుకోవచ్చు. (ఛాయాచిత్రం చూపిస్తూ) మునుగోడు శాసనసభ నియోజకవర్గంలో చౌటుప్పల్‌లోని దండుమల్కాపూర్‌లో జనవరి 2016 శాటిలైట్ చిత్రం, (మరో ఛాయాచిత్రం చూపిస్తూ) ఇది మొన్నటి శాటిలైట్ చిత్రం, ఆనాడు బీడు భూమిగా ఉన్న చౌటుప్పల్ ప్రాంతంలో ఉన్న దండుమల్కాపూర్ ఈ రోజు పరిశ్రమలతో ఏ విధంగా అలరారుతున్నదో ఒకసారి దయచేసి మిత్రులు కళ్లు ఉన్నవారంతా ఈ ఛాయాచిత్రాన్ని చూడాలి. లేకపోతే కంటి వెలుగు పరీక్షలన్నా చేసుకోవాలి, తప్పకుండా చూడాలని నేను కోరుతున్నాను. (ఛాయాచిత్రం చూపిస్తూ) ఇది సుల్తాన్పూర్‌కి సంబంధించినది. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిగారు ఇక్కడే ఉన్నారు. నేడు కంటి వెలుగు కార్యక్రమంలో ఇస్తున్న కళ్లద్దాలు సుల్తాన్పూర్‌లో మెడికల్ డివైజస్ పార్కులోనే తయారవుతున్నాయి. మే 2016లో సుల్తాన్పూర్ లో ఏ విధంగా ఉండేది? ఆనాడు ఆ ప్రాంతమంతా కేవలం క్వారీలు ఉండేవి. జగ్గారెడ్డిగారిది కూడా అదే ప్రాంతం. ఇది ఆనాటి ప్రదేశం. (మరో ఛాయాచిత్రం చూపిస్తూ) నేడు ఏ విధంగా ఉన్నదో మీకు చూపిస్తాను. ఏసియా ఖండంలోనే అతి పెద్ద స్టెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఈ రోజు అదే సుల్తాన్పూర్‌లోనే ఉన్నదని గౌరవసభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

(ఛాయాచిత్రం చూపిస్తూ) ఇది మా మంత్రిగారు సబితాఇంద్రారెడ్డిగారి నియోజకవర్గం మహేశ్వరం, అక్కడ ఉండే రావిర్యాలలోని ఈ-సిటీ. ఆనాడు పునాది రాయి ఎవ్వరు వేశారు మీకు తెలియదా అని శ్రీధర్ బాబుగారు దబాయించారు. పునాదులు, రాళ్లు బాగానే వేసి పోయారు. పని మాత్రం పెద్దగా చేయలేదు. (ఛాయాచిత్రం చూపిస్తూ).

ఆనాడు మే 2014 వారు వదిలిపెట్టి పోయిననాడు ఏ విధంగా ఉండె? (మరో ఛాయాచిత్రం చూపిస్తూ) ఇది నవంబర్ 2022 ఫోటో. అప్పుడు ఏ పని కూడా ముందుకు జరగలేదు. కావాలంటే ఈ ఫోటోలన్నీ మీకు పంపిస్తాను. వారిని చూసుకోమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మీరే (మంచిరెడ్డి కిషన్‌రెడ్డిగారిని ఉద్దేశించి) మీ నియోజకవర్గంలోని (ఛాయాచిత్రం చూపిస్తూ) ఆదిభట్ల ఎయిరోస్పేస్ పార్క్ 2014, మే నెలలో ఏ విధంగా ఉన్నది, నవంబర్ 2022లో ఏ విధంగా ఉన్నదో ఒక్కసారి చూడాలని మిమ్మలను, మీ ద్వారా గౌరవ సభ్యులను నేను కోరుతున్నాను. అంటే ఈ ప్రభుత్వం తీసుకున్న ప్రగతిశీల విధానాల వల్ల ఏ రకంగా ముందుకు పోతున్నామని చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. (ఛాయాచిత్రం చూపిస్తూ) ఇది రాయదుర్గంలోని హైదరాబాద్ నాలెడ్జ్ సిటి. నేడు రాష్ట్రానికి అమెరికా నుండి ఎవ్వరు వచ్చినా, ఇతర విదేశాల నుండి ఎవ్వరు వచ్చినా అబ్బురపడుతుంటారు. సుచేత దళాల్ అనే ఫేమస్ జర్నలిస్టు గతంలో హర్షద్ మెహతాగారి స్కామ్‌ను బయటపెట్టింది. ఆమె నిన్నకాక మొన్న హైదరాబాదుకు వచ్చింది. ఆమెను ప్రభుత్వం నుంచి ఎవ్వరూ కలవలేదు. మా డిపార్ట్‌మెంట్ వాళ్లు కూడా ఎవ్వరూ కలవలేదు. తనకు తానుగా ట్విట్టర్లో పెట్టింది. నేను బాంబే నుంచి హైదరాబాద్‌కు వచ్చి హైదరాబాదు నగరాన్ని చూసినప్పుడు నాకు హైదరాబాదు నగరం ఇంత రిచ్‌గా, ఇంత పోష్‌గా కనపడుతున్నది. మా బాంబే హైదరాబాద్ ముందు చాలా పేద నగరంగా కనపడుతున్నదని సుచేతదళాల్‌గారు స్వయంగా చెప్పారు. (ఛాయాచిత్రం చూపిస్తూ) ఇది రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ. 2014లో ఏ విధంగా ఉన్నది, నేడు ఏ విధంగా కళకళలాడుతున్నదో దయచేసి చూడండి. ఉత్తగనే అయిపోతాయా? మాటలు చెప్పగానే అయిపోతాయా? పిట్టకథలకు, కట్టు కథలకు పెట్టుబడులు రావు. నమ్మకం, విశ్వాసం కలిగించాలి. రాయితీలు ఇవ్వడం లేదని అన్నారు. రాయితీలు ఇవ్వందే ఎవరన్నా వస్తారా? ఒకసారి నమ్మకం సడలిన తర్వాత ఎవరైనా వస్తారా? ఈ రకంగా మాట్లాడడం ఎంత వరకు కరెక్టో ఆలోచించండి.

(ఛాయాచిత్రం చూపిస్తూ) మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూరులో ప్లాస్టిక్‌పార్కును ఏర్పాటు చేశాము. ఏవిధంగా ఉందో ఒకసారి చూడమని నేను కోరుతున్నాను. 2014వ సంవత్సరంలో బీడు భూమిగా ఉన్న చోట బ్రహ్మాండంగా పదుల సంఖ్యలో ఇండస్ట్రీలు, వేల సంఖ్యలో పిల్లలు పని చేస్తున్న మాట వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను. వారికి అనుమానాలు ఎక్కువ కాబట్టే నేను వారికి ఒక మాట చెబుతున్నాను. శ్రామికులుగా వెళ్లి పారిశ్రామికులుగా వచ్చారు మా కొడకండ్ల నేతన్నలు మా మంత్రిగారు దయాకర్‌గారి నియోజకవర్గం నుండి అని నేను చెప్పాను. వారి కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు 2017వ సంవత్సరంలో వరంగల్‌లో ఆనాడు కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కుకు శంకుస్థాపన చేశారు. వరంగల్‌లో ఏమవుతున్నది ఏమైనా అవుతుందా అని కొంత మంది మాట్లాడుతున్నారు. నేను ఈ సందర్భంగా మా శాసనసభ్యులు ధర్మారెడ్డిగారికి అభినందనలు చెప్పాలి. కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కు భూసేకరణలో ధర్మారెడ్డిగారు చేసిన కష్టం వల్ల చాలా వేగంగా భూసేకరణ జరిగింది. రైతులు ముందుకు వచ్చారు. న్యాయంగా వారికి కాంపెన్సేషన్ వచ్చింది. ఈ రోజు అక్కడ బ్రహ్మాండంగా .. కేరళ నుంచి కిటెక్స్ అనే ఇండస్ట్రీ వారు ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద పిల్లల దుస్తులు తయారు చేసే 8 ఫ్యాక్టరీలు నిర్మాణమవుతున్నాయి. మొత్తం వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు ఈ సంవత్సరాంతానికి పూర్తి స్థాయిలోకి వస్తే దాదాపు ఈ రెండు మూడు పరిశ్రమలలోనే ఇరవై అయిదు వేల పై చిలుకు మంది మహిళా సోదరీమణులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. కిటెక్స్ ఇండస్ట్రీ ఒక్కటే కాదు. (ఛాయాచిత్రం చూపిస్తూ) ఇది కూడా ఇంకొక యూనిట్ దానితోపాటు గణేషా ఇకో స్పేర్ అనే మరో యూనిట్ కూడా ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ఐటిని కేవలం హైదరాబాద్‌కే పరిమితం చేయలేదు.

గౌరవనీయులు పెద్దలు శ్రీధర్‌బాబుగారు సభలో లేరు. మా పూర్వ జిల్లా కరీంనగర్ అక్కడ కూడా వారు పెట్టలేదు కాదు తెలంగాణ ప్రభుత్వం బ్రహ్మాండమైన ఐటి టవర్‌ను కట్టింది. దానితోపాటు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చింది. మా మంత్రివర్యులు కమలాకర్‌గారు కూడా ఆ విషయంలో విశేషంగా కృషి చేయడం జరిగింది.

4.40 సా. (కొన్ని ఫొటోలని చూపిస్తూ) ఇది భట్టి విక్రమార్క గారి ఖమ్మం జిల్లా. భట్టిగారు ఖమ్మం జిల్లాకి పోయిన ప్రతి సారి చూస్తారు. బ్రహ్మాండంగా ఈరోజు IT-Hub అక్కడ కూడా అద్భుతంగా స్వాగతం పలుకుతోంది. అక్కడ కూడా పిల్లలు పెద్ద ఎత్తున పని చేస్తున్నారు. మీకేమైనా అనుమానాలుంటే ఒకసారి వెళ్లి వారితో ఇంటరాక్ట్ కావాలని భట్టి గారిని నేను కోరుతున్నాను. ఇది వరంగల్ అధ్యక్షా. వరంగల్‌లో IT-Hub ఫేజ్-2. అప్పటికి ఒక హబ్ వాళ్లు కట్టారు. కొంత initial నిర్మాణం వారు చేపట్టారు. ఫేజ్–2 మేము కట్టాం. కట్టిన తర్వాత ఈరోజు Tech Mahindra, Cyient, Genpact, Mind-Tree లాంటి సంస్థలను కూడా వరంగల్‌కి తీసుకొని పోయిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి, కేసీఆర్ గారి నాయకత్వానికే దక్కుతుందనే మాటను నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మా మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ గారు IT-Hub కావాలని గట్టిగా పట్టుబట్టారు. మహబూబ్‌నగర్ పట్టణం పక్కనే కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ఈ చక్కటి IT-Hub నిర్మాణం చివరి దశలో ఉంది. బ్రహ్మాండంగా దాన్ని కూడా రాబోయే నెల, రెండు నెలల్లో ప్రారంభించుకుంటామని నేను తెలియజేస్తున్నాను. ఇది నిజామాబాద్. గౌరవనీయులు మా బిగాల గణేష్‌గారు, మా మంత్రివర్యులు ప్రశాంత్ రెడ్డి గారు వాళ్లు చాలా శ్రద్ధ తీసుకొని కట్టిస్తున్నారు. ఇది కూడా రాబోయే నెల, రెండు నెలల్లో పూర్తయి అందుబాటులోకి వస్తుంది. దీన్ని కూడా నేను వారికి పంపిస్తాను. ఇది సిద్ధిపేట్‌లోని IT-Hub. సిద్ధిపేటలో కూడా IT-Hub నిర్మాణం చివరి దశకు వచ్చింది. ఇది కూడా పూర్తవుతోంది. హరీష్‌రావు గారు కూడా ప్రత్యేకంగా చొరవ తీసుకొని దాన్ని కూడా చేస్తున్నారు. ఇది నల్గొండ IT-Hub. నల్గొండలో మా సోదరులు కంచర్ల భూపాల్‌రెడ్డి గారి నాయకత్వంలో బ్రహ్మాండంగా IT-Hub నిర్మాణం జరుగుతోంది. రాబోయే 6,7 నెలల్లో ఇది కూడా పూర్తయి నల్గొండ పిల్లలకు అందుబాటులోకి వస్తుంది. అధ్యక్షా, ఇట్లా చెప్పాలంటే చాలా చెప్పొచ్చు. ఇంకా చాలా ఆలోచనలున్నాయి. ఇంకా ఏమేమి చేయాలి ద్వితీయశ్రేణి పట్టణాలకు అని ఆలోచనలున్నాయి.

ఈరోజు ఐటి రంగంలో తెలంగాణ ఏమి సాధించిందనే వాళ్లకి నేను ఒకటే ఒక చిత్రం చూపెట్టదలచుకున్నాను. అధ్యక్షా, ఇది అమెజాన్ యొక్క ప్రపంచంలోనే అతి పెద్ద క్యాంపస్. ఇది Seattle లో లేదు, హైదరాబాద్‌లోనే ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద క్యాంపస్. ఇది 2016 సంవత్సరంలో వచ్చింది. ఇట్లాంటి అద్భుతాలు తెలంగాణలో ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో సాధించుకున్నాం. అమెజాన్ లాంటి ప్రపంచంలోనే అతి పెద్ద క్యాంపస్ మాత్రమే కాదు Google, Apple, Facebook, Uber, Microsoft, Salesforce, ServiceNow, Qualcomm, Micron, Vitreon, Novartis ఇవన్ని కంపెనీలు ప్రపంచంలో రెండవ అతిపెద్ద కేంద్రం వారి కేంద్ర కార్యాలయం అవతల హైదరాబాద్‌లో తెలంగాణలో ఉన్నదంటే ఇది మనం సాధించిన విజయం కాదా అని నేను అడుగుతున్నాను.

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాడు మన రాష్ట్రం నుంచి ఐటి ఎగుమతులు ఆనాడు 2014, 2015లలో రూ.57,000 కోట్లు ఉంది. ఈరోజు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత పోయిన జూన్‌లో రూ.1,83,000 కోట్లకు 220 శాతం పురోగతి సాధించిందంటే ఇది కేసీఆర్ గారి ప్రభుత్వ సమర్థత కాదా? మధ్యలో రెండు సంవత్సరాలు కొవిడ్. పైగా మీరు ITIR ఇయ్యరు. ఇవ్వకుండా రకరకాల ఇబ్బందులు పెట్టి సతాయిస్తారు. కొత్తగా ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ కావాలి, మా మహేశ్వరంలో ఉన్న EMC నిండిపోయిందంటే ఇయ్యరు, అయినా మీరు ప్రతికూల పరిస్థితులు సృష్టించినా వాటన్నింటిని అధిగమిస్తూ భారతదేశంలో ఈరోజు ఒక ఉజ్వల స్థాయికి తెలంగాణ చేరిందంటే అతిశయోక్తి కాదు.

అధ్యక్షా, కొంతమంది బెంగుళూరు, హైదరాబాద్ పోటీ గురించి అడుగుతుంటారు. నేను అందరి మిత్రుల అవగాహన కోసం చెబుతున్నాను. బెంగుళూరులో ఐటి అనేది 1980లో వచ్చింది, హైదరాబాద్‌లో ఐటి అనేది 1990 చివరిలో వచ్చింది. మనకంటే వాళ్లు పదేళ్లు ముంగట పోయారు. దాన్ని First Mover Advantage అంటారు. వాళ్లు ముంగట పోయారు. ముంగట పోయిన తర్వాత మన ప్రభుత్వం వచ్చే నాటికి మన కంటే మూడు రెట్లు వాళ్ల సైజ్ ఎక్కువ. 2014లో హైదరాబాద్ ఐటి ఇండస్ట్రీతో పోలిస్తే బెంగుళూరు మూడు రెట్లు సైజ్ ఎక్కువ. ఆరోజుకి ఈరోజుకి తేడా ఏందంటే, మొన్న పోయిన జూన్‌లో NASSCOM వాళ్లు ఒక నివేదిక విడుదల చేశారు. నాస్కామ్ అంటే మొత్తం ఐటి రంగానికి సంబంధించి భారతదేశ స్థాయిలో ఒక అత్యున్నత బాడీ. ఇండస్ట్రీ తమంతట తాముగా ఏర్పాటు చేసుకున్న బాడీ. ప్రతి సంవత్సరం ఎగుమతుల విషయంలో, ఎంప్లాయిస్ విషయంలో ఒక నివేదిక ఇస్తారు. వాళ్లు ఏమి చెప్పారంటే, పోయిన సంవత్సరం భారతదేశంలో 4 లక్షల 50 వేల కొత్త ఉద్యోగాలు ఐటి రంగంలో సృష్టించబడితే, అందులో అత్యధికంగా లక్షా 50 వేల ఉద్యోగాలు హైదరాబాద్‌లో సృష్టించబడ్డాయనే మాట NASSCOM చెబుతుంది, నేను కాదు. అది కూడా తప్పా? రెండవ స్థానంలో బెంగుళూరు ఉంది. లక్ష 50 వేల ఉద్యోగాలు హైదరాబాద్‌లో వస్తే రెండవ స్థానంలో బెంగుళూరులో లక్ష 46 వేల ఉద్యోగాలు వచ్చాయి. భారతదేశంలో ఐటి సగటు వృద్ధిరేటు 19 శాతముంటే, తెలంగాణ యొక్క సగటు వృద్ధిరేటు పోయిన సంవత్సరం 26 శాతం ఉందనే మాటను నేను మిత్రులకు గుర్తు చేస్తున్నాను. అంటే దేశ సగటు కంటే 7 శాతం ఎక్కువ తెలంగాణ ఐటి రంగం వృద్ధిలో ఉందంటే దాంట్లో కేసీఆర్ గారి యొక్క నాయకత్వ సమర్థత కాదా అధ్యక్షా? ఇక్కడ ప్రభుత్వం బాగుంటేనే, ఇక్కడ ప్రోత్సాహకాలిస్తేనే, ఇక్కడ శాంతిభద్రతలు బాగుంటేనే, ట్యాలెంట్ ఉన్న పిల్లలు ఉంటేనే వస్తారు తప్ప, ఉత్తగనే వస్తారా అధ్యక్షా? పిలవగానే ఉరుక్కుంటూ వచ్చేస్తారా? కాబట్టి ఇవన్నీ గమనించకుండా ఎలా బడితే అలా మాట్లాడటం మంచి కాదు.

చివరిగా ఇంకొక మాట. ఐటి రంగం విషయంలో ప్రభుత్వం వచ్చిన నాడు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు the total number of direct employees in the State of Telangana was 3,23,000. 2014, జూన్‌లో 3 లక్షల 23 వేలు. ఈరోజు గర్వంగా చెబుతున్నాను. 8 లక్షల 70 వేల మంది ఈరోజు తెలంగాణలో ఐటి రంగంలో ప్రత్యక్షంగా ఉన్నారు. 5 లక్షల 50 వేల మంది కొత్తగా వచ్చారు. ఈ 5 లక్షల 50 వేల మందిలో తెలంగాణ పిల్లలు లేరా అధ్యక్షా? అంటే ఎట్లా మాట్లాడుతారంటే, ఇక్కడ మన వాళ్లు ఎవరూ లేనే లేరన్నట్లు మాట్లాడుతారు. ఇది మంచిది కాదు. ఇంకా రావాలని కోరుకోవడం తప్పు కాదు. I have just mentioned it Sir. I would like to show this again. This is the largest Stent Manufacturing Facility in Asia. ఇదెక్కడో లేదు మన సుల్తాన్‌పూర్‌లో మన పటాన్‌చెరు నియోజకవర్గంలో మన తెలంగాణలోనే ఉన్న మాటను నేను గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది ఒక గుజరాతీ కంపెని. Sahajanand Medical Technologies అనే గుజరాత్ కంపెనీ. వాళ్లు గుజరాత్ వెలుపల బయట పెట్టిన మొట్టమొదటి అతి పెద్ద పరిశ్రమ ఈరోజు ఆసియా ఖండంలో స్టెంట్‌లు అంటే గుండెల్లో వేసేటటువంటివి, ఇంకా బాడీలోని ఇతర అవయవాలలో వేసే స్టెంట్‌లు. అవన్నీ కూడా ఈరోజు ఇక్కడ మన సుల్తాన్‌పూర్‌లో తయారవుతున్నాయనే మాటను నేను మిత్రులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మా ఖాజీపేటకి వరంగల్‌కు కోచ్ ఫ్యాక్టరీ ఇస్తామన్నారు. మనకేమో ఇయ్యరు. గుజరాత్‌కి మాత్రం రూ.20 వేల కోట్లతో Locomotive Coach Factory అక్కడ పెట్టుకుంటారు. ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి గారు పోతారు, శంకుస్థాపన చేస్తారు. అదేమని అడిగితే పో పో పో అంటారు. మీకు ఇయ్యం, ఏం చేసుకుంటారో చేసుకోపో అని అంటారు. అందుకే వాళ్ల మీద ఆశ పడకుండా, వాళ్ల మీద ఆశ పెట్టుకోకుండా తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీ పడకుండా one of the largest private sector coach factory Medha Servo Drives అని భారతదేశంలోనే ఒక పెద్ద ప్రైవేట్ రైల్ కోచ్ ఫ్యాక్టరీ మా యాదయ్య గారి చేవెళ్ల

నియోజకవర్గంలో బ్రహ్మాండంగా పెడుతోంది. వందేభారత్ లాంటి ట్రైన్‌లు కూడా ఇక్కడ తయారవుతున్నాయి. తొందరలోనే దాన్ని అధికారికంగా ప్రారంభించాల్సి ఉంది. ఈ రకంగా వాళ్లు ఇవ్వకపోయినా ఏమి ఆగలేదు, ఏమి ఆగదు. మనోహరాబాద్ అనే ప్రాంతంలో ITC వాళ్లు పెట్టిన పరిశ్రమను మొన్న నేను వెళ్లి ప్రారంభించడం జరిగింది.

అధ్యక్షా, చెప్పాలంటే ఐటి రంగం గురించి గాని, ఇండస్ట్రీ గురించి గాని చాలా ఉంది. దయచేసి నేను మిత్రులందరినీ కోరేది, ఇవ్వాళ తెలంగాణలో గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న అయిదు రకాల విప్లవాత్మకమైన నిర్ణయాల వల్ల అటు వ్యవసాయ రంగంలో, గ్రామీణాభివృద్ధి రంగంలో తీసుకున్న నిర్ణయాల వల్ల ఇవ్వాళ బ్రహ్మాండమైన వెసులుబాటు కలుగుతోంది.

గౌరవనీయులు ఈటల రాజేందర్ గారు మాట్లాడుతూ, చేపల పెంపకం కార్యక్రమం విషయంలో గాని, సింగరేణి వాళ్లు LMDలో ఏదో floating solar plant పెడుతున్నారు, దానివల్ల మత్స్యకారులకు నష్టం జరుగుతుందని చెప్పారు. అధ్యక్షా, రాజేందర్ గారిని ఈ సభలో ఉన్న మిత్రులందరినీ నేను ఒకటి అడుగుతున్నాను. తెలంగాణ ఈరోజు భారతదేశంలో నెంబర్‌వన్ స్టేట్‌గా Inland Fisheriesలో ఎదిగిన మాట వాస్తవం కాదా? గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం వల్ల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేసే విధంగా నిర్ణయం తీసుకోవడం వల్ల are we not the No.1 State in Inland Fisheries in India? ఇది నేను చెబుతున్న మాట కాదు, కేంద్ర ప్రభుత్వమే స్వయంగా చెబుతున్న మాట. నీలి విప్లవం తెలంగాణలో సాకారమైన మాట వాస్తవం కాదా? ఈరోజు వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టడానికి, అక్వా హబ్‌లు ఏర్పాటు చేయడానికి, ఈ రాష్ట్రంలో మా శ్రీనివాస్ యాదవ్ గారి నేతృత్వంలో అటు ఫిషరీస్‌లో గాని, యానిమల్ హజ్‌బెండరీ డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న కార్యక్రమాల వల్ల గొర్రెల పెంపకం కార్యక్రమం వల్ల, మాంసం ఉత్పత్తి పెరగడం, జీవ సంపద పెరగడం, మరొకవైపు చేపల సంపద పెరగడం వాస్తవం కాదా? మత్స్యకారుల సంపద పెరిగింది వాస్తవం కాదా? రూ.11,000 కోట్లతో బ్రహ్మాండంగా ఈ ఉత్పత్తులు పెరిగిన మాట వాస్తవం కాదా? ఎందుకు అడుగుతున్నానంటే, value addition చేయాల్సింది ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్. ఒకసారి చేప పిల్లల పంపిణీ జరిగిన తర్వాత అక్కడ మత్స్య సంపద పెరిగిన తర్వాత జీవ సంపద పెరిగిన తర్వాత meat processing industry రావాలని. అదేవిధంగా ఫిష్‌ని ఎక్స్‌పోర్ట్ చేసే అక్వా కల్చర్ రావాలని. అవన్నీ కూడా ఈరోజు వస్తున్నాయి. కొత్తగా food processing sectorలో అద్భుతమైన అవకాశాలొస్తున్నాయి. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో కొత్తగా వ్యవసాయ విస్తరణ వల్ల ఒక గ్రీన్ రెవల్యూషన్, కొత్తగా ఫిషరీస్‌లో వస్తున్న మార్పుల వల్ల బ్లూ రెవల్యూషన్ వస్తోంది. మరొకవైపు మాంసం ఉత్పత్తిలో వస్తున్న రెవల్యూషన్ వల్ల పింక్ రెవల్యూషన్. దాంతో పాటు oil palm revolutionని ఎల్లో రెవల్యూషన్ అంటారు. చివరగా వైట్ రెవల్యూషన్ అంటే పాల ఉత్పత్తి ఈ ఐదు రకాల విప్లవాలు గ్రామీణ ప్రాంతాల్లో వస్తున్న మాట వాస్తవం కాదా?

4.50 సా. అధ్యక్షా, ఈరోజు పట్టణ ప్రాంతాల కంటే పల్లె ప్రాంతాలలోనే ద్విచక్ర వాహనాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నాయనేది వాస్తవం కాదా? రైతుబంధు లాంటి పథకాల ద్వారా అంతో, ఇంతో రైతు ముఖంలో సంతోషం కనబడుతున్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. వీటన్నింటి పర్యవసానంగా వ్యవసాయ శాఖ మంత్రిగారు నిరంజన్ రెడ్డి గారికి, మాకు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఒక ఆలోచనతో, ఒక వ్యూహంతో, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నవి, వ్యవసాయ దిగుబడులు పెరుగుతున్నవి, ప్రొడక్టివిటీ పెరుగుతున్నందున ఆహారశుద్ధి పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించండి. స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్స్ కావాలి. స్పెషల్ ఎకనామిక్ జోన్స్ ఐటికి ఉండడమే కాదు. మన వ్యవసాయదారులకు, మన గ్రామీణ ప్రాంతాలలో ఉండే పారిశ్రామిక నేతలకు, కొత్త తరం పిల్లలకు, వ్యవసాయ ఉత్పత్తులను శుద్ధీకరించే ఆహార శుద్ధి కేంద్రాలు కావాలని

ముఖ్యమంత్రిగారిని కోరారు. ఇప్పటికే 16 ప్రాంతాలలో ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు పెడుతున్నాము. తప్పకుండా అందులో రాజకీయాలకతీతంగా వారు, వీరు అని తేడా లేకుండా ఎవరైనా రావచ్చు. We are already the Seed Capital/Seed Bowl of India, we are also the Poultry Capital of India. అదేవిధంగా ఇప్పుడు ఫిషరీస్‌లో నెంబర్ వన్‌గా నిలిచాము, మాంసం ఉత్పత్తులలో బ్రహ్మాండంగా ఎదుగుతున్నాము, ఒకనాడు నష్టాలలో ఉన్న విజయా డెయిరీ లాభాల బాట పట్టింది. ఈవిధంగా ఒకటి రెండు కాదు ఎన్నో రకాల పరిణామాలు జరుగుతున్నాయి.వాటికి కొనసాగింపుగా ఇండస్ట్రీస్ కూడా సంబంధిత మంత్రిత్వ శాఖలతో పనిచేస్తూ బ్రహ్మాండంగా కొత్త ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నాయి.

గౌరవనీయులు శ్రీధర్‌బాబు గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత మన రాష్ట్రానికి మొత్తం ఎన్ని పెట్టుబడులు వచ్చాయని అడిగారు, దానికి నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. డేటా సెంటర్స్ అని ఇప్పుడు కొత్తగా మిలియన్స్ అండ్ గెజిలియన్స్ డేటా ఉత్పత్తి అవుతోంది. డేటా లోకలైజేషన్ అనే పాలసీ కూడా వచ్చినందువల్ల, ఉత్పత్తి అవుతున్న డేటా కోసం ఎక్కడికక్కడ డేటా సెంటర్లు పెట్టాలని ఒక పాలసీ నిర్ణయం తీసుకున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు మొదటి నుండి చెబుతున్నట్లుగా భారతదేశంలోనే డేటా సెంటర్లకు, డిజాస్టర్ రికవరీలకు తెలంగాణకు మించిన ప్రాంతం లేదు. మనది డెక్కన్ ప్లాట్యూ కాబట్టి మనకు భూకంపాలు రావు, సైక్లోన్‌లు లేవు, టైఫూన్‌లు లేవు, మంచి వాతావరణ పరిస్థితులున్నాయి, కరెంటు సమస్య లేదు, ట్యాలెంటున్న పిల్లలున్నారు కాబట్టి డేటా సెంటర్లతోబాటు మొదటినుండి దానికనుగుణంగా పాలసీ తెచ్చాము. ఒక్క డేటా సెంటర్ పాలసీ వల్ల ముఖ్యమంత్రి గారి ముందుచూపు వల్ల "అమెజాన్ వెబ్ సర్వీసెస్"అనే సంస్థ, ఇది అల్లా టప్పా సంస్థ కాదు, వీళ్లు వరల్డ్ లీడర్స్. ఆ సంస్థ 36 వేల 300కోట్ల రూపాయలు మన తెలంగాణలో పెట్టుబడిగా పెడుతున్నది. మైక్రోసాఫ్ట్ గురించి మీఅందరికి తెలుసు. మైక్రోసాఫ్ట్ వారు మొన్న కొంత, ఇంతకుముందు కొంత అనౌన్స్ చేశారు మొత్తం రూ.32వేల కోట్ల పెట్టుబడి డేటా సెంటర్లలో మైక్రోసాఫ్ట్ వారు ప్రవేశపెడుతున్నారు. ఎయిర్‌టెల్ అనే కంపెనీ సునీల్ భారతీ మిట్టల్ నెక్స్‌ట్రా అని డేటా సెంటర్ వారిది, వారు 2 వేల కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెడుతున్నారు, క్యాపిటల్ లాండ్ అని ఒక సింగపూర్ సంస్థ 1200 కోట్ల రూపాయలు, ఫ్లిప్‌కార్ట్, కంట్రోల్ ఎస్ వాళ్లందరూ కలిసి రూ.360కోట్లు, రూ.360కోట్లు మొత్తం ఒక డేటా సెంటర్లలోనే రూ.72వేల 240 కోట్ల పెట్టుబడులు డేటా సెంటర్లలోనే మనకు వస్తున్నాయి. ఇవన్నీ ఊరికే మాటలు చెబితేనో ఊక దంపుడు ఉపన్యాసం ఇస్తేనో రావు, దీని వెనకాల చాలా పరిశ్రమ ఉంటుంది, ప్రయత్నం ఉంటుంది. ఇది పోటీ ప్రపంచం కాబట్టి ఒక దేశంతో ఇంకొక దేశం పోటీ పడుతుంది, ఒక రాష్ట్రంతో ఇంకొక రాష్ట్రం పోటీ పడుతుంటాయి. కాబట్టి ఇది అర్థం చేసుకోవాలంటే తెలంగాణ పట్ల విషం ఉండకూడదు, విషయం ఉండాలి, విషయ పరిజ్ఞానం ఉండాలి. మనసు నిండా విషం నింపుకొని తెలంగాణ పై సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తూ పగ పట్టినట్టు వ్యవహారం చేస్తూ, ఒక శత్రు దేశంతో వ్యవహారం చేసినట్టు ఇక్కడి పిల్లల ప్రయోజనాల విషయంలో గండికొడుతూ, బయ్యారం ఉక్కు కర్మాగారం ఇవ్వకుండా, ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వకుండా, ఉన్న ఐటిఐఆర్‌ను రద్దుచేసి, రాష్ట్ర పునర్విభజన చట్టంలో కేంద్రప్రభుత్వం స్వయంగా మాట ఇచ్చి , పారిశ్రామిక కారిడార్‌లు ఇస్తామని, పారిశ్రామిక రాయితీలు ఇస్తామని ఏదీ ఇవ్వకుండా శుష్క ప్రియాలు, శూన్య హస్తాలు అన్నట్టు ఇక్కడ మాత్రం మంచి ఉపన్యాసం ఇస్తే లాభం లేదు ఈటల రాజేందర్ గారూ. మీ ఎంపీలు రాష్ట్రపర్యటనకు వచ్చినప్పుడు ఎందుకు వస్తున్నారు? ఉత్త చేతులతో ఊపుకుంటూ వస్తున్నారు, ఏమైనా తీసుకురండి, తెలంగాణ దేశానికి కాంట్రిబ్యూట్ చేస్తున్న రాష్ట్రం , ప్రగతిశీల రాష్ట్రం, ప్రోగ్రెసివ్ రాష్ట్రం అనే మాట దయచేసి వారికి చెప్పండి. మేం చేసేది చేస్తం, మీరు అన్నది కరెక్ట్. వారు ఎవరో వస్తరని ఏదో చేస్తరని చూసుకుంటూ

ఉండము. ఆశలు వదులుకున్నాం కానీ ప్రజలకు చెప్పడం మాబాధ్యత. ఇచ్చిన హామీలను ఎలా తుంగలో తొక్కుతున్నారో తెలియాలి, ఎట్లా మోసం చేస్తున్నారో చెప్పాలి, ఏవిధంగా వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నారనేది చెప్పవలసిన బాధ్యత మాకు ఉంది. కేంద్రం సహకరించినా, సహకరించకపోయినా బ్రహ్మాండంగా ముందుకుపోతాము. మొత్తంగా చూసినట్లయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన ఎనిమిదిన్నరేండ్లలో టిఎస్ ఐపాస్ అనే విధానం ద్వారా పారదర్శకంగా వ్యవహరించడం వల్ల, అవినీతి రహితంగా పరిపాలించడం వల్ల అన్ని రంగాలలో కలుపుకున్నట్లయితే మొత్తంగా 47 బిలియన్ డాలర్ల ఇన్‌వెస్ట్‌మెంట్‌లు అంటే దాదాపు 3 లక్షల 32వేల కోట్ల పై చిలుకు పెట్టుబడులను ఆకర్షించగలిగాము. 22 లక్షల ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు సృష్టించగలిగాము. ఇంకా మరిన్ని పెట్టుబడులు రాష్ట్రానికి రాబోతున్నాయి, ఎందుకంటే మేం ప్రతినిత్యమూ సంప్రదింపులు చేస్తూనే ఉన్నాము.

ఈమధ్య తెలంగాణ ఎలక్ట్రిక్ వెహికిల్ పాలసీని తీసుకొచ్చి దాని ద్వారా కొత్తగా తెలంగాణ మొబిలిటీ వ్యాలీ అని పెట్టి, అటు జహీరాబాద్‌లో, మహబూబ్‌నగర్ ప్రక్కన దివిటి పల్లిలో, వికారాబాద్‌లో వెనుకతలలో, చేవెళ్ల నియోజకవర్గం చందన్‌వల్లిలో.. నాలుగు క్లస్టర్‌లు ఏర్పాటుచేసి కొత్తగా వెహికల్ రంగంలో కూడా పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాము. నిన్నటికి నిన్న మహేంద్ర వెహికల్ వారిని కలవడం జరిగింది. వారు ఈ ప్రగతిశీల రాష్ట్రానికి మేము కూడా చేయూతనిస్తామని చెప్పి రూ.1000 కోట్ల పెట్టుబడిని ఇక్కడ ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి యూనిట్‌ను జహీరాబాద్‌లో పెడతామని ముందుకు వచ్చారు. తెలంగాణలో ఏదో ఒక రంగంలో, ప్రతి వారం ఏదో ఒక కొత్త కార్యక్రమం, కొత్త ప్రకటన, కొత్త పెట్టుబడి ఉంటూనే ఉంది.

మన తెలంగాణలో పిల్లలకు ఉద్యోగాలు రావాలనే ఉద్ధేశంతో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్(టాస్క్) అని పెట్టాము. దాని వల్ల ఏడు లక్షల ఇరవై ఒక్కవేయి ఐదువందల ఇరవై ఆరు మందికి శిక్షణ ఇచ్చాము. 14,663 మంది అధ్యాపకులకు శిక్షణ ఇచ్చాము. అంతేకాకుండా నేను మాత్రమే ఉద్యోగం చేస్తా అని కాకుండా నేనే 100 మందికి ఉద్యోగాలు కల్పించే విధంగా ఎదుగుతా అనే ఆలోచన, ఆరాటంతో ఉన్న పిల్లల కోసం 2918 పిల్లలకు టెక్నాలజీ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కోర్సు ద్వారా విద్యను అందిస్తున్నాము. 600 మంది యువతను రక్షణ దళాలలో చేర్చేందుకు కూడా శిక్షణ ఇవ్వడంతోబాటు ప్రపంచంలోనే అతిపెద్ద ఇంక్యుబేటర్"టి – హబ్" ఏర్పాటు చేసుకున్నాము. కేంద్రప్రభుత్వం కూడా ప్రపంచంలోనే అతి పెద్ద టీహబ్ అని ప్రశంసించింది. కేంద్ర ప్రభుత్వం మిషన్ భగీరథకు, పల్లెలకు, మునిసిపాలిటీలకు, అవార్డులు ఇస్తుంది, ప్రశంసలు జోరుగా కురిపిస్తుంది కాని పైసలు మాత్రం ఇవ్వరు. మాటలు మాత్రం జోరుగా ఉంటాయి, పైసా సాయం సున్నా ఉంటది, ఇది చాలా దురదృష్టం.

ఇపుడు కొత్తగా కూలగొట్టడాలు అనే మాటలు మొదలుపెట్టారు, ఒకరు మసీదులు కూలగొట్టాలని, ఇంకొకరు ప్రగతి భవన్‌ను కూలగొట్టాలని, ఇంకొకరు అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని ఇప్పుడు సెక్రటేరియట్ కూలగొడతామని అంటున్నారు. ఈ రకంగా చెప్పాలంటే ఇంకా చాలా ఉన్నాయి. గౌరవనీయులు మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసీ ఏమన్నారంటే మలక్‌పేటలో త్వరగా ఐటి టవర్‌కి ఫౌండేషన్ వేయాలని కోరారు. మా ప్రభుత్వం కమిట్‌మెంట్ ఏంటంటే, we are committed to all-round development. కొంపల్లిలో మా మల్లారెడ్డి నాయకత్వంలో కండ్లకోయలో ఫౌండేషన్ వేసుకున్నాము, భవిష్యత్తులో దానిని కూడా బ్రహ్మాండంగా కట్టుకుంటాము. మలక్‌పేట్‌లో కూడా ఐటి టవర్ పెట్టుకుంటున్నాము, ఉప్పల్, పోచారం వైపు ఐటి పరిశ్రమలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ద్వితీయ శ్రేణి పట్టణాలకు ఐటిని తీసుకుపోయే ప్రయత్నం చేస్తున్నాము. రామగుండంలో మాతమ్ముడు కోరుకంటి చందర్‌గారి కోరిక మేరకు అక్కడ కూడా ఐటి పరిశ్రమ పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాము. వనపర్తిలో గౌరవనీయులు మంత్రి నిరంజన్‌రెడ్డి గారు ఐటి టవర్ కావాలని అడిగారు, అక్కడ కూడా పరిశీలించి

సానుకూలంగా పెట్టే ప్రయత్నం చేస్తావు. ఐటిని డీసెంట్రలైజేషన్ చేయాలని చూస్తున్నాం కానీ వేరే ఆలోచన చేయడం లేదు.

తెలంగాణకు రాజకీయ బురద ఎలా ఉన్నా కానీ పెట్టుబడుల వరద కొనసాగుతూనే ఉంటది, కేసిఆర్ గారి నాయకత్వంలో ముందుకు పోతామని యువకులందరికి మీ ద్వారా తెలియజేస్తున్నాను. నేను అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను ప్రపంచంలోని ఏ ప్రభుత్వం కూడా మొత్తం యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేదు. ఎందుకంటే భారతదేశం లాంటి యువ దేశంలో అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఉండవు. భారతదేశంలో 50శాతం జనాభా సగటు వయసు 28ఏండ్లు, 65శాతం భారతదేశం జనాభా 35 ఏండ్ల కంటే తక్కువ ఉన్నది. ఇంత పెద్దఎత్తున యువత ఉన్న భారతదేశంలో అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడమనేది ఏప్రభుత్వం వల్ల కాదు. మా వల్ల కాదు, ఎవరి వల్ల కాదు. కేంద్రంలోని పెద్దలు యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారు. 16కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి మరి ఆ ఉద్యోగాలు ఎక్కడ పోయాయో తెలీదు? తెలంగాణ ప్రభుత్వం తరఫున మంచి ఆలోచనతో, ప్రగతిశీల ఆలోచనతో ముందుకు పోదామని నేను ముఖ్యంగా పిల్లలకు, మిత్రులకు తెలియజేస్తున్నాను.

5.00 సా. అధ్యక్షా, తెలంగాణ ప్రభుత్వం మంచి నిర్మాణాత్మకమైన ఆలోచనతో, ప్రగతిశీల ఆలోచనతో ముందుకు పోతున్నది. జాతి, కులము, మతము వంటి వివక్ష లేకుండా ఎవరైనా మన వాళ్లే, పేదరికమే గీటురాయి, పేదరికమే కొలమానం, అందరూ బాగుండాలి, అందర్నీ బాగా చూసుకోవాలి. విద్యా బుద్ధులు చెప్పించాలి, నైపుణ్యం ఇవ్వాలి, ఉద్యోగాలకు అర్హులుగా తయారు చేయడంతోబాటు పది మందికి ఉద్యోగాలు సృష్టించాలి అనుకుంటూ టిహబ్, వి హబ్‌లో ఆ రకమైన కార్యక్రమాల ద్వారా ముందుకు రావాలని మనం ప్రయత్నం చేస్తున్నాము. కానీ ఈ రోజు కొంతమంది ఉద్దేశపూర్వకంగా పసిగుడ్డులాంటి తెలంగాణ గొంతు నులిమే ప్రయత్నం చేస్తున్నారు, ఇది ఎంతవరకు సమంజసమో ఆలోచించవమని నేను కోరుతున్నాను. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్‌గారి నాయకత్వంలో మనమేమో అభివృద్ధిని పరుగులు పెట్టించే ప్రయత్నం చేస్తున్నాము. మ్యానుఫ్యాక్చరింగ్, ఫార్మా, టెక్స్‌టైల్ రంగాలలో దూసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాము. మనము ఆలోచించవలసింది ఏమిటంటే కేంద్ర ప్రాధాన్యతా క్రమంలో మనం లేనప్పుడు, ఇస్తామన్న హామీలు, చేస్తామన్న పనులు చేయనప్పుడు వాళ్ల (కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి) హృదయంలో మనం లేనప్పుడు వాళ్లను ఎందుకు పట్టించుకోవాలి, వాళ్ల గురించి ఎందుకు ఆలోచించాలి అనేది దయచేసి మా తెలంగాణ తమ్ముళ్లు తప్పకుండా ఆలోచించాలని కోరుతున్నాను.

గౌరవ సభ్యులు రాజేందర్‌గారు చిరు ఉద్యోగుల గురించి చాలా ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ఒకటే చెబుతున్నాను. వారి ఆవేదన ఎవరికి చెప్పాలంటే ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతున్న వారికి, ఒకటి, రెండు కాదు 163 ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకునే వారికి (కేంద్రప్రభుత్వం)కు చెప్పాలి. కేంద్రం ఆలోచన ఎట్లా ఉంది అంటే 163 ప్రభుత్వరంగ సంస్థలను సక్సెస్‌ఫుల్‌గా అమ్మేశారు. ఇప్పటిదాకా నేను చెప్పినట్లుగా విశాఖ ఉక్కును, తుక్కు కింద ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేసి ఎవరికి నష్టం చేస్తున్నారో తెలుసా? మొత్తం 9,19,479 మంది ఉద్యోగుల ప్రయోజనాలు దెబ్బతినే విధంగా వాళ్ల కడుపుమీద కొడుతున్నారు.

(అధికార పార్టీ సభ్యులు షేమ్, షేమ్ అన్నారు)

ప్రభుత్వరంగ ఉద్యోగాలలో ఎస్.సి, ఎస్.టి, ఓబిసిలకు రిజర్వేషన్లు ఉంటాయి. మీ ప్రభుత్వం ఎవరి పొట్ట కొడుతుందంటే 1,64,364 మంది దళిత బిడ్డలు, 99,693 మంది గిరిజన బిడ్డల కడుపు మీద కొడుతున్నారు, 1,98,581 మంది ఓబీసీలు ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం వల్ల ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారు. మేము స్టార్టప్ అంటున్నాము, మీరేమో ప్యాకప్ అంటున్నారు. ప్యాకప్ అని చెప్పి ఉన్నవి మూసేసి, అమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకోవడం కూడా ఎవరికి అమ్ముకుంటున్నారంటే ఇద్దరు అమ్ముతున్నారు, ఇద్దరు

కొంటున్నారు. ఏ ఇద్దరు అమ్ముతున్నారో, ఏ ఇద్దరు కొంటున్నారో అందరికీ తెలుసు. మిమ్మల్ని (బిజెపి సభ్యులను ఉద్దేశించి) ఒకటే కోరుతున్నాను. నిజంగా మీకు తెలంగాణ ప్రజల మీద ప్రేమ ఉంటే ఎవరైతే SC, ST, BCలకు అన్యాయం చేస్తున్నారో, ఎవరైతే ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముతున్నారో వాళ్లకు చెప్పండి. కొన్న తర్వాత సంస్థలు మళ్లీ నష్టాలలో ఉన్నాయని దరఖాస్తు పట్టుకొని వస్తారు, కంపెనీలు నష్టాల్లో ఉందని మొత్తం పన్నెండు లక్షల కోట్ల రూపాయలు కార్పోరేట్ రుణాలు మాఫీ చేసింది కేంద్ర ప్రభుత్వం. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మి, వాటిని అనుయాయులకు కట్టపెట్టింది. crony capitalistమీ ప్రభుత్వమే అని గుర్తించాలని మిత్రులు రాజేందర్‌గారిని కోరుతున్నాను.

రాయితీ బకాయిల గురించి శ్రీధర్‌బాబుగారు అడిగారు, ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత రూ.3,933 కోట్లు విడుదల చేయగా, రూ.3,400 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి. కరోనా (కొవిడ్19)

اکبر صاحب! آپ نے بھی MSME کے بارے میں بات کی۔

కొంత పెండింగ్ ఉన్న మాట వాస్తవమే. మేము ఉన్నది ఉన్నట్లు చెబుతాము, ఆర్థిక సంక్షోభం, తెలంగాణ రాష్ట్రం అంటే ఏదో శత్రు దేశంతో వ్యవహరించినట్లు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ఆంక్షలు పెడుతోంది. ఇన్నీ తట్టుకొని సంక్షేమాన్ని ఆపకుండా ఆసరా పెన్షన్లు, రైతుబంధు, కళ్యాణలక్ష్మి చెక్కులు, ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేసుకుంటూ కూడా దళిత, గిరిజన, పారిశ్రామిక వేత్తలకు ఇవ్వండి.. అవసరమైతే కొన్ని స్విచ్ ఆఫ్ చేయండి అని రాజేందర్‌గారు అన్నారు. తప్పకుండా చేస్తాము దళితులు, గిరిజనుల పట్ల మాకు ప్రేమ ఉన్నది కాబట్టి వాళ్లకు సబ్సిడీలు ఇస్తున్నాము, దళితబంధు లాంటి విప్లవాత్మకమైనటువంటి పథకాలు తెస్తున్నాము. కేంద్రానికి నిజంగా ప్రేమ ఉంటే ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం ఆపండి. అక్కడ లక్షలాది మంది దళిత, గిరిజన, ఓబీసీ బిడ్డలు ఉద్యోగాలు కోల్పోతున్నారు కాబట్టి ఇక్కడ ప్రేమ కురిపించొద్దని రాజేందర్‌గారిని నేను కోరుతున్నాను.

శ్రీధర్‌బాబుగారు ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ గురించి మాట్లాడారు. జనరల్‌గా బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసుకున్నాము, అవి బ్రహ్మాండంగా నడుస్తున్నాయి, వాటి ద్వారా లక్షలాది మంది పేదలకు లాభం జరుగుతోంది. ప్రజలకు సుస్తీ చేస్తే దవాఖానాలు ఉంటాయి. పరిశ్రమలకు సుస్తీ అయితే వాటికి కూడా వైద్యం చేయాలన్న ఉద్దేశంతో.. ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ ఆలోచన చేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి కేసిఆర్ గారు. ఇది భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేదు. కేసిఆర్‌గారి నాయకత్వంలో ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసుకున్నాము. ఇప్పటివరకు 249 యూనిట్లకు ఫైనాన్షియల్ సపోర్ట్ ఇచ్చాము. 455 సంస్థలకు కన్సల్టెన్సీ ఇచ్చాము, 466 సంస్థలకు డయాగ్నస్టిక్ స్టడీ సహాయం చేశాము. మొత్తం 1,170 యూనిట్లు మునిగిపోకుండా గత నాలుగు సంవత్సరాలలో మనం కాపాడుకున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగారు కోవిడ్ తర్వాత ఇరవై లక్షల కోట్ల ప్యాకేజీ అని ప్రకటించగానే మేము చక్కర వచ్చిపడిపోయాము. ఇరవై లక్షల కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో మాకు అర్థం కాలేదు. ఇరవై లక్షల కోట్లను ఎందుకోసం ఖర్చు చేశారని చెప్పగలరా, దాని గురించి శ్వేత పత్రం విడుదల చేస్తారా? ఇరవై లక్షల కోట్ల ప్యాకేజీలో ఎన్ని MSME, SME, ఎన్ని ఇండస్ట్రీస్‌ను ఆదుకున్నారు, ఎంతమంది రోడ్డున పడకుండా ఆపారు. ఊక దంపుడు, ఉపన్యాసాలు, అదరగొట్టే పెద్ద పెద్ద ప్రకటనలు, పత్రికల్లో అందమైన రంగులతో కూడిన ప్రకటనలు కాదు. ఇరవై లక్షల కోట్ల ప్యాకేజీతో కనీసం ఇరవై వేల మందికైనా లాభం జరిగిందా? లాభం పొందినవాళ్లు ఎవరన్నా ఉన్నారా? ఎంత దుర్మార్గం అంటే వాళ్ల ప్రధానమంత్రిగారు

بھائیو! آپ سب ہی لوگ جن دن کھاتہ کھولو، میں دن دن پندرہ لاکھ روپے دیتا ہوں۔

ఎక్కడ పోయిందో తెలియదు. మళ్లీ పెద్ద నోట్లు రద్దు చేశారు, ఏందయ్యా అంటే నల్ల ధనం తెస్తా అని చెప్పి ఇప్పుడు తెల్ల మొహం వేశారు. వీళ్లు (బిజెపి నేతలను ఉద్దేశించి) ఇరవై లక్షల

కోట్ల ప్యాకేజీ అంటారు.. ఇరవై లక్షల కోట్ల రూపాయలు కాదు కదా కనీసం ఇరవై కోట్ల రూపాయలు కూడా వచ్చిన దాఖలాలు లేవు. నేను చెప్పింది తప్పు అయితే ఒక శ్వేత పత్రం విడుదల చేయమని చెప్పండి. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే శ్వేతపత్రం ప్రచురించమని చెప్పండి. నేను పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నందుకు బాధ్యతగా చెబుతున్నాను. ఏమీ జరగలేదు, మాటలు, ఊక దంపుడు ఉపన్యాసాలు, పెద్ద బిల్డప్‌లు తప్ప ఏమీ జరగలేదు.

ہمارے پاس یہاں پر ایک پروگرام ہے۔ کیا نام ہے اس کا؟ ثمدر راولنس۔

అందరినీ నాశనం చేశారనేది వాస్తవం. మళ్లీ బిజెపి నాయకులు స్పీచులు ఇస్తే ఎలా? ఇది పద్ధతి కూడా కాదు. మీరు కురిపించే ప్రేమ కేంద్రంలో కురిపించండి, అక్కడ నిలదీయండి (కేంద్రప్రభుత్వాన్ని ఉద్దేశించి), బిజెపి పార్టీలో ఉన్న ఒక ఎంపీ తాను గెలిచిన తరువాత ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తాను లేదంటే రాజీనామా పెడతానని అన్నారు, ఇప్పుడు ఆయన ఎక్కడ ఉన్నారు? రాష్ట్రానికి ఒక్క విద్యాసంస్థను మంజూరు చేయకపోగా ఈ బిజెపి నాయకులు విద్యార్థుల భవిష్యత్తు గురించి మాట్లాడుతున్నారు. పిల్లలకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి, మన వాళ్లు మంచిగా ఉండాలనేది కరక్టే, మేమేమైనా కాదంటున్నామా? తెలంగాణ రాష్ట్రానికి విద్యా సంస్థలను తీసుకురండి, రాజేందర్‌గారి నియోజకవర్గమైన హుజూరాబాద్‌కు తీసుకురండి, మీరు మొన్నటిదాక ఆర్థిక శాఖమంత్రిగా పనిచేశారు. కేంద్రం 157 మెడికల్ కాలేజీలు ఇస్తే అందులో ఒక్కటి కూడా మన తెలంగాణకు ఇవ్వకపోతే ఎట్లా ఉంటుంది. 157 నర్సింగ్ కాలేజీలు ఇస్తే ఒక్కటి మన తెలంగాణకు ఇవ్వకపోతే ఈ రాష్ట్ర బిజెపి నాయకులకు చీమకుట్టినట్లు కూడా అవడంలేదా ? IIT, IIM, NIT, ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వరు, ఒక్క ఐసర్ ఇవ్వరు, మీరు ఇక్కడ నిలబడి విద్యార్థుల గురించి మాట్లాడితే ఎట్లా రాజేందర్‌గారూ? దానికి అర్థం ఉన్నదా, మీరు చేయాల్సిన పని చేయకుండా ఇక్కడ మా మీద (బిఆర్ఎస్) మాట్లాడితే ఎలాగండీ? దేశం చూస్తున్నది, ప్రజలు చూస్తున్నారు, ఎవరేంటో వారు అర్థం చేసుకుంటున్నారు.

గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీగారు అడిగారు..

آپ نے نئی پروگرام کے بارے میں پوچھا۔ جیسے نئی پروگرام ہے ویسے ہی نئی پروگرام لانے کے لئے کہا۔ وہ ابھی تک پوری طرح سے نہیں بنا۔

I will definitely take it to the notice of the Hon'ble Chief Minister. We will try to enforce it as soon as possible.

గౌరవసభ్యులు గణేష్ బిగాలగారు ఐ.టి సెంటర్లను టైయర్ టు టౌన్స్‌కు విస్తరించాలని చెప్పారు. తొమ్మిది ప్రాంతాల్లో పెడుతున్నాము, ఇంకా కూడా చేస్తాము. ఐటీని కూడా అన్ని ప్రాంతాలకు విస్తరిస్తాము.

శ్రీధర్‌బాబు గారు దావోస్ పర్యటన వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఏం వచ్చిందని అడిగారు. మంచి ఇంప్రెషన్, మంచి ఇమేజ్ తెలంగాణ రాష్ట్రానికి తేవడంతోపాటు ప్రపంచంలో ఉండే పారిశ్రామికనేతలందరికీ తెలంగాణను పరిచయం చేయడమే కాకుండా వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి. అది మన రాష్ట్రానికి మంచి జరిగే కార్యక్రమమే తప్ప చెడు జరగదు అన్న విషయాన్ని కూడా వారికి తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఏం సపోర్ట్ చేసిందని అడిగారు. కేంద్రప్రభుత్వం MSMEలకు కాదు

ہمارے پاس یہاں پر ایک پروگرام ہے۔ کیا نام ہے اس کا؟ ثمدر راولنس۔

చిరు వ్యాపారులకు ఇచ్చే ముద్ర లోన్లను ఇచ్చాము, అద్భుతాలు చేశామని చెప్పుకుంటున్నారు. వీధి వ్యాపారులకు ఏదో ఇచ్చామని చెప్పుకుంటున్నారు. ఒకసారి మా స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్ కుమార్ గారు వచ్చి దేశంలోనే మనం మొదటి స్థానంలో ఉన్నామని అన్నారు. అయితే నేను వారిని అడిగాను కేంద్రప్రభుత్వ స్కీంలో మొదటి స్థానం అని అన్నారు. నిజంగా కేంద్రం ఏమైనా ఇచ్చిందని అనుకున్నాను. ముద్ర లోన్‌లో పది వేలు లోన్ ఇస్తారు. ఆ పదివేల రూపాయల లోన్‌ను కూడా తిరిగి కట్టాలి తప్ప ఒక్క పైసా కూడా గ్రాంటు లేదు. మొత్తం తిరిగి చెల్లించాలి లేదంటే తోలు తీసి వసూలు

చేస్తారు. ఒక్క గ్రాంటులేదు, పేదవాళ్ల పట్ల ప్రేమ లేదు, రైతుల మీద ప్రేమ లేదు, వ్యవసాయ రంగం మీద ప్రేమలేదు, దేని మీద కూడా ఈ కేంద్రప్రభుత్వానికి ప్రేమలేదు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రపంచంలోనే అతి పెద్ద ఫార్మా క్లస్టర్, హైదరాబాద్ ఫార్మా సిటీ కట్టే ప్రయత్నం చేస్తున్నాము. దానికి ఎన్నో రకాల ఇబ్బందులు పెట్టే ప్రయత్నం కొందరు చేస్తున్నప్పటికీ మనం ముందుకు వెళ్తున్నాము. We want to make sure that Hyderabad continues to enjoy its eminence and prominence in Pharma industry and life sciences.

5.10 సా. ఆ ప్రయత్నం మేం చేస్తుంటే కేంద్రాన్ని మేం అడిగాం, అయ్యా మీరేమో అంటున్నారు, కోవిడ్ తరువాత we should not be dependent on China. కాబట్టి ఆత్మ నిర్భర్ భారత్ అంటున్నారు కదా ఏమైనా చెయ్యండి, మాకు సహకరించమని అడిగినా ఇవ్వలేదు. కేంద్రం ఎవరికి ఇస్తుందంటే ఒక్క ఫార్మా ఇండస్ట్రీ లేని ఉత్తరప్రదేశ్‌కేమో బల్క్ డ్రగ్స్ పార్కు, అంత పెద్ద ఎకో సిస్టం 40శాతం ఫార్మాసూటికల్స్ ఉత్పత్తి చేసే తెలంగాణకు మాత్రం మొండి చెయ్యి చూపించడం వివక్ష చూపడం, పగ పట్టడం, సవతి తల్లి ప్రేమ కాదా అని అడుగుతున్నాను. ఇందాకనే నేను ఆదిభట్ల ఏరో స్పేస్ పార్కు చిత్రపటాన్ని చూపించాను. అమెరికా అధ్యక్షుడు ఎగిరే హెలికాప్టర్ కేబిన్ తయారయ్యేది తెలంగాణ రాష్ట్రంలోని టాటా సికార్‌స్కీ ఏరోస్పేస్ లిమిటెడ్‌లో..

కానీ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను ఇక్కడ ఇవ్వకుండా బుందేల్ ఖండ్‌కు ఇస్తారట, అది ఎక్కడ ఉందనేది కూడా ఎవరికీ తెలియదు. పారిశ్రామికవేత్తలు మా దగ్గరికొచ్చినప్పుడు ప్రైవేటు సంభాషణలో చెబుతున్నారు.

ہمیں وہاں پر جانا نہیں ہے، لیکن ہمیں زبردستی لے جایا جا رہا ہے۔ ہم کیا کریں؟

ఏం చేస్తం దేశం అలా నడుస్తున్నది, వడిపెట్టి గుజరాత్‌కు, ఉత్తర్‌ప్రదేశ్‌కు తీసుకపోతున్నారు తప్ప ఇంకొక దగ్గరికి పోనివ్వడం లేదు. మన ప్రధానమంత్రి గారి వ్యవహారం దేశం మొత్తానికి ప్రధానమంత్రి అన్నట్లుగా వారు వ్యవహరించడం లేదు. వారు కేవలం గుజరాత్‌కు ప్రధానమంత్రి అన్నట్లుగా ఉన్నది. మనకు వేరే ప్రధానమంత్రి ఎవరున్నారో మాకైతే తెలియదు.

రాజేందర్ గారు తెలంగాణ బిడ్డ, ఉద్యమంలో పాల్గొన్నవారు కాబట్టి వారికి గాని వారి సహచర సభ్యులకు గాని సహచర పార్లమెంటు సభ్యులకు గాని బిజెపి కార్యకర్తలకు గాని నిజంగా తెలంగాణ రాష్ట్రం మీద ప్రేమ ఉంటే కేంద్రాన్ని గట్టిగా నిలదీసి తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని అడిగి వాటిని సాధించుకొస్తే మేం కూడా తప్పకుండా చప్పట్లతో స్వాగతం పలుకుతామని తెలియజేస్తున్నాను.

ఐ.టి టవర్లలో ఇన్‌క్యూబేషన్ సెంటర్లు పెట్టాలని శ్రీధర్‌బాబు గారు చెప్పారు. We are already doing it in Khammam, Karimnagar and Warangal also. We are not only doing incubation, టి–హబ్ యొక్క రీజినల్ సెంటర్లు మాత్రమే కాకుండా టాస్క్ సెంటర్లను కూడా పెట్టి పిల్లలకు స్థానికంగానే శిక్షణనిచ్చే కార్యక్రమం చేస్తున్నాము. సభ్యులు అక్బరుద్దీన్ గారు కూడా టి–హబ్, వి–హబ్ ఏర్పాటుచేయాలని అడిగారు.

we will incorporate We-Hub and T-Hub. We actually can ملک پیٹ کا جو ٹاور ہے اس میں ensure that the youth of South Zone are also helped.

అవి కాకుండా ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి రాయితీలు అడిగారు. నా దగ్గర వివరాలున్నాయి, కావాలంటే తప్పకుండా వారికి అందజేస్తాను.

మిత్రులు శ్రీధర్‌బాబు గారు మాట్లాడుతూ హెల్త్ కార్డులు కేవలం నిమ్స్‌లో తప్ప అవి ఎక్కడా చెల్లుబాటు కావడం లేదని చెప్పారు, అది సత్యదూరం. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు కూడా వైద్య సదుపాయాలు, చికిత్సలు అందిస్తున్నాము. ఈ విషయంలో వారికి సమాచార లోపం ఉన్నట్టున్నది, వారు సవరించుకోవాలని కోరుతున్నాను.

అలాగే చిన్న పత్రికలకు యాడ్స్ ఇవ్వడం లేదని అన్నారు. నేను ఇందాక చెప్పినట్లుగా ప్రభుత్వం అందరికీ ఎలాంటి వివక్ష లేకుండా చిన్న, పెద్ద అనే తారతమ్యం లేకుండా వీరు, వారు అనే తారతమ్యం లేకుండా అందరికీ చేస్తున్నాం, ఇంకా ఎక్కడైనా లోపాలుంటే సవరించుకుంటామని సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఇంకొక విషయాన్ని ఈటల రాజేందర్ గారి దృష్టికి తీసుకొస్తున్నాను, వారు కేంద్రం పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నాను. ప్రపంచంలోనే 1/3rd vaccines are produced from Hyderabad. We are vaccine hub of the world. శాంతా బయోటెక్ అనే ఒక కంపెనీని పెద్దలు వరప్రసాద్‌రెడ్డి గారు పెట్టారు. ఆ వరప్రసాద్‌రెడ్డిగారు పెట్టిన కంపెనీని అంతకు ముందు నరేంద్ర మోదీగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడేమో ఈ వ్యాక్సిన్ రంగంలో, జీవ, ఔషధ రంగాలలో ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్టుమెంటు రావద్దు,

50% کے اوپر کیسے دیتے؟

అని మాట్లాడారు. అదే నరేంద్ర మోదీగారు కేంద్రంలో వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 50శాతంగా ఉన్న ఎఫ్‌డిఐని 100శాతం చేశారు. దానివల్ల ఒక ఇతర దేశ కంపెనీ వచ్చి తీసుకున్నది, ఇప్పుడు ఒకటో, రెండో యూనిట్లను బంద్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. మన వాళ్లకు పర్మిషన్ ఇస్తే ఒక రకంగా ఉంటుంది, బయటి దేశాల వారికి ఇస్తే ఈ రకంగా ఉంటుంది. కాబట్టి మీకు ఆ ప్రేమ, ఇంట్రస్టు ఉంటే తప్పకుండా అక్కడ మీ ప్రేమ చూపించండి. ఇక్కడేదో జిహెచ్‌ఎంసి ఎన్నికలుంటే ఇక్కడ వ్యాక్సిన్ తయారీ కేంద్రానికి ప్రధానమంత్రిగారు వచ్చి వారేదో వ్యాక్సిన్ తయారు చేసినట్లు క్రియేట్ చేస్తున్నారు. దానికి ఒక కేంద్ర మంత్రి చెప్పిందేమంటే "మా మోదీగారు స్వయంగా కష్టపడి వ్యాక్సిన్ తయారు చేశారని చెబుతారు". దీనికి మనం ఏడువాలో, నవ్వాలో అర్థం కావడం లేదు కాని ఈ శాసనసభలో మనందరం కలిసి కేంద్ర మంత్రి గారు చెప్పింది నిజమైతే సైన్సులో మోదీ గారికి నోబెల్ ప్రైజ్ ఇవ్వాలని ఒక తీర్మానం చేస్తే బాగుంటుంది.

నేను మిత్రులందరికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే పారిశ్రామిక రంగంలో బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాం, ఇంకేమైనా చిన్న, చిన్న వాటికి స్కోప్ ఉంటే వాటిని తప్పకుండా సరి చేసుకుంటామని మిత్రులకు నేను తెలియజేస్తున్నాను.

ఇక మునిసిపల్ అడ్మనిస్ట్రేషన్‌కు సంబంధించి చెప్పాలంటే Municipal Administration is a thankless job like Energy Department. I keep telling my officers and my team that it is a thankless job. అంటే ఇంతకుముందు కొంతమంది మిత్రులు కరెంటు సరఫరా సరిగా లేదని చెప్పారు. కరెంటు మంచిగా సరఫరా అయితే ఎవరు చప్పట్లు కొట్టరు, ఎవరు అభినందనలు చెప్పరు కాని ఒక్క గంట కరెంటు సరఫరా లేకపోయినా తిడతారు. మా పరిస్థితి కూడా అంతే బాధాకరంగా ఉంటుంది. మునిసిపల్ శాఖ సిబ్బంది ప్రతిరోజూ హైదరాబాదు నగరాన్ని, ఇతర పట్టణాలను చాలా శుభ్రంగా ఉంచితే ఒక్కరు కూడా సఫాయి అన్నకు సలాం చెప్పరు కాని ఎక్కడైనా చెత్త ఉంటే మాత్రం తిడతారు. ఇందాక అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ

آپ کے کچھ سوچے آنکڑا لا رہے ہیں۔ ون فری ٹی بولنے کے بعد بھی لوگ سڑکوں پر کچرا پھینک رہے ہیں۔ آپ نے جو کہا وہ صحیح ہے۔ میں آپ کی بات کا انکار نہیں کر رہا ہوں۔

But, the fact is that this is a thankless job.

آپ کتنا بھی کر لو، اس میں کوئی آپ کا شکریہ ادا نہیں کرتے۔ آپ کو thanks نہیں بولتے۔

నా రిక్వెస్టు ఏమిటంటే మా సహచర మిత్రులకు, ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న ప్రజలకు నా విజ్ఞప్తి ఏమిటంటే మా పురపాలక సిబ్బంది ఎవరైతే ఉన్నారో వాళ్లకున్న పరిమితులలో, వాళ్లకున్న ఇబ్బందుల్లో స్పెషల్ చీఫ్ సెక్రటరీ నుంచి మొదలుపెడితే క్రిందిస్థాయి శానిటేషన్ వర్కర్ వరకు నిర్విరామంగా పనిచేస్తున్నారు. వారు కోవిడ్ సమయంలో

కూడా అద్భుతంగా పని చేసినందుకు హృదయపూర్వకంగా నా అభినందనలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఆ టైంలో అందరం భయపడ్డాం, కాని మా పారిశుధ్య సిబ్బంది మాత్రం ధైర్యంగా కొన్ని చోట్ల పి.పి.కిట్లు వేసుకొని కూడా సోడియం హైపోక్లోరైడ్ స్ప్రే చేయడం వంటివన్నీ బ్రహ్మాండంగా చేసినందుకు వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఒకవైపేమో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు అని పెట్టింది. The highest number of awards for any State in the Country today is మహారాష్ట్రలో 396 కార్పోరేషన్‌లు, మునిసిపాలిటీలున్నాయి, మహారాష్ట్రకు వచ్చిన అవార్డులు 27, మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మునిసిపాలిటీలు 142, మనకొచ్చిన అవార్డులు 26. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఈ అవార్డులను కేంద్ర ప్రభుత్వమే ఇచ్చింది. అవార్డులను వారే ఇస్తారు, విమర్శలు కూడా వారే చేస్తారు. ఏమైతున్నదనేది ఢిల్లీలో ఉన్న పెద్దలకైనా తెలియాలి లేదంటే ఇక్కడి నాయకులకైనా తెలియాలి. వాళ్లకు, వాళ్లకే సమాచారలోపం ఉన్నట్టున్నది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత గడచిన ఎనిమిదిన్నర సంవత్సరాలలో అద్భుతంగా పట్టణాలకు కేవలం నిధులు గుర్తు చేయడమే కాదు నిధులు కూడా సమకూర్చిన ఘనత కేసీఆర్ గారి నాయకత్వానిది. వారి నాయకత్వంలో అద్భుతమైన పట్టణ ప్రగతి కార్యక్రమం చేపట్టడం వలన ఏం జరిగిందంటే మనం ఓవరాల్‌గా చూసుకుంటే రాష్ట్రం మొత్తంలో హైదరాబాదును కలపకుండా 141 మునిసిపాలిటీలలో రాష్ట్రం ఖర్చు చేసింది 15వేల 90 కోట్ల రూపాయలు కాగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది ఎంత అని అడుగుతున్నాను. జిహెచ్ఎంసి గురించి ప్రత్యేకంగా చెబుతాను. I am not including other departments like Energy, Medical and Health and other departments. We are building four beautiful hospitals in Hyderabad. I am not including that cost into this. We have also built large number of substations, transformers and new lines have also been laid. But I am not including them. అవి చేయకుండా కేవలం మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అని చెబుతున్నాను.ఇక్కడున్న కొంతమంది సభ్యులకు అనుమానాలు ఎక్కువ. బయట ఏమని ప్రచారం చేస్తున్నారంటే సొమ్ము కేంద్రానిది, సోకు తెలంగాణది అని మాట్లాడుతున్నారు. కాబట్టి వారి కోసం చెబుతున్నాను.

5.20 సా. తెలంగాణ ప్రభుత్వం 141 మునిసిపాలిటీల్లో రూ.15,090కోట్లు ఖర్చు చేస్తే, కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ మిషన్, అమృత్, స్మార్ట్ సిటీల ద్వారా ఇంకోటి ఎన్‌క్యాప్ ద్వారా ఇందులో ఒక్క పైసా ఇవ్వలేదు. కానీ, ముందున్న మూడింటి ద్వారా విడుదల చేసిన నిధులు రూ.1690కోట్లు. తెలంగాణ ప్రభుత్వం రూ.15,090కోట్లు ఖర్చుపెడితే, కేంద్ర ప్రభుత్వం 141 మునిసిపాలిటీలకు ఇచ్చిన మొత్తం నిధులు రూ.1690కోట్లు. రెండు కలిపితే రూ.16,780కోట్లు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వాటా ఎంత అంటే 10శాతం. దీనికి వారు సొమ్ము కేంద్రానిది, సోకు తెలంగాణది అని బయట వారు మాట్లాడుతుంటారు. దానికి కొంతమంది సన్నాయి నొక్కులు నొక్కుడు.

జిహెచ్ఎంసి :

అధ్యక్షా, జిహెచ్ఎంసిలో ఇప్పటివరకు జిహెచ్ఎంసి మరియు ఇతర సంస్థల ద్వారా రాష్ట్రప్రభుత్వం ఖర్చు పెట్టింది, this is only Municipal Administration Sir. రూ.39,425కోట్లు. మొత్తం కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చింది రూ.520కోట్లు. What is the percentage Sir ? 1.3% అధ్యక్షా, ఎంత సిగ్గుచేటు అంటే, ఎంత బాధ అనిపిస్తుంది అంటే, ఒకాయన వాళ్ల అధ్యక్షుడు బయట ఉంటాడు, పార్లమెంట్ సభ్యుడు. జిహెచ్ఎంసి ఎన్నికల సందర్భంగా వీళ్లు ఓట్ల కోసం చేసిన కొన్ని ఫీట్లు. ఏమేమి చెప్పారంటే, బండిపోతే బండి ఫ్రీ, ఇల్లు పోతే ఇల్లు ఫ్రీ, మనిషిపోతే మనిషి ఫ్రీ, ఎటుపడితే అటు అధ్యక్షా. అలవి కాని హామీలు, అలవి కాని వాగ్దానాలు, నోటికి ఎంతవస్తే అంత, ఎటుపడితే అటు చెప్పారు. అక్టోబర్ 2020 సంవత్సరంలో హైదరాబాద్ వరదలతో అల్లాడిపోతే ఒక్క పైస ఇచ్చే సంస్కారం లేదా కేంద్ర ప్రభుత్వానికి. అదే గుజరాత్‌కు వరదలొస్తే, ప్రధానమంత్రి

గారు స్వయంగా ఎరోప్లేన్ వేసుకొని పోయి వేయికోట్లు ఇచ్చి వస్తడు. ఇక్కడి వారు మనుషులు కాదా? తెలంగాణ ప్రజలు, ప్రజలు కాదా? భారతదేశంలో లేరా? మాకు ప్రధానమంత్రి ఇంకా ఎవరైనా ఉన్నారా? మేము దేశంలో లేమా? ఇది అడుగుడు తప్పా? ఇది అడిగితే అక్కడి నుండి సమాధానం రాదు.

ఇక్కడ ఒక కేంద్ర మంత్రివర్యులు ఉన్నారు. ఆయనైతే ఒకటే పని చేశారు. కరోనా సమయంలో చాలా అద్భుతంగా పని చేశారు. కురుకురే ప్యాకెట్లు పంచాడు. మేమేమో ఇక్కడ బ్రహ్మాండంగా చేస్తుంటే, ఇక్కడ ఆసుపత్రులు కట్టి, ఆక్సీజన్ బెడ్లు పెట్టి మా పని మేము చేస్తుంటే, కేంద్ర క్యాబినెట్ మంత్రి చేసిన ఒకే ఒక గొప్ప పని కురుకురే ప్యాకెట్లు పంచడం. నేనేమి తప్పు చెప్పడం లేదు సార్. కావాలంటే I stand for correction. ఆయన ఏమనుకున్నాడో గానీ, ఏదో ఇబ్బంది పడ్డట్లు ఉన్నారు. కేసిఆర్ గారు మహారాష్ట్రముఖ్యమంత్రిని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని పిలుచుకొని ప్రపంచంలో అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి గారికి కన్ను కుట్టినట్లు ఉంది. కెసిఆర్ గారు అతిపెద్ద లిఫ్ట్‌ను ప్రారంభించారు కదా, నేను కూడా ప్రారంభిస్తానని సీతాఫల్ మండి రైల్వే స్టేషన్‌కు వెళ్లి నాలుగు ప్యాసెంజర్ లిఫ్ట్‌లు మాత్రం ప్రారంభించారు. ఆయన నాలుగు ప్యాసెంజర్ లిఫ్ట్‌లు జాతికి అంకితం చేశారు. ఈ నగరం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మహా నాయకుడు ఆయన మనకు తెచ్చింది. వీళ్లు మాట్లాడుతారు ఇక్కడ. ఆయన హైదరాబాద్ గల్లీలల్లో, నాంపల్లిలో అక్కడా, ఇక్కడ తిరుగుతుంటాడు.

کیا کرر ہے ہیں تم لوگ؟ تم لوگ کچھ نہیں کرر ہے ہیں۔

అధ్యక్షా, మేము ఏమి చేశామో చెబుతాను. మేము ఏమి చేశామో, వారు ఏమి చేయలేదో చెప్పాల్సిన బాధ్యత నామీద ఉంది. అధ్యక్షా, ఈరోజు కండ్లు ఉండేవారు ఎవరైనా సరే హైదరాబాద్‌లో పుట్టినోళ్లు, పెరిగినోళ్లు, కండ్లు ఉన్నోళ్లు. ఎవరికైనా కనిపిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఏమి చేసింది అంటే, అధ్యక్షా, ఎస్ఆర్‌డిపిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలు. 48 అండర్ పాస్‌లు, బ్రిడ్జీలు, హైదరాబాద్‌లో ఏమూలకన్నా పోండి. ఎల్‌బి నగర్‌కు పోతారా? ఓల్డ్ సిటీకి పోతారా, ఉప్పల్‌కు పోతారా, కూకట్‌పల్లి పోతారా, కుత్బుల్లాపూర్ పోతారా, శేర్‌లింగం పల్లి పోతారా, అంబర్‌పేట పోతారా, ముషీరాబాద్ పోతారా, ఎక్కడిపోయినా ఇగో ఇది అధ్యక్షా, మా ఫ్లైఓవర్లు (సభలో ఫ్లై ఓవర్ ఫోటోలు ప్రదర్శించడం జరిగింది) అద్భుతమైన అండర్‌పాస్‌లు. ఒక్కచోట కాదు అధ్యక్షా. తమరి నియోజకవర్గమైన సికింద్రాబాద్‌లోని తుకారాం గేటు మీరు, నేనే కలిసి ప్రారంభోత్సవం చేసుకున్నాం. హైదరాబాద్‌లో ఎక్కడికి పోయినా, కొత్త నగరం-పాత నగరం అని తేడా లేకుండా అంతటా పని చేశాం. Sir, we are very proud of the heritage of Hyderabad. Today, even though the Minister who represents Telangana in the Union Cabinet is Tourism and Culture Minister, unfortunately he is not able to do much for the heritage of Hyderabad. సార్ ఇది మేము చేసిన రెస్టోరేషన్. అధ్యక్షా, ఇది మోజంజాహీ మార్కెట్(ఫోటో ప్రదర్శించడం జరిగింది). చిన్నప్పుడు మేము అక్కడ కొన్ని రోజులు కిరాయికి ఉన్నాం. అందుకే నాకు చిన్నప్పటి నుండి తెలుసు. ఎందుకంటే, మోజంజాహీ మార్కెట్‌ను అద్భుతంగా పూర్వ వైభవం తెచ్చింది తెలంగాణ ప్రభుత్వం కాదా సార్. అక్కడికి పోయిన వారికి ఎవరికీ కనబడటం లేదా? మెట్రో ట్రైయిన్‌లో వెళ్తుంటే అద్భుతంగా కనబడటం లేదా? అధ్యక్షా ఇది(ఫోటోలు ప్రదర్శిస్తూ) మోజంజాహీ మార్కెట్ కాదా. దీనిని అద్భుతంగా పునరుద్ధరించింది తెలంగాణ ప్రభుత్వం కాదా. మోజంజాహి మార్కెట్ ఇదివరకు ఎట్లా ఉండేది. అక్కడికి పోతెనే వాసన వచ్చే పరిస్థితి ఉండేది. అక్కడ ఫేమస్ ఐస్‌క్రీమ్ ఉంటుంది, దానిని తినేందుకు అందరూ పోతారు. అప్పుడు పరిస్థితి అంతా బాగా లేకుండేది, ఇప్పుడు బాగా కాలేదా? అధ్యక్షా, హైదరాబాద్‌కి World Green City Award వచ్చింది. ఎట్లా వచ్చింది, ఉత్తగనే వస్తుందా.

ఉపన్యాసాలతో, ఉత్తుత్తి మాటలతో, డైలాగులతో వస్తుందా. అధ్యక్షా, ఇటువంటివి(నర్సరీల ఫోటోలు ప్రదర్శించడం జరిగింది) 600 నర్సరీలు పెంచుతున్నాం. మొత్తం హైదరాబాద్‌లో 600 కాదు, వెయ్యి నర్సరీలు ఉన్నాయి. ఇట్లాంటి నర్సరీలు పెంచి, అవెన్యూ ప్లాంటేషన్లు పెట్టి అద్భుతంగా ఎక్కడికక్కడ చెట్లు పెంచడం వల్ల యుఎన్ గుర్తిస్తుంది. డబుల్ బెడ్‌రూం ఇండ్లల్లో పెడుతున్నాం చెట్లు. ఈ రకంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము. థీమ్ పార్కులు పెడుతున్నాము, పంచతత్వ పార్కులు పెడుతున్నాం. పంచభూతాలు అంటారు కదా అధ్యక్షా అట్లాంటి అన్నింటినీ సమ్మిళితం చేసి పంచతత్వ పార్కులు పెడుతున్నాం. ఇందిరాపార్కులో పెట్టాం, ఇంకా ఎవరైనా శాసనసభ్యులు కావాలంటే వారి ప్రాంతాల్లో కూడా ఏర్పాటు చేస్తాం.

అధ్యక్షా, కొత్తగా జంక్షన్లు అభివృద్ధి చేస్తున్నాం. ఇది(ఫొటోను ప్రదర్శించడం జరిగింది) ఆరాంఘర్ జంక్షన్, ఎయిర్‌పోర్ట్ వెళ్లే దారిలో ఉంటుంది. ఇది (ఫొటోను ప్రదర్శించడం జరిగింది) ఓల్డ్ సిటీలో ఉంది. గాజుల రామారంలో, సూరారంలో నేయి ఎకరాల పైచిలుకులో ఒక బ్రహ్మాండమైన అర్బన్ పార్కు కట్టాం. చెరువులు (ఫొటోను ప్రదర్శించడం జరిగింది) బాగు చేస్తున్నాం. దుర్గం చెరువే కాదు, మల్కం చెరువే కాదు. చాలా చెరువులు బాగు చేస్తున్నాము. మా ప్రాంతంలో, మా చాంద్రాయణ గుట్టలో, ఓవైసి జంక్షన్ దగ్గర వర్టికల్స్ గార్డెన్ పెట్టాలని అన్నారు, ఓల్డ్ సిటీలో వర్టికల్ గార్డెన్స్ పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ల కింద కూడా ఎక్కడ పడితే అక్కడ గ్రీనరీ పెడుతున్నాం. అదేవిధంగా ఎక్కడ స్థలం దొరికినా వదలకుండా వాకింగ్ ట్రాక్‌లు కడుతున్నాం.

ابھی آپ نے کہا کہ آرام گھر جانے والے فلائی اوور کے نیچے چار کلومیٹر تک ایک ٹریک اور کاریڈار بنادو۔ ہم لوگ ایسا ہر جگہ کر رہے ہیں شیخ پیٹ فلائی اوور کے نیچے بھی ایسا ہی کیا جارہا ہے۔

ఇట్లా అధ్యక్షా, ఈ వర్టికల్ గార్డెన్స్‌ని మెక్సికో మరియు ఇంకో దగ్గర చూసి వెంటనే ఇవి కడుతున్నాం. అద్భుతంగా సైక్లింగ్ ట్రాక్ కడుతున్నాం. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా చక్కగా ఒక హైదరాబాద్‌లోనే 23 కిలోమీటర్ల సోలార్ రూఫ్ సైక్లింగ్ ట్రాక్ కడుతున్నాం. నగరంలో ఒక 400 కిలోమీటర్ల సైక్లింగ్ ట్రాక్‌లు కట్టే ప్రయత్నం చేస్తున్నాం. శంషాబాద్ రోడ్డులో అవెన్యూ (ఫొటోను ప్రదర్శించడం జరిగింది) ప్లాంటేషన్. మహేశ్వరం నియోజకవర్గంలో(ఫొటోను ప్రదర్శించడం జరిగింది) మల్టీ లేయర్ ప్లాంటేషన్లు కడుతున్నాం. ఇట్లా ఎక్కడికి అక్కడ గ్రీన్ బడ్జెట్ పెట్టడం వల్ల, పరిపాలనా సంస్కరణలు తీసుకురావడం వల్ల ఈ రకమైన అవార్డులు వస్తున్నాయి.

We are trying to create urban jungles, tree parks. ట్రీ పార్క్స్, యాదాద్రి మోడల్‌లో మియావాకి ప్లాంటేషన్ అంటారు.

میاواکی پلانٹیشن کا یہ ایک نمونہ ہے۔ ہر جگہ جہاں بھی زمین ملے، ہم وہاں میاواکی پلانٹیشن کرنے کی کوشش کررہے ہیں۔

ఈ రకంగా అర్బన్ ఫారెస్ట్‌ని, అర్బన్ ప్రాంతాల్లో కూడా గ్రీనరీ ఏరియా ఉండాలని పరితపించిన నాయకుడు భారతదేశంలో కెసిఆర్ తప్ప ఎవరైనా ఉన్నారా ఒకసారి ఆలోచించాలని మిత్రులను కోరుతున్నాను. ఇదివరకు గాంధీ, ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రులు తప్ప మరో ఆసుపత్రి లేకుండేది హైదరాబాద్‌లో. ఈరోజు హైదరాబాద్ గల్లి, గల్లీలో బస్తీ దవాఖానాలు. ఒక్క హైదరాబాదే కాదు. రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీల్లో బస్తీ దవాఖానాలు పెడుతున్నాం. ఆనాడు కరోనా సమయంలో పేదలకు ఉచితంగా అన్నపూర్ణ సెంటర్ల ద్వారా కోట్లమందికి భోజనాలు పెట్టాం. ఐదు రూపాయల భోజనం చార్జీ తీసేసి బ్రహ్మాండంగా పెట్టాం. మా మంత్రి వర్యులు శ్రీ మల్లా రెడ్డి గారు జవహర్ నగర్‌లో అక్కడి స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు చెబుతుంటారు. అక్కడ కాంగ్రెస్ వాళ్లు లెగసీ డంపు యార్డును డంప్ చేసి కంపుచేసి పోయారు. మనం దానిని బాగు చేయాలని అంటారు. రూ.260కోట్లతో Leachate Treatment Plant (ఫొటోను ప్రదర్శించడం జరిగింది) పెడుతున్నాం. పూర్తి కావచ్చింది. త్వరలో నేను, మంత్రిగారు వెళ్లి ప్రారంభోత్సవం కూడా చేస్తాం. Legacy

leachate shed అంటే పైనుంచి కురిసే వర్షం ఏదైతే ఉంటుందో అది ఆ చెత్తకుప్ప మీద పడి కిందకు వచ్చేటప్పుడు అదంతా కూడా చాలా దుర్మార్గమైన మురికినీరుగా తయారు అవుతుంది. దాని ట్రీట్‌మెంట్ కొరకు చక్కటి Leachate Treatment Plant పెట్టుకోవడం జరిగింది.

మనుషులే కాదు మనదగ్గర చుట్టుప్రక్కల ఉండే జంతు, జీవాలను కూడా చూసుకోవాలనే ఉద్దేశ్యంతో Animal care centres పెడుతున్నాం. ఫతుల్‌గూడాలో పెద్ద Animal care centre (ఫొటోను ప్రదర్శించడం జరిగింది)ఇది. ఒక జంతువును పట్టుకొని animal birth control operations చేసి, వారం రోజులు వాటిని అక్కడ ఉంచి, వాటిని అక్కడి నుండి పంపిస్తున్నాం. ఒక ఫతుల్‌గూడాలోనే కాదు. అన్ని జిల్లా కేంద్రాల్లో Animal care centres పెడుతున్నాం. Monkey menace అంటారు. మంకీస్ ఎక్కువగా ఉన్నాయని అంటారు. రైతులకు మేలు చేయడానికి, అలాగే హైదరాబాద్‌లో కుక్కల బెడద తగ్గించడానికి ఇగో ఇవన్నీ చేస్తున్నాం. హైదరాబాద్‌లో ఉత్పత్తి అయ్యే construction and demolition waste. దాన్ని కూడా వ్యర్థంగా పోనీయవద్దు, రోడ్లమీద కుప్పలు ఉండవద్దని చెప్పి ఒకటేమో జీడిమెట్లలో, ఇంకోటి ఫతుల్ గూడాలో ఐదు వందల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో construction and demolition plants పెట్టాం. స్వచ్ఛ ఆటో టిప్పర్ల గురించి చెప్పారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత స్వచ్ఛ ఆటో టిప్పర్లు ఐదు వేల పైచిలుకు చాలా మోడ్రన్‌గా, ఆధునికంగా భారత్ బెంజ్ వాహనాలు కూడా పెడుతున్నాం. ఇవేమో స్వచ్ఛ ఆటో టిప్పర్లు, Bharat Benz vehicles పెట్టి, ఇదివరకు ఉండే రోడ్లమీద చెత్తంత పారవేసుకుంటూ పోయే వాహనాలు తీసేసి చాలా చక్కటి నాణ్యమైన భారత్ బెంజ్ వాహనాలు తెచ్చాం.

5.30 సా. | హైదరాబాదులో చెత్త కలెక్షన్‌ని డీ-సెంట్రలైజ్ చేశాము. సెకండరీ కలెక్షన్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ పాయింట్స్ పెట్టి ఆధునికంగా చెత్తను తొలగిస్తున్నాము. సెకండరీ ట్రాన్స్‌పోర్టేషన్ గానీ ప్రైమరీ కానీ ఇవన్నీ కూడా చేస్తున్నాము. ఈ చెత్తను తరలించిన తరువాత జవహర్‌నగర్‌లో దక్షిణ భారతదేశంలో అతిపెద్దదైన వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ – చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే ప్లాంటును కూడా పెట్టాము, but our ambition is to grow it. 20 మెగావాట్ల ప్లాంటుని ఇప్పటికే ప్రారంభించాము. 225 మెగావాట్ల విద్యుత్‌ని ఉత్పత్తి చేశాము. ఆ 20 మెగావాట్ల ప్లాంటుని 40 మెగావాట్లు చేయబోతున్నాము. మొత్తంగా హైద్రాబాదు మహానగరంలోని చుట్టుప్రక్కల ఉండే మునిసిపాలిటీల నుంచి చాలా గొప్పగా, చాలా చక్కగా 100 మెగావాట్ల విద్యుత్‌ని ఈ చెత్త నుంచి ఉత్పత్తి చేయాలనే ఒక లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకుపోతున్నాము.

اکبر صاحب نے مرکی نالہ کے بارے میں کہا۔

We are the first Government who has taken up a significant program for Nala improvement. హైద్రాబాదులో వరదలు వచ్చిన తరువాత మాకు చాలా మంది మిత్రులు చెప్పారు. గౌరవ శాసన సభ్యులు చెప్పారు, బయట ఉండే మిత్రులు కూడా చెప్పారు. మీరన్నీ బాగు చేస్తున్నారు, రోడ్లు కూడా బాగుచేస్తున్నారు, పార్కులు బాగుచేస్తున్నారు, లా అండ్ ఆర్డర్ బాగుంది కానీ ఆ నాలాలు ఒక్కటి బాగుచేయండి, డ్రైనేజీ వ్యవస్థను మంచిగా చేయండని చెప్పారు. 985 కోట్ల రూపాయలతో SNDP మొదటి దశ తీసుకున్నాము. దాదాపు 90% పనులు ఐపోయాయి. ఇంకా కొన్ని కొన్ని పనులు అక్కడక్కడ మిగిలి ఉన్నాయి. అక్బరుగారు మురికి నాలాల గురించి చెప్పారు. Sir, I must go on record and compliment the Hon'ble Legislators from the older part of the city including Akbar saheb and their M.P., Asad saheb ఎందుకంటేవాళ్ళు గట్టిగా పట్టుపట్టి, వాటిమీద ఉన్న ఆక్రమణలను తొలగించి అక్కడ ఉన్న పేదవారికి పునరావాసం కలిపించి హైద్రాబాదులో ఎక్కడా లేనంత విడితితో మురికి నాలా కట్టిచ్చిన ఘనత ఖచ్చితంగా వారికి దక్కుతుంది. దాన్ని రెప్లికేట్ చేసి అక్కడ

వాళ్ళు చేసిన మంచిపనిని అభినందిస్తూ నగరంలోని ఇతర ప్రాంతాల్లో we are trying to build Nalas under SNDP చేతనైతే రాజేందర్‌గారూ దీనికి సహాయం చేసియ్యండి. దీనికోసం కూడా నేను కేంద్రమంత్రిని అడిగాను.

صاحب! ہماری مدد کرو، ہم ایس این ڈی پی کے نام سے کچھ اچھا پروگرام کر رہے ہیں، ہماری کچھ مدد کرو۔

దానికి లేదు. నమామి గంగా అంటారు సార్ కానీ మూసీని అడిగితే ఇప్పటివరకు పట్టించుకోలేదు ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. అంటే అధ్యక్షా, మాటలల్లో ప్రేమ కురిపించడం కంటే చేతలల్లో కురిపిస్తే బాగుంటుందని పెద్దలకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. లింకురోడ్లు – కొత్త బ్రహ్మాండమైన లింకురోడ్లు ఒకటి రెండూ కాదు హైద్రాబాదు నిండా లింకురోడ్లు కడుతున్నాము. కొత్తగా ఇంకా తీసుకోబోతున్నాము. హైద్రాబాదులో పెరుగుతున్న నగర విస్తరణకు అనుగుణంగా ముందుకుపోవాలి అనుకుంటున్నాము. హైద్రాబాదు భారతదేశంలోనే ఒక ప్రత్యేకమైన నగరం, ఎందుకంటే it is one of the fastest growing metros and the most lovable and livable city in India Sir. ఇది నేను చెప్పడం లేదు. మర్సర్ అనే సంస్థ It rates cities across the world on livability. Sir, on livability index among all Indian cities Hyderabad has been rated as the best Indian city for 5 years in a row from 2015 till 2020. Then they have suspended the rankings because of Covid. Sir, we are not only a lovable city but a safe city. Hyderabad is the only city where the corporation has a disaster response force దేశంలో ఎవరికీ disaster response force లేదు. బాంబేకి లేదు., ఢిల్లీకి లేదు, చెన్నైకి లేదు ఎవరికీ లేదు. ఎక్కడా లేనిది మనమే పెట్టుకున్నాము. ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి పెట్టుకున్నాము. ఏదైనా వరదలు వచ్చినపుడు కానీ మొన్న ఫైర్ యాక్సిడెంటు అయినపుడు కానీ మా డి.ఆర్.ఎఫ్ నేతృత్వంలో ఎక్కడైనా స్థంబాలు కానీ, చెట్లు కానీ కూలిపోయినపుడు ఇలా శిక్షణను ఇచ్చి, వారందరికీ యూనిఫాంలు ఇచ్చి ప్రత్యేకంగా వాహనాలను, అవసరమైన సామగ్రిని ఇచ్చి వారందరినీ ముందుకు తీసుకుపోతున్నాము. ఈరోజు డి.ఆర్.ఎఫ్‌ని మొత్తం కార్పోరేషన్లకు కూడా విస్తరిస్తున్నాము. ఇప్పటికే వరంగల్, కరీంనగర్‌లలో పెట్టాము. ఇంకా చాలా ప్రాంతాల్లో పెడతాము. ఇంకా వేరే చోట్ల కూడా పెట్టాలనే ఆలోచన చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ బేసిక్స్‌మీద దృష్టి పెట్టమని చెపుతారు. చాలా మంది మంచిగా ఉన్నప్పుడే కులం పేరుమీద, మతం పేరుమీద విడదీస్తారు. మేమేమనుకున్నామంటే బ్రతికున్నప్పుడు ఎట్లాగో కులం, మతం అని కొట్టుకుని చస్తారు, చనిపోయినప్పుడైనా కనీసం కలిసి ఉండాలని హైద్రాబాదులోని ఫతుల్‌గూడలో ఎల్.బినగర్ నియోజకవర్గంలో మా ఎం.ఎల్.ఎ సుధీర్ రెడ్డిగారి నాయకత్వంలో చాలా చక్కగా మూడు మతాల వారికీ హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకి ఒకటేచోట ముక్తిఘాట్ కట్టి చాలా అద్భుతమైన ఒక కొత్త సాంప్రదాయానికి తెరవలికింది కూడా తెలంగాణ ప్రభుత్వం. నేను చెప్పింది అతిశయోక్తి అనిపించి ఎవరికైనా అనుమానం ఉంటే దయచేసి ఈ ఫోటోలు చూడడంతోపాటుగా నేను సుధీర్ రెడ్డిగారికి చెపుతానుఒకటే చోట చాలా అద్భుతంగా కట్టాము. మూడు కమ్యూనిటీలకు సంబంధించి చాలా చక్కగా నిరుపయోగంగా ఒక డంపుయార్డులా ఉన్న స్థలాన్ని, ఖబరస్తాన్‌ని, సెమెట్రీని, వైకుంఠధామాన్ని ఒకటే చోట కట్టి ఒక కొత్త ఆదర్శానికి శ్రీకారం చుట్టింది తెలంగాణ ప్రభుత్వం.

آپ کل بھی قبرستان کی بات کر رہے تھے۔ تو میں آپ کو بتانا چاہتا ہوں کہ فتحللّٰہ گوڑہ، ایل بی نگر میں ایچ ایم ڈی اے کے ذریعہ ایک شاندار قبرستان بنایا گیا ہے۔ قبرستان، Christian cemetery اور ہندوؤں کا مکتی گھاٹ، وائی کنٹھ دھام، تینوں ایک ہی جگہ دس ایکڑ کی اراضی پر بنایا گیا ہے۔

అంటే ఈ రకంగా ఒక కొత్త ఆలోచనతో ముందుకుపోతుంటే అభినందించాల్సిందిపోయి, ఆర్థిక సహాయం చేయాల్సిందిపోయి మాట్లాడితే బాధ అనిపిస్తుంది. అధ్యక్షా, మీరనుకోవచ్చు ఈయన కేవలం హైద్రాబాదు గురించే చెపుతున్నాడు మరి మిగతా ప్రాంతాల్లో అవుతున్నాయా?

లేదా అని. అందుకే నేను హుజూరాబాద్ బొమ్మలు కూడా తెచ్చుకున్నాను. హుజూరాబాదుని కూడా ఉన్నాయి నేనుమా రాజేందర్ గారికి చూపించాలి. ఎందుకంటే వారికి ముందే అనుమానాలు ఎక్కువ. These are the photos of junction development from Huzurabad, all done by State Government, సెంట్రలు గవర్నమెంటు పైసలు ఇందులో సున్నా. మొత్తం రాష్ట్రప్రభుత్వ నిధులతోనే చేశాము. (ఫోటోలను సభ్యులకు చూపిస్తూ)., జమ్మికుంటలో, హుజూరాబాద్‌లో మొత్తం మీడియన్ కట్టాము. బ్రహ్మాండంగా ఎల్.ఇ.డిలైట్లు పెట్టాము., చెట్లు పెట్టాము. హుజూరాబాద్‌లో వెజ్, నాన్‌వెజ్ మర్కెట్ ప్రోగ్రెస్‌లో ఉన్నది. బ్రహ్మాండంగా ముందుకు పోతున్నది. హుజూరాబాద్‌లో ఎక్కడికక్కడ వ్యత్యాసం లేకుండా అన్ని మునిసిపాలిటీల్లో పబ్లిక్ టాయిలెట్లు కూడా కట్టాము. వైకుంఠ రథాలు - ఎవరైనా చనిపోతే సంస్కారవంతంగా అంత్యక్రియలు నిర్వహించడానికి వైకుంఠ రథాలు మునిసిపాలిటీలలో పెట్టాము. ఒక్క హుజూరాబాద్‌వే కాదు దుబ్బాక ఫోటోలు కూడా తెచ్చాను. అంటే ప్రతి చోటా I do not want to take too much time. దుబ్బాకలో ఇది వైకుంఠ ధామం. ఇంత చక్కగా, ఇంత అద్భుతంగా కట్టుకున్నాము. జగ్గన్నకు డౌటు వస్తుందని సంగారెడ్డివి కూడా తెచ్చాను. సంగారెడ్డిలో చక్కటి ల్యాండ్‌స్కేప్ పార్కు .. ఎందుకంటే మేము ఎక్కడా కూడా స్వపక్షము, విపక్షము అని చూడలేదు. నిన్న ఎవరో మిత్రులు అలాంటి వ్యత్యాసం చూపిస్తున్నారని మాట్లాడారు. మా మీద పగ పట్టకండి అని దుబ్బాక శాసన సభ్యుడే మాట్లాడినారు. మా మీద పగపడుతున్నారు, మాకు డబ్బులు ఇస్తలేరని. ఇది సంగారెడ్డి-- సంగారెడ్డిలో అభివృద్ధి ఉందో లేదో మీరు జయప్రకాశ్‌రెడ్డిగారిని అడిగితే చెబుతారు. ఒక్క సంగారెడ్డే కాదు సార్, వారికి సదాశివపేట మునిసిపాలిటీ కూడా ఉంది. ఆ ఫోటో కూడా తెచ్చాను. సదాశివపేటలో వైకుంఠధామం. మేము ప్రతిపక్షమూ, ఈ పక్షమూ, ఆ పక్షమూ కాదు we made sure Sir, ఇలా ఎక్కడా కూడా వ్యత్యాసం లేకుండా multi layer Avenue plantation ను ఇలా ప్రతిచోటా చాలా సమర్ధవంతంగా పబ్లిక్ టాయిలెట్లు ఒక యుద్ధం క్రింద తీసుకున్నాము. యుద్ధ ప్రాతిపదికన తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి వెయ్యి జనాభాకు ఒక పబ్లిక్ టాయిలెట్ ఉండాలని కట్టాము. ఒక్క హైద్రాబాదులోనే కాదు సార్ ప్రతి మునిసిపాలిటీలో ఈరోజు బయోమైనింగ్ ప్రక్రియ తొమ్మిది క్లస్టర్ల క్రింద రాష్ట్రాన్ని విభజించి బయోమైనింగ్ కార్యక్రమాన్ని తీసుకున్నాము. ఇది ఖమ్మం సార్, మన భట్టిగారి జిల్లా ఇది. ఖమ్మంలో చేస్తున్నాము. ఇదేమో GWMC. బయోమైనింగ్ వల్ల మనకి వెంటనే ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. లెగసీ డంప్ అంతా తీసేసి స్థలాని కూడా వినియోగించే అవకాశం ఉంటుంది. ఇలా ప్రతి చోటా చేసుకుంటూ పోతున్నాము. అవెన్యూ ప్లాంటేషన్. మా ఇల్లందు ఎం.ఎల్.ఏ హరిప్రియ గారు ఇక్కడే ఉన్నారు. వారి ఆధ్వర్యంలో ఇల్లందులో కూడా చాలా చక్కగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అది సింగరేణి బెల్టులో ఉండే ప్రాంతం. చాలా అవార్డులు కూడా వారికి వస్తున్నాయి. ఇక్కడా అక్కడా అని కాదు. మా మంత్రి దయాకర్ గారి నియోజకవర్గం తొర్రూరు. అక్కడ చాలా చక్కటి పార్కులు చేశాము. పంచతత్వ పార్కు, చెన్నూరు .. మా బాల్క సుమన్ గారికి కూడా అనుమానాలెక్కువ. మీరు ఏ మునిసిపాలిటీకన్నా వెళ్ళండి. ఇలా ప్రతి చోటా ఈరోజు మునిసిపల్ శాఖావారు చేస్తున్న పనులు కనిపిస్తాయి. మా సోదరుడు నన్నపనేని నరేందర్‌గారు చెప్పారు FSTP (Faecal Sludge Treatment Plant) భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయడం లేదు. This is the FSTP కామారెడ్డి మునిసిపాలిటీలో కట్టినది ఇది. మా మంత్రిగారు ఇంద్రకరణ్‌రెడ్డి గారి నియోజకవర్గంలో నిర్మల్‌లో కట్టిన FSTP పూర్తయింది, ఇనాగురేషన్ కూడా చేసుకున్నారు. మానవ వ్యర్ధాలను కూడా శుద్ధీకరించాలి, అవి వ్యర్ధంగా పోతే అవి చెరువుల్లోనో, కాలువల్లోనో పోస్తారు, దాని వల్ల అనారోగ్యం సమస్యలు వస్తాయని చెప్పి అది కూడా చేస్తున్నాము.

5.40 సా. | అధ్యక్షా, బస్తీ దవాఖానాలు ఒక్క హైదరాబాద్, సికింద్రాబాద్‌లో మాత్రమే కాదు, మొత్తం రాష్ట్రం అంతటా పెడుతున్నాము. (ఫొటోలు సభలో ప్రదర్శిస్తూ) ఇది

సత్తుపల్లిలో సండ్ర వెంకటవీరయ్యగారు ప్రారంభించినది. ఇది పాల్వంచ మున్సిపాలిటీ, కొత్తగూడెం జిల్లా. ఇది బాన్సువాడ. స్పీకర్‌గారి నియోజకవర్గం. అదే విధంగా పోచారం మున్సిపాలిటీలో పెట్టాం. ఇలా ఒక్క దగ్గర కాదు, అన్ని చోట్లా బ్రహ్మాండంగా కట్టుకున్నాం. ఇక నా నియోజకవర్గంది కూడా ఒకటి చూపించుకోవాలి. ఒక మాడర్న్ మెకనైజ్డ్ దోబీ ఘాట్ సిరిసిల్లలో ఏర్పాటుచేసుకున్నాము. ఈయన మున్సిపల్ మంత్రి కాబట్టి ఈయన ఒక్కడే కట్టుకున్నాడు అనుకునేరు సార్. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రతి మున్సిపాలిటీలో ఇట్లాంటి మోడర్న్ మెకనైజ్డ్ దోబీ ఘాట్‌లను కట్టాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉంది. గౌరవ శాసన సభ్యులు మీరు చొరవ తీసుకోండి. కట్టిచ్చే బాధ్యత ప్రభుత్వానిది. మీ దగ్గర ఉండే రజక సోదరులకు దీని వలన గొప్ప రిలీఫ్ లభిస్తుంది. దయచేసి చేయండి.

మొత్తం రాష్ట్రంలో అన్ని రకాలుగా ఎల్ఇడి ల్యాంప్స్ పెట్టాం సార్. దాని వలన రూ.280 కోట్ల విద్యుత్తు ఆదా జరుగుతుంది. నల్గొండ మున్సిపాలిటీలో అనేక జంక్షన్లు (ఫొటోలు ప్రదర్శించారు)

సార్ మనుషులు చనిపోయిన తరువాత సంస్కారవంతంగా వారి చివరి ప్రయాణం జరగాలని చెప్పి, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో వైకుంఠ రథాలు ఏర్పాటు చేస్తున్నాము.

(వరంగల్, నకిరేకల్, వైరా, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన వైకుంఠ రథాల ఫొటోలు సభలో ప్రదర్శించారు) ఒక్క దగ్గర కాదు సార్, బ్రహ్మాండంగా అన్ని చోట్లా చేస్తున్నాము.

వైకుంఠ ధామాలు కూడా బ్రహ్మాండంగా ఏర్పాటు చేస్తున్నాము.

(ఫొటోలు ప్రదర్శిస్తూ) కోదాడ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన వైకుంఠ ధామం. ఇలా ఒక్క దగ్గర కాదు సార్. రాష్ట్రవ్యాప్తంగా బ్రహ్మాండంగా చేస్తున్నాము. మా విఠల్ రెడ్డిగారి నియోజకవర్గం భైంసాలో ఏర్పాటు చేసిన వైకుంఠ ధామం (చిత్రాన్ని సభకు చూపించారు.)

ఒక పది రోజుల క్రిందట నేను స్వయంగా మా రాజేందర్ రెడ్డిగారి నియోజకవర్గం అయిన నారాయణ్‌పేటకు స్వయంగా వెళ్లి, అక్కడ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఓపెన్ చేశాను. అది ఎంత బాగుందంటే మీరు చూస్తే నమ్మరు సార్. అచ్చం పార్లమెంటు భవనం లాగా ఉంది. (ఫొటోని సభలో ప్రదర్శించారు.) This is an Integrated Market. పార్లమెంట్ బిల్డింగ్ నమూనాను పోలి ఉంటుంది. This is constructed by Government of Telangana. కావాలంటే ఎవరైనా వెళ్లి చూసుకోవచ్చు. ఆ బిల్డింగ్‌ని నేనే ప్రారంభించాను.

Sir, this is again in Khammam. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్. మోండా మార్కెట్‌లాగా ఉంటుంది.

میں وعدہ کرتا ہوں کہ ہم میر عالم منڈی کو اس سے دس گنا بہتر بنائیں گے اور وہاں کی عوام کو تحفہ کے طور پر دیں گے۔

ఇలా ఒకటి కాదు, రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీలో ఏర్పాటు చేస్తున్నాము. ఇది భువనగిరిలో కట్టిన వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్. పైళ్ల శేఖర్ రెడ్డిగారు దగ్గరుండి కట్టించారు. ప్రారంభానికి సిద్ధంగా ఉంది. సో ఇలా ఒకటి, రెండు కాదు, every municipality.

اکبر صاحب! آپ اپنی بچی کے لئے کبھی کبھی لندن جاتے رہتے ہیں۔ وہاں پر آپ نے وہ مارکٹ دیکھی ہوگی۔ ہم نے اس style میں یہاں اس مارکٹ کو بنایا ہے۔ یہاں کی ویج اور نان ویج مارکٹ وہاں کا ایک نمونہ ہے۔ وہاں دیکھ کر ہم نے یہاں کھمم میں بنانے کی کوشش کی ہے۔ یہاں پر ہمارے اتنے بھی ممبرس ہیں۔۔۔

సభ్యులందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే Municipal Department is a thankless department. ఎంత పని చేసినా ఇంక పని మిగిలే ఉంటది. నేను ఎంత చేసినా, మా అధికారులు ఎంత కష్టపడ్డా ... మీరు గుర్తు పెట్టుకోవలసింది ఏమిటంటే ఒక కోటి మంది ఉండే హైదరాబాద్‌లో

یہاں صاف صفائی کرنے والے بیس ہزار ملازمین ہیں جبکہ آبادی ایک کروڑ ہے۔ ہماری civic responsibility بھی ایک چیز ہے۔ بدقسمتی کی بات یہ ہے کہ ہمارے پاس civic responsibility کم ہے۔

We throw litter everywhere.

చెత్తని మనం ఎక్కడ పడితే అక్కడ వేస్తాం. My humble appeal Sir, through this august House to all the people who are watching Sir, is that our department is doing its best. They are working hard. My humble appeal to the people of Telangana. మనం కూడా ఒక నాగరిక సమాజంలో విశ్వ నగరంగా ఎదగాలి అనుకున్నప్పుడు ప్రభుత్వానికి చేయూతనివ్వాలి. మన ఇల్లు కాడికి మనం సాఫ్ చేసుకుంటే కాదు. మన నగరం, మన పట్టణం ఇది మాది అనే ఒక sense of belongingతో చేస్తే నష్టం రాదు సార్.

اکبر صاحب نے ایک بہت اچھا مشورہ دیا۔ میں ان کا شکریہ ادا کرتا ہوں۔ آپ نے کہا کہ جیسے ہم road maintenance کا کام ایجنسی کو پانچ سال کے لئے دے رہے ہیں، نالوں کو بھی اسی طرح سے کرنے کی کوشش کیجئے۔ مجھے آپ کا مشورہ بہت اچھا لگا۔ میں اس کے لئے پوری کوشش کروں گا۔

ఎందుకంటున్నానంటే సార్, బాధ ఎక్కడనిపిస్తుందంటే నాలాలు క్లీన్ చేస్తుంటాం. అందులో కెల్లి పరుపులు, సోఫాలు, దిండ్లు .. ఏం చెప్పాలి సార్. ఇది మాది కాదు. అందులో పారేస్తే అయిపోతదా సార్? అది మళ్లీ పోయి ఎక్కడ ఆగుతుంది? మన ఇంటి పక్కకే ఎక్కడో ఆగిపోయి, తట్టుకుంటుంది. నీళ్లు వెనకకు కొడతాయి. మొతం గబ్బు గబ్బు అయితది. జ్వరమొస్తది, దోమలు వస్తయి. పందులొస్తయ్, అన్ని వస్తయ్. మన ఆరోగ్యమే దెబ్బ తింటది. ఈ మాత్రం సోయి లేకుండా, నాది కాదని ఇంటి బయట పారేస్తే, మున్సిపాలిటీ వాళ్లు చూసుకోవాలంటే, గంత జిమ్మేదారితనం లేకపోతే మంచిది కాదు సార్. దయచేసి మనందరం కూడా ఎక్కడిక్కడ వార్డు కమిటీలు వేసుకోవచ్చు. ప్రజలను వార్డు కమిటీలో భాగస్వాములను చేయవచ్చు. చేసి, వాళ్లను ప్రేరేపించవచ్చు. ఎక్స్ సర్వీస్‌మెన్ ఉంటారు, యూత్ అసోసియేషన్లు ఉంటాయి, మహిళలుంటారు. వాళ్లందరినీ తప్పకుండా చూసుకోవాలని, భాగస్వాములను చేయాలని చెప్పి మిత్రులందరినీ కోరుతా ఉన్నాను.

గౌరవ పెద్దలు మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది యొక్క జీతాలు అరకొరగా ఉన్నాయని మాట్లాడినారు. Sir, Telangana Chief Minister is the only Chief Minister who revised the salaries without asking. మూడుసార్లు జీతాలు పెంచిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. సఫాయి అన్నా, నీకు సలాం అన్నా.. అన్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి కేసీఆర్. గౌరవనీయులైన పెద్దలను నేను కోరేది ఏమంటే ఆరు వేలు, ఏడు వేలు ఉండేది జీతం. అది 12 వేలకు తగ్గకుండా, కచ్చితంగా ఠంచన్‌గా ఇస్తున్నాము. ఇక్కడున్న వాళ్లమందరం ఎమ్మెల్యేలమే. మనం చూడలేదా సార్, సఫాయి సిబ్బందికి మూడు నెలల కొకసారి జీతం వచ్చేది. అది కూడా వాళ్లు, ధర్నాలు చేస్తేనే వచ్చేది. మున్సిపాలిటీ ముందు కూర్చుని, టెంటు పెడితేనే వచ్చేది. ఇవ్వాళ ఉన్నదా సార్ ఆ పరిస్థితి? నెలనెలా ఠంచన్‌గా వస్తున్నయి జీతాలు. హైదరాబాద్‌లో 17 వేల చిల్లర ఇస్తున్నాము..మున్సిపాలిటీల్లో 12 వేలు ప్లస్ ఇన్సెంటివ్‌తో కలుపుకుంటే 15,600 రూపాయలు. వాళ్ల జీతాలు భారతదేశంలో ఎక్కడా లేనంత ఎక్కువగా ఉన్నాయి. దయచేసి ఈ విషయంలో మిత్రులెవరూ బాధపడవలసిన అవసరం లేదని విజ్ఞప్తి చేస్తా ఉన్నాను.

నరేందర్‌గారు మాట్లాడుతూ, మెప్మా స్టాఫ్‌కి సెర్ప్‌తో సమానంగా పే స్కేల్ ఇవ్వాలన్నారు. వారు మంచి విలువైన సూచన చేశారు. మెప్మా సిబ్బందికి కూడా తప్పకుండా చేస్తామని వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. హండ్రెడ్ పర్సెంట్ చేస్తాం సార్.

అక్బర్‌గారు ఎస్‌టిపి గురించి చెప్పారు. గుర్రం చెరువు, నూరం చెరువు, ఇంకా రెండు,మూడు చెరువులు చెప్పారు. వీటికి సంబంధించి డిపిఆర్‌లు తయారవుతున్నయి. భూమి లభ్యతను బట్టి తప్పకుండా పరిశీలిస్తాము. అలాగే నాలుగు కొత్త రిజర్వాయర్లు అడిగారు. మహంకాళి టెంపుల్,ఉప్పుగుడా, లాల్‌దర్వాజా, ఫూల్‌బాగ్, గౌలిపురా మార్కెట్ ఇవన్నీ కూడా మంజూరు చేస్తాం సార్. తప్పకుండా we will take it up. We are committed to improve sanitation and sewage treatment.

అధ్యక్షా, తమరి ద్వారా నేను గౌరవ సభ్యులందరికీ తెలియజేయదలచుకున్నాను సార్. Sir, Hyderabad will

become first city in India....వందశాతం సివరేజ్ ట్రీట్‌మెంట్ చేస్తున్న మొట్టమొదటి నగరం భారతదేశంలో హైదరాబాద్ కాబోతా ఉన్నది. ఇదొక అరుదైన ఘనత. మన నగరానికి రాబోతా ఉన్నది. కాబట్టి సభ్యులందరూ సహకరించి మీరు కూడా మున్సిపల్ డిపార్టుమెంట్ చేస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగస్వాములై తప్పకుండా సహకరించాలని కోరుతూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ, మరి కట్ మోషన్లు ఉపసంహరించుకుని ఈ పద్దును పాస్ చేయవలసిందిగా కోరుతూ, జై తెలంగాణ.

MR. DEPUTY SPEAKER :- Any clarifications?

శ్రీ మల్లు భట్టివిక్రమార్క(మధిర) :- అధ్యక్షా, సుదీర్ఘమైనటువంటి మున్సిపల్ శాఖామాత్యుల ఉపన్యాసం ఇప్పటి వరకు విన్నాము. వారు చాలా ఫొటోలు తీసుకుని వచ్చి, చూపించారు. సంతోషం. సార్ నేను ఆ మధ్య ఒకసారి పేపర్‌లో చదివాను సార్. హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అతి పెద్ద కార్గో విమానం దిగిందని. ఇంతవరకు ఎక్కడా దిగలేదు. హైదరాబాద్‌లోనే దిగింది అన్నారు. మేమే దించాం అంటే ఎట్లా సార్? అక్కడ హైదరాబాద్ ఎయిర్‌పోర్టు కట్టి ఉంది కాబట్టి, అది దిగడానికి కావలసిన వ్యవస్థ అంతా గత ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి కాబట్టి అది దిగింది. మేమే దించాం అంటే ఎలా సార్? ఐటి ఇండస్ట్రీ అంతా మేమే చేశాం, సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీలో చాలా ముందున్నాం, అంతా మా వల్లనే జరిగిందంటున్నారు.

5.50 సా. మంచిదే కానీ ఐ.టి.ఇండస్ట్రీ రావడానికి .. ఇందాక శ్రీధర్‌బాబుగారు చెప్పినట్లుగా మేము ఇక్కడ కావాల్సిన వ్యవస్థలన్నింటిని ఏర్పాటు చేశాము. ఆటోమోడ్‌లో పెట్టాము కాబట్టి అవన్నీ ఆటోమేటిక్‌గా వస్తున్నాయి. అతి పెద్ద కార్గో ఫ్లైట్ దిగిందే.........

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, హైదరాబాద్ నగరములో ఇక్కడుండే వాతావరణం, దక్కన్ పీఠభూమి అయినందున సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీకి ఇది బాగా సూటబుల్‌గా ఉంటుంది. సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీలు మన రాష్ట్రానికి రావడానికి కావలసింది ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. అది మా ప్రభుత్వం ఏర్పాటు చేసింది తప్ప ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది కాదు. వాతావరణం, దక్కన్ పీఠభూమి అని మేం చేసింది కాదు మీరు చేసింది కాదు, అది నేచురల్‌గా ఉంది కాబట్టి అందరినీ అట్రాక్ట్ చేస్తున్నది. కావలసిన రోడ్లన్నింటిని మా ప్రభుత్వం వేయడమే కాకుండా వారికి కావలసినంత భూమిని ఐడెంటిఫై చేసి పెట్టాము. వారికి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కావాలని దానిని కూడా మా ప్రభుత్వమే ఏర్పాటు చేయడం జరిగింది. కావలసిన విధంగా నెట్‌వర్క్ వ్యవస్థను అందుబాటులో ఉంచాము. ఈ సందర్భంగా తప్పనిసరిగా ఒక మాట గుర్తుపెట్టుకోవాలి. రాజీవ్‌గాంధీ గారు ఈ దేశ ప్రధానిగా ఉన్నప్పుడు వారు చెప్పిందేమంటే ఇప్పటికే భారతదేశం ఒకసారి ఇండస్ట్రియల్ రెవల్యూషన్ మిస్ అయింది, we cannot afford to miss the computer revolution అని చెప్పి దానికి కావలసిన పునాదులన్నింటిని వారు ప్రధానమంత్రిగా ఉన్నప్పటి నుంచి వేసుకుంటూ వస్తే ఈ రాష్ట్రం ఏర్పడేనాటికే హైదరాబాదు నగరానికి కావలసిన వ్యవస్థలో అన్నీ మేం చేయడంతోబాటు కావలసిన విధంగా ఆటోమోడ్‌లో పెట్టినందున రాష్ట్రం ఏర్పాటైన తరువాత టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికే చాలా కంపెనీలు హైదరాబాదు నగరానికి వచ్చాయి. గౌరవ మంత్రిగారు ఇందాక అమేజాన్ కంపెనీ ఫోటోను చూపించారు. ఆ విమానం దిగడానికి హైదరాబాదు ఎయిర్‌పోర్టును ఏ రకంగానైతే కట్టి రెడీ పెడితే వచ్చి దిగిందో అదే మాదిరిగా మేం అన్ని వ్యవస్థలను తయారు చేసి పెట్టాం కాబట్టే పారిశ్రామికవేత్తలందరూ హైదరాబాదుకు వచ్చి బిజినెస్ చేస్తున్నారు.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇందాక గౌరవ మంత్రి గారు ఆ పార్కు, ఈ పార్కు అని వివిధ రకాల ఫోటోలను సభలో చూపించారు. వాటితోబాటు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును, అవుటర్ రింగురోడ్డును,

హైటెక్ సిటీని, ఫైనాన్షియల్ సిటీని, అవుటర్ రింగురోడ్డు చుట్టూ మేం ఏర్పాటు చేసిన వ్యవస్థలన్నింటిని చూపించి ఉంటే బాగుండేది.

ఐటిఐఆర్‌ను మా ప్రభుత్వమే ఇచ్చింది. కేంద్రంలోని బిజెపి పార్టీకి చెందిన సభ్యులు ఇందాక సభలో మాట్లాడినప్పుడు మంత్రిగారు లేచి ఐటిఐఆర్ బెంగళూరుకు ఒకటి, తెలంగాణకు ఒకటి ఇచ్చారని చెప్పారు. అవి కూడా మా కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిందనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఈ రాష్ట్ర విభజన జరిగేటప్పుడు కొన్ని హక్కులను కూడా ఇచ్చామన్నది నేను కూడా సభకు గుర్తు చేయదల్చుకున్నాను. ఖాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో స్టీల్ ప్లాంటు మరియు ఐటిఐఆర్ వంటివన్నీ మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తే బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత అన్నీ ఆపేశారు, కేంద్రం ఆపేసినా ఈ రాష్ట్ర ప్రభుత్వమేమైనా విభజన హామీల కోసం పోరాడిందా అంటే పోరాడలేదు. ఇప్పుడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఆపింది, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం పోరాడలేదు. 2014కు ముందు మా కాంగ్రెస్ ప్రభుత్వం అన్నీ ఇచ్చి దేశంలో గాని రాష్ట్రంలో గాని ఏ రకంగా చేశామో ప్రజలకు తెలుసు. తొమ్మిది మాసాలు ఓపికపడితే మరలా మా కాంగ్రెస్ పార్టీ అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తుంది, అవీ, ఇవీ మళ్లీ మా ప్రభుత్వమే ఇస్తుంది.

(అధికారపార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- భట్టి గారూ, తొందరగా పూర్తి చేయండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, ఇంకా చాలా విషయాల గురించి మాట్లాడాల్సి ఉన్నది. దావోస్ పర్యటన గురించి కూడా మాట్లాడాలి.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, భట్టి అన్న అంటే నాకు గౌరవం. సభ్యులు శ్రీధర్‌బాబు గారు గంటన్నరసేపు మాట్లాడారు. ఇప్పుడు క్లారిఫికేషన్ టైంలో కూడా భట్టిగారు మళ్లీ స్పీచ్ ఇస్తానంటే ఎలా? భట్టి అన్న మాట్లాడుతుంటే నాకు ఒకటి గుర్తు వచ్చింది. మా తాతలు నేతులు తాగారు, మా మూతుల వాసన చూడండి అనే ఒక సామెత ఉంటుంది. వేమయు వచ్చి ఎనిమిదిన్నర సంవత్సరాలయింది. వాళ్ల 55 సంవత్సరాలు పరిపాలించారు. అంటే ఆయన మాతో ఎప్పుడు పోల్చాలంటే మేము కూడా 55 సంవత్సరాలు పరిపాలించిన తర్వాత వారు మాతో పోల్చుకుంటే అప్పుడు అర్థం ఉంటుంది. 55 సంవత్సరాల ముసలాయన వచ్చి ఎనిమిదిన్నర సంవత్సరాల పిల్లవాడితో ఎక్కడైనా పోల్చుకుంటారా? వారు చాలా మరచిపోతున్నారు. ఇది ఇచ్చాము, అది ఇచ్చాము, అది కట్టాము, ఇది కట్టాము, వడ్డించిన విస్తరి మీరొచ్చి అన్నం తింటున్నారని వారు చెబుతున్నారు. ఎవరి హయాంలో ఇందిరా పార్కు వద్ద పారిశ్రామికవేత్తలు ధర్నా చేసింది? ఎవరి హయాంలో కరెంటు లేక దిక్కు లేక రైతులు రోడ్లు ఎక్కింది, పారిశ్రామికవేత్తలు కొట్టుకున్నది? వారి హయాంలో కాదా? వారి హయాంలో కరెంటు లేని మాట వాస్తవం కాదా? ఒక్క మాటలో చెప్పాలంటే శ్రీధరన్న చెప్పింది కరెక్టే. వారు ఆటో మోడ్‌లో పెట్టారు. మేము కారు మోడ్‌లోకి తెచ్చాము కాబట్టే పరుగులు పెడుతూ బ్రహ్మాండంగా పోతున్నది. వారు ఆటో కాబట్టి ముప్పై కిలోమీటర్లు స్పీడ్‌తో వెళ్లారు. 120 కిలోమీటర్ల వేగంగా పోయే కారు మేము కాబట్టి, మేము వేగంగా పోతున్నాము అంతే తేడా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- భట్టి గారూ, ఓన్లీ క్లారిఫికేషన్ మాత్రమే అడగండి.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, మునిసిపల్ మంత్రిగారు రాష్ట్రంలో ఉన్న మునిసిపాలిటీల గురించి చాలా సేపు చెప్పారు. నేను ఇంకా కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకొనిరాదలచుకున్నాను. మా శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ పబ్లిసిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించిందని చెప్పారు. కె.టి.రామారావుగారు ఈ మధ్య దావోస్ వెళ్లి వచ్చారు. ప్రతి సంవత్సరం వెళుతున్నట్లు ఉన్నారు. అక్కడికి వెళ్లినప్పుడల్లా అక్కడి నుంచి నెట్‌లో ఫోటోలు పంపిస్తారు. వారు అక్కడ

ఏమి మాట్లాడారో తెలియదు కానీ ఇక్కడ మాత్రం పెద్ద అక్షరాలతో పేపర్లలో ఫ్రంట్ లైన్‌లో అక్కడ అగ్రిమెంట్ అయింది, ఇక్కడ అగ్రిమెంట్ అయిందని, అన్ని ఇండస్ట్రీలు వచ్చేస్తున్నాయి. రావడమే ఆలస్యం ఇక మొదలుపెడతామని రాపిస్తారు. ఏమి ఇండస్ట్రీలు వచ్చాయో...

MR.DEPUTY SPEAKER :- I request the Minister for Labour and Employment to give reply to the Demands for Grants (Labour and Employment)

(INTERRUPTIONS FROM SRI. MALLU BHATTIVIKRAMARKA)

భట్టిగారూ నేను చెప్పేది వినండి. మీకు క్లారిఫికేషన్‌కు టైం ఇచ్చాను. క్లారిఫికేషన్ అడగండి. ఉపన్యాసం చేస్తే ఎలా? సబ్జెక్ట్‌మీద మీరు క్లారిఫికేషన్ అడగండి. అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి కదా.

శ్రీ సి. మల్లా రెడ్డి :- అధ్యక్షా, అందరికి నమస్కారం. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఆనాటి తరం .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మంత్రిగారూ..... ఐదు నిమిషాలు భట్టి గారిని మాట్లాడనివ్వండి.

6.00 సా. **శ్రీ మల్లు భట్టివిక్రమార్క** :- సార్, మనం బిఏసిలో మాట్లాడుకున్నాం, ఎన్ని గంటలైన మీరు మాట్లాడండి అందుకు సమయమిస్తామని, నెంబర్ ఆఫ్ డేస్ గురించి వర్రీ కావొద్దు మాట్లాడండి అంటేనే అందుకు మేము ఒప్పుకొని వచ్చాం. ఇవ్వాళ దాన్ని ఇలా డీవియేట్ చేస్తే ఎట్లా సార్? ఇది కరెక్ట్ కాదు. మమ్మల్ని మాట్లాడనీయండి. హైదరాబాద్ నగరంలో advertisement companies పెట్టుకున్నారు. ఈ మధ్యనే మా నాయకుడు భారత్ జోడో యాత్ర చేశారు. ఎందుకు చెబుతున్నానంటే, ఈ ప్రభుత్వం ట్రాన్స్‌పరెంట్‌గా లేదని చెప్పడం కోసం నేను చెబుతున్నాను. ముఖ్యంగా కె.టి. రామారావు గారు. భారత్ జోడో యాత్రలో భాగంగా రాహుల్‌గాంధీ గారు హైదరాబాద్ నగరానికి వచ్చి నడుచుకుంటూ పోతుంటే నగరంలో ఉన్న హోర్డింగ్స్ అన్నీ ఎవరికీ ఇవ్వొద్దని లాక్ చేసి పెట్టుకున్నారు. ఇదెక్కడి అన్యాయమండి? ఒక్క మెట్రో రైల్ వారికి మాత్రం అనుమతినిచ్చారు. వారు కాంగ్రెస్ వాళ్లకెవరికి హోర్డింగ్స్ ఇవ్వొద్దని చెప్పారు. ఎవరు వెళ్లి అడిగినా ఇవ్వలేదు. ఇదెక్కడి అన్యాయం సార్? నేను అంటున్నాను, ఈ నగరం మనందరిదీ. మీరు అందరినీ సమానంగా చూడాలి. ఈ దేశం మత ఘర్షణలతో ఇబ్బంది పడుతోంది, లేని వాళ్లు ఉన్న వాళ్లుగా రెండు దేశాలుగా విభజింపబడుతుందని పెద్ద ఎత్తున ఈ దేశం కోసం నడుస్తూ వస్తే, ఆయనకు మేము స్వాగతం పలకడానికి కూడా మీరు హోర్డింగ్స్ ఇవ్వకపోతే ఎట్లా? ఇది కరెక్టు కాదు. గతంలో మున్సిపల్ మంత్రి గారిని నేను చాలా సార్లు అడిగాను. అయ్యా! మీరు మున్సిపల్ మంత్రి గారు, అందరిని సమానంగా చూడండి, నా నియోజకవర్గంలో కూడా మున్సిపాలిటీ ఉంది, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకి డబ్బులివ్వమని చాలా సార్లు అడిగాను. Apply apply but no reply Sir. ప్రభుతానికి ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టుకున్నా నో రిప్లై. మీ ద్వారా నేను ఇప్పుడే డిమాండ్ చేస్తున్నాను. అందరినీ నేను సమానంగా చూస్తున్నానని మీరన్నారు కదా, నేను ఇప్పుడు అడుగుతున్నాను. మధిర మున్సిపాలిటీ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి డబ్బులివ్వండి, మిగతా వారిని చూసినట్లే మమ్మల్ని చూడండి. అది కూడా తెలంగాణలో అంతర్భాగమే కదా. తెలంగాణలో హైదరాబాద్ అంతర్భాగమైనప్పుడు మధిర కూడా అంతర్భాగమే కదా. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలు కాదా, వాళ్లు కూడా ప్రజలు ఎన్నుకున్నోళ్లే కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి. ఇంకా చాలా మంది మంత్రులు రిప్లై ఇవ్వవలసి ఉంది. Only clarifications.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- మెప్మాకు సంబంధించి పేద మహిళల కోసం ఆనాడు ప్రభుత్వాలు పెట్టిన సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్.....

(అంతరాయం)

సార్, హౌజ్‌ని కంట్రోల్‌లో పెట్టండి. గౌరవ సభ్యులు ఇట్లా తయారైతే ఎట్లా? మాట్లాడనీయండి సార్. ఇంతకుముందు మెప్మాలోని సభ్యురాళ్లకు వడ్డీ లేని రుణాలు ఇచ్చే వాళ్లం. ఈనాడు ఆ వడ్డీ లేని రుణాలను ఆపి వేశారు, పెంచండి. హైదరాబాద్ నగరంతోపాటు మున్సిపాలిటీలలో ఉన్న సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్‌లోని మహిళలకు రుణాలు వస్తే కనీసం వారు బతకడానికి అవకాశముంటుంది. దయచేసి వారికి డబ్బులు పెంచి, ఇచ్చేటట్లు చూడండి. మేము టెక్నాలజీని బాగా డెవలప్ చేశామని వారంటున్నారు. వారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక ఐఐఐటి అయినా పెట్టారా? టెక్నికల్ ఎడ్యుకేషన్ సార్. సాంకేతికంగా ముందుకు పోతున్నాం, ప్రపంచంతో పోటీ పడాలని అంటున్నారు, Davos వరకు వెళ్లి వచ్చారు. ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఒక నాలుగైదు ఐఐఐటిలు పెట్టండి. JNTU technical educationకి సంబంధించి మధిర పట్టణానికి జెఎన్‌టియు ఇంజనీరింగ్ కాలేజీ కావాలని రాత పూర్వకంగా అడిగినా ఇంత వరకు సమాధానం లేదు. మిగతా కొత్త జిల్లాల్లో కూడా వీటిని విస్తరించినట్లయితే చదువుకున్న విద్యార్థులకు ఉపయోగపడుతుంది, ఆ పని చేయండి.

న్యాయస్థానాలకు సంబంధించి మీద్వారా మంత్రి గారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకురాదలచుకున్నాను. సార్, న్యాయ స్థానాలకు సంబంధించిన భవనాలు చాలా చోట్ల అధ్వాన్నంగా ఉన్నాయి. నేను రెండు సంవత్సరాల క్రితమో, మూడు సంవత్సరాల క్రితమో న్యాయ శాఖ మంత్రి గారికి ఫొటోలతో సహా రాసి ఇచ్చాను. అయ్యా! మా దగ్గర న్యాయస్థానంలో న్యాయవాదులు పని చేయడానికి వీలులేక, పశువుల ఆసుపత్రుల్లో న్యాయస్థానాన్ని నడుపుతున్నారు. ఇది చాలా బాధాకరం. చెప్పుకోవడానికి కూడా సిగ్గుగా ఉంది, మేము శాంక్షన్ చేయమని చెప్పాం, కాని ఇంతవరకు శాంక్షన్ చేయలేదు. జంతువుల కోసం పెట్టిన వెటర్నరీ హాస్పిటల్‌లో న్యాయస్థానం నడపడమనేది సమ్మతిగా లేదు, దయచేసి దానిమీద చర్య తీసుకోవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అట్లాగే విద్యాశాఖకు సంబంధించి....

(అంతరాయం)

వారు మాట్లాడేటప్పుడు క్లారిఫై చేయమనండీ, ఇందాకటి నుంచి నన్ను మాట్లాడనీయలేదు మీరు. ఓన్లీ మీ గురించే మాట్లాడమంటే, రైట్ సార్.

ఈరోజు ఈ రాష్ట్రంలో అర్బనైజేషన్ విపరీతంగా పెరుగుతోంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మేము హౌజింగ్ బోర్డు లాంటివి పెట్టి పేద, మధ్య తరగతి కుటుంబాల వాళ్లందరికీ ఇళ్లు అందుబాటులోకి తీసుకువచ్చాం. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉన్న భూములకు ఆక్షన్ పెడుతున్నారు. పెట్టడమే కాదు మేము unlimited FSI ఇస్తాము, మీరు పాడమంటే, ఒక్కొక్కరు రూ.50 కోట్లకు, రూ.60 కోట్లకు పాడారు. ఇక సామాన్యులు ఇళ్లు కట్టుకోవడానికి భూమి ఎక్కడ కొనుక్కోవాలి? వాళ్లు బతికేది ఎట్లా? ఎఫ్ఎస్ఐ వర్టికల్ అంటే స్ట్రెయిట్‌గా పోయే విధంగా పెంచితే రూ.50 కోట్లకు, రూ.60 కోట్లకు వాళ్లు పాడారు. కాబట్టి నేను ఏమంటున్నా, పేదల కోసం satellite townships all along outer ring roads కట్టండి. కట్టకపోతే చాలా ఇబ్బంది పడతాం.

అలాగే ఎంప్లాయిమెంట్ విషయంలో అర్బన్ సెంటర్లలో చాలా ఎక్కువ మంది నిరుద్యోగులున్నారు... ఉండండి సార్, ఇంతవరకు మినిమం వేజెస్‌కి సంబంధించిన మీటింగే జరగలేదు. నగరంలో కోటి మంది నివసిస్తున్న దగ్గర ప్రతి ఒక్కరూ హైదరాబాద్‌కే బతకడానికి వస్తున్నారు. Sir, I am not yielding to him. He is not a Minister. (సభ్యులు బాల్క సుమన్ గారిని ఉద్దేశించి) సార్, పదే పదే ఇందాక సభ్యులు మాట్లాడినప్పుడు లేచి మధ్యలో అడ్డు తగులుతున్నారు....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- (సభ్యులు బాల్క సుమన్ గారిని ఉద్దేశించి) మీకు కూడా అవకాశం వచ్చినప్పుడు మాట్లాడండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- మీరు లేనప్పుడు ప్రభుత్వ విప్ మాట్లాడవచ్చు, మీరు ఉన్నారు కదా సార్. I am not yielding.

(సభ్యులు బాల్క సుమన్ గారి నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు క్లారిఫికేషన్స్‌లోనే అడగండి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- నిరుద్యోగులందరూ హైదరాబాద్ నగరానికే వస్తున్నారు కాబట్టి మీ ద్వారా వారిని కూడా నేను కోరుతున్నాను. ఐటి మినిస్టర్ గారు, ఇండస్ట్రీస్ మినిస్టర్ గారు కూడా ఉన్నారు. సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీస్ తీసుకొస్తున్నామని చెబుతున్నారు కదా, వారితో మీరు మాట్లాడండి. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి వారికి కూడా ఉంటుంది. వాళ్ల వాళ్ల సంస్థల్లో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన గ్రామీణ ప్రాంతాలు, హైదరాబాద్‌లో ఉన్న పేద వర్గాలకు కనీసం 10 నుంచి 15 శాతం ఉద్యోగాలు.....(మైక్ కట్)

శ్రీ బాల్క సుమన్ :- స్పీకర్ సార్, మీకు మా హంబుల్ రిక్వెస్ట్. మా మినిస్టర్స్ ఇంకా చాలా మంది మాట్లాడే వారున్నారు. వారు మాట్లాడిన తర్వాత గౌరవ సభ్యులు, ఇతర పార్టీలకు సంబధించిన వారంతా నోట్ చేసుకొని క్లారిఫికేషన్స్ ఏమైనా ఉంటే, అన్నీ అయిపోయిన తర్వాత అడగమనండి సార్. వారు ఇలా మాట్లాడితే చాలా సమయమవుతుంది. దయచేసి మిమ్మల్ని మేము కోరుతున్నాం. వారు చాలా సీనియర్ శాసన సభ్యులు, గతంలో మా విక్రమార్కన్న డెప్యూటీ స్పీకర్‌గా కూడా పని చేశారు, వారికి అన్ని విషయాలు కూడా తెలుసు. రూల్స్, రెగ్యులేషన్స్ అన్నీ కూడా వారికి తెలుసు. తెలిసి ఉండీ కూడా వారు ఈ రకంగా చేయడం బాధాకరం. దయచేసి గౌరవ మంత్రులందరి సమాధానాల తర్వాత ఇంకేమైన క్లారిఫికేషన్స్ ఉంటే అడగమనండీ. ఇప్పటికే శ్రీధర్‌బాబు గారు వారి పార్టీ తరుపున గంటకు పైగా సమయం తీసుకున్నారు. మళ్లీ వీరు మాట్లాడి అరగంట అయినట్లుంది. దయచేసి గౌరవ మంత్రివర్యులందరూ మాట్లాడిన తర్వాత వారి స్పీచ్‌లు అవసరం లేదు సార్, క్లారిఫికేషన్స్‌కి అవకాశమివ్వండి, థాంక్యూ సార్.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సూచన చేసినందుకు ప్రభుత్వ విప్ గారికి ధన్యవాదాలు. తప్పనిసరిగా నేను అది ఆచరిస్తాను. హైదరాబాద్ నగరం మనందరికీ కూడా సంబంధించినది కాబట్టి కొద్దిగా లోతుగా వెళ్లి చెప్పాలనుకున్నాను. నిరుద్యోగ యువత గురించి సీరియస్‌గా తీసుకోండి. నేను చెప్పిన ఆలోచనను పరిగణనలోకి తీసుకోండి. గతంలో హైదరాబాద్ జిహెచ్ఎంసికి సంబంధించి కారు డ్రైవర్లుగా పని చేసే వారికోసం చాలా సీరియస్‌గా ఆలోచన చేసి, లోన్ లాగ ఇవ్వడం జరిగింది. కొంతమంది ఎస్సీ, ఎస్టీలకు మిగతా కార్పొరేషన్స్ హెల్ప్‌తో ఇచ్చారు. ఈనాడు హైదరాబాద్ నగరంలో చాలా మంది చదువుకున్న వాళ్లు స్విగ్గీ, జొమాటో లాంటి వాటిలో పని చేసుకుంటూ వారి జీవనం సాగిస్తున్నారు. వాళ్ల గురించి కూడా ఏదైన సీరియస్‌గా ఆలోచన చేయండి. వాళ్లంతా మన బిడ్డలే. అంతిమంగా నేను చెప్పేదేమంటే, మేము ఏదైనా సలహాలు, సూచనలు చెప్పాలనే ప్రయత్నం చేయగానే అటు నుంచి మంత్రులో, శాసన సభ్యులో లేచి ఒక రకమైన వాతావరణాన్ని సృష్టించి, ఏమి మాట్లాడకుండా చేయాలనే పెద్ద కుట్ర ఈ సభలో జరుగుతుంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఇంకొకటి కూడా జరుగుతోంది. ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించడానికి వారేమో వీరిని తిడతారు, వీరేమో వారిని తిడతారు, ఈ ఇద్దరు కలిసి తెలంగాణ ప్రజలను రకరకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అందుకే నేను చెబుతున్నాను. ఈ తెలంగాణ ప్రజలు క్షేమంగా అభివృద్ధి చెందాలంటే, హైదరాబాద్ లాంటి నగరాలు ఇంకా పెరగాలంటే, మళ్లీ మేము వచ్చిన తర్వాతనే న్యాయం చేస్తాం. దయచేసి వారికి కూడా చెబుతున్నాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- భట్టి గారూ, మీరు సీనియర్ సభ్యులు, మీరు రెచ్చగొడుతుంటే, వాళ్లు కూడా లేచి మాట్లాడుతున్నారు. సబ్జెక్టు మాట్లాడండి, క్లారిఫికేషన్స్ మాత్రమే అడగండి.

6.10 సా. | **శ్రీ మల్లు భట్టివిక్రమార్క** :- అలాగే ఇండస్ట్రియల్ పార్క్‌లు చాలా మంది బయటి వారు వచ్చి పెద్ద పెద్దగా పెడుతున్నారు. ఆనంద్ మహేంద్రగారితో కూర్చున్నాము, మాట్లాడాము అన్నారు సంతోషం. కానీ మీ ద్వారా నేను వారిని అడిగేది ఏమిటంటే ఎస్‌సి,ఎస్‌టి, బీసి, మైనారీటి వారు చాలామంది ఉన్నారు. దాదాపు 85,90 శాతం ఉన్నారు. వాళ్లకి సంబందించి 50 శాతం తగ్గకుండా ప్లాట్‌లు కేటాయించండి, ఇండస్ట్రీస్ పెట్టడానికి అవకాశాలివ్వండి సంపద సృష్టించే రంగాలు మారిపోతున్నాయి గతంలో భూమి మీద ఉండేది ఇప్పుడు ఇండస్ట్రియలైజేషన్‌కి వచ్చేసాయి. అక్కడి నుండి ఇప్పుడు సాఫ్ట్‌వేర్‌లోకి వచ్చేసాయి కాబట్టి ఇండస్ట్రియలైజేషన్‌లో కూడా 85శాతానికి వారికి వాటా లేదు, సాఫ్ట్‌వేర్ రంగంలో కూడా 85శాతం ప్రజానీకానికి వాటా లేదు కాబట్టి ప్రభుత్వాన్ని నేను కోరేది ఏంటంటే హైదరాబాద్ నగరంలో ప్రజలను, మీరు నిజంగా తెలంగాణ ప్రజల అభివృద్ధి బాగుచేయాలనే ఆలోచన ఉంటే మీరే చెప్పారు మాకు అన్ని వర్గాలు, కులాల ప్రజలు సమానం మేము అందరిని సమానంగా చూస్తామన్నారు బాగా వెనుకబడిన వారిని పైకి తీసుకురండి తీసుకొచ్చే ప్రయత్నం చేయండి. వారు కేటాయించిన ఇండస్ట్రియల్ పార్క్‌లు అధికారులతో కూర్చోని రివ్యూ చేయండి మనం అనుకున్నట్టు 50శాతమైనా కేటాయించారా లేదా, చేయకపోతే ఏం చేద్దాం అనే విషయాన్ని ఆలోచించండి.

హైదరాబాద్ నగరంలో ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయి. వాటిలో ప్రైవేట్ యూనివర్సిటీలు పెట్టారు, ఈ నగరంలో ఉన్న ప్రైవేట్ యూనివర్సిటీలలో మిగతా యూనివర్సిటీలలో మాదిరిగా రిజర్వేషన్ కల్పించి సీట్లు కల్పిస్తారా లేదా ఒకవేళ కల్పించకపోతే ప్రభుత్వమే ముందుకు వచ్చి పర్సెంటేజ్ ప్రకారం సెక్షన్‌లను బట్టి సీట్ల వెనులుబాటు మీరైనా చేస్తారా లేదా? ఈవిధంగా కార్యాచరణ చేసుకుంటూ ముందుకు పోతే తప్పకుండా విజయాలు సాధిస్తాము. మా కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకునేదేమంటే మన తెలంగాణ రాష్ట్రం బాగుండాలని, హైదరాబాద్ నగరం ఇంకా ఎదగాలని, రాష్ట్ర ప్రజలంతా అభివృద్ధి చెందాలని అందుకే మాప్రభుత్వం పునాదులు వేసింది మా ప్రభుత్వం చాలా కార్యక్రమాలు చేసింది, మేము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మీ తెలంగాణ ప్రభుత్వం అంగీకరించాల్సిందే అని తెలియజేస్తున్నాను. ఈరాష్ట్రం అభివృద్ధి చెందడానికి ఆ నాటి మా కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన ఇండస్ట్రీయల్ పరిశ్రమలు, మిగతా వ్యవస్థలు అని చెప్పడానికి నాకు ఎలాంటి సందేహం లేదు ధన్యవాదాలు అధ్యక్షా.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! ہماری پارٹی کی جانب سے ہمارے فلور لیڈر جناب اکبر الدین اویسی صاحب نے جو جو مطالبات، مشورے اور تجاویز حکومت کے سامنے رکھے، کے ٹی آر صاحب نے ان تمام کو سراہا ہے اور جو مطالبات کئے ہیں ان تمام کو منظور بھی کیا ہے۔ تو میں میری پارٹی کی جانب سے منسٹر صاحب کا شکریہ ادا کرتا ہوں۔ میں ساتھ ہی ساتھ ایک اور چیز منسٹر صاحب کے علم میں لانا چاہوں گا کہ ضیاء گوڑہ سلاٹر ہاؤز کا مسئلہ ایک زمانہ سے زیر التواء ہے۔ حکومت پی پی پی موڈ میں اسے کروانے کے لئے کئی بار ٹنڈر طلب کر چکی ہے، لیکن کوئی بھی اس کام کے لئے آگے نہیں آ رہا ہے۔ تو میں آپ کے ذریعہ منسٹر صاحب سے یہی گزارش کروں گا کہ اگر جی ایچ ایم سی اس سلاٹر ہاؤز کو take up کر کے اس کی تعمیر کرے تو اس پرانے مسئلہ کی یکسوئی ہو سکتی ہے۔ شکریہ بہت بہت۔

శ్రీ తూరుపు జయప్రకాశ్ రెడ్డి :- అధ్యక్షా, నాది చిన్న రిక్వెస్ట్, నేను ఒక విషయం చెప్పడం మిస్ చేశాను, ఇప్పుడు మంత్రి గారు ఉన్నారు చెప్పాలని అవకాశం అడుగుతున్నాను. అందరూ హైదరాబాద్ సిటీ మీదనే దృష్టి పెడుతున్నారు. ఎందుకంటే పటాన్‌చెరు తరువాత సంగారెడ్డి, 40కిలోమీటర్లు ఓఆర్ఆర్‌నుంచి సంగారెడ్డికి ఒక మెడికల్ కాలేజీ వచ్చింది, ఒక ఐఐటి కాలేజీ వచ్చింది. సంగారెడ్డి చాలా డెవలప్‌మెంట్ ఉన్న ఏరియా కాబట్టి నేను గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే ఇప్పుడు హెచ్‌ఎండిఏ లిమిట్‌లో ఉంది, జనరేషన్ అంతా సంగారెడ్డి వైపు చూస్తున్నారు. కాబట్టి మంత్రిగారు దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

అదేవిధంగా నాలుగు అంశాలు అధ్యక్షా, మాద్గర కొంత డెవలప్‌మెంట్ చేయాలని కోరుతున్నాను. ఒకటి వైకుంఠపురం అని వెంకటేశ్వర దేవాలయం, దాదాపు 20కోట్లరూపాయలతో డెవలప్ చేశాము, ఇంకా కొన్ని నిధులు కావాలి, హైదరాబాద్

చుట్టుపక్కల వారంతా ఈ దేవాలయానికి దర్శించుకోవడానికి వస్తున్నారు. ఇదేకాకుండా కైలాసపర్వతం అని శివుని దేవాలయ డెవలప్ చేస్తున్నాము, ఇది కూడా హెచ్ఎండిఏ లేఔట్ కాబట్టి దానికి కూడా ఫండ్స్ ఇవ్వాలని కోరుతున్నాము. ఫతేఖాన్ దర్గా, సీఎస్ చర్చ్ ఈ నాలుగు అంశాలకు సంబంధించి కొంత ఫండ్స్ ఇస్తే డెవలప్ చేయడం వలన హైదరాబాద్ నుండి వచ్చే వాళ్లకు కూడా టూరిజం ప్లేస్ మాదిరిగా ఉంటుందని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అన్నింటికంటే ముఖ్యంగా మెట్రో రైలు గురించి మొదటి నుండి అడుగుతున్నాను మంత్రిగారిని.

(మైక్ కట్ చేయబడింది)

MR. SPEAKER :- I request the Minister for Labour and Employment to give reply to the Demands for Grants for Labour and Employment. Please carry on.

ఒక్క నిమిషం అని అడుగుతున్నారు ప్రసంగాలు పెడుతున్నారు. అందరికీ అవకాశాలు రావాలని టైము ఇచ్చాము. ఒన్ మినట్ అన్నారు పది నిమిషాలు చదివేశారు ఇలా అయితే ఎట్లా? చాలా మంది మినిష్టర్లు రిప్లై ఇవ్వాలి, మీరు రాత్రంతా పడుకుందాం అంటే ఏమైనా తెప్పించుకొని రేపు ఉదయం వరకూ కంటిన్యూ చేద్దాం. ఇవాళ రేపటిది కలిపి డిన్నర్ ఏర్పాటు చేస్తా, బెడ్‌షీట్‌లు తెప్పిస్తా, రేపు మార్నింగ్ సెషన్ కూడా కంటిన్యూ చేద్దాం. ప్లీజ్ మంత్రి గారు రిప్లై ఇవ్వండి. ఒక్క నిమిషం అంటారు పదినిమిషాలు చెబుతారు. మంత్రిగారు కానివ్వండి ప్లీజ్.

శ్రీ.కె తారక రామారావు :- అధ్యక్షా, విషయం అర్థమైంది నేను చెబుతాను . జగ్గారెడ్డి గారు విషయం అర్థమైంది చెపుతాను.

శ్రీ తూరుపు జయప్రకాశ్ రెడ్డి :- అధ్యక్షా, అసెంబ్లీ, మొదలైనప్పటి నుండి మంత్రిగారిని అడుగుతున్నాను. సంగారెడ్డి నుండి సదాశివపేటకు మెట్రో ట్రైన్ లైన్ వచ్చేలా ఫ్యూచర్‌లో ప్లాన్ చేస్తామని ఒక హామీ ఇవ్వాల్సిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, మంత్రిగారికి జర్నలిస్టుల విషయంలో ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వమని కోరుతున్నాను ఎందుకంటే అక్కడ అమలు అవడం లేదు. దయచేసి అర్థం చేసుకోండి. రెండవది జిఎస్‌టీ 20లక్షల టర్నోవర్ పైన ఉన్నవారికి అట్రాక్ట్ అవుతుంది. మీకు తెలుసు ఎందుకంటే దాంట్లో నేను పని చేశాను కాబట్టి దాన్ని 40లక్షల టర్నోవర్‌కు పెంచుకునే వెసులుబాటు ఉన్నట్లుగా మేము విన్నాము. వేరే రాష్ట్రాలు చేశాయి కాబట్టి మీరు కూడా 40లక్షల టర్నోవర్ పర్ యానమ్ దాటిన వారికి ఎట్రాక్ట్ అయ్యే ఆస్కారం ఉంటుంది కాబట్టి ఒక సారి స్టడీ చేయమని కోరుతున్నాను. ఇక మూడవది మీరు కూడా చూడండి ప్రజల కోసం కాబట్టి చెపుతున్నాను. మనకు రామగుండం ఎరువుల కర్మాగారం వచ్చింది, నిజాం షుగర్ ఫ్యాక్టరీ , అనేక ఫ్యాక్టరీలు మూతపడిపోయినవి. ఐటి పేలిపోయింది, హెచ్ఎంటి పోయింది, అన్నీ పోయినవి కనీసం నిజాం షుగర్ ఫ్యాక్టరీని ఓపెన్ చేయడానికి చర్యలు చేపట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామరావు :- అధ్యక్షా, మా భట్టి గారి ఉపన్యాసం వింటుంటే కొంత ఆశ్చర్యంగా అనిపించింది, కొంత ఇంట్రెస్టింగ్‌గా కూడా అనిపించింది. ఎందుకంటే భట్టి గారు మొత్తం మాప్రభుత్వమే చేసింది, మీరు ఏం చేయలేదు తెలంగాణ రాష్ట్రాన్ని భూతల స్వర్గం చేశాము, మీ ప్రభుత్వం వచ్చి ఏదో ఒక ఆటోమోడ్‌లో నడుపుతున్నారు అని అన్నారు. సరే వారు అలా అనుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు, వారు అలా ఉండాలనుకుంటే ఉండమనండి. నాకు ఆశ్చర్యం ఎక్కడ వచ్చిందంటే తొమ్మిది నెలల్లో మా ప్రభుత్వమే వస్తుంది అన్నారు,ఇక్కడ అక్కడ కాదు ప్రపంచమంతా రండి మేము వద్దనము, మొత్తం రండి భట్టి గారూ. నాకు ఒక విషయం ఆశ్చర్యం, నవ్వు తెప్పిస్తుంది అధ్యక్షా. ఎందుకంటే వారు ఇక్కడ అక్కడ మేమే వస్తున్నామంటున్నరు, మరి మాప్రభుత్వాన్ని ఇది చేయండి అది చేయండి అని అడుగుతున్నారు. ఇక్కడ మీరే అక్కడ మీరే ప్రభుత్వాన్ని తీసుకువస్తున్నారు, మరి మెట్రోట్రైన్ గురించి మమ్మల్ని

ఎందుకు అడుగుతున్నారు? మధిరలో అండర్‌గ్రౌండ్ మమ్మల్ని అడగడమెందుకు? ఐదు, ఆరు నెలలు ఐతే మీ ప్రభుత్వమే కదా వచ్చేది మరి అడగడం ఎందుకు?

6.20 సా. అధ్యక్షా, భట్టిగారికి తెలుసు, అక్కడ కూర్చొన్న వాళ్లందరికీ తెలుసు, రాష్ట్రంలో పరిస్థితి ఏంటో తెలుసు. బయటికి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించినంత మాత్రాన వాస్తవాలు వాస్తవాలుగానే ఉంటాయి. అవాస్తవాలను ఎన్నిరకాలుగా ప్రచారం చేసుకున్నా అది వాస్తవం కాదు. పాపం భట్టిగారు మరిచిపోయిన విషయం ఏమిటంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే అన్‌లిమిటెడ్ ఎఫ్‌ఎస్‌ఐ ఇచ్చారు, మేము ఇవ్వలేదు. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అన్‌లిమిటెడ్ ఎఫ్ఎస్ఐని తీసుకువచ్చింది ఆయనే. మేము దానిని మార్చలేదు. అట్లాగే ఉన్నది, యథాతథంగా ఉన్నది తప్ప మేము మార్చలేదు, ముట్టలేదు, తట్టలేదు. ఎందుకంటే కొత్త రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఇక్కడ నిర్మాణ రంగం కూడా దూసుకొని పోవాలి, అప్పటికే కొంతమంది మీ మిత్రులు, అటువైపు ఉన్న కాంగ్రెస్ మిత్రులు ప్రచారం మొదలు పెట్టారు. ఏమనంటే తెలంగాణ వాళ్లకు పరిపాలించడానికి వస్తదా ? మీకు సీన్ ఉన్నదా పెటుబడులు వస్తయా అని. మీరే పెట్టారు కాబట్టి కొత్తగా ఏం చేయకుండా ఉన్నదానిని నడుపుకుంటూ పోదామనే ఉద్దేశం తప్ప వేరేది కాదు. తెచ్చింది మేము కాదు కాంగ్రెస్ ప్రభుత్వమే తెచ్చింది, చెప్పింది సవరించుకోండి. రెండవది మీరు చాలా చెప్పారు మన పిల్లల కోసం ఇది చేయాలి, అది చేయాలని. మన హైదరాబాద్‌లో ఉండే నిరుద్యోగుల కోసం, దళిత ఎంట్రపెన్యూర్స్ కోసం 50 శాతం రిజర్వేషన్ తేవాలి. నేను వారికి గుర్తు చేస్తున్నాను. దయచేసి ఒకసారి చూసుకోండి భట్టిగారూ. తెలంగాణ ఇండస్ట్రియల్ పాలసీలో టి-ప్రైడ్ (తెలంగాణ ప్రోగ్రామ్ ఫర్ ర్యాపిడ్ ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత్ ఎంట్రపెన్యూర్స్ స్కీమ్) అనే కార్యక్రమాన్ని తెచ్చిందే కేసిఆర్ ప్రభుత్వం. అంతకు ముందు మీ హయాంలో లేదు, తెచ్చిందే తెలంగాణ ప్రభుత్వం కాబట్టి మీరు చెప్పకూడదు.

రెండవది-వారి సొంత నియోజకవర్గం మధిర తెలంగాణలో లేదా? మేము మాత్రం శాసనసభ్యులము కాదా? దళితబంధులో ఒక చింతకాని మండలం మొత్తంగా రూ.400 కోట్లు ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వం కాదా? ఎందుకు అట్లా మాట్లాడతారు. విపక్ష శాసనసభ్యులు ఉన్న దగ్గర మీ శాసనసభ్యురాలు ములుగులో ఉన్నారు, అక్కడ జిల్లా చేసింది కేసిఆర్‌గారు కాదా? అక్కడ మెడికల్ కాలేజీ మంజూరు చేస్తుంది కేసిఆర్‌గారు కాదా? ఎట్లా కాదు అంటారు. అనసూయగారు ప్రాతినిధ్యం వహిస్తున్నారు కాబట్టి అక్కడ జిల్లా చేయము, మెడికల్ కాలేజీ పెట్టమని చెప్పామా? అక్కడ హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్టు చేయలేదా? కాబట్టి మీరు మాట్లాడే పద్ధతి కరెక్ట్ కాదు. మధిర మున్సిపాలిటీకి ఇప్పటివరకు రెండు విడతలుగా రాష్ట్రప్రభుత్వం రూ.25 కోట్లు, మంథనికి రూ.15 కోట్లు, సంగారెడ్డి మున్సిపాలిటీకి రూ.35 కోట్లు, సదాశివపేటకు రూ.35 కోట్లు, దుబ్బాకకు రూ.30 కోట్లు మంజూరు చేసిన మాట వాస్తవం కాదా? ఈ రకంగా దబాయించడం కరెక్ట్ కాదు భట్టిగారు, దయచేసి దానిని సవరించుకోండి.

నేను భట్టిగారికి చేసే విజ్ఞప్తి ఏమంటే ఏదో వచ్చినట్లు చూపెడుతున్నారు, అదేదీ రాలేదు అని ఒక అపోహ కల్పించే ప్రయత్నం చేశారు. వారికి అనుమానాలు ఎక్కువనే 2014 శాటిలైట్ చిత్రం, ఇప్పటి శాటిలైట్ చిత్రం కూడా చూపెట్టాను. వారు అదికూడా నమ్మను మేము అనుకున్నదే నమ్ముతాము, మేము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అంటే నేను చేయగలిగింది ఏమీ లేదు. నేను దావోస్ వెళ్లాను, అది నేను తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఎందుకంటే నేను ఒక వ్యక్తిగా పోలేదు, ఒక మంత్రిగా రాష్ట్ర ప్రజల ప్రతినిధిగా, వారు పిలిస్తే వారి ఆహ్వానం మేరకు వెళ్లాను. నేను మీ మాజీ అధ్యక్షుడిలా నేపాల్ క్లబ్‌ల్లో, పబ్‌ల్లో తిరగలేదు. మేము అక్కడికి వెళ్లి చేసింది బిజినెస్ మీటింగులు, దాని వల్ల రాష్ట్రానికి ఏమైనా ప్రయోజనం తెచ్చే ప్రయత్నం చేశాము. భట్టిగారు దయచేసి సవరించుకోవాలని నా విజ్ఞప్తి.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ మల్లు భట్టివిక్రమార్క మాట్లాడే ప్రయత్నం చేశారు)

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి (మేడ్చల్) :- అధ్యక్షా, మా శాఖ తెరిచిన పుస్తకం. దీనికి గౌరవ సభ్యులు శ్రీధర్‌బాబు గారు, అక్బరుద్దీన్‌గారు, నరేందర్‌గారు, ఈటల రాజేందర్‌గారు కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. వాళ్లందరికీ ధన్యవాదములు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఆనాటి మహనీయులైన శ్రీ దామోదర్ సంజీవయ్యగారు, శ్రీ బీవీ గురుమూర్తి గారు, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గారు, శ్రీ పీవీ నర్సింహారావు గారు, శ్రీ టి.అంజయ్యగారు, మన ఉమ్మడి రాష్ట్రంలో నేటి తరం మన ప్రియతమ తెలంగాణ బాపూజీ శ్రీ కేసీఆర్ లాంటి మహాత్ములు కేంద్రంలో ఈ శాఖకు సేవలందించారు. అటువంటి శాఖకు నేను ఐదు సంవత్సరాలుగా, ఐదో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే భాగ్యాన్ని నాకు ప్రసాదించిన మన కార్మిక పక్షపాతి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుగారికి నా మనసా, వాచా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఇప్పటివరకు 30, 40 సంవత్సరాల నుండి ఏ కార్మిక శాఖ మంత్రి కూడా ఐదో బడ్జెట్ ప్రవేశ పెట్టలేదు. మొదటిసారి నేను ఐదో బడ్జెట్ ప్రవేశపెడుతున్నాను, చాలా ధన్యవాదములు. చరిత్రలో రాజులు ఎన్నో ఏండ్లు, కష్టపడి కట్టిన కట్టడాలను ఆ తరం కాదు, ఈ తరం కాదు, అందరూ ఆశ్చర్యపోయే విధంగా గత తొమ్మిది సంవత్సరాలలోపే మన కేసీఆర్, కేటీఆర్‌ల వారి చల్లని పాలనలో ఎన్నో అద్భుతాలు చేశారు. నేను 1993లో యూరప్‌కు వెళ్లాను. ఈఫిల్ టవర్, లండన్ బ్రిడ్జి అని ప్రపంచంలోనే గొప్ప 7 వండర్స్ అక్కడ ఉన్నాయి. అటువంటి అద్భుతాలను తొమ్మిది సంవత్సరాలల్లో మన తెలంగాణ రాష్ట్రంలో చేశారు. అందులో మన అపర భగీరథుని దీక్ష, పట్టుదలకు ఉదాహరణ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం, అంబేద్కర్ సచివాలయం, అంబేద్కర్ నిలువెత్తు విగ్రహం, అమర వీరుల స్మారకకేంద్రం, కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రపంచంలోనే అతి పెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా కరీంనగర్‌లో లక్ష్మీ బ్యారేజీ సౌత్ ఏషియాలో అతి పెద్ద అండర్ గ్రౌండ్ పవర్ ప్రాజెక్టుకు నేను మంత్రి అయిన కొత్తలో నా చేతుల మీదగా పూజ జరిగింది. అది నా అదృష్టం, నా జన్మ తరించిపోయింది.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

ఇలా చెప్పుకుంటూ పోతే ఈ సమావేశాలు, రోజులు సరిపోవు. అన్ని అభివృద్ధి పనులు, ఇవన్నీ అద్భుతాలు, చరిత్రలోనే నిలిచిపోయేవి. సెక్రటేరియట్, కాళేశ్వరం మా హయాంలో జరిగినందుకు గర్వంగా ఉంది. ఇవన్నీ మా కేసీఆర్‌గారి ఆశీర్వాదం వలన, మా కార్మికుల కృషితో సాధించుకున్నాము. వీటన్నింటిలో మా కార్మికుల కృషి ఉంది. ఈ యజ్ఞంలో భాగస్వాముడిని అయినందుకు ఎంతో అదృష్టవంతుడిని. ఇప్పుడు దేవుని జపం చేస్తున్న కొంత మంది పెద్ద మనుషులకు ఒక విషయం చెప్పాలి. ఈ రామచంద్రుల (కేసీఆర్, కేటీఆర్) పరిపాలనలో త్రేతాయుగం మళ్లీ మొదలైంది. రామరాజ్యం అంటే అట్లా వుంటుంది, ఇట్లా ఉంటుంది అని విన్నాము. రాముడు అంటే ఫోటోలనే చూశాము. రామరాజ్యం అంటే రాముడు ఏలిన రాజ్యమని మనము విన్నాము. కానీ సాక్షాత్తు మన తెలంగాణకు ఐటీ రాజ్యం తెచ్చిన ఘనత మన తారక రామారావు గారిది.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్ష ధ్వనులు)

నేను చెప్పాలనుకున్నవన్నీ మా సార్ చెప్పారు. ఆయనది నాది combined కాబట్టి ఆయనది ఇండస్ట్రీస్, నాది ఫ్యాక్టరీస్, దగ్గర దగ్గర రిలేటెడ్ కాబట్టి చెప్పేశారు, దానికి నా ధన్యవాదములు.

ఒకప్పుడు ఐటీ అంటే బెంగుళూరు, ఇప్పుడు తెలంగాణ నెం.1. దావోస్ వెళ్లి ఏం తెచ్చారని గౌరవసభ్యులు భట్టిగారు అన్నారు. ఇవన్నీ మేమే తెచ్చాము, ఫౌండేషన్ అంతా మేమే చేశాము అని అంటున్నారు. కానీ ఈ రకంగా మీరు చేయలేదు. మీ హయాంలో అన్నీ స్కాములే.. మా హయాంలో అన్నీ స్కీములే. దావోస్ వెళ్లి వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చారు. మొన్ననే 21వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. నిన్న రాత్రి వెయ్యి కోట్లు, రోజూ కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. మా ఈటల

అన్న బయటకు వెళ్లాడు, నేను భట్టిగారితో ఒక ఛాలెంజ్ చేస్తున్నాను. మనకు 28 రాష్ట్రాలు ఉన్నాయి, 28 రాష్ట్రాలల్లో కూడా ఐటీ మంత్రులు ఉన్నారు. ఏ ఒక్క రాష్ట్ర ఐటీ మంత్రి అన్నా మన మంత్రి లెక్క దావోస్ వెళ్లి ఇలా మల్టీ నేషనల్ కంపెనీలు కానీ, పెద్ద పెట్టుబడులు కానీ తెచ్చిన మంత్రిని ఒక్కరిని అన్నా చూపించండి. నేను ఈ సభలో ఛాలెంజ్ చేస్తున్నాను బిజెపి, కాంగ్రెస్ నేతలను ఏ ఒక్క రాష్ట్రంలో మంత్రిని గానీ చూపించండి.

6.30 సా. ఈ రకంగా అమేజాన్, ఫేస్‌బుక్, గూగుల్,ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలు ప్రపంచంలోనే అమెరికా దేశం తరువాత మన హైదరాబాదు నగరానికి కంపెనీలను తెచ్చిన ఘనత మన రామన్నది. ఈ ఐటి కంపెనీల వలన కొన్ని లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు వచ్చాయి. గతంలో మన తెలంగాణ రాష్ట్రంలో కరెంటు సౌకర్యం సరిగా ఉండక చిన్న, చిన్న పరిశ్రమలన్నీ మూతబడితే ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేవారు.

కరోనా మహమ్మారి సమయంలో మా దృష్టికొచ్చిన అంశమేమంటే 30 లక్షల మంది కార్మికులు 14, 15 రాష్ట్రాలనుంచి మన తెలంగాణ రాష్ట్రానికి ఉపాధి కోసం వచ్చారు. ఇవ్వాళ వరి కోయాలన్నా బెంగాల్ నుంచి కూలీలు రావడానికి కారణం లక్షలు, కోట్ల ఎకరాలలో వరి పంట పండుతున్నది. దేశానికి అన్నం పెట్టే 3లక్షల మెట్రిక్ టన్నుల పంట పండినందున అదంతా కోయాలంటే బెంగాల్ రాష్ట్రం నుంచి కూలీలు వచ్చారు. పశువులకు పాలు పిండాలంటే బీహార్ రాష్ట్రం నుంచి కార్మికులు వస్తున్నారు. హైటెక్‌సిటీల బిల్డింగులు కట్టాలంటే పెద్దఎత్తున 14, 15 రాష్ట్రాల నుంచి 30 లక్షల మంది కార్మికులు మన రాష్ట్రానికి వలస రావడం జరిగింది. వారందరూ కరోనా సమయంలో ఇబ్బంది పడితే మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు మన తెలంగాణలో ఉన్న బిడ్డలంతా మన బిడ్డలేనని, వాళ్లను మనం కడుపులో పెట్టుకొని కాపాడాలని వాళ్లందరి శ్రేయస్సు గురించి సిఎస్ నుంచి మొదలుపెడితే ఎమ్మెల్యేలు, ఎంపీలు, రెవెన్యూ అధికారులందరూ రాత్రంతా రైల్వే స్టేషన్‌లలో ఉండి వాళ్లను రైళ్లలోకి ఎక్కించడానికి టికెట్లను ఇచ్చి మరలా మన రాష్ట్రానికి రావడానికి కూడా రిటర్న్ టికెట్లు ఇచ్చి భోజనాలు పెట్టి పంపించిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది.

మన రాష్ట్రానికి వచ్చిన వలస కార్మికులు కరోనా సమయంలో వారికి మన ముఖ్యమంత్రి గారు అందించిన సహాయ సహకారాలను చూసి వారు కూడా మా ముఖ్యమంత్రి కేసీఆర్ గారే, మాకు తెలంగాణ రాష్ట్రం బాగా అచ్చొచ్చింది, మాకు మంచిగా ఉపాధి దొరుకుతున్నది, మాకు ఏదైనా సమస్య వచ్చినా తెలంగాణ ప్రభుత్వం కాపాడుకుంటుందనే ధైర్యం వారికున్నదని తెలిపారు. కరోనా సమయంలో పెద్ద, పెద్ద బిల్డర్ల ఆఫీసులకు వెళ్లి వాళ్లకు మందులు, డబ్బులు ఇప్పించి అన్ని సౌకర్యాలు అందజేసిన ఘనత మా రామన్నదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మల్లారెడ్డి గారూ, త్వరగా కంక్లూడ్ చేయండి.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి :- అధ్యక్షా, ఇవ్వాళ మీ పుట్టిన రోజు సందర్భంగా మాకు కొంచెం ఎక్కువ సమయం ఇస్తారని భావిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మల్లారెడ్డి గారు మాట్లాడుతుంటే ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి వలస వచ్చిన కార్మికులు ఇప్పుడు వారి గ్రామాలలో కూర్చొని వింటున్నారు. అక్కడిదాక మీ వాయిస్ పోతున్నది.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి :- ఈరోజు మన భవన కార్మికులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు. ఎందుకంటే మన హైదరాబాదు నగరం అంత గొప్పగా అభివృద్ధి చెందుతున్నది. ప్రపంచంలోని అన్ని కంపెనీల హెడ్ ఆఫీసులన్నీ మన హైదరాబాదు నగరానికి వస్తున్నాయి. మన నగరంలో మంచి కమాండ్ కంట్రోల్ ఆఫీసు ఉన్నది. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉన్నది. అన్ని రకాల పర్మిషన్‌లు కూడా చాలా సులువుగా వస్తున్నాయి. మా జవహర్‌నగర్‌లో ఒక అయ్యప్ప అనే సెంట్రింగు మేస్త్రీ ఉంటాడు. అతని ఆదాయం ఒక రోజుకు లక్ష రూపాయలు. అతని దగ్గర 3వేల 500 మంది సెంట్రింగు పని చేస్తుంటారు. అతని దగ్గర అంత మంది

కార్మికులకు ఉపాధి దొరుకుతున్నది. కష్టపడి పనిచేసుకనే వాళ్లు మన తెలంగాణ రాష్ట్రంలో బాగా గొప్పవాళ్లుగా తయారవుతున్నారు.

ఇక ఈ తారక రాముడిని ఎంత పొగిడినా సరిపోదు. మొన్న గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో భాగంగా వారు రిప్లై ఇచ్చినప్పుడు ఏకధాటిగా రెండు గంటలు మాట్లాడిన చరిత్ర ఎప్పుడైనా గతంలో చూశారా భట్టి అన్న అని అడుగుతున్నాను. నిజంగా నీ గుండె మీద చెయ్యి వేసుకొని చెప్పాలని అడుగుతున్నాను. ఇంత ట్యాలెంటుతో మాట్లాడే మంత్రిని ఎప్పుడైనా గతంలో చూశావా అని అడుగుతున్నాను. భట్టిగారు చూడలేదనే నేను అనుకుంటున్నాను. కేటీఆర్ గారు నాకంటే చిన్నవాడు కాబట్టి 110 సంవత్సరాలు సుఖ, సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని దీర్ఘాయుష్మానుభవ అని దీవిస్తున్నాను. అతను కొన్ని తరాలకు ఆదర్శ పురుషుడిగా నిలుస్తాడు. భవిష్యత్తులో తండ్రిని మించిన తనయుడు అవుతాడు.

మేం మంచి హృదయంతో కేంద్రానికి మా సలహాలు, సూచనలు ఇచ్చాము. కానీ మాపైన ఇంత కక్ష కడతారని మేం ఊహించలేదు. ఈ సందర్భంగా నా చిన్నప్పుడు చదివిన ఒక సామెత చెబుతాను."ఎడారిలో నీరు తాగవచ్చు, ఇసుక నుంచి చమురు తీయవచ్చు, కుందేటి కొమ్మునైనా సాధించవచ్చు" కానీ ఈ కేంద్ర ప్రభుత్వం విధానాలను మాత్రం సమాధానపర్చడానికి సాధ్యం కావడం లేదు. వాళ్లకు తగిన బుద్ధి చెప్పాల్సిందే. మనమేమో విదేశీ మరియు స్వదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తుంటే కేంద్ర పెద్దలేమో సొమ్ము ఒకరిది, సోకు తెలంగాణది అని చెప్పుకుంటూ ఎంజాయ్ చేస్తున్నారు. ఉన్న సంపదలనేమో కేంద్రంలోని పెద్దల దోస్తులకు కట్టబెడుతున్నారు. అసలు దొంగలను వదిలిపెట్టి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న మాలాంటి వాళ్ల మీద ఇన్‌కమ్ ట్యాక్స్ దాడులు, సిబిఐ దాడులు చేస్తారు.

పేద విద్యార్థులకు నేను నా విద్యాలయాల ద్వారా విద్యను దానం చేస్తుంటే నామీద ఇన్‌కమ్ ట్యాక్సు దాడులు చేశారు. ఇన్‌కమ్ ట్యాక్సు దాడులు చేయాలంటే ఈటల రాజేందర్ మీద చేయాలి, ఆయన అయిదెకరాల భూమిలో రాజ్‌భవన్ లాంటి బంగ్లాను కట్టుకున్నాడు. ఒక వివేక్ వెంకటస్వామి మీద దాడి చెయ్యాలి కాని వాళ్లమీద దాడులు చెయ్యకుండా మాలాంటి బోళా, బాలా లాంటి మనుషుల మీద చేస్తారు.

صاحب جی! بیچنا اپنا رواج ہے، بچانا ہمارا کام ہے، دھرم کو بھی نبھانا ہمارا کام ہے۔

కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా కేంద్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది ఇంకొకటి. అభివృద్ధి అంటే అన్నీ అమ్మేయడమేనా, మీ దోస్తులకు కట్టబెట్టడమేనా, మా కార్మికుల ఉసురు పోసుకోవడమేనా, ఇంకా మీ దాహం తీరనట్టేనా అని అడుగుతున్నాను. గడచిన 9 సంవత్సరాల కాలంలో 19 లక్షల కోట్ల రూపాయలను బ్యాంకులకు ఎగ్గొట్టిన ఒక విజయ్‌మాల్యా, నీరవ్‌మోడీ లాంటి రకరకాల మనుషులు కేంద్రప్రభుత్వ అండదండలతో వారు ఇప్పుడు విదేశాలలో బాగా ఎంజాయ్ చేస్తున్నారు. వీరు పంచభూతాలను కూడా వదలరు. మోదీ గారి దోస్తు అదానీకి రైల్వేలు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఫ్యాక్టరీలు, ఇన్సూరెన్స్ కంపెనీలు, బ్యాంకు సెక్టార్ల వంటి వాటన్నింటిని అప్పజెబితే కేవలం 10 రోజులలోనే 10 లక్షల కోట్ల రూపాయలు ఆవిరైపోయాయి.

6.40 సా. అధ్యక్షా, నేను కూడా పాలు అమ్మినా, పూలు అమ్మినా, కాయకష్టం చేశాను, చమట వడిశాను, ఆసుపత్రిని ప్రారంభించాను, మెడికల్ కళాశాలను ప్రారంభించాను, పేదలకు సేవ చేశాను, విశ్వవిద్యాలయం ప్రారంభించాను, స్కాలర్‌షిప్‌లతో పేద పిల్లలకు విద్యనందించాను. ఎంపి అయ్యాను, ఎమ్మెల్యే అయ్యాను, మా దేవుడు కేసిఆర్ దయతోటి ఈరోజు కార్మికశాఖ మంత్రి కూడా అయ్యాను. మా శాఖ అభివృద్ధియే ధ్యేయంగా ఆయన ఆశయ సాధన కొరకు కృషి చేస్తున్నాను. కానీ, నాలాగే మన ప్రియతమ ప్రధాన మంత్రి గారు చాయ్ అమ్మారు, సిఎం అయ్యారు, పిఎం అయ్యారు. కానీ దురదృష్టం ఏమిటంటే, మనం ఆయనను నమ్మాము. ఇప్పుడు పబ్లిక్

సెక్టార్లను అమ్ముతున్నాడు, మన సింగరేణి సంస్థలు అమ్ముతున్నాడు. ఆయనకు ఏది వస్తే దానిని అమ్మేతందుకే తయారయ్యారు. ఆయన చాయను అమ్మినట్లు అమ్ముతున్నాడు. ఇంత ఘోరాన్ని ఎప్పుడు కూడా చూడలేదు.

మన తెలుగింటి ఆడపడచు నిర్మలమ్మ ఉంది. మన తెలుగు వారి కోడలు, అటు పుట్టింటికి, ఇటు మెట్టింటికి ఇంత అన్యాయం చేస్తావని మేము ఎప్పుడు ఊహించలేదమ్మ. పెద్ద ఫైనాన్స్ మినిస్టర్. మొన్న కామారెడ్డిలో రేషన్ షాపుల ముందుకు వచ్చి ఫొటో దిగి పోతుంది. అది మీ ఊర్లోనే అధ్యక్షా. ఇంత ఘోరం ఎప్పుడూ చూడలేదు. టిఆర్ఎస్ అంటే చంద్రుడు, బిఆర్ఎస్ అంటే సూర్యుడు. మన తెలంగాణ గడ్డ, ఉద్యమాల అడ్డ. శాంతియుతంగా తెలంగాణ సాధించిన ఆ ఉద్యమ చంద్రుడే ఈనాడు సూర్యుడై ఒక గాంధీజీ లాగా, ఒక చేగువేర లాగా, ఒక నెల్సన్ మండేలాలాగా, ఒక సుభాష్ చంద్రబోస్‌లాగా, ఒక భగత్‌సింగ్‌లాగా బయలుదేరాడు. అప్పటి ఆ చల్లని చంద్రుడిని ఆపడమే మీవల్ల కాలేదు. ఇప్పుడు ఈ మండుతున్న సూర్యుడిని ఆపగలరా? ఆయన కోపాన్ని మీరు చూడగలరా, చూసి తట్టుకోగలరా? కేసిఆర్ దెబ్బకు ఢిల్లీ అబ్బ అనాలే.

అధ్యక్షా, చిన్నప్పుడు ఒక సినిమా చూశాను. నేను చాలా సినిమాలు చూశాను, అందులో ఒకటి ముకద్దర్‌కా సికందర్ చూశాను. అందులో చిన్నప్పుడు అమితాబచ్చన్‌కు ఎనిమిది, పది సంవత్సరాలు ఉంటాయి. అధ్యక్షా, మీరు వినాలి, ఈరోజు మీ బర్త్‌డే. అమితాబచ్చన్ ఎనిమిది, పది సంవత్సరాలు ఉన్నప్పుడు వాళ్ల తల్లి చనిపోతది. నాకు ఎవరు లేరు అనుకుంటూ ఆ పిలగాడు ఏడ్చుకుంటూ ఆ బొందలగడ్డ దగ్గర కూర్చుంటడు. ఖాదర్ ఖాన్ అని ఒక పకీర్ వేషంలో ఉండి ఆ బొందలగడ్డ దగ్గరున్న పిలగాడి దగ్గరకు వస్తాడు. బెటా ఉట్, లెవ్, నీకేంకాదు, నీవు ధైర్యంగా ఉండు, ముందుకుపో, ఎవరికి భయపడకు అని ఒక డైలాగ్ చెబుతాడు.

تقدیر تیرے قدموں میں رہے تو تو مقدر کا بادشاہ بنے گا۔

అని అంటాడు. అలా తప్పకుండా నీవు సిఎం అవుతావు రామన్న, మన సార్ పిఎం అవుతాడు అధ్యక్షా.

అధ్యక్షా, నా శాఖలో ఐదు ప్రధాన విభాగాలు ఉన్నాయి. అందులో కార్మిక, ఉపాధి కల్పన, మరియు శిక్షణ కర్మాగారాలు, బాయిలర్స్, కార్మిక బీమా విభాగాలతోపాటు మా కార్మిక సమస్యల పరిష్కారానికి ఎనిమిది లేబర్ కోర్టులున్నాయి. తోపుడు బండి వ్యాపారి, ఇంట్లో పనిచేసే మనిషి, కూలీనాలీ చేసే ప్రతి వ్యక్తిని మొదలుకొని దవఖానాల్లో, ఫ్యాక్టరీల్లో, ఐటి కంపెనీల్లో కార్మిక, కర్షక వేతన జీవుల ఉద్యోగుల క్షేమమే మా లక్ష్యం.

అధ్యక్షా, దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో మన రాష్ట్ర కార్మిక విభాగం అత్యంత పారదర్శకంగా మరియు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలులో మూడవ స్థానంలో ఉన్నాం. కార్మికశాఖ ఎప్పటికప్పుడు యూనియన్ మరియు మేనేజ్‌మెంట్‌లతో మీటింగ్‌లు పెట్టి పారిశ్రామిక విధానాలనే కాక ఉద్యోగుల ఇతర సమస్యలను పెద్దఎత్తున పరిష్కరిస్తున్నాం. ఇప్పటివరకు 27 లేబర్ లాస్ ప్రకారం కార్మిక శాఖ ద్వారా పారిశ్రామిక వేతనాలు, భద్రతా మరియు పనిగంటలు, తనిఖీలు, బోనస్‌లు మరియు గ్రాట్యుటీలు మొదలైన వాటిని అమలు చేస్తున్నాము. మన ప్రియతమ ఐటి మంత్రి కేటిఆర్ గారి సారథ్యంలో ease of doing business అత్యంత పారదర్శకంగా టిఎస్ఐపాస్‌తో అనుసంధానం చేశాం. ఈ సంస్కరణల వల్ల ఏ వ్యాపారి మరియు యజమాని అయినా మా శాఖలో సులభంగా లైసెన్స్ మరియు రెన్యువల్స్ ఈజీగా చేసుకోవచ్చు. దవాఖానాలు, దుకాణాలు మరియు సంస్థలు ఎవరైనా రిజిస్ట్రేషన్ కొరకు ఒకే దరఖాస్తు ఫామ్‌ను అందించడానికి మరియు వాణిజ్య లైసెన్స్ జారీ చేయడానికి లేబర్ డిపార్ట్‌మెంట్ పోర్టల్‌లో జిహెచ్ఎంసి, సిడిఎంఏ మరియు పంచాయతీరాజ్ కమీషనర్ వెబ్ పోర్టల్‌తో అనుసంధానం చేశాం. ట్రాన్స్‌పోర్ట్ మరియు నాన్‌ట్రాన్స్‌పోర్ట్ ఆటో డ్రైవర్లకు, హోంగార్డులకు మరియు జర్నలిస్ట్ మిత్రులకు ఐదు సంవత్సరాలపాటు ఐదు లక్షల బీమా పథకాన్ని ఈ ఏడాది ఆగష్టు దాకా పొడగించాం. ప్రస్తుతం 10,57,205 మంది ట్రాన్స్‌పోర్ట్ మరియు నాన్‌ట్రాన్స్‌పోర్ట్ ఆటో డ్రైవర్లు మరియు

18,000 మంది హోంగార్డులకు మరియు 20,000 మంది జర్నలిస్ట్ మిత్రులకు కూడా లబ్ధి చేకూరుతుంది.

అధ్యక్షా, ఈ పథకాన్ని తెలంగాణ వచ్చినాకనే మన ప్రియతమ కార్మిక పక్షపాతి కేసిఆర్ గారి ఆదేశానుసారం ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉంది. భవన నిర్మాణ మండలిలో రిజిస్టరైన, యాక్టివ్‌గా ఉన్న భవన కార్మికులైన 13,94,701 మంది, ప్రస్తుతం 9 సంక్షేమ పథకాల ద్వారా భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు, అంతేకాకుండా వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులను ఆదుకోవడం జరుగుతోంది. పోయిన సంవత్సరం 52,067 మంది కార్మికులు లబ్ధి పొందారు. దానిద్వారా రూ.381కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. అంతేకాకుండా రిజిస్టర్ కాని కార్మికులను కూడా ఆదుకున్నాం, ఆదుకుంటున్నాం కూడా. భవన నిర్మాణ కార్మికులు ఒకవేళ యాక్సిడెంట్ ద్వారా మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రూ.6లక్షలు అందిస్తున్నాం. అంగవైకల్యం కలిగిన వారికి రూ.5లక్షల వరకు, సహజ మరణం పొందితే లక్ష రూపాయల వరకు, అంత్య క్రియల కొరకు ముప్పై వేలు, వివాహ కార్యక్రమానికి మరియు ప్రసూతి కొరకు ముప్పై వేలు. అంతే కాకుండా రిజిస్టర్ కాని వారి కుటుంబాలను కూడా ఆదుకుంటున్నాం.

ఈ సభా వేదికగా మన ప్రజాప్రతినిధులు వారి, వారి నియోజకవర్గంలో ఎవరైనా అర్హత కలిగిన భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల రిజిస్ట్రేషన్‌పై దృష్టిసారించాలని మరొక్కసారి కోరుతున్నాను. అంతే కాకుండా చైల్డ్ లేబర్ చట్టాన్ని రాష్ట్రంలో ఖచ్చితంగా అమలు చేస్తున్నాం. పిల్లలు బడికిపోవాలి, మంచిగా చదువుకోవాలని మన ముఖ్యమంత్రి గారు మన ఊరు-మన బడి ద్వారా అన్ని వసతులు కల్పిస్తున్నారు. దానివల్ల చైల్డ్ లేబర్ చాలా తగ్గిపోయింది. అలు లేదు, సూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు గొప్పగా unorganized workers రిజిస్ట్రేషన్ కొరకు ఈ-శ్రమ్ పోర్టల్‌ను మన భారత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పోర్టల్‌లో నమోదు చేసుకున్న వారికి రెండు లక్షల ప్రమాద బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అని నామకరణం కూడా చేశారు. మన రాష్ట్రానికి వాళ్లు కొంతైనా మంచి పని చేస్తారనుకొని స్పెషల్ డ్రైవ్ చేసి 40,80,000 మందిని ఈ-శ్రమ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేశాం. ఈ శ్రమ ఉత్త శ్రమనే అని ఉసూరుమనిపించారు. ఒక్క రూపాయి అంటే ఒక్క రూపాయి కూడా ఇంతవరకు ఇవ్వలేదు. మన ప్రియతమ నాయకుడు కేసిఆర్ గారి ఆదేశాల మేరకు కార్మికుల క్షేమం దృష్టిలో ఉంచుకొని జిల్లాకు ఒకటిగా కార్మిక భవనం కట్టడానికి 33 జిల్లాల్లో భూమి ఎంపిక కొరకు కలెక్టర్లకు ఆదేశాలను కూడా జారీ చేశాం.

రాష్ట్రంలో ఇప్పటివరకు 64 ప్రభుత్వ మరియు 226 ప్రైవేట్ ఐటిఐలో శిక్షణను ఇస్తున్నాం. ఇవే కాక యువత వారి కాళ్లపై వారు నిలబడేలా స్వయం ఉపాధి కల్పించడం కొరకు ఐటిఐ స్థాపించాలని ప్రియతమ కేసిఆర్ గారి ఆదేశానుసారం కొన్ని ప్రభుత్వ ఐటిఐలకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. ఘట్‌కేసర్‌లో బాలికల కోసం ఒక ప్రభుత్వ ఐటిఐకి మంజూరు ఇవ్వడమే గాక ఆ బాలికల వసతి నిమిత్తం ఫ్యాకల్టీని ప్రొవైడ్ చేయడానికి మరియు రూ.7కోట్లతో పనులు ప్రారంభించడానికి ఎంతో సంతోషం కలిగిస్తుంది.

6.50 సా. మైనారిటీల కోసం ఒక ప్రభుత్వ ఐ.టి.ఐ కాలేజీని కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశాము. పోయిన సంవత్సరం సిద్దిపేట, మందమర్రి, వనపర్తిల్లో ఉన్న ప్రభుత్వ ఐ.టి.ఐ లకు కొత్త భవనాలు నిర్మించి ప్రారంభించడం జరిగింది. ఎల్.డబ్ల్యు నిధుల క్రింద హాస్టల్ సదుపాయాన్ని కూడా కల్పిస్తూ కొత్తగూడెంలో కొత్త ఐ.టి.ఐ కాలేజీని స్థాపిస్తున్నాము. ఆన్ జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా 62 పరిశ్రమలు, 52 ప్రభుత్వ ఐ.టి.ఐలతో ఎం.ఒ.యులు కుదుర్చుకోవడం జరిగింది. ఈ ట్రైనింగ్‌లో భాగంగా విద్యార్థులకు మూడు నెలల పాటూ పరిశ్రమల శిక్షణ ఇస్తున్నాము. డ్యూయల్ సిస్టం ట్రైనింగ్ క్రింద 54 ప్రభుత్వ ఐ.టి.ఐలకు 65 పరిశ్రమలతో ఎం.ఓ.యు కుదిరింది. ఈ ట్రైనింగ్‌లో పరిశ్రమలతోపాటూ ఐ.టి.ఐ శిక్షణ కూడ ఇవ్వడం జరుగుతుంది. పోయిన ఏడాది కొత్తగా ఎల్.ఒ.టి స్మార్ట్

సిటీ, ఎల్.ఒ.టి స్మార్ట్ అగ్రికల్చర్, ఫ్యాషన్ డిజైనింగ్, టెక్నాలజీ, ఆటోబాడీ, పెయింటింగ్ మరియు ఆటోబాడీ రిపేర్స్ లాంటి కొత్త కోర్సులను కూడ ప్రవేశపెట్టాము. మా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ద్వారా 1746 ఉద్యోగాలు, నేరుగా 26519 మంది యువతకు ఉద్యోగాలు కూడా కల్పించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతరువాత టాంకాం (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ) ద్వారా యువతకు చేయూత ఇవ్వడమే కాదు వారికి విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నారు. టాంకాం ద్వారా 2800 మంది యువతను ఇప్పటికే ఖతర్, యు.ఏ.ఇ, సౌదీ, అరేబియా, మలేషియా, కువైట్, ఓమన్ దేశాలకు పంపించడం జరిగింది. అయితే ప్రపంచానికి మన యువత నైపుణ్యం తెలియజేయాలనే మా ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం మిగతా దేశాలలోని ఎంబసీలతో సంప్రదించి ప్రస్తుతం జపాన్, యు.కె దేశాలతో ఎం.ఒ.యులు కుదుర్చుకున్నాము. మన యువతకు ఆ దేశాలలో మాట్లాడే భాష ఇబ్బంది కాకూడదని ఆ దేశ భాషమీద పట్టు వచ్చేలా శిక్షణ కూడా ఇప్పిస్తున్నాము. అన్నిదేశాల అధికారులతో మన టాంకాం అధికారులు ఎప్పటికప్పుడు ఆ దేశాలలో ఉద్యోగ ఖాళీలను తెలుసుకోవడమే కాదు ఇక్కడ నుంచి ఆ దేశానికి వెళ్ళే ప్రతి ఉద్యోగికీ అవగాహన కల్పించడంతో పాటూ వారి భద్రత కొరకు జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నాము. వారి సేవల నిమిత్తం మన హైద్రాబాదు విమానాశ్రయంలో 24 గంటలూ పనిచేసే హెల్ప్‌లైన్ సెంటరుని కూడా ప్రారంభించాము.

ఫ్యాక్టరీలు -ఫ్యాక్టరీ విభాగంలో రాష్ట్రంలో ఉన్న 21,495 కర్మాగారాలలో 12,41,000 కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వారి సంక్షేమం, ఆరోగ్యం, భద్రత కొరకు అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఈ విభాగంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా ఆన్‌లైన్ పద్ధతిలో అత్యంత వేగంగా మరియు సరళీకృతంగా రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్ చేపట్టడం జరుగుతుంది.

తెలంగాణ ఏర్పడిన నాటి నుండి 10,064 ప్లాన్‌లకు అప్రూవల్స్ ఇవ్వడమేకాదు 5894 కర్మాగారాలకు రిజిస్ట్రేషన్ మరియు లైసెన్సులు మంజూరు ఇవ్వడం జరిగింది. వీటి ద్వారా 1,86,818 మందికి ఉపాధి కలిగిందంటే అదంతా మన యువ నేత తారక రాముని పుణ్యమే అధ్యక్షా. 2020 నుండి 2023 వరకు ఈ మూడు ఆర్థిక సంవత్సరాలలో ఈ శాఖ ద్వారా 27 కోట్ల 75 లక్షల ఆదాయం వచ్చింది. పేరుకే లేబర్ డిపార్టుమెంట్ కానీ అసలు మా డిపార్టుమెంట్‌లో డబ్బులే డబ్బులు. మీరు నమ్మరధ్యక్షా. నా దగ్గర., మా డిపార్టుమెంట్‌లో 1800 కోట్లు ఎఫ్.డిలు ఉన్నాయధ్యక్షా. చాలా మంది ఎం.ఎల్.ఏలు అనుకుంటారేమో, మా దగ్గర డబ్బులే లేవని. ఇప్పుడే శ్రీధర్‌బాబుగారన్నారు. మీకు బడ్జెట్ పెంచాలని .. అది పెంచాలని ఇందాక సలహాలు ఇచ్చారు. మా డిపార్టుమెంట్‌లో డబ్బులకు లోటు లేదు.

బాయిలర్స్ విభాగం - 400 బాయిలర్ల పరికరాల నాణ్యతను, ఫిట్‌నెస్ పరిశీలించి, ఒక్క ఇంచు కూడా వదలకుండా తనిఖీ చేసి అక్కడ పనిచేస్తున్న వారి నైపుణ్యం, భద్రత విషయాలలో అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ప్రస్తుతం 2500 బాయిలర్లు పనిచేస్తున్నాయి. ఈ విభాగంలో కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా 2016వ సంవత్సరం నుంచి ఆన్‌లైన్ పద్ధతిలోనే సరళీకృతంగా రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్ చేపట్టడం జరుగుతుంది. తెలంగాణ ఏర్పడిన తరువాత మన రాష్ట్రంలో 1200 కొత్త బాయిలర్లకు 750 స్టీమ్ పైపులైన్లకు పర్మిషను ఇవ్వడం జరిగింది. 2022-23 సంవత్సరంలో 1900 బాయిలర్ల సర్టిఫికెట్లను రెన్యువల్ చేయడం జరిగింది. మా విభాగం ద్వారా తెలంగాణ ఏర్పడిన నాటి నుండి 4382 బాయిలర్ల అటెండింగ్ సర్టిఫికెట్లను యువతకు ఇవ్వడం జరిగింది. 266 మందికి బాయిలర్ ఆపరేటింగ్ ఇంజనీర్లుగా సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. దీనివల్ల మన రాష్ట్రంలో నైపుణ్యంతోపాటూ ఉపాధి అవకాశాలు కూడా ఏర్పడుతున్నాయి. 2022-23 సంవత్సరానికి ఈ విభాగం ద్వారా నాలుగుకోట్ల ఆదాయం చేకూరింది అధ్యక్షా. ఈ విభాగం కూడా మన రాష్ట్రానికి ఆదాయం తీసుకువస్తుంది.

మెడికల్ ఇన్సూరెన్స్- ఈ విభాగంలో 4ఆసుపత్రులు,

71డిస్పెన్సరీలు, ఒక హోమియో, ఒక ఆయుర్వేదం రెండు డయాగ్నొస్టిక్ కేంద్రాలు, 32 ప్యానల్ క్లినిక్‌ల ద్వారా ఈ రాష్ట్రంలో సుమారు 15,64,000 మంది బీమా కలిగిన వ్యక్తులకు మరియు వారి కుటుంబ సభ్యులకు కలిపి దాదాపు 62,56,000 మందికి వైద్యం, సంరక్షణ అందిస్తున్నాము. హుజూర్‌నగర్‌లో మొన్ననే మా కేటిఆర్ సార్ చేతులమీదుగా ఒక డిస్పెన్సరీని కూడా ప్రారంభించాము. త్వరలోనే మన ప్రియతమ ముఖ్యమంత్రి ఆమోదంతో మరో 14 డిస్పెన్సరీలను కూడా ఆమోదిస్తున్నామని సగర్వంగా చెపుతున్నాము. ఎందుకంటే మా కార్మికుల క్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అధ్యక్షా. బీమా చేసిన ప్రతిఒక్కరికీ ఈ.ఎస్.ఐ కార్పోరేషన్ ద్వారా ఒక్కొక్క వ్యక్తికి 2600 చొప్పున మన రాష్ట్రానికి 463 కోట్ల రూపాయలు ఈ.ఎస్.ఐ కార్పోరేషన్ నుంచి రావాలి, కానీ కేంద్ర ప్రభుత్వం వారు దానికి మెలికలు పెడుతున్నారు. 226 కోట్లు మాత్రం విత్‌డ్రాయల్ చేస్తున్నారు అధ్యక్షా. మన కార్మికులు బీమా చేసిన డబ్బులే మనకివ్వడానికి వంద మెలికలు పెడుతున్నారు. సంవత్సరానికి మన ఇన్సూరెన్సు పైసలు ఒక ఐ.పి కి 2600 రూపాయలు వాళ్లు ఇవ్వాలి. మనం కేంద్రానికి కట్టే ఇన్సూరెన్సు డబ్బులే అవి. మన ఐ.పి నెంబరు ప్రకారం ఒక మనిషికి 2600 రూపాయలు అంటే దాదాపు 400 కోట్లు రావాలి. వాళ్ళు 226 కోట్ల రూపాయలే ఇస్తున్నారు. అంటే దాదాపు 174 కోట్లు తక్కువ ఇస్తున్నారు అధ్యక్షా. మన డబ్బులు మనకే తక్కువ ఇస్తున్నారు. ఎంత మోసం అధ్యక్షా. వాళ్ళ బ్యాంకులల్లో లక్షల కోట్లు ఉన్నాయి. ఢిల్లీ కార్మిక శాఖలో ఎఫ్.డిలు ఉన్నాయి. కానీ డబ్బులు ఇస్తలేరు. కొన్ని వేల కోట్ల రూపాయలు కార్మికుల పైసలు వాళ్ళ దగ్గర పెట్టుకున్నారు.

నాచారంలో 24 గంటల అవుట్ పేషెంట్ ఫార్మసీ సెంటరును ఏర్పాటు చేశాము. ఈ.ఎస్.ఐ డిస్పెన్సరీలు లేని చోట్ల ప్రైవేటు ఆసుపత్రులతో టైఅప్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. డిస్పెన్సరీలకు మందులు తొందరగా చేరేట్లు నాచారం, రామచంద్రాపురం, వరంగల్‌లలో మూడు నోడల్ సెంటర్లను ఏర్పాటు చేశాము. పి.ఐ.పి ప్రాజెక్టు ఇంప్లిమెంటేషన్‌లో భాగంగా రాష్ట్రానికి వందకోట్ల నిధులను ఈ.ఎస్.ఐ వాళ్లు విడుదల చేయాలి. ఆ విషయమై నేను స్వయంగా ఇప్పటి వరకు కేంద్ర మంత్రిగారికి 19 ఉత్తరాలు కూడా రాశాను. అయినా ఫలితం శూన్యం అధ్యక్షా. మనకు రావలసినవి వారు ఇంకా విడుదల చేయలేదు. వారు విడుదల చేసినా, చేయకపోయినా మన కార్మిక పక్షపాతి కేసీఆర్‌గారు దయతో మా కార్మికులందరినీ ఆదుకుంటున్నారు. దాదాపు ఏడు సంవత్సరాలు అవుతున్నా కానీ నాచారం ఆసుపత్రి పనులు పూర్తి చేయలేదు. 200 పడకలు ఉండాల్సిన రామచంద్రాపురం ఆసుపత్రిలో 50 పడకలతో నడుపుతున్నాము. కేన్సర్, కిడ్నీ మరియు డయాబెటిక్‌లాంటి క్రానిక్‌రోగాలకు సంబంధించిన పేషెంట్లకు మందులను సరఫరా చేయడానికి నాచారం, వరంగల్‌లలో డ్రగ్స్ డిస్పెన్సరీ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాము. ఒకవేళ ఏ ఒక్కరికైనా మందులు అందనట్లుగా ఎవరికైనా తెలిస్తే నా దృష్టికి తేవలసిందిగా సభాముఖంగా కోరుతున్నాను. నేనే స్వయంగా వీటిని పర్యవేక్షిస్తున్నాను. భవిష్యత్తులో ఈ.ఎస్.ఐ మరియు డిస్పెన్సరీలలో మెరుగైన వైద్యం మరియు ఇతర సేవలు మరింత అందుబాటులోకి వస్తాయి. ప్రతి ఒక్క పేషెంటు మందుల ఇండెంట్ మరియు ధన్వంతరి ద్వారా ప్రాసెస్ చేస్తున్నాము. దీనివల్ల సిస్టంలో జవాబుదారీ తనం మరియు వందశాతం పారదర్శకత వస్తుంది. ఖర్చుచేసిన వాటికి వందశాతం రియంబర్సుమెంటు కూడా వస్తుంది.

మా దైవం కేసీఆర్ అధ్యక్షా, మా దైవం కేసీఆర్.. పంజర్ల సాక్షిగా చెబుతున్నా. ఆయన్ని అనుసరిస్తూ ఢిల్లీ పీఠం బి.ఆర్.ఎస్ వశం అయ్యేవరకు పులిబెబ్బులిలా ఉంటాడు. ఇదే నా శపథం అధ్యక్షా. బి.ఆర్.ఎస్ అంటేనే భరోసా, బి.ఆర్.ఎస్ అంటేనే భరోసా., అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్. ఢిల్లీకి అవుతాడు రారాజు– మనసున్న మన రాజు. ఇంకోటి అధ్యక్షా, ఒకరిద్దరు ప్రెసిడెంట్లు అది కూల గొడతాం, ప్రగతిభవన్ పగల గొడతాం అని చెపుతున్నారు. వారికి ఒక సామెత చెప్పాలి.

7.00 రా. అధ్యక్షా, వాళ్లు ఈ మాటలు మాట్లాడుతున్నారు. ఎంత దుర్మార్గులంటే వాళ్లు ఆ పదవులకు అర్హులు కారు. హిందీలో ఒక సామెత ఉంది.

جوتا کتنا بھی قیمتی ہونے دو، پیر میں ہی پہنا جاتا ہے، سر پر نہیں۔

అంటే చెప్పులు ఎంత ప్రియమైననా సరే, మా జీవన్ రెడ్డి యాబై వేలు లక్ష రూపాయలు పెట్టి చెప్పులు కొంటాడు. అవి ఎంత ఖరీదైనవైనా సరే, మనం నెత్తిమీద పెట్టుకోం అధ్యక్షా. కాళ్లకే తొడుగుతాం. వాళ్లది కూడా అదే పరిస్థితి. కింద ఉండేటోళ్లని నెత్తిమీద పెట్టుకుంటే గివే మాటలు మాట్లాడతారు.

జన్మభూమినిచ్చిన గడ్డకి సేవ చేసినట్లే, భారత గడ్డకి పట్టిన శని వదిలించడానికి, అసురుల పాలిటి నుండి విముక్తి ప్రసాదించడానికి అపర భగీరథుడు, కాలజ్ఞాని, తెలంగాణ జాతిపిత కదిలాడు అధ్యక్షా. మన రామచంద్రుడు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలి. మన భారత భూమిని మరో రామరాజ్యం చెయ్యాలని, ఆ జానకిరాముడిని సభా సాక్షిగా కోరుకుంటున్నాను. జై తెలంగాణ, జై హింద్!

శ్రీ కె.పి. వివేకానంద్ :- అధ్యక్షా, ఇది కార్మికుల తీవ్రమైన సమస్య. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో సూపర్‌మాక్స్ కార్మికుల కంపెనీ యొక్క దీన పరిస్థితి. ఇప్పటికే ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి కూడా వచ్చింది. ఐదేళ్ల నుండి కంపెనీ నడవడం లేదు. వాళ్లకి వేతనాలు కూడా చెల్లించడం లేదు. కంపెనీ యాజమాన్యం గొడవల వలన కార్మికులకి వేతనం ఇవ్వకుండా, పని లేకుండా ఆగిపోయింది. పరిశ్రమల శాఖామాత్యులు కూడా ఈ విషయంలో ఆదేశాలు ఇచ్చారు. లేబర్ కమీషనర్ మరియు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఇద్దరూ చర్చించుకుని, పరిష్కరించవలసిన అవసరం ఉంది. ఇందులో కార్మిక శాఖామాత్యులకి కూడా బాధ్యత ఉంది కాబట్టి దానిని తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అలాగే హెచ్ఎంటి కూడా పబ్లిక్ సెక్టార్ కంపెనీ అయినా, గత ఐదారు సంవత్సరాలుగా రిటైరైన ఉద్యోగులకి దాదాపు రూ.300 కోట్ల మేరకు చెల్లింపుల బకాయిలు ఏర్పడి ఉన్నాయి. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోవడం లేదు. రిటైరైన కార్మికులు కూడా ఒకరొకరుగా చనిపోతున్నారు. రోడ్లమీద దర్నాలు కూడా చేస్తున్నారు. కేంద్రంలో ఉన్న కార్మిక శాఖతో చర్చించి, చట్టపరమైన చర్యలు తీసుకుని, కార్మికుల బకాయిలు చెల్లించే విధంగా ప్రయత్నాలు చేయాలని కోరుకుంటూ, ఐటిఐ ఒకటి మా కుత్బుల్లాపూర్‌కి మంజూరు చేశారు. దాన్ని త్వరలో ప్రారంభించాలని కూడా ఈ సందర్భంగా మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ వంచిరెడ్డి కిషన్‌రెడ్డి: అధ్యక్షా నా నియోజకవర్గమైన ఇబ్రాహీంపట్నంలో ఒక ఫ్యాక్టరీ ఉంది. వాళ్లు కిసాన్ ఫుడ్స్ అని ఒక కార్యక్రమం పెట్టుకున్నారు. అది మొత్తం కూడా కబేళాలతో నింపి, జంతువుల బొక్కలను పొడి చేసి, దాన్ని ఆయిల్‌గా చేయడం జరుగుతున్నది అక్కడ. ఆ పరిసర ప్రాంతాల్లో దుర్వాసన చాలా ఎక్కువగా ఉంటోంది. అక్కడ పనిచేస్తున్న కార్మికులు కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. మొత్తం వాతావరణాన్ని కంపెనీ కలుషితం చేస్తున్నది. కాబట్టి గౌరవ కార్మిక శాఖామాత్యులు మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులని నేను కోరేది ఏమిటంటే సదరు కంపెనీని సీజ్ చేసి, విచారణ జరిపించి, నూటికి నూరు శాతం దానిని మూసివేయవలసిన అవసరం ఉంది. ఊర్లలో ఉండే పంటలుగాని, పౌల్ట్రి ఫామ్స్‌గాని చాలా నష్టపోతున్న సందర్భం ఉంది. దయచేసి ఈ విషయంలో తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): میں آپ کے ذریعہ لیبر منسٹر صاحب سے یہ بات کہنا چاہ رہا ہوں کہ سابقہ میں لیبر ڈپارٹمنٹ کے عہدیدار لیبر کے لئے کارڈس بنایا کرتے تھے۔ کسی لیبر کا انتقال ہو جائے تو ماضی میں انہیں 1,30,000 روپے دیئے جاتے تھے۔ یہ بہت ناکافی ہے۔ اس رقم میں اضافہ کی ضرورت ہے۔ اسی طرح ان کے خاندان میں کسی کی زچگی ہو تو انہیں 30,000 روپے دیئے جاتے تھے۔ یہ بھی بہت ناکافی ہے۔ اس میں بھی اضافہ کی ضرورت ہے۔ گزشتہ سال لیبر ڈپارٹمنٹ کی جانب سے ایک جی او جاری کیا گیا تھا کہ جن کے پاس لیبر ڈپارٹمنٹ کا کارڈ ہے ان کو بائک دی جائے گی۔ وہ بھی ابھی زیر التواء ہے۔ ساتھ ہی ساتھ خاص طور پر حلقہ نامپلی ہو یا کاروان ہو یا ان سے متصل علاقے ہوں، لیبر ڈپارٹمنٹ کی جانب سے وہاں ایک ای ایس آئی ہاسپٹل کھولنے کی ضرورت ہے۔

శ్రీ దుర్గం చిన్నయ్య :- అధ్యక్షా, మా బెల్లంపల్లి నియోజకవర్గంలో దేవపూర్ అనే గ్రామంలో ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఉంది. వారు రెండవ యూనిట్‌ను కూడా ప్రారంభించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ పక్కనున్న గట్టుపల్లి, మరొక గ్రామంలో అంతా ఆదివాసీలు, గిరిజనులు ఉంటారు. ఈ కంపెనీ వల్ల కాలుష్యం ఏర్పడి, చాలా ఇబ్బందిగా ఉంటున్నది. కంపెనీ వాళ్లతో మాట్లాడినా, వారు స్పందించడం లేదు. గ్రామస్తులు ఏమంటున్నారంటే ప్రభుత్వ నిర్ణయం ప్రకారం చెయ్యండిగాని, స్థానికంగా ఉండే యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నారు. దయచేసి మంత్రిగారు చొరవ తీసుకుని, వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

ఆ కంపెనీ యాజమాన్యం గుజరాత్‌కి చెందిన వాళ్లు కాబట్టి, కార్మికులను అక్కడి నుండి తీసుకువచ్చి ఇక్కడ ఉపాధి కల్పిస్తున్నారు. స్థానికంగా ఉన్నటువంటి వారికి కూడా న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి :- అధ్యక్షా మా నర్సంపేట పరిధిలో రాష్ట్రంలోనే అత్యధికంగా కార్మికులు నమోదు కావడం, కార్మిక శాఖ పరిధిలో వారు పనిచేయడం జరుగుతున్నది. అత్యధిక లేబర్ కార్డ్స్ కూడా మా నర్సంపేట ఏఎల్‌ఓ కలిగి ఉన్నారు. మా దగ్గర కార్మిక భవనం కావాలని గతంలోనే కోరడం జరిగింది. ఆ సందర్భంగా ల్యాండ్ అడిగారు. కలెక్టర్‌గారి ద్వారా వారికి భూమిని కూడా కేటాయించడం జరిగింది. కాబట్టి మాకు కార్మిక భవనం ప్రత్యేకంగా ఇవ్వాలని కోరుతున్నాము. అదే విధంగా ఇప్పటికి 2,500 క్లెయిమ్స్ పెండింగ్ ఉన్నాయి. ఏఎల్‌ఓ నర్సంపేట పరిధిలో 8 మండలాల్లో ఇవి గత ఏడాది నుండి పెండింగ్‌లో ఉన్నాయి. సపోర్టింగ్ స్టాఫ్ లేకపోవడం సమస్యకి కారణంగా చెబుతున్నారు. కాబట్టి సిబ్బందిని అందుబాటులోకి తీసుకువచ్చి క్లెయిమ్స్‌ని త్వరగా ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. విఠల్ రెడ్డి :- అధ్యక్షా, మా బైంసా నియోజకవర్గంలో ఫ్యాక్టరీలు చాలా ఉన్నాయి. అక్కడ టెక్నికల్ కోర్సులు చాలా అవసరం. ఇంతకుముందే వాటి కొరకు ప్రతిపాదనలు కూడా ఇవ్వడం జరిగింది. కార్మిక శాఖ నుండి సర్వే కూడా చేశారు. అవసరమైన భూమి కూడా ఇచ్చాము. మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేది ఏమిటంటే బైంసాలో ఐటిఐ ఏర్పాటుచేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మా నిర్మల్ జిల్లాలో బీడీ కార్మికులు చాలామంది ఉన్నారు. వారి కొరకు ఒక ఈఎస్‌ఐ ఆసుపత్రి మంజూరు చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. మల్లారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ శ్రీధర్‌బాబుగారు, శ్రీ అక్బరుద్దీన్‌గారు, శ్రీ నన్నపనేని నరేందర్‌గారు, శ్రీ ఈటల రాజేందర్‌గారు, వివేకానంద్‌గారు, శ్రీ పెద్ది సుదర్శన్‌గారు, శ్రీ విఠల్‌రెడ్డిగారు, శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గారు, శ్రీ కౌసర్ మొహియుద్దీన్‌గారు, శ్రీ దుర్గం చిన్నయ్యగారు రకరకాల క్లారిఫికేషన్స్ అడగడం జరిగింది. మా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగారు పి.సి.బి. అధికారులతో సమన్వయం చేసుకుంటే సమస్య పరిష్కారం అవుతుంది. మీరంతా ఎమ్మెల్యేలు. మీ నియోజక వర్గాల్లో ఏఏ సమస్యలున్నాయో వాటికి సంబంధించి ప్రతి దానికి ఒక బోర్డు, ఒక కార్యాలయం ఉంటుంది. వారికి లెటర్స్ రాసి, వాటి కాపీలు మాకు కూడా పంపితే వెంటనే సమస్య పరిష్కారం జరుగుతుంది.

7.10 రా. సభ్యులు వివేక్‌గారు ఒక ప్రశ్నను అడిగారు. ఈ విషయంలో నేనే సొంతంగా మా ఆఫీసుకు పిలిపించి మూడు సార్లు సమావేశాన్ని ఏర్పాటు చేశాను. ఆ యాజమాన్యం మొత్తం దివాలా తీసింది. వాళ్ల ఆఫీసు బాంబేలో కూడా ఉన్నది. నేను వారికి ఒకటే చెప్పాను. బిడ్డా నీ జాగా అంతా ఆక్షన్ పెట్టి కార్మికులందరికి న్యాయం చేస్తాను, నేనే గుడిసెలు వేయిస్తానని చెప్పాను. కార్మికుల కోసం వెంటనే అమ్మమని నేనే చెప్పాను. నాంపల్లి ఎమ్మెల్యే మెయినుద్దీన్‌గారు నాచురల్ డెత్‌కి సంబంధించి అడిగారు. తప్పకుండా పరిశీలిస్తాము. మెయినుద్దీన్‌గారు కార్మికులకు మోటార్ సైకిళ్లు కావాలని అడిగారు. ఎవ్వరూ కూడా అడగలేదు.

کوثر محی الدین صاحب! ہمارے سی ایم صاحب نے سارے ہی غریب لیبر کے لئے اس کا فیصلہ لیا ہے۔ وہ موٹر سیکل پر آنا، عمارتوں کی تعمیر کا کام کر لینا اور موٹر سیکل پر ہی اپنے گھر واپس جانا۔ یہ فیصلہ لینے والے ہمارے سی ایم صاحب ہی ہیں۔ وہ کارڈ والے جملہ پچیس لاکھ افراد ہیں۔ اس میں کس نتیجے تک دینا اور کٹ آف ڈیٹ کہاں تک رکھنا، اس میں ہمیں تھوڑی مشکل ہو رہی ہے۔ اس بارے میں ہم فیصلہ لے رہے ہیں۔ جلدی میں آپ کو اس بارے میں بتا دیتا ہوں۔

విఠల్‌రెడ్డిగారు ఐ.టి.ఐ గురించి అడిగారు. మీరు వెంటనే లెటర్ పెట్టండి. తప్పకుండా చేస్తాము. గౌరవసభ్యులు అడిగేదే ఆలస్యం ఎలక్షన్ ఇయర్ కాబట్టి త్వరగా పనులు జరుగుతాయి. దుర్గం చిన్నయ్యగారు ప్రస్తావించిన విషయాన్ని పరిశీలిస్తాము.

MR.SPEAKER :- I request the Minister for Forest to give reply to the Demands for Grants - Administration of Religious Endowments and the Demands - Forest, Science, Technology & Environment and also Demand - Administration of Justice.

శ్రీ ఎ. ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్) :- అధ్యక్షా, ముందుగా తమరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గౌరవ శాసన సభ్యులు బిగాల గణేష్‌గుప్త గారు, సతీష్‌గారు, శ్రీధర్‌బాబు గారు, అక్బరుద్దీన్ ఓవైసీగారు, నరేందర్‌గారు, ఈటల రాజేందర్‌గారు చర్చలో పాల్గొని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ గురించి చెప్పాలంటే, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుగారి ఆధ్వర్యంలో అన్ని రంగాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు స్వతహాగా దైవ భక్తి ఆధ్యాత్మిక విలువలు ఉన్న వ్యక్తికావడం వల్ల దైవ సంబంధమైన అంశాలు సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో వాటి అభివృద్ధికి పాటుపడుతున్నారు. సమైక్య పాలనలో నిర్లక్ష్యానికి గురైన అనేక పురాతన చారిత్రాత్మక ఆలయాలను పునరుద్ధించేందుకు చర్యలు చేపట్టారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి దిశానిర్దేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అద్భుతంగా అభివృద్ధి చెందడంతోబాటు భక్తుల మన్ననలను అందుకుంటుంది. కనీవినీ ఎరుగని రీతిలో చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాధాన్యం ఉన్న మహిమాన్విత ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలతోపాటు గ్రామస్థాయి వరకు అనేక ఆలయాలకు మహాయోగం లభించింది.

గ్రామీణ ఆలయాలల్లో ధూపదీప నైవేద్యం నిత్యం జరిగే విధంగా ఏర్పాట్లు చేయడంతో రాష్ట్రంలోని అన్ని దేవాలయాలు భక్తి సుగంధాలను వెదజల్లుతున్నాయి. దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా దేవాలయాల అభివృద్ధికి మన రాష్ట్రం ఇచ్చిన ప్రాధాన్యత మరే రాష్ట్రం ఇవ్వలేదనడంలో ఏలాంటి అతిశయోక్తి లేదు. దేవాలయ అభివృద్ధితోపాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఆన్‌లైన్ సేవలను కూడా కల్పించడం జరిగింది. ఆలయాలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా పర్వదినాలలో అన్ని పుణ్యక్షేత్రాలలో భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పంచ నరసింహస్వామి క్షేత్రం యాదాద్రి వైభవం నలుదిక్కుల చాటేలా రూ.1200కోట్లతో ఆలయ పునర్‌నిర్మాణం చేశామని చెప్పడం గర్వంగా ఉంది. ఆధ్యాత్మిక క్షేత్రంగా రూపుదాల్చిన పాంచ నరసింహస్వామి క్షేత్రం నిర్మాణ చరిత్రలో చిరస్థాయిగా నిలచిపోతుంది. గత ఏడాది మార్చిలో గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రమంత్రులు, గౌరవ శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులందరితో స్వయంబు దర్శన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. స్వరాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చింది. యాదాద్రితోపాటు ప్రముఖ ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయించుకుంటున్నాము. దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ రాజరాజేశ్వరీ స్వామి దేవాలయం, బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి దేవస్థానం, కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం, కొరివి వీరభద్రస్వామి దేవస్థానం, కొండపోచమ్మ దేవస్థానం మొదలగు దేవస్థానాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేసుకుంటున్నాము.

వేములవాడ ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల కొరకు విటిడిఏ 35ఎకరాల భూమిని సేకరించింది. ఇప్పటివరకు వేములవాడ ఆలయ అభివృద్ధి విస్తరణకు రూ.77.90కోట్లు ఖర్చు చేశాము. ఏమ్ఏయుడి శాఖ వేములవాడ అభివృద్ధికి

రూ.50కోట్లు, యాదాద్రి అభివృద్ధికి రూ.200కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. రూ.50కోట్లతో బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం, రూ.25కోట్లతో కాళేశ్వర దేవస్థానం, రూ.100కోట్లతో ధర్మపురి దేవస్థానం, రూ.5కోట్లతో కురవి ఆలయం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 100కోట్లు కేటాయించడం జరిగింది. కామన్ గుడ్ ఫండ్ నుంచి ప్రసిద్ధ ఆలయాల అభివృద్ధికి మాత్రమే పరిమితం కాకుండా కామన్ గుడ్ ఫండ్ క్రింద నిధుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చిన్న చిన్న దేవాలయాల పునర్నిర్మాణంతోపాటు అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నాము.

ఇక్కడ మరో విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన ప్రాంత ఆలయాలకు కేవలం రూ.79.12కోట్లతో మొత్తం 691పనులు చేపట్టగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కామన్ గుడ్ ఫండ్ ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా రూ.387.83కోట్లతో 1,742 ఆలయాల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ఈ నిధులతో ఆలయాల పునరుద్ధరణ, బలహీన వర్గాల కాలనీలలో నూతన ఆలయ నిర్మాణం చేపడుతున్నాము. కామన్ గుడ్ ఫండ్ పథకంలో ఆలయాల అభివృద్ధి పునర్‌నిర్మాణ పునరుద్ధరణ కొరకు గరిష్టంగా రూ.50లక్షల వరకు మంజూరు చేయడం జరుగుతున్నది. బలహీన వర్గాల కాలనీలలో దేవాలయాల నిర్మాణం కొరకు గరిష్టంగా రూ.10లక్షలు మంజూరు చేస్తున్నాము. ఉమ్మడిపాలనలో కేవలం రూ.2.5లక్షలు మాత్రమే ఈ బలహీనవర్గాల వారికి కేటాయించేవారు.

దేవాలయాల అభివృద్ధికి, అర్చకులు, ఆలయాల ఉద్యోగుల సంక్షేమంతోపాటు ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు వసతులు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాము. దేవాలయాల అభివృద్ధితోపాటు ఆలయాల నిర్వహణ కూడా ముఖ్యమని భావించి నిర్వహణ సజావుగా జరగాలంటే అందులో పని చేస్తున్న అర్చకులు, ఉద్యోగులు, సిబ్బంది సంక్షేమం కూడా చూసుకోవాలని ముఖ్యమంత్రిగారు భావించారు. అందుకే గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా 2,676మంది అర్చకులకు, ఆలయ ఉద్యోగ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లిస్తున్నాము. ఈ వార్షిక బడ్జెట్‌లో అర్చకులు ఆలయ ఉద్యోగ సిబ్బంది వేతనం కొరకు రూ.130కోట్లు కేటాయించుకోవడం జరిగింది. భారతదేశంలోని ఏ దేవాలయంలోని అర్చకులకు ఈ విధంగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించడం లేదు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఈ విధంగా ఇవ్వడం జరుగుతున్నది. ధూపదీప నైవేధ్య పథకం ద్వారా ఆలయాలకు పూర్వవైభవం తీసుకొచ్చాము. ఆలయాలలో పని చేసే అర్చకులకు గతంలో ధూపదీప నైవేధ్య పథకం ద్వారా రూ. 2,500లు ఇచ్చేవారు. గౌరవనీయులైన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుగారు దానిని రూ.6,000లకు పెంచుతూ తన ఉదారతను చాటుకున్నారు. గతంలో ఉమ్మడి పాలనలో 1,805 ఆలయాలకు మాత్రమే ధూపదీప నైవేధ్య పథకం ద్వారా గౌరవ వేతనం ఇస్తే, మరో 1,846 ఆలయాలకు దీన్ని వర్తింప చేశాము. 3,645ఆలయాలతోపాటు ఇంకా 2,896 దేవాలయాలకు దూపధీపనైవేధ్య పథకం వర్తింపచేసే ప్రక్రియను ప్రారంభించాము. ధూపదీప నైవేధ్య పథకం ద్వారా అర్చకులకు గౌరవ వేతనం చెల్లించేందుకు వార్షిక బడ్జెట్‌లో రూ.200కోట్లు కేటాయించుకున్నాము.

7.20 రా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన తెలంగాణ దేవాలయాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ఆలయాల్లో సేవలు చాలా లోపభూయిష్టంగా ఉండేవి. ఇప్పుడు భక్తులకు సేవలను అద్భుతంగా అందించుకోగలుగుతున్నాం. గిరిజనుల ఆరాధ్య దైవంగా కొలిచే సమ్మక్క-సారాలమ్మ జాతరను ఘనంగా రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించుకుంటున్నాం. గోదావరి, కృష్ణా, తుంగభద్ర పుష్కరాలను విజయవంతంగా నిర్వహించుకున్నాం. బోనాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ, హైదరాబాద్‌లో వైభవంగా బోనాలు జరుపుకుంటున్నాం. కనుల పండుగగా భద్రాద్రి సీతారామ స్వామి కళ్యాణోత్సవం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో

బ్రహ్మోత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించుకుంటున్నాం. ప్రముఖ పండుగలలో ఒకటైన బోనాల పండుగను ప్రభుత్వం రాష్ట్రపండుగగా ప్రకటించి బోనాల నిర్వహణకు ప్రతి ఏడాది రూ.15కోట్లను ప్రత్యేకంగా కేటాయిస్తున్నది.

దక్షిణ భారత కుంభమేళగా చెప్పుకునే మేడారం సమ్మక్క-సారాలమ్మ జాతరను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. 2018 సంవత్సరంలో జాతర నిర్వహణ, అభివృద్ధి పనుల కోసం రూ.80.55కోట్లను కేటాయించగా 2020 సంవత్సరంలో రూ.75కోట్లు, 2022 సంవత్సరంలో మరో రూ.75కోట్లను కేటాయించడం జరిగింది. ఆన్‌లైన్ సేవల పూజల విషయంలో భక్తులకు మెరుగైన సౌకర్యం కల్పించడంతోపాటు వారి సౌకర్యార్థం 36 ప్రధాన ఆలయాల్లో ఆన్‌లైన్‌లో పూజలు, వసతి బుకింగ్, ప్రసాద పంపిణీ తదితర ఆన్‌లైన్ సేవలను భక్తులకు అందుబాటులోకి తెచ్చాం. దీనివల్ల భక్తులు అనేక సేవలను పారదర్శకంగా, సులభంగా పొందగలుగుతున్నారు. రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల నుంచి భక్తుల ఇంటికే ప్రసాదాలు పంపించేందుకు పోస్టల్ శాఖ సేవలను వినియోగించుకుంటున్నాం. మొబైల్ యాప్ ఆన్‌లైన్ ద్వారా పూజా సేవలతోపాటు పోస్ట్ ద్వారా ప్రసాదం పంపే సేవలను అందుబాటులోకి తెచ్చాం. భద్రాద్రి రాముల వారి తలంబ్రాలను భక్తుల ఇంటికి చేర్చేందుకు కొరియర్ సేవలు ప్రారంభించాం. ఈ సేవల ద్వారా 1,13,368 కుటుంబాలకుపైగా తలంబ్రాలు పంపిణీ చేయడం జరిగింది. మేడారం సమక్క-సారాలమ్మవారల ప్రసాదాన్ని జాతర సమయంలో నేరుగా ఇంటికి పంపించే సదుపాయాన్ని తీసుకొచ్చాం. ఆర్‌టిసితోపాటు పోస్టల్ శాఖ సహకారంతో ఆన్‌లైన్‌లో ప్రసాద సేవలను బుక్ చేసుకున్న భక్తులకు డోర్ డెలివరీ ద్వారా అందజేస్తున్నాం. భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని దేవుడికి ఇష్టమైన బెల్లం ప్రసాదాలను భక్తులకు అందుబాటులోకి తెచ్చాం. రుచితోపాటు ఆరోగ్యానికి మేలు చేసేది కావడంతో భక్తుల నుంచి విశేష స్పందన వస్తోంది.

ఆలయ భూములను సంరక్షించేందుకు కఠినమైన చర్యలను దేవాదాయ శాఖ తీసుకుంటుంది. ఆక్రమణల తొలగింపు, న్యాయ స్థానాల పెండింగులను వ్యాజ్యాలపై ప్రత్యేకమైన దృష్టిపెట్టి, న్యాయస్థానాల ఆదేశాలతో ఆలయ భూములను స్వాధీనపరుచుకుంటున్నాం. ఇప్పటివరకు 5,217 ఎకరాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకున్నాం. స్పెషల్ డ్రైవ్ చేపట్టి 26 వేల ఎకరాల ఆలయ భూముల్లో సైన్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. దేవాలయ భూముల వివరాలను రిజిస్ట్రేషన్ శాఖలో నిషేధిత భూములుగా జాబితాలో చేర్చి దేవుడి మాన్యాలను పరాధీనం కాకుండా చూస్తున్నాం. 14 ప్రధాన ఆలయాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి భక్తులకు మెరుగైన సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో సెంట్రల్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టంను ఏర్పాటు చేయడం జరిగింది. రానున్న రోజుల్లో భక్తులకు మెరుగైన సేవలను అందించేందుకు శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించడానికి ఆన్‌లైన్ సేవలను మరింత విస్తరించడం, ఆలయ భూముల సంరక్షణ, CF ద్వారా కొనసాగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయడం, ప్రసాదాల తయారీ ప్యాకింగ్‌లో యాంత్రీకరణ వంటి వాటికోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళతామని సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఈ శాఖ లక్ష్యాలు నెరవేరే విధంగా తగిన బడ్జెట్ ఉండే విధంగా నిర్వహణ పద్దు కింద రూ.45,70,27,000/-లు, ప్రగతి పద్దు కింద రూ.368.75 కోట్లు మొత్తం కలిపి 414 కోట్ల 45 లక్షల 27 వేల రూపాయల పద్దును ప్రతిపాదించడమయింది. అదేవిధంగా దేవాలయాల జీర్ణోద్ధరణ మరియు సముద్ధరణకు పూనుకోవడమే కాకుండా భక్తుల సేవలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, ప్రభుత్వానికి మరియు రాష్ట్రప్రజలకు ఆ దేవుని ఆశీస్సులు ఎప్పటికీ కూడా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. గౌరవ శాసన సభ్యులు ఇచ్చిన వాటికి నేను తర్వాత సమాధానం చెబుతాను.

నేడు ప్రపంచ దేశాలన్నీ కాలుష్య కోరల్లో చిక్కుకొని విలవిలలాడుతున్నాయి. జీవ వైవిధ్యం విధ్వంసానికి గురవుతోంది. పర్యావరణ సమతుల్యం లోపించడం వల్ల

అతివృష్టి, అనావృష్టి వంటివి చోటు చేసుకుంటున్నాయి. రుతువులు గతి తప్పుతున్నాయి. మొత్తం పంచ భూతాలు కూడా కాలుష్య నిలయాలుగా మారిపోయాయి. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో అడవులు, జీవ జాతులు అంతరించి పోతున్నాయి. ప్రపంచం అనేక అనారోగ్య సమస్యలతో, వైరస్‌లతో కొట్టుమిట్టాడుతున్నది. పర్యావరణం సక్రమంగా లేని కారణంగా మనుషుల్లో రోగనిరోధక శక్తి కూడా క్షీణిస్తుంది. మేధావులు, పర్యావరణ శాస్త్రవేత్తలు, వాతావరణ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు పర్యావరణ మార్పులను గమనిస్తూ, పలు రూపాల్లో హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అభివృద్ధి సంక్షేమ సంరక్షణకు సమ ప్రాధాన్యతనిస్తూ, ప్రస్తుతమున్న తరాలు మనుగడ సాధించాలి, బావితరాలకు అవసరమయ్యే సహజ వనరులను సంరక్షించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయిస్తున్నారు.

విచక్షణా రహితంగా వనాలను విధ్వంసం చేసిన కారణంగా కోల్పోయిన పచ్చదనాన్ని తిరిగి తీసుకురావాలని, భవిష్యత్తు తరాలకు ఆస్తిపాస్తుల కన్నా ముందుగా బతుకు కల్పించే అవకాశాన్ని వారసత్వంగా అందించాలనే గొప్ప సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తెలంగాణకు హరితహారం అనే బృహత్తర కార్యక్రమానికి 2015 సంవత్సరంలో శ్రీకారం చుట్టారు. ఈ యజ్ఞంలో అందరినీ భాగస్వామ్యం చేయడం జరిగింది. విధ్వంసం నుంచి పునరుద్ధరణ దిశగా పచ్చదనాన్ని పెంచేందుకు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన గొప్ప ప్రయత్నంలో తెలంగాణకు హరితహారం మూడవ అతి పెద్ద మానవ ప్రయత్నం. మొదటి ప్రయత్నంలో చైనాలో గోబి ఎడారి విస్తరణ నిలిపేందుకు 4,500 కిలోమీటర్ల గ్రీన్‌వ్యాలీ ఆఫ్ చైనాను నిర్మించగా రెండవది, బ్రెజిల్ అమెజాన్ నదీ తీరంలో one billion trees for Amazon క్రింద వంద కోట్ల మొక్కలను నాటారు. ఈ రెండింటిని మించిన ప్రయత్నంలో తెలంగాణ రాష్ట్రంలో పచ్చదనాన్ని 33 శాతానికి పెంచడం కోసం 230 కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. 2015, జూలై 3వ తేదీన ప్రారంభమైన హరితహారం కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతోంది. అనుకున్న లక్ష్యాన్ని అధిగమించి 8 ఏళ్లలో 273 కోట్లకు పైగా మొక్కలను నాటాం. స్వరాష్ట్రం ఏర్పాటుకు ముందు 15 సంవత్సరాల్లో 35 కోట్ల మొక్కలు నాటితే గత 8 ఏళ్లలో 273 కోట్ల మొక్కలను నాటడం ఇదే సమయంలో సమైక్య పాలనలో అడవుల ప్రాధాన్యాన్ని విస్మరించడం రాష్ట్రంలో అనేక జిల్లాల్లో వర్షపాతం కనిష్టస్థాయికి దిగువకు పడిపోయింది. ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొనే పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపట్టిన సంరక్షణ చర్యల వల్ల నేడు తెలంగాణ పచ్చబడింది. సకాలంలో పుష్కలంగా వర్షాలు కురుస్తున్నాయి.

ఇక మొక్కల సంరక్షణతోపాటు 'జంగల్ బచావో– జంగల్ బడావో' అనే నినాదంతో ఉన్న అడవులను కాపాడుకుంటూ, పచ్చదనాన్ని పెంచుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాం. మునుపెన్నడూ లేని విధంగా అటవీ ప్రాంతాల రక్షణ, క్షీణించిన అడవుల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. తెలంగాణలో 2015 నుంచి 2021 సంవత్సరాల మధ్య పచ్చదనం శాతం 7.70 పెరిగినట్లు ISFR(India State of Forest Report) ప్రకటించడం హరితహారం కార్యక్రమం ద్వారా సాధించిన విజయమని సభకు దైవ కారణంగా తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఇది 5.13 లక్షల ఎకరాలకు సమానం. ప్రపంచంలో చాలా నగరాలు కాలుష్యంతో సతమతమవుతూ ఉంటే మన భాగ్యనగరం మాత్రం పచ్చదనంతో పరిఢవిల్లుతోంది. ఈ క్రమంలోనే ఐక్యరాజ్య సమితికి చెందిన Food and Agriculture Organization కి సంబంధించిన Herbal Day Foundation Hyderabad ను Tree City of the World గా గుర్తించడం మన హైదరాబాద్ నగరానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. దీనితోపాటు దక్షిణ కొరియాలో The International Association of Horticultural producers, Hyderabad నగరానికి 'World Green City

Award 2022' ప్రకటించింది. దేశంలో ఈ అవార్డులకు ఎంపికైన ఏకైక నగరంగాహైదరాబాద్ నిలిచింది.

CAMPA నిధులతో ప్రస్తుతమున్న అడవులను, వన్య ప్రాణులను సంరక్షించి, మొక్కల పెంపకం, సహజ పునరుద్ధరణ, భూసార తేమ పరిరక్షణ, అడవుల నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించే ఏర్పాట్లు చేస్తున్నాం. నేషనల్ పార్కులు, టైగర్ రిజర్వ్ ఫారెస్టులు, వన్యప్రాణుల అభయారణ్యాల అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం అడవుల పరిరక్షణ కోసం తీసుకున్న చర్యల ఫలితంగా వన్య మృగాల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలో పులుల సంఖ్య 26కు చేరగా, చిరుత పులుల సంఖ్య 341కి చేరింది. నాటిన మొక్కల్లో 85 శాతం మొక్కలను బతికించుకోవాలనే ఉద్దేశ్యంతో మున్సిపల్, పంచాయతీ రాజ్ చట్టాలలో సవరణ చేయడం జరిగింది. గ్రామ పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు వార్షిక బడ్జెటులో 10 శాతం హరిత బడ్జెటుగా ప్రత్యేకంగా కేటాయించుకున్నాం. పచ్చదనం విస్తరించే ప్రణాళికలో భాగంగా రాష్ట్రప్రభుత్వం గ్రామాల్లోను, పట్టణాల్లోను 14,695 నర్సరీలను ఏర్పాటు చేశాం. గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్, అటవీ పురపాలక శాఖలు జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ ఆధ్వర్యంలో నర్సరీలను పెద్ద ఎత్తున సిద్ధం చేశాయి. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు తన బాధ్యతను నిర్వర్తించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు వినూత్నంగా హరిత నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, విద్యార్థులు మొదలైన వారి నుంచి సేకరించిన విరాళాలతో హరిత నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. వారందరి భాగస్వామ్యం ఉండాలని గౌరవ ముఖ్యమంత్రి గారు భావించడం జరిగింది.

ఇక అటవీ శాఖను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున సిబ్బంది నియామకాలు చేపట్టింది. ఇప్పటి వరకు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా 1,418 మంది ఉద్యోగులు విధుల్లో చేరారు. మరో 1,437 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. దట్టమైన అటవీ ప్రాంతంలో అక్రమంగా చెట్లు నరికివేత, స్మగ్లింగ్ అక్రమాలను అరికట్టేందుకు బేస్ క్యాంప్‌ల్లో స్థానిక ట్రైబల్, నాన్ ట్రైబల్ వాచర్స్‌తో నిఘా పెట్టడం జరిగింది. కలప అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం రూ.1,500కోట్ల వ్యయంతో 13 లక్షల ఎకరాల అడవికి పునరుజ్జీవనం కల్పించడం జరిగింది. 11వేల కిలోమీటర్ల పరిధిలో అడవుల రక్షణ కోసం సరిహద్దు కంచెలను ఏర్పాటు చేయడం జరిగింది.

7.30 రా. అడవుల రక్షణతో బాటు త్రాగునీటి కోసం వన్యప్రాణులు జనారణ్యంలోకి రాకుండా అటవీశాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుంది. నీటి సమస్య నివారించే చర్యలలో భాగంగా అడవులలో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు అటవీ అధికారులు తగిన చర్యలు చేపడుతున్నారు. ప్రతి ఎండాకాలంలో వాగులు, వంకలు ఎండిపోయి త్రాగునీటి సమస్య ఎదురయ్యే పరిస్థితులలో అటవీ శాఖ ఆధ్వర్యంలో జంతువులను కాపాడేందుకు తగిన ఏర్పాటు, చర్యలు చేపడుతున్నారు. సోలార్ పంప్‌సెట్లతోబాటు సాసర్‌పిట్లు నిర్మించి , ట్యాంకర్‌ల ద్వారా నీటిని నింపడం చేస్తున్నారు. శాఖాహార జంతువుల కోసం గడ్డి క్షేత్రాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది.

గ్లోబల్ సిటీయైన హైదరాబాద్ లాంటి మహానగరంతోబాటు ఇతర నగరాలు, పట్టణాలకు పర్యావరణ అవసరాలు తీరేలా సమీపంలో ఉండే అటవీ ప్రాంతంలో రక్షిత మంచినీటి చర్యలు చేపట్టడంతోబాటు, నగర, పట్టణవాసులకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు తెలంగాణకు హరితహారంలో భాగంగా అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లను ఏర్పాటు చేస్తున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా హెచ్‌ఎండిఏ లేఅవుట్‌తో 75,740 ఎకరాల విస్తీర్ణంలో 109ఫారెస్ట్ పార్క్‌ల నిర్మాణం లక్ష్యం కాగా 77 అర్బన్ పార్క్‌ల నిర్మాణం అభివృద్ధి పూర్తి కాగా 60పార్క్‌లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. మిగిలిన 32 పార్క్‌ల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతుంది. వీటి కోసం ఇప్పటివరకు 360కోట్ల

రూపాయలు ఖర్చు చేశాము. తెలంగాణ ప్రభుత్వం పచ్చదనానికి ఇస్తున్న ప్రాధాన్యత చూసి కార్పోరేట్ కంపెనీలు, సెలెబ్రిటీలు, సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లను దత్తత తీసుకుంటున్నారు.

అటవీ విస్తీర్ణంలో మార్పులను పర్యవేక్షించుటకు ప్రణాళికలో రిమోట్ సెన్సింగ్, జిఐఎస్, జిపిఎస్ లాంటి సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని అటవీ శాఖ వినియోగించుకుంది. ఫారెస్ట్ కాలేజీ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్/ఎఫ్‌సిఆర్ఐ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుంది. అటవీ యాజమాన్యంలో విద్యార్థులను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు ములుగులో ఫారెస్ట్ కాలేజీ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌ను 2016లో ప్రారంభించారు. బీఎస్‌సి కోర్సుతో ప్రారంభమైన ఈ కాలేజీలో ప్రస్తుతం ఎమ్మెస్సీ(ఫారెస్ట్రీ), పిహెచ్‌డీ (ఫారెస్ట్రీ) కోర్సులను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చాము. అటవీ కళాశాల ప్రారంభించిన అనతికాలంలోనే ఇక్కడ చదువుతున్న విద్యార్థులు దేశ విదేశాలలో ప్రఖ్యాత యూనివర్సిటీలలో సీట్లు సంపాదించారని తెలియజేయడానికి సంతోషం వ్యకం చేస్తున్నాను. ఫారెస్ట్రీ కోర్సు పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి ఉపాధిని కల్పించే దిశగా ఎఫ్‌సిఆర్ఐ పనిచేస్తుంది. ఈ కాలేజీని యూనివర్సిటీగా గుర్తించేందుకు అప్‌గ్రేడ్ చేయడం జరిగిందని తెలియజేయడానికి సంతోషం వ్యక్తం చేస్తున్నాను.

మరొకవైపు విచక్షణారహితంగా వనాలను విధ్వంసం చేయడంతో అడవే ఆవాసంగా బతికే జంతుజాలం జనావాసాలపై పడుతున్నాయి. ఈరోజు వ్యవసాయ రంగాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలలో కోతుల బెడద ముఖ్యంగా ఉంది. ఇది మానవ తప్పిదమే అని చెప్పక తప్పదు. ఈనేపథ్యంలో సమస్యలు దృష్టిలో పెట్టుకొని వానలు వాపస్ రావాలి, కోతులు వాపస్ పోవాలి అనే ముఖ్యమంత్రి కేసిఆర్ గారు ఇచ్చిన నినాదం పెట్టుకొని పెద్ద ఎత్తున అటవీ ప్రాంతాలలో పండ్ల మొక్కలు నాటడం జరుగుతుంది. అటవీ శాఖలు, పర్యావరణ పరిరక్షణలో వివిధ శాఖలు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నాయి. జీవ వైవిధ్యం పర్యావరణ పరిరక్షణలో ప్రజలలో మరింత అవగాహన కల్పించేందుకు తెలంగాణ జీవ వైవిధ్యమండలి కృషి చేస్తుంది. ఈ మండలి ఇప్పటికే 13,461 జీవ వైవిధ్య యాజమాన్య మండలులను ఏర్పాటు చేసి, 13,461 ప్రజా జీవ వైవిధ్య రిజిష్టర్లను రూపొందించడం జరిగింది.

మరోవైపు శాస్త్ర సాంకేతిక కార్యకలాపాలను రూపొందించడం, ప్రణాళికా సమన్వయ అభివృద్ధి పరచడం కోసం కేంద్రప్రభుత్వ మార్గదర్శకాల కనుగుణంగా తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి పనిచేస్తుంది. అదేవిధంగా పాఠశాల, కళాశాల మరియు విశ్వవిద్యాలయాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థుల నైపుణ్యాలు వెలికితీయడం, ప్రాజెక్టులను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను TSCOST(Telangana State Council of Science and Technology) చేస్తుంది. విద్యార్థులలో పర్యావరణ క్రమశిక్షణను వ్యాప్తి చేయడం విద్యాసంస్థలు పర్యావరణానికి సంబంధించిన కార్యక్రమాలలో భాగస్వాములను చేయాలనే ఉద్దేశంతో జాతీయ హరితదళాల డైరెక్టరేట్ పనిచేస్తుంది. ఈశాఖల లక్ష్యాలు నెరవేరే విధంగా తగినంత బడ్జెట్ ఉండే విధంగా నిర్వహణ పద్దు కింద పదమూడు వందల ముప్పై ఏడు కోట్ల పదకొండు లక్షల ఎనభై ఒక్క వెయ్యి రూపాయలను, ప్రగతి పద్దు కింద నూట ముప్పై నాలుగు కోట్ల ఇరవై రెండు లక్షల యాభై ఒక్క వెయ్యి రూపాయలను మొత్తం పద్నాలుగు వందల డెబ్బై ఒక్క కోటి ముప్పై నాలుగు లక్షల ముప్పై రెండు వేల రూపాయలను ప్రతిపాదించడమైంది. పచ్చని రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన వాతావరణంలో మనం జీవించి, రానున్న తరాలకు మంచి పర్యావరణం అందించాలనే ప్రభుత్వ సంకల్పంలో ఈ మంచి కార్యక్రమంలో అందరూ భాగస్వాములై ప్రభుత్వానికి సహకరించాలని కోరుతున్నాను.

న్యాయ శాఖ గురించి, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పారదర్శకమైన, ఖచ్చితమైన సత్వరమైన న్యాయం అందించేందుకు గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో

తెలంగాణ రాష్ట్ర న్యాయ శాఖ నిబద్ధతతో పని చేస్తుంది. తెలంగాణ రాష్ట్రఆవిర్భావం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు విభజన తరువాత కొత్త కోర్టుల ఏర్పాటు, కోర్టు భవనాలను, భవనాలలో మౌళికవసతుల ఏర్పాటు, పోస్టుల మంజూరుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది. న్యాయస్థానంలో సాంకేతిక పద్ధతిపై సత్వర న్యాయం అందించేందుకు ప్రభుత్వం తమ వంతు సహకారం అందిస్తుంది. పోరాడి సాధించుకున్న ఈ తెలంగాణ రాష్ట్రం ఈ ఎనిమిదేండ్లలో దేశంలోని పెద్ద పెద్ద రాష్ట్రాల అభివృద్ధిని దాటి ముందుకు వెళుతుంది.

న్యాయ వ్యవస్థను మరింత బలోపేతము చేసేందుకు గడిచిన ఎనిమిదేండ్లలో ముఖ్యమంత్రిగారు అనేక చర్యలు చేపట్టారు, ప్రజలకు సత్వర న్యాయ సేవలందించాలని ప్రజల సౌకర్యార్థం గౌరవ కేసిఆర్ గారు కొత్త కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. రెవెన్యూ జిల్లాలకు అనుగుణంగా కొత్తగా 33 జుడీషియల్ డిస్ట్రిక్ట్‌లను ఏర్పాటు చేసి దానికనుగుణంగా జిల్లా న్యాయస్థానాలను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రం 87జూనియర్, సీనియర్ జిల్లా కోర్టులను ఏర్పాటు చేసింది. అంతేకాకుండా న్యాయస్థానాలలో ఖాళీలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. 3347 పోస్టులను మంజూరు చేసింది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన చోట కొత్తకోర్టుల మంజూరుకు చర్యలు తీసుకుంటుంది. 1783 జిల్లా జడ్జ్ కోర్టులకు ,118 సివిల్ జడ్జ్ కోర్టులకు, 244 జూనియర్ సివిల్ కోర్టులకు పోస్టులను మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 23 కొత్త జిల్లాలలో న్యాయస్థాన భవన సముదాయాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటుంది. కొత్తకోర్టుల ఏర్పాటుతో న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కక్షిదారులకు వ్యయప్రయాసాలు తగ్గుతాయి. న్యాయస్థానంలో మౌళిక వసతులు మెరుగుపరచేందుకు కొత్త జిల్లాల్లో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం జరుగడానికి అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుంది. రాష్ట్రంలో కొత్తకోర్టుల ఏర్పాటు, రెసిడెన్షియల్‌క్వార్టర్స్ మౌళికవసతుల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుంది.

2022-2023 ఆర్థిక సంవత్సరంలో 16కోర్టు హాళ్ల నిర్మాణం ప్రతిపాదించగా నాగర్ కర్నూల్‌లో రెండు కోర్టుల నిర్మాణం చేసుకొని ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది. నల్గొండలో నాలుగు కోర్టుల భవన సముదాయాలు, కూకట్‌పల్లిలో 10 భవన సముదాయాలు, నిర్మాణం చేపట్టగా వీటి పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ప్రతి జిల్లాకు న్యాయస్థానాలకు అవసరమైన వ్యవస్థాపక, మౌళిక వసతులను కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నాము. కొన్నేళ్లుగా హైదరాబాద్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా ఎదుగుతోంది. ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ ఐఏఎంసి ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసుకున్నాం. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలన్నీ హైదరాబాద్‌లో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఆసియాలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న అంతర్జాతీయ స్థాయిలో ఎక్కువ పెట్టుబడులను ఆకర్షిస్తున్న నగరాల జాబితాలో మన హైదరాబాద్ నిలుస్తుంది. ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించడానికి తీసుకొచ్చిన సులభతరమైన పారదర్శక విధానాలు అంతర్జాతీయ సంస్థలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ ఐఏఎంసిని ఏర్పాటు చేసుకున్నామని సభాముఖంగా తెలియజేసేందుకు సంతోషిస్తున్నాను.

7.40 రా. 2021 డిసెంబర్‌లో నానక్‌రామ్‌గూడలో ఐఏఎమ్‌సిని ప్రారంభించుకున్నాము. రాయదుర్గంలో ఐఏఎమ్‌సి శాశ్వత భవనానికి గౌరవ ముఖ్యమంత్రిగారు 3.7 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగింది. అంతర్జాతీయ కంపెనీల సంస్థలు తమ వివాదాలు పరిష్కరించుకునేందుకు, రాజీ కుదుర్చుకునేందుకు ఇప్పుడు హైదరాబాద్ బాట పడుతున్నాయి. ఐఏఎమ్‌సిలో 28 ముఖ్యమైన వ్యాజ్యాలు కూడా దాఖలయ్యాయి. న్యాయ శాస్త్ర అధ్యయనానికి మరియు పరిశోధనల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో

కూడిన నల్సార్ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ విశ్వవిద్యాలయంలో ప్రపంచ స్థాయి గ్రంథాలయం ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థుల ప్రయోజనార్థం ఈ–రిసోర్స్ సదుపాయం అకడమిక్ బ్లాక్ విస్తరణ, ఆన్‌లైన్ మల్టీమీడియా స్టూడియో, ఆరోగ్య కేంద్రం, సిబ్బందికి వసతి గృహాలు, ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వంటి వసతుల కల్పనకు న్యాయ శాఖ కృషి చేస్తుంది. ఈ విశ్వవిద్యాలయం జాతీయంగా 3.60 అక్రిడిటేషన్ స్కోర్‌ను సాధించిందని జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలలో అన్నికంటే అత్యధిక గ్రేడ్ మన నల్సార్ విశ్వవిద్యాలయం సాధించిందని సభాముఖంగా తెలియజేయడానికి సంతోషిస్తున్నాను.

నల్సార్‌లో 26 శాతము స్థానిక కోటా పెంచబడింది. నల్సార్ విశ్వవిద్యాలయంలో స్థానికులకు రిజర్వేషన్ పెంచుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చట్ట సవరణ చేసింది. గతంలో స్థానికులకు 20 శాతం రిజర్వేషన్ ఉండగా దాన్ని 25 శాతానికి పెంచుతూ ప్రభుత్వం చట్ట సవరణ తీసుకువచ్చింది. స్థానిక విద్యార్థులకు రిజర్వేషన్ పెంచడంతోపాటు మొత్తం సీట్లలో బీసీ, ఓబీసీ విద్యార్థులకు కూడా రిజర్వేషన్లు అమలు చేయడానికి చట్ట సవరణ చేసిన విషయం గౌరవ సభ్యులకు తెలిసిందే.

పేదలకు, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సేవలు అందించడానికి రాష్ట్రన్యాయ సేవా సాధికార సంస్థను ఏర్పాటు చేసుకున్నాము. ఈ సంస్థ అద్భుతంగా పని చేస్తూ తగిన విధంగా న్యాయ సహాయం అందిస్తుంది. కొత్తగా 23 జిల్లా న్యాయ సేవా సాధికార సంస్థలను (లీగల్ సర్వీసెస్ అథారిటీ)లను ఏర్పాటు చేయడం జరిగింది. దానికి అనుగుణంగా పోస్టులను మంజూరు చేశాము. ఈ అథారిటీ ద్వారా 3,311 అవేర్‌నెస్ క్యాంపులను నిర్వహించడం జరిగింది. 2,383 లోక్‌అదాలత్ బెంచ్‌లను ఏర్పాటు చేశాము, ఇప్పటివరకు 15,49,478 క్రిమినల్ 15,076 వేల సివిల్ వ్యాజ్యాలు పరిష్కరించబడ్డాయి. 10,731 మందికి లీగల్ ఎయిడ్ అందించాము, లబ్ధి చేకూర్చాము. పోక్సో కేసుల బాధితులకు నష్ట పరిహారం కింద 67 కేసులలో రూ.2,09,019 పరిహారంగా అందించాము.

జ్యుడీషియల్ ఆఫీసర్స్‌కు హైకోర్టులలో పని చేస్తున్న సిబ్బందికి తెలంగాణ జ్యుడీషియల్ అకాడమీ శిక్షణ ఇస్తున్నాము. 480 ట్రైనింగ్‌కోర్సులను శిక్షణ నిమిత్తం ఏర్పాటు చేశాము. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు పిల్లలపై లైంగిక దాడి కేసుల సత్వర విచారణకు తెలంగాణ ప్రభుత్వం 36 ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టులను ఏర్పాటు చేసింది. ప్రత్యేకఫాస్ట్‌ట్రాక్ ఏర్పాటుతో పోక్సో కేసుల విచారణ వేగవంతం చేయడంతోపాటు చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే నిందితులకు తక్షణ శిక్షను అమలు చేసేందుకు వీలవుతుంది. కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కక్షిదారులకు సౌలభ్యంగా ఉండేవిధంగా హైకోర్టులో ఈ ఫైలింగ్, వర్చువల్ కోర్టు, కేసు ఇన్‌ఫర్మేషన్ పోర్టల్ ఏర్పాటు చేశాము.

కరోనా సంక్షోభ సమయంలో కక్షిదారులు, న్యాయవాదులు, న్యాయమూర్తులకు ఈ సేవలు ఎంతో ఉపయోగపడ్డాయి. Ease of doing businessలో భాగంగా కమర్షియల్ కోర్టులను IT enabled services like online filing, issuing of summons అదే విధంగా కోర్టు ఫీజు పేమెంట్ సేవలను ఏర్పాటు చేశాము. ప్రభుత్వ శాఖలు సాధారణ సమాచారం కొరకు నవీకరించిన రాష్ట్ర చట్టాలను న్యాయ శాఖ వెబ్‌సైట్ law Telangana Government.inలో అందుబాటులో ఉంచడం జరిగింది. తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర మరువలేనిది, తెలంగాణ ఉద్యమంలో కేసులు ఎదుర్కొన్న ఉద్యమ కారులనుంచి ఫీజులు తీసుకోకుండా న్యాయవాదులు వాదించిన విషయం మనందరికీ తెలిసిందే. న్యాయవాదుల పోరాట స్ఫూర్తిని గుర్తించిన మన గౌరవ ముఖ్యమంత్రిగారు కె.చంద్రశేఖర్‌రావుగారు దేశంలో ఎక్కడా లేని విధంగా న్యాయవాదుల సంక్షేమం కోసం నూరు కోట్ల రూపాయలతో తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. పలుమార్లు ఈ ట్రస్ట్ భేటీ అయి న్యాయవాదుల సంక్షేమం

కోసం ఏం చేస్తే బాగుంటుందని సమగ్రంగా చర్చించి, కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. న్యాయవాదుల సంక్షేమం కోసం వివిధ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగింది. గ్రూప్ మెడికల్ పాలసీ వల్ల న్యాయవాదితోపాటు వారి కుటుంబసభ్యులకు భర్త లేదా భార్య, ఇద్దరు పిల్లలకు రెండు లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా వర్తింప చేయడం జరుగుతుంది. ప్రమాదంలో ఎవరైనా న్యాయవాది మరణిస్తే ఆ న్యాయవాది కుటుంబసభ్యులకు ప్రమాద బీమా ద్వారా రూ. 10 లక్షలు చెల్లించడం జరుగుతుంది.

బార్ అసోసియేషన్‌లోని సభ్యుల సంఖ్య ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా 98 బార్ అసోసియేషన్‌లకు రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుంది. 270 మంది యువ న్యాయవాదులకు గ్రంథాలయము, కార్యాలయము ఏర్పాటు చేసేందుకు రూ.10 వేలు ఏకమొత్తంగా అందజేస్తున్నాము. అంతేకాకుండా యువ న్యాయవాదులకు నల్సార్ విశ్వవిద్యాలయంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. న్యాయవాదుల సంక్షేమం కోసం ఇప్పటివరకు రూ.81,01,21,159 ఖర్చు చేయడం జరిగింది.

కోవిడ్ కష్టకాలంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విపత్కర పరిస్థితిలో ఉపాధి లేక ఇబ్బందిపడుతున్న న్యాయవాదులను ఆదుకోవాలన్న ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.25 కోట్లు న్యాయశాఖ ద్వారా తెలంగాణ న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్‌కు మంజూరు చేయడం జరిగింది. గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగారి సలహా, సూచనల మేరకు ట్రస్ట్ ఛైర్మన్ అడ్వకేట్ జనరల్‌గారు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి గారు, న్యాయశాఖ కార్యదర్శుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రబార్ కౌన్సిల్ సహకారంతో 14,886 మంది న్యాయవాదులకు ఒక్కొక్కరికి రూ.16,000 చొప్పున, 1,054 గుమస్తాలకు ఒక్కొక్కరికి రూ.8,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. దీని కోసం ఇప్పటివరకు రూ.24.71 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ శాఖ లక్ష్యాలు నెరవేరేవిధంగా, తగినంత బడ్జెట్ ఉండే విధంగా నిర్వహణ పద్దు కింద రూ.990,29,65,000, ప్రగతి పద్దు కింద రూ.424,01,43,000 మొత్తం రూ.1414,31,08,000 ప్రతిపాదించడమైంది. గౌరవ శాసనసభ్యులు ఇచ్చిన క్లారిఫికేషన్లు వాటికి జవాబు చెప్పిన తర్వాత ఇంకా ఏమైనా క్లారిఫికేషన్లు అడగాలని కోరుతున్నాను.

41 సీఆర్‌పీసీ ఇది దుర్వినియోగమువుతుందని గౌరవ సభ్యులు శ్రీధర్ బాబుగారు చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం ఏడు సంవత్సరాల కఠిన శిక్ష ఉండే వారికి పోలీసుల ద్వారా మనం బెయిల్ ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశాలతో అది నడుస్తుంది. దానిని ఖచ్చితంగా పాటించే విధంగా, ఈ చట్టం దుర్వినియోగం కాకుండా తప్పకుండా చూడడం జరుగుతుంది. ఏమైనా సవరణలు అవసరమైతే హైకోర్టు హోం శాఖ వారికి సలహాలు, సూచనలు కూడా ఇస్తాము.

శ్రీధర్‌బాబు గారు 80 ప్రత్యేకకోర్టులు కావాలని చెప్పారు, ఇప్పటివరకు దాంట్లో 60 కోర్టులు ఏర్పాటు చేయడం జరిగిందని సభాముఖంగా తెలియజేయడం జరుగుతుంది. భట్టి విక్రమార్క గారు జూనియర్ సివిల్ కోర్టు మధిరలో వెటర్నరీ ఆసుపత్రిలో నడుస్తుందని చెప్పారు. కొత్త భవన నిర్మాణం చేపట్టే ఉద్దేశ్యంతో హైకోర్టు సూచన మేరకు కలెక్టరు గారు ఈ కోర్టును తాత్కాలికంగా వెటర్నరీ ఆసుపత్రికి మార్చడం జరిగింది. ప్రస్తుతం రూ.21.6 కోట్లతో రెండు కోర్టు భవనాల నిర్మాణానికి హైకోర్టు కమిటీ ఆమోదించింది. డిపిఆర్ తయారు చేయడానికి ఆర్ అండ్ బి డిపార్టుమెంటుకు కూడా పంపడం జరిగింది. త్వరలోనే తదుపరి ప్రక్రియ కొనసాగుతుంది. తొందర్లోనే టెండర్లు పిలిచి బిల్డింగ్ నిర్మాణం కూడా మొదలు పెట్టడం జరుగుతుంది.

అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్‌ను బార్ కౌన్సిల్‌కు అప్పగించాలని శ్రీధర్ బాబుగారు చెప్పారు. దానికి గౌరవ ముఖ్యమంత్రిగారు అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ సీనియర్ అధికారులతో స్పెషల్ చీఫ్ సెక్రటరీగారు, ఫైనాన్స్ చీఫ్ సెక్రటరీగారు, లా సెక్రటరీ గారు, అడ్వకేట్ జనరల్‌గారి ఆధ్వర్యంలో కమిటీ వేసి ఈ నూరు కోట్లకు వచ్చిన వడ్డీతో అన్ని రకాలుగా సహాయం అందిస్తున్నారు, సక్రమంగా నడుస్తుంది కాబట్టి ఈ బార్

కౌన్సిల్ ప్రస్తుతం అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ నిర్వహిస్తుంది. రెండు వేరు వేరుగా ఉన్నాయి గనుక దానిని దీంట్లో కలపడానికి అవకాశం లేదు. అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ బాగా పని చేస్తుంది కాబట్టి వాళ్లు చేసే కార్యక్రమాలు చేస్తున్నారు. 2019 తర్వాత నమోదైన అడ్వకేట్లను ట్రస్ట్ పరిధిలోకి తేవడంలేదని చెప్పారు. వారిని ట్రస్ట్ పరిధిలోకి తీసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

అక్బరుద్దీన్ ఓవైసీగారు సిటీ సివిల్ కోర్టు మరియు క్రిమినల్ న్యాయ స్థానాలకు న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది ఖాళీలను త్వరగా భర్తీ చేయమని కోరడం జరిగింది. ఇదివరకే 3,347 పోస్టులను కోర్టు మంజూరు చేసింది. 1,783 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. మొత్తంగా ఈ బడ్జెట్‌లో ఇవన్నీ కూడా మంజూరు అయ్యాయని తెలియజేస్తున్నాను.

అక్బరుద్దీన్ ఓవైసీగారు జూ పార్కును కలిసి విజిట్ చేద్దామని చెప్పారు. తప్పకుండా

آئندہ دس دن کے بعد ہم زو پارک جائیں گے۔ اسی طرح آپ نے ڈیئر پارک کا دورہ کرنے کے لئے بھی کہا۔ ہم ان دونوں مقامات کا دورہ کرنے کی کوشش کریں گے۔

దేవాలయాలకు ఇచ్చిన ఎన్నో విషయాలు ఉన్నాయి, వాటి ప్రస్తావన బడ్జెట్ స్పీచ్‌లో చెప్పడం జరిగింది. బాన్సువాడ నియోజకవర్గం బిరుకుర్ గ్రామంలో తిమ్మాపూర్ వద్ద వెంకటేశ్వర స్వామి ఆలయం TTD తెలంగాణ తిరుపతి దేవస్థానం దాని పేరు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇప్పటికే రూ.50 కోట్లు కేటాయించారు. మన గౌరవ శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డిగారి కోరిక మేరకు ముఖ్యమంత్రిగారు రూ.50 కోట్లు కేటాయించి ఆలయ నిర్మాణం, వసతి గదులు అన్నీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది. మేము కూడా ప్రత్యక్షంగా వెళ్లి చూడడం జరిగింది. ముఖ్యమంత్రిగారే వచ్చి స్వయంగా ప్రారంభించారు. నిజంగా అందరూ చూడవలసిన ఆలయం, కొండపైన ఉంటుంది. దానిని అందరూ, గౌరవ శాసనసభ్యులు కూడా సమయం ఉంటే అక్కడికి వెళ్లి చూడవలసిందిగా కోరుతూ, చెరువు సుందరీకరణ చేయడం జరిగిందని మీ అందరికీ ఈ సభలో తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ఇప్పటి వరకు చెప్పిన దాంట్లో అన్నీ కవర్ అయ్యాయి కాబట్టి ఇంకా ఏమైనా కట్ మోషన్స్ ఉంటే విత్ డ్రా చేసుకొని ఈ పద్దులను ఆమోదించాలని నేను కోరుతున్నాను.

7.50 రా. **శ్రీ వై. అంజయ్య** :- అధ్యక్షా, గౌరవ ముఖ్య మంత్రిగారు ఎన్నో దేవాలయాలను నిర్మాణం చేయించి అభివృద్ధి చేస్తున్నందున అందులో భాగంగా షాద్‌నగర్ నియోజకవర్గంలో రాయకల్ రామలింగేశ్వర స్వామి, ఎలికట్ట భవాని మాత ఆలయాలు చాలా ప్రసిద్ధి గాంచినవి. వేములవాడ రాజరాజేశ్వరి దేవాలయాన్ని దక్షిణ కాశీ అని అంటారు. అదే విధంగా మా ప్రాంతంలో ఉన్న రాయకల్ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని దక్షిణ కాశీగా మా ప్రాంత ప్రజలు పిలుచుకుంటున్నారు. శివరాత్రి పర్వదినంనాడు వేల సంఖ్యలో భక్తులు ఆ ఆలయానికి రావడం వలన ఇబ్బంది అవుతున్నది కాబట్టి ఆ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఒక చిన్న విషయమేమంటే, గ్రామీణ ప్రాంతాలలో ఈ మధ్యన ఆధ్యాత్మికత ఎక్కువైంది. పూజ చేసే సాంప్రదాయం వచ్చినందున చిన్న దేవాలయాలను కూడా పెద్ద దేవాలయాలుగా చేసుకుని శివస్వాములు ఎవరైనా అక్కడ ఉండటానికి రాత్రి పూట విద్యుత్తు అవసరం ఉన్నందున కరెంటు కనెక్షన్ తీసుకుంటే, దానిని కమర్షియల్ కనెక్షన్‌గా పరిగణిస్తున్నారు. బిజినెస్ చేసే వాళ్లకు కమర్షియల్ కనెక్షన్ ఇస్తే పర్వాలేదు కానీ, ఆ దేవాలయాలకు డొమెస్టిక్ విద్యుత్తుగా పరిగణించాలని మీ ద్వారా విద్యుత్తు శాఖ మంత్రిగారికి తెలియజేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో కమర్షియల్ విద్యుత్తు కనెక్షన్లు ఇస్తే చాలా ఇబ్బందవుతుంది.

నా నియోజకవర్గంలోని బుగ్గోనుగూడ, రంగంపల్లిలోని ఎలికట్ట గ్రామంలో గతంలో పట్టేదారుల దగ్గర టెనెంట్‌దారులు ఉండి ఆ భూములు పూర్వం నుంచి వాళ్లే దున్నుకుంటున్నారు. కొన్ని డబ్బులు కూడా ఇచ్చారు. ఆ

పట్టేదారు ఈ మధ్య ఆ భూమిని ఎండోమెంట్ శాఖకు అప్పగించారు. శ్రీ రామచంద్ర దేవాలయ భూమిలో వాళ్లు ఇళ్లు కట్టుకొని అన్ని సౌకర్యాలు ఏర్పచుకున్న తర్వాత ఎండోమెంట్‌కు దానం ఇచ్చారు. అన్నీ క్లియర్‌గా ఉంటేనే ఎండోమెంట్ వాళ్లు దానం తీసుకోవాలి. వాళ్ల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఏమి చేస్తారో ఆలోచన చేయమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ ఇండ్లు ఉన్నందున ఏ విధంగా చేస్తే బాగుంటుందో గౌరవ మంత్రిగారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను. షాద్‌నగర్ కోర్టులో పనిభారం ఎక్కువైంది. పరిష్కరించాల్సిన కేసులు చాలా ఉన్నందున దానిని అప్‌గ్రేడ్ చేసే అవకాశం ఉందా అని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జాజల సురేందర్:- అధ్యక్షా, ఇందాక మంత్రిగారు చెప్పినట్లు కామారెడ్డి జిల్లాలోని తిమ్మాపూర్‌లో తెలంగాణలోనే ఒక మంచి దేవాలయాన్ని నిర్మించారు. ఆ దేవాలయం తెలంగాణ తిరుపతిగా పేరుగాంచింది. అదేవిధంగా నా నియోజకవర్గంలో ఉన్న కాలభైరవస్వామి దేవాలయం.. కాశీలో కాలభైరవస్వామి దేవాలయం ఉన్నది. ఆ తర్వాత ఇసన్నపల్లి రామారెడ్డిలో ఉన్నది. ఈ దేవాలయానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి చేయాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. నాగిరెడ్డిపేట మండలంలో ఉన్న త్రిలింగేశ్వర స్వామి దేవాలయానికి నిధులు కేటాయించాలని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయి. కొన్ని దేవాలయాలు పునర్నిర్మాణం జరిగి భక్తుల రద్దీ కూడా పెరుగుతున్నది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, మధిరలో న్యాయస్థానాలకు సంబంధించిన భవన నిర్మాణాల కోసం నిర్ణయం తీసుకున్నందుకు తమరికి, మంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దేవాదాయ శాఖకు సంబంధించి మీ ద్వారా రెండు పురాతన దేవాలయాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నిధుల కేటాయింపులలో వెసులబాటు పెద్దఎత్తున్న చేయాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. ఉదాహరణకు గంధసిరి గ్రామం, ముదిగొండ మండలంలో చాలా పురాతనమైన శివాలయం ఉన్నది. దానికి సంబంధించి ఇప్పటికే ఒక రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. దయచేసి ఇటువంటి దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం దృష్టి సారించి వాటిని అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించవల్సిందిగా కోరుతున్నాను. వల్లాపురం గ్రామంలో ఉన్న దేవాలయం చాలా పురాతనమైనది, చాలా ప్రసిద్ధి చెందింది. అక్కడ ధూప, దీప, నైవేద్యానికి నిధులు పెద్దఎత్తున కేటాయించాల్సిందిగా కోరుతున్నాను. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దేవాలయాలలో పనిచేసే అయ్యగార్ల జీతాలను పెంచితే బాగుంటుందని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఫారెస్ట్ భవనం చుట్టూ ట్రెంచ్ కొడుతున్నారు. వాళ్ల భూములకు ట్రెంచ్ కొట్టుకోవచ్చు కానీ, కొన్ని ప్రాంతాలలో ఈ అటవీ భూమిలోంచే అక్కడున్న రైతుల పట్టా భూములలోకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంటుంది. వాళ్ల భూములలోకి పోవడానికి ఈ ట్రెంచ్ కొట్టడం వల్ల ట్రాక్టర్లు కానీ, అరకలు తీసుకొని పోవడానికి ఇబ్బందిగా ఉంది. అటువంటి పరిస్థితులు ఎక్కడైనా ఉత్పన్నమయితే అడవికి ఇబ్బంది లేకుండా వాళ్ల పట్టాభూమిలో నుంచి పోవడానికి వెసులుబాటు కల్పించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎర్రిపాలెం మండలంలో ఒక రైతు తన పొలంలోకి ట్రాక్టర్ తీసుకొని పోవడానికి ట్రెంచ్ అడ్డంగా ఉందని కొంత మట్టి పూడ్చి ట్రాక్టర్ వెళ్లినందుకు లక్షా నలభై వేల రూపాయలు పెనాల్టీ వేశారు. వారు అడవిలో దున్నలేదు, అటవీ ప్రాంతాన్ని ఆక్రమించుకోలేదు. కేవలం అందులోంచి వెళ్లినందుకే అంత పెనాల్టీ వేస్తే రైతులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. దయచేసి ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మా పార్టీ సభ్యులు పొడెం వీరయ్యగారు సభలో లేరు వారు భద్రాచలం దేవస్థానానికి సంబంధించి ప్రత్యేకంగా కోరమన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఆ దేవాలయం అభివృద్ధి గురించి చాలా హామీలు ఇచ్చారు.

భద్రాచలం రాములవారి దేవాలయం చాలా ప్రసిద్ధి చెందినదనేది మనందరికి తెలిసిందే. ఆ దేవాలయానికి సంబంధించిన నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ :- అధ్యక్షా, హుజురాబాద్ నియోజకవర్గంలో ఇల్లంతకుంట దేవస్థానం, కమలాపూర్ దేవస్థానం రెండు పురాతనమైన గొప్ప దేవాలయాలు. కొంతమేరకు దాతల ద్వారా ఆ దేవాలయాలను అభివృద్ధి చేసినప్పటికీ, ఇంకా అసంపూర్తిగా మిగిలి ఉన్న పనిని వెంటనే పూర్తి చేయించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ధూప,దీప, నైవేద్యం విషయంలో నాలుగు నెలలు, ఐదు నెలలకొకసారి జీతాలు వస్తున్నాయని, ఆ నిధులు కూడా కుంకుమ, అర్చనకు సరిపోవడం లేదు. కాబట్టి పెరిగిన ధరలకు అనుగుణంగా జీతభత్యాలను పెంచాలనే డిమాండ్ ఉన్నందున ఈ విషయాన్ని మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను. గౌరవ సభ్యులు అంజయ్యగారు చెప్పినట్లుగా చాలా చోట్ల సుమారు 60, 70 ఏండ్ల క్రితం ఉన్న భూములను ఇప్పుడొచ్చి ఆ భూములు దేవాలయ భూములని అనవచ్చు కానీ దాని వల్ల ఉత్పన్నమైన పరిస్థితులు ఏమిటి? వెన్వెంటనే అసెస్‌చేసి దానికి ఒక పరిష్కార మార్గాన్ని చూపాల్సిన బాధ్యత ఉన్నది. ఎందుకంటే మా దగ్గర ఉన్న దేవాలయం గురించి తమరికి తెలుసు. 70, 80 ఏండ్ల క్రితం ఉన్న భూముల విషయంలో పిల్లల పెళ్లిళ్లు చేయడానికి అమ్ముకోలేకపోతున్నారు. దేవాలయం భూములని నిర్ధారిస్తే తీసుకోండి. కానీ అలా కాని పక్షంలో అలాగే ఆ భూములు ఉండడం వల్ల బ్రోకర్లు 20 శాతం, 30శాతంకి కొనుక్కోవడం వల్ల నిజమైన రైతులు నష్టపోయే ప్రమాదం ఉన్నందున దయచేసి ఈ విషయంలో మంత్రిగారు తక్షణమే కమిటీ వేసి తేల్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కోరుకంటి చందర్ :- అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ముందుగా తమరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. న్యాయశాఖ మరియు ఫారెస్ట్, దేవాదాయశాఖలకు సంబంధించి మంత్రిగారికి తమరి ద్వారా విజ్ఞప్తి ఏమిటంటే జనగాంలో త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఉన్నది. ఆ ఆలయం చాలా పురాతనమైనది. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయడం మూలంగా ఆ ఆలయం పక్కనే గోదావరి నది ఉంటుంది. ఆ ఆలయాన్ని అభివృద్ధి చేయడం కోసం నిధులు కేటాయించి ప్రత్యేకమైన చర్య తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని విజ్ఞప్తి చేస్తున్నాను. కుందనంపల్లిలో ఫారెస్ట్ శాఖ ద్వారా ప్రత్యేకంగా పార్క్‌ను ఏర్పాటు చేసి దానికి కొంత నిధులు కూడా కేటాయించారు. దాని నిర్వహణకు సంబంధించి ప్రైవేటు వాళ్లకు ఇస్తే బాగుంటుంది. దాని నిర్వహణ సరిగా లేదు. మన రాష్ట్రంలో ప్రత్యేకంగా ఈ మధ్య కాలంలో న్యాయశాఖ నుండి కోర్టు భవనాన్ని నిర్మాణం చేసినందుకు మంత్రిగారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ రమావత్ రవీంద్ర కుమార్ :- అధ్యక్షా, దేవరకొండ నియోజకవర్గం, దేవరకొండ మండలంలోని ముదిగొండ గ్రామానికి సంబంధించి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం కొన్ని వందల సంవత్సరాల క్రితం నిర్మాణం చేసిన, చరిత్ర కలిగిన ఆలయం ఉన్నది. ఆ ఆలయం శిథిలావస్థకు చేరింది. ఆ ఆలయాన్ని పునర్నిర్మాణం చేయడానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

8.00 రా. అధ్యక్షా, ఈ ధూప,దీప, నైవేద్యానికి సంబంధించి అనేక గిరిజన తాండాల్లో, గూడాల్లో మా గిరిజన ఆలయాలు, మా జాతికి సంబంధించిన ఆలయాలు చాలా ఉన్నాయి. ఆ ఆలయాల గిరిజన పూజారులకు ఈ ధూప, దీప, నైవేద్య కార్యక్రమాన్ని వారికి వర్తింపజేసేట్లుగా చూడాలని తమరిద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను. అధ్యక్షా, దేవరకొండ నియోజకవర్గంలో మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఉంది. అది నల్లగొండ జిల్లాకు చాలా దూరంగా ఉంటుంది. ఆ మున్సిఫ్ కోర్టుని సబ్‌కోర్టుగా మార్చమని గతంలో చాలాసార్లు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. కాబట్టి, ఆ మున్సిఫ్ కోర్టుని సబ్‌కోర్టుగా మార్చాలని కోరుతూ, తమరికి జన్మదిన శుభాకాంక్షలు.

శ్రీ నోముల భగత్ :- అధ్యక్షా, నా బైఎలక్షన్ తరువాత, గౌరవ ముఖ్యమంత్రి గారు భూముల సమస్య తీరుస్తామని చెప్పారు. అందులో దాదాపు 60శాతం సమస్యలు తీరాయి. మిగతా 40శాతం సమస్యలు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించినట్లుగా ఈ ఫిబ్రవరి చివరికల్లా తీరుతాయి. తిరుమలగిరి మండలంలో మూల తాండ అని ఒక గ్రామం ఉంటుంది. ఈ గ్రామం మండలానికి చాలా దూరంలో ఉంటుంది. ఆ గ్రామానికి వెళ్లాలంటే మధ్యలో కొంత అటవీ ప్రాంతాన్ని దాటి వెళ్లాల్సి ఉంటుంది. దానివల్ల ఆ గ్రామానికి సిసి రోడ్డు గానీ, బిటి రోడ్డు గానీ వేయాలంటే అటవీ శాఖ వారు అనుమతించడం లేదు. వారు అనుమతించకపోవడం వల్ల ఆరు కిలోమీటర్ల ప్రయాణించాల్సిన చోట, 26కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తుంది. కాబట్టి, ఆ గ్రామానికి సిసి రోడ్డు వేసుకునేట్లుగా అటవీ శాఖ నుండి అనుమతులు ఇప్పించాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

అలాగే ఈ అటవీ ప్రాంతంలో మెయిన్ రోడ్డు మీద ఉన్న సమ్మక్క-సారలమ్మ దేవాలయంలో పబ్లిక్ పూజలు చేస్తుంటారు. కానీ, ఈ అటవీ అధికారులు మెయిన్ రోడ్డు మీద ఉన్నటువంటి సమ్మక్క-సారలమ్మకు పబ్లిక్ పూజలు చేయకుండా ట్రెంచ్ వేస్తున్నారు. కాబట్టి, పబ్లిక్ ఈ సమ్మక్క-సారలమ్మకు పూజలు జరుపుకునేట్లుగా అనుమతించేట్లుగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ ఎ.ఇంద్రకరణ్ రెడ్డి :- అధ్యక్షా, క్లారిఫికేషన్స్‌లో భాగంగా గౌరవ శాసనసభ్యులు, షాద్‌నగర్ శాసనసభ్యులు శ్రీ అంజయ్య గారు రామలింగేశ్వర స్వామి దేవాలయం గురించి ప్రస్తావించారు. ఆ దేవాలయానికి విద్యుత్‌ను కమర్షియల్ టారిఫ్ కింద ఇస్తున్నారు. దానిని డొమెస్టిక్ టారిఫ్ కింద ఇవ్వాలని కోరారు. కమిషనర్ ద్వారా సంబంధిత డిపార్ట్‌మెంట్ అధికారులతో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించే విధంగా చూస్తాం. అదేవిధంగా షాద్‌నగర్ కోర్టు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దానిపై త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. కోర్టుల upgradation చేయాలంటే హైకోర్టులో దానికి ఒక కమిటీ ఉంటుంది. కాబట్టి, హైకోర్టు నిర్ణయం మేరకే కోర్టుల upgradation జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. శాసనసభ్యులు శ్రీ సురేందర్ గారు కాలభైరవ దేవాలయం అభివృద్ధి గురించి ప్రస్తావించారు. ప్రతిపాదనలు వచ్చినట్లయితే ఖచ్చితంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటాము.

తెలంగాణ రాకముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేవాలయాల అభివృద్ధి కొరకు 33శాతం కంట్రిబ్యూషన్ మార్జిన్ మనీ కట్టేవారం. దానిని ఇప్పుడు 20శాతానికి కుదించడం జరిగింది. నిధుల కేటాయింపు కూడా రూ.50 లక్షల లిమిట్ పెట్టుకున్నాం. ఆ లిమిట్‌లో చాలా దేవాలయాల నిర్మాణం చేయడం జరుగుతుంది. ఇలా ఎన్నో గ్రామాల్లో దేవాలయాలు నిర్మించుకోవడం జరుగుతోంది. అటువంటి ప్రతిపాదనలు తీసుకువస్తే దేవాదాయ శాఖ ద్వారా వెంటనే మంజూరు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు సిజిఎఫ్ గురించి ప్రస్తావించారు. వల్లాపురం దేవాలయం గానీ,గంధసిరి శివాలయం ఇతరత్రా దేవాలయాలేమైనా వాటికి సిజిఎఫ్ ప్రతిపాదనలు పంపిస్తే వాటికి కూడా ఈ 20శాతం కాంట్రిబ్యూషన్‌తో మంజూరు ఇవ్వడానికి మా శాఖ సిద్ధంగా ఉంది. ఈ ధూప, దీప, నైవేద్యం కింద తెలంగాణ రాకముందు రూ.2,500/- ఉంటుండేది. గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో దానిని రూ.6,000/-కు పెంచి దాదాపు 6,000 దేవాలయాలకు ఇవ్వడం జరుగుతుంది. ఈ ధూప, దీప, నైవేద్యం కొరకు Assistant Commissioner, Endowment ద్వారా ప్రతిపాదనలు పంపించినట్లయితే ఒక్కొక్క గౌరవ శాసనసభ్యుడికి 20 దేవాలయాల వరకు స్వీకరిస్తామని చెప్పాం. కొందరు ప్రతిపాదనలు కూడా పంపించడం జరిగింది. వాటికి రిజిస్ట్రేషన్ లాంటి అర్హతలు కలిగి ఉన్నాయా? లేదా అని చూసి ఇవ్వగలుగుతాం. ఒకవేళ రిజిస్ట్రేషన్ లేకుంటే మేము ఇవ్వలేము. నిధులను కూడా

వెంటనే మంజూరు చేయడం జరుగుతుంది. ఈ ధూప, దీప, నైవేద్యం కింద ఇచ్చే మొత్తాన్ని ప్రతినెల సమయానికే చెల్లిస్తున్నాం, ఎప్పుడైనా ఒకవేళ ఆలస్యమైతే ఒక పదిహేను రోజులు ఆలస్యం అవుతుంది తప్ప, అంతకంటె ఎక్కువ ఎక్కడ కూడా ఆలస్యం కావడం లేదు.

సభ్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు ఇల్లంతకుంట దేవాలయం గురించి అడిగారు. ప్రతిపాదనలు వచ్చినట్లయితే తప్పకుండా ఇవ్వడానికి ఏమీ అభ్యంతరం లేదు. కోరుకంటి చందర్ గారు కూడా అదే ధూప,దీప, నైవేద్యం గురించి ప్రస్తావించారు. అందరికీ ఇవే వర్తిస్తాయి. రవీందర్ గారు దేవరకొండలోని దేవాలయాల గురించి ప్రస్తావించారు. వాటిని కూడా తప్పకుండా పరిశీలిస్తాం. వారు ప్రస్తావించిన సబ్‌కోర్టు upgradation అంశం కూడా హైకోర్టు కమిటీ నిర్ణయం తీసుకోవాల్సిందే. అదనంగా అడుగుతున్నారు కాబట్టి, దానికి సంబంధించిన ప్రతిపాదనలు పంపి అక్కడినుండి(హైకోర్టు) నుండి ప్రయత్నం చేయడం జరుగుతుంది. గిరిజన పూజారులకు కూడా గతంలో ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కూడా సేవాలాల్ మహారాజ్ దేవాలయాలకు గానీ, జగదాంబ మాతా దేవాలయాలకు గానీ, అదేవిధంగా విశ్వకర్మలకు గానీ ఇందులో కొన్నింటికి ధూప, దీప, నైవేద్యాలకు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. భగత్ గారు అటవీ ప్రాంత రోడ్ల గురించి ప్రస్తావించడం జరిగింది. ప్రతిపాదనలు వచ్చినటువంటి చాలా వాటికి ఇప్పటికే అటవీ శాఖ అంగీకరించడం జరిగింది. ప్రతిపాదనలు లోకల్ అటవీ శాఖ అధికారి ద్వారా ప్రభుత్వానికి పంపించినట్లయితే మేము ఆమోదించడానికి ఉంటుంది. ఒక హెక్టార్ వరకు మనం ఇవ్వవచ్చు. కాబట్టి, గౌరవ సభ్యులు అడిగిన క్లారిఫికేషన్స్‌కి సమాధానం వచ్చినట్లుగా తెలియజేస్తూ పద్దులను ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- గౌరవ సభ్యులకు మనవి. ఇంకా నాలుగు డిమాండ్స్, ఒక బిల్లు ఉంది. ఇద్దరు మంత్రులు మాట్లాడాల్సి ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకొని గౌరవ సభ్యులు, మంత్రులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. I request the Minister for Energy to give reply to the Demands for Grants of Energy Department.

శ్రీ జి. జగదీష్ రెడ్డి(సూర్యాపేట) :- ధన్యవాదాలు అధ్యక్షా. ఎనర్జీ పద్దుపైన జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు శ్రీ బిగాల గణేష్ గారు, సతీష్ గారు, శ్రీధర్‌బాబు గారు, అక్బరుద్దీన్ ఓవైసి గారు, నరేందర్ గారు మరియు రాజేందర్ గారు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పద్దుపై మాట్లాడేముందు సభకి మంచి వార్త చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పీక్ డిమాండ్ ఈరోజు అత్యధికంగా నమోదు అయింది. గత సంవత్సరం మార్చి, 29 నాడు ఏదైతే 14,166 మెగావాట్లు నమోదు అయిందో, ఈరోజు దానిని అధిగమించి 14,169మెగావాట్లు నమోదు అయింది. అందుకు ఈరోజు మధ్యాహ్నం నుండి పూర్తిస్థాయిలో విద్యుత్‌ను ఇవ్వడం జరిగింది. 14,169మెగావాట్ల కంటే పైన సప్లై ఇచ్చినప్పుడు మాత్రమే ఇది మనకు తెలుస్తుంది. దీనిని బట్టి తెలంగాణ రాష్ట్రవిద్యుత్ సంస్థల యొక్క పనితీరు వాటి విజయం అన్ని కూడా ఈ ఒక్కదాంట్లోనే గౌరవ సభ్యులందరికీ కూడా అర్థం అయిందని చెప్పి నేను భావిస్తున్నాను. విద్యుత్ రంగ విజయాల గురించి పదే, పదే వల్లించుకోవాల్సిన అవసరం లేదని నేను కూడా భావిస్తున్నాను. ఈ అంశం అనేక సందర్భాల్లో కూడా చర్చకు వస్తుంది. అయినప్పటికీ కూడా పద్దు మీద మాట్లాడుతున్నప్పుడు ఒక ఐదారు నిమిషాలు దానికి సంబంధించిన విషయాలు కూడా ప్రస్తావించుకోవడం సరైన సందర్భమని నేను భావిస్తున్నాను.

Per capita consumption ను బట్టే మన అభివృద్ధి ఎట్లా ఉందనేది మనం చెప్పవచ్చు. Per capita consumption ఇప్పుడు 2,126 యూనిట్లు. ఇది all India consumption 1255తో పోలిస్తే దాదాపుగా 60, 70శాతానికి పైగా మనము ఎక్కువగా ఉన్నామన్న విషయాన్ని సభకు తెలియజేస్తున్నాను. 2014లో పోలిస్తే కూడా, 2014లో 1356 యూనిట్లు ఉండేది Telangana per capita consumption. దానిని బట్టి కూడా ఎంతగా

విద్యుత్ రంగ సేవలు విస్తరించాయనే విషయం మనందరికీ అర్థం అవుతుంది.

ఇక 24 గంటల విద్యుత్ గురించి గత ఐదు సంవత్సరాలుగా భారతదేశంలో ఏ రాష్ట్రం చేయనటువంటి అద్భుతమైన విజయాన్ని సాధించింది కేసిఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ విద్యుత్ రంగం అనే విషయాన్ని నేను సగర్వంగా తెలియజేస్తున్నాను. అయితే దానికి సంబంధించిన చిన్న, చిన్న అంతరాయాలు, అపోహలు ఉండేవి నిన్న, ఇవాళ.

8.10 రా. వారి ఆశల మీద నీళ్ళు చల్లినట్టయింది. ఈరోజు నుండి ఏ చిన్న అంతరాయం లేకుండా మళ్ళీ 24 గంటల విద్యుత్ పునరుద్ధరించబడింది. ఎక్కడా కూడా సమస్య లేదు. దానికి సంబంధించిన వివరాలు నేను మున్ముందు చెపుతాను. సాధించిన విజయాలు సభలో రికార్డు కావడం అవసరం కాబట్టి మరొక్కసారి అవి ప్రస్తావిస్తున్నాను అధ్యక్షా. మన తెలంగాణ కాంట్రాక్టడ్ కెపాసిటీ 2014వ సంవత్సరంలో 7778 మెగావాట్లు ఉంటే, ఈరోజు 18460 మెగావాట్లు ఉంది. దీనికి ఈ మధ్య కాలంలో పెరిగిన సోలార్ విద్యుత్‌ను యాడ్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. వాస్తవానికి ఇంకొక నెలరోజుల తరువాత యాడ్ కావలసిన మెగా యూనిట్లు గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యల వల్ల, వ్యవసాయ రంగంపైన ప్రజలకు పెరిగిన విశ్వాసం, పెరిగిన భూగర్భ జలాలు, ఎటువంటి ఆటంకం లేకుండా రైతాంగం విద్యుత్ మోటార్లను అమర్చుకోవడానికి ముఖ్యమంత్రిగారు కల్పించిన వీలు, వీటన్నిటివల్ల ఒక నెల ముందుగానే పీక్ డిమాండ్ నమోదైంది. బహుశా దీన్నిబట్టి చూస్తే ఇంకొక వెయ్యి మెగావాట్లకు కూడా డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ఇది ఆనాటి 23 జిల్లాల సమైఖ్య రాష్ట్రంలో అయినపీక్ డిమాండ్‌కంటేకూడా వంద మెగావాట్లు ఇప్పటికే అత్యధికంగా నమోదైంది. అది వెయ్యి మెగావాట్లకు కూడా చేరుకునే అవకాశం ఉంది. వెయ్యి మెగావాట్లకు చేరుకున్నా ఎటువంటి అంతరాయం లేకుండా అన్ని రంగాల వినియోగదారులకి నాణ్యమైన 24 గంటల విద్యుత్‌ని అందిస్తాము. గౌరవ ముఖ్యమంత్రిగారి ఆశీస్సులతో రైతాంగానికి కూడా 24 గంటల విద్యుత్‌ను అందిస్తామనే విషయాన్ని కూడా మరొకసారి నేను సభకు తెలియజేస్తున్నాను. ఇది సాధించడానికి మన విద్యుత్‌రంగంలో ఉన్న ఉద్యోగస్తులు, సి.ఎం.డిలు అందులో పనిచేస్తున్న లైన్‌మెన్ నుంచీ, సబ్‌స్టేషన్ ఆపరేటర్ వరకూ ప్రతిఒక్కరి కృషి ఉంది. నష్టాలను తగ్గించడానికి కొత్తగా విస్తరిస్తున్న ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఇవ్వడానికి మారుమూల గిరిజన తండాలకు, గూడెంలకు, బస్తీలకు ప్రతి చివరి మనిషికి కూడా విద్యుత్‌ను అందించడానికి మనం చేసిన కృషి, ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు దానిపైన సమీక్షలు చేస్తూ వారిస్తున్న దిశానిర్దేశంలో మనం ఈ విజయాలను సాధించుకున్నాము. ట్రాన్స్‌మిషన్ లాసెస్ విషయంలో కూడా దేశ సగటు కంటే మనం చాలా మంచి స్థానంలో ఉన్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ట్రాన్స్‌మిషన్ లాసెస్‌ను 2.47 శాతానికి తగ్గించాము అనే విషయాన్ని కూడా మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈరోజు 18,000 మెగావాట్ల వరకు డిమాండు వచ్చినా సరే సరఫరాకి ఎటువంటి ఆటంకం లేకుండా అన్నీ ఏర్పాట్లు చేసుకున్నాము. వాటికి కావలసిన 400కెవి, 220 కెవి,133 కెవి, 33/11 కెవి సబ్ స్టేషన్లు కావచ్చు, లైన్లు కావచ్చు దాదాపు 38,328 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఈ వ్యవస్థను 18,000 మెగావాట్ల డిమాండు కూడా సప్లై చేయడానికి ఏ ఇబ్బందీ లేకుండా చేసుకున్నాము. దీనికి గౌరవ ముఖ్యమంత్రిగారు సబ్సిడీని ఇచ్చి ప్రోత్సహిస్తూ విద్యుత్ సంస్థలకు ఎక్కడా కూడా ఆటంకం లేకుండా గత సంవత్సరంలో దాదాపు 10,600 కోట్ల రూపాయలకు పైగా సబ్సిడీ రూపంలో అందించి, సంస్థలకు ప్రోత్సాహం ఇస్తున్న విషయం కూడా సభలో ఉన్న శాసనసభ్యులకు తెలుసు. వారి అనుమతితోనే గత సంవత్సరం చేయడం జరిగింది అధ్యక్షా. ఇప్పటివరకు కన్జంప్షన్ విషయంలో, పర్‌కేపిటా కన్జంప్షన్, కాంట్రాక్టెడ్ కెపాసిటీ విషయం గురించి మనం మాట్లాడుకున్నాము. 400 కెవి సబ్‌స్టేషన్లు, లైన్లు కూడా వేశాము

కాబట్టి ఈరోజు కరెంటు సప్లై చేయగలుగుతున్నాము. అందులో సందేహం లేదు. ఇది తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయం. దేశం అంతా ఈరోజు కేసీఆర్ వైపు చూస్తున్నదంటే దానికి ప్రధానంగా విద్యుత్ రంగం యొక్క విజయమే. మిగతావాటితోపాటూ వ్యవసాయ రంగంలో కావచ్చు, ఇరిగేషన్‌లో కావచ్చు, సంక్షేమంలో కావచ్చు మిగతా అన్నిటితోపాటుగా విద్యుత్‌రంగ విజయం ప్రధానమైనదని మనకు తెలుసు. వాస్తవానికి ఇలా ప్రోగ్రెసివ్‌గా ముందుకు పోతున్న రాష్ట్రాలను చూసినపుడు తండ్రి పాత్రలోనో, తల్లి పాత్రలోనో లేదా పెద్దన్న పాత్రలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని భావిస్తాము. ప్రోత్సహించాల్సిన బాధ్యత కూడా వారిమీద ఉంది. కానీ దురదృష్టవశాత్తూ ఎందుకో మన విషయంలో కేంద్రం పాత్ర తల్లే దెయ్యం అయింది అన్నట్టుగా ఉంది. తల్లే దెయ్యం అయిన పద్ధతుల్లో కేంద్రం పాత్ర ఉంది అధ్యక్షా. గత రెండు సంవత్సరాలుగా దుర దృష్ట వశాత్తూ కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగారు, కేంద్ర ప్రభుత్వ విద్యుత్ శాఖలోని అధికారులు కావచ్చు తెలంగాణ రాష్ట్రాన్ని ఎట్లా చీకట్లోకి నెట్టాలి, ఒక గంటైనా తెలంగాణ రాష్ట్రవిద్యుత్ సంస్థలచేత కోత ప్రకటింపచేయాలి అనే దానికి కంకణం కట్టుకుని పనిచేస్తున్నారు. వారు ఆ పనిలోతప్ప ఇంక వేరే పనిలో లేరు. అనేక రకాల ఆటంకాలు సృష్టిస్తున్నారు. మనకు రావలసిన నిధులను ఆపుతూ, కేంద్రప్రభుత్వం ఏదైనా పథకాలను పెడితే దానిలో చేరాలంటే అసంబద్ధమైన కండిషన్లు పెడుతున్నారు. తెలంగాణా రాష్ట్రంలో కేసీఆర్ గారు రైతులకు దగ్గరైంది విద్యుత్ రంగంతోని, ప్రత్యేకించి 24 గంటల ఉచిత విద్యుత్‌తోని కాబట్టి ఏదో పద్ధతిలో రైతాంగం నుంచి కేసీఆర్ గారిని దూరం చేయాలని ఒక కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారు. ఏ కనెక్షను అయినా మీటరు ఉంటేనే మీకీ పథకం ఇస్తాం, మీటరు ఉంటేనే మీకు ఎఫ్.ఆర్.బి.ఎంలో 0.5 శాతం ఇస్తాం. మీటరు ఉంటేనే మీరు ఈ పథకంలో చేరడానికి అవకాశం ఇస్తాం. ఈ రకంగా అనేక రకాల కండిషన్లు పెట్టారు అధ్యక్షా. వీటికి ఎక్కడా కూడా ముఖ్యమంత్రిగారు తలొగ్గలేదు. నా ప్రాణం పోయినా సరే రైతాంగానికి మీటర్లు పెట్టనీయను అని చెప్పారు. సంవత్సరానికి 6000 కోట్ల రూపాయలు నష్టం వచ్చినా సరే తలొంచలేదు. రైతుల పక్షానే నిలబడి పోరాడుతున్నారు. అవసరమైతే ఇంకో దగ్గర ఖర్చు తగ్గించుకుని, ఎంత డబ్బులైనా నేను ఇస్తాను విద్యుత్ రంగాన్ని కాపాడుకుంటాను తప్ప నేను మాత్రం మీకు లొంగేది లేదు, రైతాంగానికి ఇబ్బంది కలిగించను అనే మాటను ముఖ్యమంత్రిగారు నిలబెట్టుకున్నారు. అంతేకాదు అధ్యక్షా, ఆర్థిక సంస్థలు – తెలంగాణ విద్యుత్ రంగానికి వడ్డీతోని లోన్లు ఇచ్చే ఆర్థిక సంస్థలు అవి కేంద్ర ప్రభుత్వ సంసలైన ఆర్.ఇ.సి కావచ్చు, పి.ఎఫ్.సి కావచ్చు వాస్తవానికి మన సంస్థలు ఆరోగ్యంగా ఉన్నాయి. మన సంస్థల పేమెంటు పైన విశ్వాసం ఉంది. మన సంస్థల పనివిధానం పైన నమ్మకం ఉంది. కాబట్టి అడిగిన వెంటనే ఎంతైనా లోను ఇస్తారు అధ్యక్షా. కానీ వారిని కూడా లోన్లు ఇవ్వకుండా చేశారు. అంతేకాదు దేశానికే ఒక తలమానికంగా ప్రభుత్వరంగ సంస్థల ఆధ్వర్యంలో నాలుగువేల మెగావాట్ల విద్యుత్‌ని ఒకే చోట ఉత్పత్తి చేయగలిగిన అల్ట్రామెగా పవర్‌ప్లాంట్‌ని నల్గొండ జిల్లా, దామరచెర్లలో ముఖ్యమంత్రిగారు ప్రారంభించారు. దానికొరకు లోన్లు ఇస్తామని ముందుకువచ్చి ఒప్పందం చేసుకుని, లోన్లు ఇవ్వడం మొదలుపెట్టి, సగం పని పూర్తయిన తరువాత స్వయంగా కేంద్రమంత్రిగారే కలగజేసుకుని లోన్లు ఇవ్వకండి, ఆపండి అని ఆ ప్రాజెక్టు పనులను ఆపించే ప్రయత్నం చేశారు. చివరికి ఇంకొక కేంద్రలోని పరిశ్రమల శాఖ మంత్రి వారు స్వయంగా విద్యుత్‌శాఖ మంత్రిగారికి ఉత్తరం రాయాల్సిన పరిస్థితి వచ్చింది.

8.20 రా. ఎందుకు అంటే ముఖ్యమంత్రిగారు ఒక అద్భుతమైన దూరదృష్టితో ఈ దేశ ప్రగతి కొరకు ప్రైవేటు వ్యక్తుల నుంచి ఎటువంటి ఒత్తిడులు వచ్చినా లొంగకుండా, ప్రభుత్వ రంగ సంస్థ బి.హెచ్.ఇ.ఎల్ కొంత ఇబ్బందుల్లో పడుతుంది, దాన్ని కూడా కాపాడుకోవలసిన అవసరం ఉంది, అది మన దేశం యొక్క తలమానికమైన సంస్థ, అందులో వేలాదిమంది ఉద్యోగస్తులు పనిచేస్తున్నారని పారదర్శకంగా బి.హెచ్.ఇ.ఎల్ సంస్థకు ఆ పని అప్పగించితే, ప్రభుత్వ రంగసంస్థేకదా, దీనిపై

లక్షలాది మంది కార్మికులు బ్రతుకుతున్నారు అనే సోయి కూడా లేకుండా కేంద్ర విద్యుత్ శాఖామంత్రి ఆ లోన్‌లు ఆపేసి, పనిని ఆపేస్తే, బి.హెచ్.ఇ.ఎల్ వారి ఒత్తిడుల మేరకు పనిచేసింది. కేంద్రమంత్రే స్వయంగా ఉత్తరం రాయడం అనేది దేశ ద్రోహం అవుతుంది. లక్షల మంది కార్మికులను బజారున పడేసినట్టు అవుతుంది. దేశంలో చీకట్లు కమ్ముకునే పరిస్థితి వస్తుంది ఇటువంటి పనులు చేస్తే అని వారు ఆ మాటలను ఉత్తరంలో రాస్తే అప్పుడు అనుమతులు ఇచ్చారు అధ్యక్షా. అంతేకాదు మనం ప్రతి సంవత్సరం, ప్రతి నెల కూడా కన్జ్యూమర్స్ నుంచి డబ్బులు వసూలు చేయడానికి 15 నుంచి 20 రోజులు పడుతుంది కాబట్టి మొదటి వారంలో ఏదో ఒక బ్యాంకు లేదా ఏదో ఒక ఆర్థిక సంస్థ నుంచి లోన్లు తీసుకుని మనకు కావలసిన పనులను చేపించుకుంటాం, మళ్ళీ పేమెంట్లు చేస్తాం. కొన్ని సందర్భాలలో బ్యాంకులు కూడా మనకు మంచిగా ఉంది కాబట్టి పరపతి ఇస్తారు అధ్యక్షా. చివరికి బ్యాంకుకి ఫోనుచేసి కూడా లోను శాంక్షను అయిన తరువాత తెల్లవారి డిస్బర్సుమెంటు చేయాల్సిన పరిస్థితిలో మధ్యరాత్రి నేను ఇవ్వలేను అని బ్యాంకర్ల నుంచి మనకు మెసేజ్ వచ్చే పరిస్థితి అధ్యక్షా. ఎందుకు అంటే మేము బయటకి కారణం చెప్పలేమంటారు. అంటే ఇంత దుర్మార్గంగా కేంద్రమే ఇన్ని ఆటంకాలు కల్పిస్తున్నప్పటికీ కూడా ముఖ్యమంత్రి గారి దార్శనికతతో, వారి ఆశీస్సులతో ఈరోజు తెలంగాణ విద్యుత్ రంగం అద్భుతంగా ముందుకుపోతుంది.

నిన్న, మొన్న చిన్న ఆటంకం వచ్చింది. గమ్మత్తేంటంటే అది ఒక రకంగా ఎందుకో నాకైతే వ్యక్తిగతంగా ఒక మంచి జరిగింది అనిపిస్తుంది అధ్యక్షా. ఎందుకంటే అన్నం విలువైనా, అమ్మ విలువైనా అవి లేనప్పుడే వాటి విలువ తెలుస్తుంది అనే సామెత ఉంది. 24 గంటలు విద్యుత్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు ప్రకటించిన నాడు, నిన్న, ఈరోజు మాకు .. కోతికి కొబ్బరిచిప్ప దొరికిందని ఉరికి మేము ధర్నాలు చేస్తామని కూర్చున్న వాళ్ళు 24 గంటల విద్యుత్ వద్దు అని ధర్నాలు చేపించారు వీళ్ళే.. ఈ ప్రబుద్ధులు. వద్దని బహిరంగంగా స్టేట్‌మెంట్లు ఇచ్చారు. కానీ వాళ్ళే నిన్నా, మొన్నా మళ్ళీ మేము ధర్నాలో కూర్చుంటామని కూర్చుంటారు. వాస్తవానికి నిన్నా,మొన్నా సమస్యకి కూడా ప్రధాన కారణం కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్.టి.పి.సి అధ్యక్షా. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం 4000 మెగావాట్లు విద్యుత్ మనకివ్వాలి. ఎన్.టి.పి.సి వారు ఉత్పత్తి చేసి ఇవ్వాలి. అది 2020 సంవత్సరం జనవరి నాటికే మనకివ్వాలి. వాస్తవానికి వారు 2016వ సంవత్సరంలో ప్రారంభించి 48 నెలల్లో జనవరి 2020వ సంవత్సరంలో ఇవ్వాలి. కానీ పూర్తి చేయలేదు. తరువాత మేము ఇంకొక 20 నెలలు సమయం తీసుకుంటామని 2022వ సంవత్సరం మే నెల నాటికి ఇస్తామని ఒప్పుకున్నారు. 01.05.2022 నాటికి ఇస్తామని ఒప్పుకున్నారు. అప్పుడు కూడా ఇవ్వలేదు. ఆ తరువాత సెప్టెంబరు 2, 2022కి ఇస్తామని ఉత్తరం రాశారు. ఇవ్వలేదు. చివరికి మేము ఎట్టి పరిస్థితుల్లో కూడా మీకు జనవరి ఒకటవ తారీఖు నుంచి అందుబాటులోకి తీసుకువస్తాం ఎన్ని యూనిట్లు తెస్తామో అని కూడా రాసిచ్చారు అధ్యక్షా. జనవరి ఒకటవ తారీఖు నాడు 398.55 మిలియన్ యూనిట్లు సప్లై చేస్తాం, అదేవిధంగా ఫిబ్రవరిలో 360 మిలియన్ యూనిట్లు సప్లై చేస్తామని స్వయంగా ఉత్తరం ఇచ్చారు. మనం కూడా పెరుగుతున్న డిమాండుకు ఇది అదనంగా వస్తుందని భావించాము. కేంద్రప్రభుత్వ సంస్థనే కాబట్టి తప్పకుండా వస్తుందని నమ్మాము అధ్యక్షా. కానీ గత రెండు నెలలుగా వారు మొండిచేయి చూపించారు. ఎప్పుడు ఇస్తారు అనే విషయంలో ఇప్పటికీ కూడా స్పష్టత ఇవ్వడం లేదు. దానితోపాటూ దురదృష్టవశాత్తూ మనకు గతంలో సప్లై చేస్తామన్న రెండు జనరేటింగ్ స్టేషన్లు ట్రిప్ కావడం వల్ల, ఆగిపోవడం వల్ల ఒక 1,200 మెగావాట్ల విద్యుత్ సప్లై ఆగిపోయింది. దానివల్ల గత నాలుగైదు రోజులుగా కొంత అంతరాయం ఏర్పడింది. ఈ విషయాలన్నీ గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళాం. వాళ్ళు ఇవ్వలేదు అని మనం ఆగొద్దు. ఎన్ని పైసలైనా సరే విద్యుత్ విషయంలో వెనుకకు వెళ్ళేది లేదు. ఈ క్షణం నుంచీ మళ్ళీ 24 గంటలూ విద్యుత్ అందుబాటులో ఉండాలని గౌరవ ముఖ్యమంత్రిగారు

మధ్యాహ్నమే ఉత్తరువు ఇచ్చారు అధ్యక్షా. ఇప్పటికే విద్యుత్ సరఫరా ప్రారంభమైంది. మళ్ళీ రైతాంగానికి నిరంతర విద్యుత్తు సరఫరా చేయబడుతుందని గౌరవ సభ్యులందరికీ మరియు తెలంగాణ రైతాంగానికి కూడా ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. 24 గంటల విద్యుత్ విషయంలో ఎటువంటి రాజీలేదు. కేసీఆర్‌గారు ఉన్నంతకాలం, టి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఉన్నంత కాలం తెలంగాణ రైతాంగానికి ఎటువంటి సందేహాలు అవసరం లేదు. ఎవరి మాటలు వినే అవసరం లేదు. అవతల దేశ ద్రోహులు, రాష్ట్రద్రోహులు చాలా మంది చాలా రకాల కుట్రలు చేస్తున్నారు. ఎవడి నోటికొచ్చినట్టు వాడు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడు. సభలో సభ్యులు గౌరవంగా పద్ధతిగానే అర్థం చేసుకుని ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తున్నారు కానీ శాసనసభ్యులైనా సరే, బయట మాత్రం స్థాయి లేని వాళ్ళు ఈ సభకు రావడానికి ప్రయత్నం చేసి ప్రజలచేత తిరస్కరించబడ్డ వాళ్ళు నోటికొచ్చినట్టుగా కేసీఆర్ గారిపైన ఇష్టమొచ్చినట్టుగా అవాకులూ, చెవాకులూ పేలుతున్నారు

అధ్యక్షా, కరెంటు విషయంలోనే కాదు. ఒకరేమో ప్రగతి భవన్ కూలగొడతామంటారు, ఒకరేమో సచివాలయం కూలగొడతామంటారు. వాళ్ల జీవితమంతా, వాళ్ల బతుకంతా కూలగొట్టడమే. కేసీఆర్‌గారు మాత్రమే నిర్మాణం చేసే నాయకుడు. ఈ దేశాన్ని కూడా అద్భుతంగా నిర్మాణం చేయడానికి దేశప్రజలు నేడు కేసీఆర్‌గారిని ఆహ్వానిస్తున్నారు అంటే, తెలంగాణ సమాజాన్ని ఎంత అద్భుతంగా నిర్మాణం చేశారో, ఎనిమిదేళ్లలోనే ఒక అద్భుతమైన శిల్పిగా ఏ రకంగా ఈ దేశం ముందు తెలంగాణను ఉంచారో అది చూశారు కాబట్టే ఇవ్వాళ దేశ ప్రజలంతా కేసీఆర్‌గారి వైపు చూస్తున్నారు.

అధ్యక్షా, విద్యుత్తు రంగంలో ఇప్పటికి కూడా వీళ్ల డబుల్ ఇంజన్ సర్కార్లు 25 ఏళ్లుగా గుజరాత్‌లో వారి సర్కారే. ఎనిమిదన్నర, తొమ్మిదేళ్లుగా డబుల్ ఇంజన్ సర్కారే. ఇవ్వాళ ఇంకా గుజరాత్‌లో రైతాంగానికి ఇస్తున్న విద్యుత్తు ఆరు గంటలే. ఇవ్వాళ ఇంకా గుజరాత్‌లో పవర్ హాలిడేలు ఉన్నాయి పారిశ్రామికవేత్తలకి. ఉత్తర ప్రదేశ్‌లో ఇప్పటికి దాదాపుగా ఏడేళ్ళుగా డబుల్ ఇంజన్ సర్కారే. దాదాపు 15 సంవత్సరాలుగా అక్కడ బీజేపి సర్కారే. మధ్యప్రదేశ్‌లో 20 ఏళ్లుగా వారి సర్కారే. మళ్లీ ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కారే. ఎక్కడ పోయింది అధ్యక్షా?

పాపం ఇంతకుముందు పెద్దలు భట్టిగారు కూడా ఒక మాట చెప్పారు. మేమే అన్ని రోడ్లు వేశాము, విమానాశ్రయాలు పెట్టాము అందుకే పారిశ్రామికవేత్తలు ఇక్కడికొచ్చారు అని. మరి మీరు ఆంధ్రప్రదేశ్‌లో కూడా వేశారు కదా, ఎందుకు అక్కడికి రావడం లేదు? ఎందుకు రాజస్థాన్‌కి రావడం లేదు. నిన్నటి దాకా పంజాబ్ కూడా వాళ్ల చేతుల్లోనే ఉంది ఎందుకు అక్కడికీ రావడం లేదు. ఢిల్లీ పక్కన్నే ఉంటుంది. ఎందుకు పోవడం లేదు అక్కడికి. ఎందుకు ఇక్కడికి తెలంగాణకే వస్తున్నారు? తెలంగాణకే ఎందుకు వస్తున్నారు పారిశ్రామికవేత్తలు మీరు రోడ్లు వేస్తే? మీరేసిన రోడ్లే అయితే, మీరేసిన విమానాశ్రయాలే అయితే అక్కడ కూడా ఉన్నాయి కదా? అంతర్జాతీయ విమానాశ్రయాలు, మీరేసిన రోడ్లు. మీరే కదా ఏలింది ఈ దేశాన్ని? చాలా విచిత్రంగా మాట్లాడుతున్నారు.

ఇక ప్రతి ఒక్కరూ ధరల విషయం. కరెంటు కొనుగోళ్లలో ఏమో అయిందట. కొంతమంది తెలవక మాట్లాడితే దాన్ని నేను కూడా అర్థం చేసుకుంటా అధ్యక్షా. ఎందుకంటే నిజంగానే అందరికీ అన్ని విషయాల పట్ల, టెక్నికల్ విషయాల పట్ల అవగాహన ఉండకపోవచ్చు లోతుగా, వారికి అవి తెలవక పోవచ్చు. భారతదేశంలో సోలార్ విద్యుత్తుని మొట్టమొదటిసారిగా ఆకాశంలో నుండి భూమి మీదకు తీసుకువచ్చింది తెలంగాణ రాష్ట్రమే. గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం వల్ల సోలార్ విద్యుత్తు కేవలం డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా ఎక్కడ సబ్‌స్టేషన్ ఉంటే, అక్కడనే సోలార్ సిస్టం పెట్టుకోవడానికి అనుమతించండి అని ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం వల్ల ఆ రోజుకి దాదాపు 8, 9, 10 రూపాయలు, 17 రూపాయలుగా ఉన్న యూనిట్ సోలార్ విద్యుత్తు మొట్టమొదటిసారిగా ఐదున్నర రూపాయలకే వచ్చింది. ఆ రోజుకి తెలంగాణ రాష్ట్రంలో ఐదున్నర, ఐదు

రూపాయల ఎనభై పైసలకు వచ్చిన సోలార్ విద్యుత్తు, పక్క రాష్ట్రాల్లో ఎనిమిది రూపాయలు, తొమ్మిది రూపాయలకు తీసుకున్నారు, అదే సమయంలో, అదే డేట్ నాడు. ఇప్పుడు ధరల గురించి వారు మాట్లాడుతున్నారు. ఇంకొక విషయాన్ని కూడా తమరి ద్వారా నేను సభకు తెలియజేయాలి అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇప్పటివరకు మనం ఇన్నేళ్లలో విద్యుత్తు కొనుగోలుకు సగటు ఖర్చు నాలుగు రూపాయల డెబ్బై పైసలు.

8.30 రా. ఇందులో అత్యధికంగా తొమ్మిది రూపాయల రెండు పైసలు మన ప్రభుత్వం చెల్లిస్తున్నది. కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్‌టిపిసి సంస్థ నుంచి మనం తీసుకున్న దానికి తొమ్మిది రూపాయల రెండు పైసలు చెల్లిస్తున్నాము. ఇది ఘనత వహించిన కాంగ్రెస్ కాలంలోనే జరిగిన అగ్రిమెంట్, మాది కాదు. ఆ తర్వాత సింహాద్రి, ఇది కూడా ఎన్‌టిపిసి సంస్థనే. దీని నుంచి మనం తీసుకున్న విద్యుత్తుకు మనం ఆరు రూపాయల ఎనభై మూడు పైసలు చెల్లిస్తున్నాము. ఈ రెండింటికి మాత్రమే అత్యధికంగా ఇప్పటివరకు మనం చెల్లిస్తున్నాము. ఈ రెండు ఒప్పందాలు కూడా 2014సంవత్సరానికి ముందు జరిగిన ఒప్పందాలే. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇటువంటి ఒప్పందాలు లేవు. గౌరవ సభ్యుల అవగాహన కొరకు రెండు నిమిషాలు ఆ విషయాలన్నీ చెప్పాలి. వాస్తవానికి కొనుగోళ్లకు సంబంధించి కొన్ని దీర్ఘకాలికమైన ఒప్పందాలు, కొన్ని షార్ట్‌టర్మ్ ఒప్పందాలు, మిగతావి రోజూవారి ఎక్స్‌ఛేంజ్‌లో తీసుకునేవి ఉంటాయి. ఇక్కడ సభలో సభ్యులు అటువంటి విషయాలపై మాట్లాడడం లేదు. బయట చాలా మంది అవాకులు, చవాకులు పేలుతున్నారు. నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు. లాంగ్ టర్మ్ ఒప్పందాలకు సంబంధించి, కేంద్రప్రభుత్వానికి సంబంధించిన సంస్థలది కావచ్చు, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన సంస్థలది కావచ్చు వాటి ధరలను సెంట్రల్ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయిస్తుంది. రాష్ట్రానికి సంబంధించిన ఉత్పత్తిదారుల నుండి తీసుకుంటే ఈ రాష్ట్రంలో ఉండే రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయం చేస్తుంది. ఆ ఒప్పందాల విషయంలో వాటి నిర్మాణానికి అయిన ధరను బట్టి వారే నిర్ణయం చేస్తారు. ఇందులో వేరే ఎవరి పాత్ర ఉండదు. ఇప్పుడు రోజూవారిగా ఏదైతే కొనుగోలు చేయాలో అది ఎవరైనా సరే ఎక్స్ఛేంజ్ ద్వారా మాత్రమే కొనుగోలు చేసుకోవాలి. ఎక్ఛేంజ్‌లో తీసుకున్నప్పుడు వేరే మనిషికి ఎవరికీ మాట్లాడటానికి అవకాశం లేదు. మనకు ఎంత విద్యుత్తు కావాలని ఎక్స్ఛేంజ్‌కి మనం 24గంటల ముందు అప్లికేషన్ పెట్టుకోవాలి. రేపు రాత్రి 12గంటల నుంచి కావాలంటే ఈ రోజు రాత్రి 12గంటల కంటే ముందే ఎక్స్ఛేంజ్‌లో మనం ఇండెంట్ పెట్టుకోవాలి. మాకు రేపు ఒక ఎనభై మిలియన్ యూనిట్లు కావాలని ఈ రోజే అప్లికేషన్ పెట్టి అడ్వాన్స్ పేమెంట్ కూడా చేయాలి. ఎక్స్ఛేంజ్ అనేది సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆధ్వర్యంలో ఉంటుంది. దానితో మనకు పూర్తిగా సంబంధం లేదు. దేశంలో ఇంకా ఇతర రాష్ట్రాల నుంచి ఉన్న సంస్థలు ఏవైతే ఉంటాయో వాళ్లందరూ ఎవరెవరు ఎంత కావాలని అడిగారో ఉన్న దాన్ని అడిగిన రేషియోలో ఇస్తారు. అందుబాటులో ఉంటే అడిగిన విద్యుత్తు మొత్తం ఇస్తారు. అందుబాటులో లేనప్పుడు అడిగినదాంట్లో రేషియోను బట్టి వాళ్లే అలాట్‌మెంట్ ఇస్తారు. ఈ విధానంలో విద్యుత్తు కొనుగోలు ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మనం ఎన్నడూ ప్రైవేటుగా విద్యుత్తును కొనుగోలు చేయలేదు. ఎప్పుడైనా ఎక్స్ఛేంజ్‌లో మాత్రమే కొనుగోలు చేశాము తప్ప ఒక్క యూనిట్ విద్యుత్తును కూడా మనం బయట నుంచి కొనుగోలు చేయలేదు, ఒప్పందాలు చేసుకోలేదు.

సోలార్ ఒప్పందాలు స్పష్టంగా ఓపెన్ టెండర్‌లో వచ్చారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే తక్కువ ధరలో మన రాష్ట్రానికే అవకాశం లభించింది. మొదటిసారిగా స్టేషన్ల దగ్గర ఇచ్చాము కాబట్టి అక్కడ కూడా పారదర్శకంగా ఉన్నది. ఇందులో మరో విషయం కూడా ఉన్నది. వాస్తవానికి ఎప్పుడూ లోడ్ ఒకే మాదిరిగా ఉండదు. డిమాండ్ ఒకే తీరుగా ఉండదు. మధ్యాహ్నం 3గంటల 45 నిమిషాలకు పీక్ లోడ్ 14169మెగావాట్లు నమోదయితే ఇది మధ్య రాత్రి

10గంటల తర్వాత 11గంటలు, 12గంటల వెళ్లేవరకు 10,000 మెగావాట్లు, 9,000మెగావాట్లు, 8,000మెగావాట్లకు పడిపోతుంది. ప్రొద్దున తెల్లవారుతుంటే 5గంటల తర్వాత మళ్లీ పెరుగుతుంది. ఇటువంటి సందర్భంలో మిగతా రాష్ట్రాలలో లేని ఒక మంచి విధానంలో మన రాష్ట్ర సిఎమ్‌డిలు ప్రయత్నం చేసి ఎప్పుడు ఎంత విద్యుత్తు అవసరం ఉంటే అప్పుడే అంత విద్యుత్తును కొనుగోలు చేసుకునే పద్ధతిని పెట్టుకున్నారు. దాని వల్ల ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయలు లాభం చేకూర్చి సంస్థలకు డబ్బులు మిగిలిస్తున్నారు. శాశ్వతంగా కావాల్సింది పదివేల మెగావాట్లు అనుకుంటే దాన్ని మాత్రమే లాంగ్‌టర్మ్ ఒప్పందాలు చేసుకుని, పీక్ అవర్‌లో అవసరమైన మేరకు అర్థగంట అవసరముంటే అర్థగంట, గంటకు అవసరముంటే గంటకు, రెండు గంటలకు అవసరముంటే రెండుగంటలకు అది కూడా ఎక్కడంటే ఎక్స్ఛేంజ్‌లో తక్కువ ధర ఉన్నప్పుడు బుక్ చేసుకోవడం వంటి విధానాలు అవలంభించి సేవ్ చేసుకుంటున్నాము. ఒక క్రమ పద్ధతిలో, క్రమశిక్షణతో వినియోగదారులపైన భారం మోపకుండా దాదాపు ఏడు సంవత్సరాలు టారిఫ్ రివైజ్ చేయకుండా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రంగాల విద్యుత్తు వినియోగదారులకు మన సంస్థలు బ్రహ్మాండమైన సేవలు అందించడం జరిగింది. ఇంత బాగా చేస్తున్నా, అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతియ్యడానికి కొంత మంది దుర్మార్గంగా నోటికి వచ్చినట్లుగా బుతులు మాట్లాడుతున్నారు. వాళ్లను వాళ్ల పార్టీ నాయకులే ఒప్పుకోవడం లేదు. వాళ్లు తెచ్చుకున్న పదవులు కొనుకొచ్చుకున్నారని, మరో పద్ధతిలో తెచ్చుకుంటున్నారని వాళ్లే మాట్లాడుతున్నారు. వాళ్ల పార్టీలోనే గౌరవం లేని వాళ్లు ప్రభుత్వ నైతికతను దెబ్బతీయడానికి, ప్రభుత్వంలో పనిచేసే అధికారుల నైతికతను దెబ్బతీయడానికి కుట్రపూరితంగా దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారు.

కేంద్రప్రభుత్వ పాత్ర ఏవిధంగా ఉందంటే, ఈ విషయం గౌరవ సభ్యులందరికి తెలిసి ఉండాలి. కేంద్రప్రభుత్వ సంస్థ ఎన్‌టిపిసి చేసిన నిర్వాకం వల్ల మనకు ఇవ్వాల్సిన సమయానికి విద్యుత్తు ఇవ్వకపోవడం వల్ల మనం బయట పీక్ సమయంలో కొంత ఎక్కువ ధర పెట్టి విద్యుత్తును కొనాల్సిన పరిస్థితులలో మనకు ఇప్పటికే జరిగిన నష్టం రూ.7,061కోట్లు. ఓపెన్ మార్కెట్‌లో మనం విద్యుత్తు కొనడం వల్ల వాళ్లు ఇవ్వాల్సిన నాలుగువేల మెగావాట్ల విద్యుత్తు ఇవ్వకపోవడం వల్ల మనం ఆ విద్యుత్తును బయట కొనుగోలు చేయడం ద్వారా మనకు జరిగిన నష్టం ఇప్పటికే రూ.7,061కోట్లు. వాళ్లు ఆలస్యం చేయడం వల్ల ఖర్చు పెరికి దానికి ఇంట్రస్ట్ పెరిగి అది రాబోయే రోజుల్లో వినియోగదారుల మీద పడుతుంది కాబట్టి దాని వల్ల జరగబోయే నష్టం రూ. 2,576.27 కోట్లు. మొత్తంగా కేంద్ర ప్రభుత్వం మనకు పెట్టిన శఠగోపం.. ఒక్క ఎన్‌టిపిసి రామగుండం సంస్థ ద్వారా మనకు జరిగిన నష్టం రూ.9,637కోట్లు. ధర ఎక్కువ పెట్టి విద్యుత్తు కొనుగోలు చేసి నష్టం తెచ్చారని ప్రతిపక్షాలు మాట్లాడుతుంటారు. ఇంకొకటి ఏదో చేసి నష్టం తెచ్చారు. వాళ్లకు ఇష్టమైన వాళ్లకు ఏదో ఇచ్చి నష్టం చేశారు, ఎవరి వల్ల ఈ నష్టం జరుగుతుంది? ఇంకా గొప్పగా, బ్రహ్మాండంగా వాళ్లు చేసిన పని ఏ విధంగా ఉందంటే, మీరు ఎట్టి పరిస్థితులలో విదేశీ బొగ్గు కొనాల్సిందే అని చెప్పారు. ప్రతి జనరేటింగ్ స్టేషన్ 30శాతం విదేశీ బొగ్గు కొనాల్సిందే. ఇది ఇప్పుడు కేంద్రప్రభుత్వం పెట్టిన నిబంధన. That is make in India. వాళ్ల జాతీయత, వాళ్ల Make in India , దేశ ప్రజలకు వాళ్లు తీసుకొచ్చిన గొప్ప బ్రహ్మాండమైన కానుక ఇది. దాని ఖరీదు విషయానికి వస్తే మన సింగరేణి సంస్థ ఒక టన్ను బొగ్గు రూ.3,600కు సప్లై చేస్తున్నది. వాళ్లు పెట్టిన నిబంధనకు భయపడి మన రాష్ట్రంలో అయితే తీసుకునే సమస్యే లేదు. ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ఎవ్వరు ఏమి చేసుకున్నా సరే మనం వాడుకోవాల్సింది మన సింగరేణి బొగ్గు తప్ప ఎవరి బొగ్గు రాయి కూడా మనకు అవసరం లేదు. వాళ్లు ఏ నిబంధనలు పెడతారో చూద్దామని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన భరోసాతో మనం సింగరేణి బొగ్గునే వాడుకుంటున్నాము.

8.40 రా. కేంద్ర ప్రభుత్వంతో, పాపం పక్క రాష్ట్రం వారికి ఉండే భయాలు, వారికి ఉండే ఇబ్బందుల వల్ల తప్పని

పరిస్థితుల్లో విదేశీ బొగ్గును తెచ్చుకోవడానికి టెండర్ పిలిచారు. మొట్టమొదలు ఆ టెండర్‌దారుడు వేసిన ధర అక్షరాల రూ.40,000లు. రూ.3,600లకు మన సింగరేణి ఇచ్చే బొగ్గును కాదని కేంద్ర ప్రభుత్వం అతి గొప్ప దేశ భక్తితో తెచ్చిన నిబంధన ప్రకారం వాళ్లను పిలిస్తే ఆ టెండర్ వేసిన మహానుభావుడు ఎవరో ఇప్పటికే అర్థమై ఉంటుంది. ప్రధానమంత్రి గారి అతి ప్రీతి పాత్రుడు అదాని. ఆయనకు ఆస్ట్రేలియాలో ఉన్న బొగ్గును ఈ దేశం చేత కొనిపించడానికి, ఈ దేశ ప్రజల రక్త మాంసాలను పీల్చడానికి విదేశీ బొగ్గును తెచ్చి కలపాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇది. ఇది ఎక్కడైనా ఉంటుందా అధ్యక్షా? మన ఇంట్లో దాన్ని వదిలిపెట్టి పక్కా తీసుకొని వచ్చి కొనుక్కోవలసిందే అని చెప్పే ఈ దుర్మార్గమైన నిర్ణయం, దీన్ని ఏ దేశ భక్తుడని అనాలి అధ్యక్షా? ఇంతింత పొడుగు ఉపన్యాసాలు మాట్లాడుతారు. ఎవడైన మాట్లాడితే వాడు దేశ ద్రోహి. ఈ విషయం చెబితే చెప్పినోడు దేశ ద్రోహి ఇప్పుడు. దొంగతనానికి వెళ్లిన వాడిని పట్టుకుంటే, పట్టుకున్న వాడు దేశద్రోహి. చివరికి వీళ్ల, అరె, ఈ రాష్ట్ర ప్రజలు మమ్మల్ని కొడతారు, అవతల సింగరేణి రూ.3,600లకే బొగ్గును ఇస్తోంది, మా పక్కన్నే ఉంది... మా రాష్ట్రాలలో గొడవైతుంది, ప్రజలు తిరుగుబాటు చేస్తారు, ఇదేం పద్ధతి, అని బిజెపి రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా వ్యతిరేకించారు. పక్క రాష్ట్రం పాపం, వాళ్లకున్న సమస్యల వల్ల పోయి, మేము ఇది రద్దు చేస్తాం మళ్లీ పిలుస్తాం, ఏదైనా తక్కువ చేసి ఇవ్వండి అని లోపల బతిలాడుకున్నారు. మళ్లీ తక్కువ చేసి ఆయన రూ.24,000లకు టెండర్ వేశాడు. ఎక్కడ రూ.4,000లు, ఎక్కడ రూ.24,000లు. ఆ ధర ప్రకారం కొని విద్యుత్తుని ఉత్పత్తి చేస్తే ఆ భారం ఎవరి మీద పడాలి అధ్యక్షా? అల్టిమేట్‌గా ప్రజల మీదనే కదా. ఇవ్వాళ దానివల్ల మనకు ఇచ్చే ధరల మీద కూడా దాని ప్రభావం పడింది. మన రాష్ట్రంలో మన జెన్‌కో, మన సింగరేణి నుంచి తీసుకునే విద్యుత్తుకైతే ఏమి లేదు, అదే ధర మీద ఉంటే మనకేమి ఇబ్బంది లేదు.

కాని మనకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న NTPC ద్వారా విద్యుత్తు కావచ్చు, ఇతర సంస్థల నుంచి మనం తీసుకుంటున్న విద్యుత్తు కావచ్చు దీంట్లో ఒక నిబంధన ఉంటుంది, గౌరవ సభ్యులకు కూడా ఇది అర్థం కావాలి. తప్పకుండా variable cost పెరగ్గానే విద్యుత్తు ధర పెంచుతారు. ఆటోమేటిగ్గానే అది REC నిబంధనలోనే ఉంటుంది. Variable cost ఎప్పుడైతే పెరుగుతుందో అంత మేరకు విద్యుత్తు ధర పెరుగుతుంది. ఇవ్వాళ దానివల్ల కూడా మనం దాదాపు నాలుగున్నర వేల మెగావాట్లకు అదనంగా మన డిస్కంల మీద ఎక్కువగా భారం పడుతున్నది. వాస్తవాలు ఇవీ. జరుగుతున్న ద్రోహం ఇదీ. పైగా దొంగే దొంగ, దొంగ అని అరిచినట్లు బయట ఆ పార్టీల నాయకులు ఇష్టమొచ్చిన పద్ధతుల్లో మాట్లాడుతున్నారు. ఎందుకు ఇస్తలేరు అధ్యక్షా? డబుల్ ఇంజిన్ సర్కారుల్లో ఎందుకు ఇవ్వలేక పోతున్నారు? ఎట్లా ఇవ్వాలో తెలియనప్పుడు అడిగితే చెప్పడానికి కేసీఆర్ గారు ఉన్నారు కదా. తెలుసుకొని పోయి ఇవ్వొచ్చు కదా. ఎందుకంటే దేశభక్తి ఎక్కువగా ఉంది కాబట్టి ఇయ్యరు. ఈ దేశ ప్రజల పట్ల ప్రేమ ఎక్కువగా ఉంది కాబట్టి విదేశీ బొగ్గును తెచ్చుకున్నామని మనం ఫోజులు కొట్టాలి కాబట్టి. అదేదో తెలియని పిల్లలు విదేశీ అంగీలు, లాగులు తెచ్చుకొని, తొడుక్కొని నేను అమెరికా నుంచి తెచ్చేసుకున్నా, నేను అక్కడి నుంచి తెచ్చేసుకున్నా అని అద్దాలు పెట్టుకుంటారు కదా. బహుశా ఆ పద్ధతుల్లో ఈ దేశం విదేశీ బొగ్గు కొనుక్కొంటుంది, చాలా గొప్పదైందని చెప్పుకోవడం కావచ్చు వీళ్ల దేశభక్తి. జరిగిన వాస్తవం ఇదీ.

దయచేసి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. కేసీఆర్ ఉన్నంత కాలం, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నంత కాలం ఎవడు, ఏ మాటలు చెప్పినా నమ్మే అక్కర లేదు, కేసీఆర్ మాటే వేదవాక్కు, 24 గంటల ఉచిత విద్యుత్తు బ్రహ్మాండంగా ఒక్క నిమిషం కూడా తగ్గకుండా వస్తుంది. ఇప్పుడు రావడం మొదలైంది. ఇది ఇట్లే కొనసాగుతది. అన్నీ అటంకాలను అధిగమించి, ముఖ్యమంత్రి గారి సమీక్ష తర్వాత ఇవ్వాళ ప్రవాహం మొదలైంది, మళ్లీ వస్తూనే ఉంటుంది కాబట్టి

రైతాంగానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. కొంతమంది కూలగొట్టడం, పడగొట్టడం మాత్రమే తెలిసిన వాళ్లు మళ్లీ మనల్ని మోసం చేయడానికి వస్తున్నారు, వాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నేను రైతు లోకానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు కొన్ని విషయాలు మా దృష్టికి తీసుకువచ్చారు. Existing DTR's capacity పెంచాలి, అక్కడ కొంత కరెంట్ లైన్‌లు కావాలని అడిగారు. దానికోసం ఇప్పటికే పదకొండున్నర కోట్లతో యాక్షన్ ప్లాన్ తయారు చేశాం. వారు అడిగినవన్నీ కూడా దాంట్లో ఉన్నాయి. అలాగే గౌరవ శాసన సభ్యులు underground cable కూడా కావాలని అడిగారు. దానికి సంబంధించి కూడా ప్రణాళికలు తయారు చేశాం. పనులు జరుగుతున్నాయి. వచ్చే రెండు నెలల్లో పనులు పూర్తి చేసి, ఈ ఎండాకాలానికే ఎక్కడా కూడా చిన్న ఆటంకం లేకుండా చేయడానికి తగిన ఏర్పాట్లు కూడా చేశామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత డిస్కం ద్వారా కావచ్చు, ట్రాన్స్‌కో ద్వారా కావచ్చు దాదాపు రూ.1,375కోట్లతో పాత నగరంలో ఎక్కడా చిన్న ఇబ్బంది కూడా లేకుండా అన్ని ఆటంకాలను తొలగిస్తూ ముందుకు తీసుకుపోతున్నాం. అయినా నగరం పెరుగుతున్నది, అవసరాలు పెరుగుతున్నాయి కాబట్టి తప్పకుండా ప్రతి రోజు కూడా సమస్యలు వస్తూనే ఉంటాయి, డిమాండ్స్ వస్తూనే ఉంటాయి. విస్తరిస్తున్న కాలనీలకు కూడా కొత్తగా కరెంట్ లైన్స్ అవసరం పడుతూనే ఉంటాయి. తప్పకుండా టైం టు టైం ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకుంటూ, ఎక్కడా కూడా చిన్న ఆటంకం లేకుండా వాటన్నింటినీ కూడా అందిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కందికల్ గేట్, నసీబ్‌నగర్ దగ్గర కూడా కేబుల్‌కు సంబంధించి అడిగారు. అక్కడ కూడా తప్పకుండా పరీక్షలు నిర్వహించి ఎక్కడా చిన్న ఆటంకం వచ్చినా తీసుకోవడానికి టెస్టింగ్ మిషన్స్ కూడా వచ్చాయి. అవి కూడా చేస్తున్నాం అధ్యక్షా. అదేకాకుండా కొత్తగా Dead Sections కావాలని అడిగారు. దీన్ని మేము ఇప్పుడు మంచి పేరు ఉన్న ఆస్కీ సంస్థకి ఇచ్చాం. ఎక్కడ వినియోగదారులు పెరుగుతున్నారు, ఎక్కడ వినియోగం పెరుగుతున్నది, కనెక్షన్స్ ఎక్కడ పెరుగుతున్నాయి దానికి సరిపోయే పద్ధతుల్లో ఇంకా ట్రాన్స్‌మిషన్ సిస్టం కావచ్చు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం కావచ్చు, సెక్షన్స్ కావచ్చు, డివిజన్స్ కావచ్చు ఏమేమి చేయాలనే విషయంలో మేము థర్డ్ పార్టీకి ఇవ్వాలి కాబట్టి ఆస్కీ సంస్థకి ఇచ్చాం. వాళ్లు త్వరగా నివేదిక ఇవ్వగానే, దాన్నిబట్టి వెంటనే ఇస్తామని వారికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా యాఖత్‌పురలో కొంత ట్రిప్పింగ్ ఇష్యూ ఉందని గౌరవ సభ్యులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఇంతకుముందే మాట్లాడి, ఆదేశాలు కూడా ఇచ్చాను. వెంటనే వెళ్లి అక్కడ చూసి, దానికి వెంటనే ఏదైన పరిష్కారం చేయాలని వారు చెప్పడం జరిగింది.

అలాగే ఇండ్ల పైనుంచి కరెంటు లైన్స్ ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి వాటిని తీసివేయాలన్నారు. దానికి ఖర్చు ఎంత అవుతుందనే విషయంలో ఒక అంచనా వేయాలని ఇప్పుడే ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించిన ఖర్చు ఎంత అవుతుందో చూసిన తర్వాత దానికి తప్పకుండా పేమెంట్ చేయాల్సిన అవసరముంది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యను కూడా పరిష్కారం చేస్తామని తెలియజేస్తున్నాను. అయితే, ఈ షాపులు దగ్ధమయ్యాయి, వాటికి సంబంధించి కొంత నష్టం జరిగింది వాళ్లకు ఏమైన అవకాశముందా అని అడిగారు. దీంట్లో ఒకటి ఉంటుంది అధ్యక్షా, ట్రాన్స్‌మిషన్‌లో కావచ్చు, డిస్ట్రిబ్యూషన్‌లో కావచ్చు మీటరు వరకు ఇండ్లపైన ఎక్కడా ఆస్తి నష్టం జరిగినా, ప్రాణం నష్టం జరిగినా తప్పకుండా వెంటనే పేమెంట్ ఇస్తున్నాం. పశువులు, గొర్రెలు, బర్రెలు చనిపోయినా సరే వెంటనే వాటికి పేమెంట్ ఇస్తున్నాం. ఇంటి లోపల జరిగే ప్రమాదాలకు శాఖ ద్వారా పేమెంట్ ఇవ్వడానికి నిబంధనలు అంగీకరించవు. అది ఇతర పద్ధతుల్లో ఎవరైన బీదవారైతే గౌరవ కలెక్టర్ గారిని, జిల్లా మంత్రి ద్వారా సంప్రదించి తగు ఆర్థిక సహాయం పొందడానికి అవకాశముంటుందని తెలియజేస్తున్నాను.

8.50 రా. మాటిమాటికి పాతబస్తీలో కరెంటు బిల్లులు కట్టరని, దాని ద్వారా నష్టం వస్తుందని చాలా మంది మాట్లాడి మమ్మల్ని అవమానిస్తున్నారని చెప్పారు. కేవలం రాజకీయాల కొరకు ప్రజల మధ్యన అపోహలు సృష్టించడానికి చేసే దుర్మార్గమైన చర్య తప్ప ఇంకొకటి కాదు. పాతనగరం నుంచి 95శాతం రెవెన్యూ వసూలవుతున్నాయి. మిగతా కొత్త నగరంలో ఏ విధంగా అవుతున్నాయో అదే విధంగా పాతనగరంలో కూడా 95శాతం వసూలు జరుగుతున్నాయి. ఎక్కడ కూడా చిన్న ఆటంకం లేదు. గతంలో 2014వ సంవత్సరం ముందు చిన్న చిన్న సమస్యలు ఉంటే ఉండవచ్చు, కానీ 2014వ సంవత్సరం తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో పాతబస్తీ అభివృద్ధిపైన ముఖ్యమంత్రిగారు, పురపాలకశాఖ మంత్రిగారు దృష్టిపెట్టిన తర్వాత ఎక్కడ కూడా చిన్న సంఘ వ్యతిరేకమైన చర్యలు, మరో సమస్యకానీ, యాంటీసోషల్ యాక్టివిటీలు లేవు. మొత్తం పూర్తిగా తగ్గిపోయాయి. అక్కడ పేమెంట్ బాగా ఉన్నది, రికవరీ కూడా బాగున్నది, అక్కడ ఎటువంటి ఇబ్బంది లేదనే విషయాన్ని సభ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీధర్‌బాబుగారు, అక్బర్‌గారు, ఏసిడి విషయం అడిగారు. ఏసిడికి సంబంధించిన అంశం కూడా టెక్నికల్ అంశమే. రెండు నిమిషాలు చెబితేనే అర్థమవుతుంది, లేకపోతే అపోహలు ఉంటాయి. వాస్తవానికి ఇది అడిషనల్ కన్జమ్షన్ డిపాజిట్. ఎప్పుడు ఎవరైనా సరే కనెక్షన్ తీసుకునేటప్పుడు నాకు నెలకు ఇంట్లో ఇంత విద్యుత్తు అవసరం ఉంటుంది. నేను ప్రతిరోజూ నాలుగు బల్బులు, రెండు ఫ్యాన్లు పెట్టుకుంటాను అని వాళ్లు మాకు అప్లికేషన్ పెట్టుకుంటారు. అలా పెట్టినప్పుడు అందుకు నెలకు ఎంత ఖర్చు అవుతుంది, ఎంత బిల్లు వచ్చే అవకాశం ఉందని మా వాళ్లు అంచనా వేసి దానికి సరిపోయే రెండు నెలల బిల్లును అడ్వాన్స్‌గా తీసుకుంటారు. అంటే డిపాజిట్‌గా తీసుకుంటారు. ఎందుకంటే ఒక కన్స్యూమర్‌కు మనం విద్యుత్తు కనెక్షన్ ఇస్తే ఆయన మొదటి బిల్లు కట్టేటప్పటికి రెండు నెలలు అవుతుంది. ఆయన వెళ్లిపోతే ఈ లోపు సంస్థకు లాస్ రాకూడదనే ఉద్దేశంలో కనెక్షన్ పెట్టినప్పుడే రెండు నెలలు అంచనా వేసి అడ్వాన్స్ తీసుకుంటారు. సంవత్సరం తర్వాత దాన్ని రివ్యూ చేసి ఆయన చెల్లించింది యావరేజ్ కంటే ఎక్కువ ఉందా తక్కువ ఉందా అని చూసి ఎక్కువగా ఉంటే ఆ యావరేజ్ ప్రకారం ఎంత గ్యాప్ ఉందో ఆ గ్యాప్‌ను మళ్లీ డిపాజిట్ చేయించుకుంటారు. ఉదాహరణకు నెలకు రూ.200లు బిల్లు వస్తుందని లెక్క ప్రకారం అంచనా వేస్తే రూ.400లు డిపాజిట్ తీసుకుంటారు. కానీ, వాళ్లు తర్వాత అవసరం కొద్దీ రెండు ఫ్యాన్లకు బదులు ఒక ఏ.సి కూడా పెట్టుకోవచ్చు లేదా ఒక గ్రైండర్ కొనుక్కోవచ్చు, ఒక ఫ్రిడ్జ్ కొనుక్కోవచ్చు, అదనంగా విద్యుత్తు కన్జమ్షన్ అవుతుందో దానికి సంబంధించి బిల్లు పెరుగుతుంది. సంవత్సరం తర్వాత ఆ 12 నెలల యావరేజ్ తీసి ఉదాహరణకు అది రూ.350లు బిల్లు వస్తే మిగిలిన రూ.150,రూ.150 రెండు నెలల బిల్లు మూడు వందల రూపాయలు అదనంగా డిపాజిట్ చేయమని అడుగుతారు. ఈ డిపాజిట్‌కు కూడా మీరు సేవింగ్ అకౌంట్‌లో బ్యాంకులో వేసుకుంటే ఎంత ఇంట్రస్ట్ వస్తుందో అంత ఇంట్రస్ట్ కూడా చెల్లించడం జరుగుతుంది. అది ప్రతి నెల బిల్లులో సరిచేస్తారు. పేమెంట్ చేస్తారు. ఈ విధంగా ఏసిడి విధానం ఉంటుంది. ఇంత స్పష్టంగా ఉంటే తెలియని అమాయకులను రెచ్చగొట్టి ఏదో బిల్లు అదనంగా వేస్తున్నారు, అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం కొంత మంది చేస్తున్నారు. గౌరవ సభ్యులు మరియు వినియోగ దారులందరూ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఇది కూడా ఇఆర్‌సి నిర్ణయం మేరకే జరుగుతుంది మాకు సొంతం కాదు. ఇఆర్‌సి ఒప్పందంలోనే వారి నిబంధనల ప్రకారమే ఉంటుంది తప్ప మా ఇష్టం వచ్చినట్లు బిల్లు వసూలు చేయడానికి లేదు. ఆ పవర్ సంస్థలకు ఉండదు. ప్రతిదీ ఇఆర్‌సి ప్రకారమే ముందుకు పోవాల్సి ఉంటుంది.

ట్రూఅప్‌కు సంబంధించి సభ్యులు అడిగారు. దీనికి సంబంధించి కూడా ఇఆర్‌సి ఏమి నిర్ణయం చేస్తే దాని ప్రకారమే వెళ్లాల్సి ఉంటుంది. త్రీ ఫేజ్‌కు సంబంధించి ముందే చెప్పాను.

దానికి సంబంధించి మళ్లీ మాట్లాడేది ఏమి లేదు. సింగరేణికి సంబంధించి గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకొచ్చారు. సింగరేణి విషయంలో కొత్తగ చెప్పేది ఏమి లేదు. సింగరేణి సాధించిన అద్భుతమైన విజయాలు వాస్తవానికి కేంద్రప్రభుత్వ సంస్థలతోనూ, ఇతరులతో పోల్చుకుంటే ఎవరూ మనకు సాటిరారు. ఈ సంవత్సరం 38శాతం డివిడెండ్ మొన్ననే ప్రకటించడం జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలలో ఎక్కడ కూడా లేదు, ఇంత డివిడెండ్ ఇచ్చిన సంస్థలేవీ లేవు. కార్మికులందరూ చాలా సంతోషంగా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తూ వచ్చిన రూపాయి ప్రతి లాభం కూడా అది శ్రామికుల కష్టంతో వచ్చింది కాబట్టి తప్పకుండా అది వాళ్లకు చెందాలని వాళ్లు అడిగినా, అడగకపోయినా ఎప్పటికప్పుడు డివిడెండ్లను ప్రకటిస్తూ బ్రహ్మాండంగా సంస్థను ముందుకు తీసుకొనిపోతున్న విషయం మనకు తెలుసు. వాస్తవానికి సింగరేణిని కూడా ఎట్లా ముంచాలి, ఎట్లా ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పాలన్న కుట్ర కేంద్రంవైపు నుంచి జరుగుతున్నది. వాస్తవానికి మనకు మైన్స్ అలాట్ చేయమంటే కూడా చేయలేదు. మీరు వేలంపాటలోనే పాల్గొనండి మేము ఇవ్వమని స్పష్టంగా కేంద్రప్రభుత్వం నిరాకరించింది. వారి తాబేదారులకు కట్టబెట్టడం కోసం ప్రయత్నం చేస్తుందనే విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీధర్‌బాబుగారు నాలుగు గ్రామాలకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ సమస్య ఉందని చెప్పారు. ఇప్పటికే ఆ నాలుగు గ్రామాలలో కూడా ఆర్ అండ్ ఆర్‌కి సంబంధించి 90శాతం పేమెంట్లు జరిగిపోయాయి. మిగతా డబ్బులు కూడా ప్రతి రూపాయి కలెక్టర్ల దగ్గర డిపాజిట్ చేయబడి ఉన్నది. అది ప్రాసెస్ జరుగుతున్నది. అది కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు ఏవైతే కట్ మోషన్లు ఇచ్చారో వారందరూ నా వివరణతో సంతృప్తి చెందారని భావిస్తున్నాను. దయచేసి పద్దును ఎటువంటి కోతలు లేకుండా ఆమోదించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ బానోతు శంకర్‌నాయక్ :- అధ్యక్షా, కేసీఆర్‌గారి ఆశీస్సులతో, మంత్రిగారి ప్రోత్సాహంతో అన్ని విధాల బాగున్నది. కానీ, ఒక్క ఐదు గ్రామాలలో చాలా ఇబ్బందికరంగా ఉన్నది. తాళ్లపూసల పల్లి, కె.సముద్రం గ్రామం, వేమునూర్, నరసింహులగూడెం, ఇంటికన్నే గ్రామాలకు ఆల్‌రెడీ 33/11 kv శాంక్షన్ అయింది. ల్యాండ్ కూడా అక్వైర్ చేయడం జరిగింది. మంత్రిగారు త్వరలో ఆ వర్క్‌లు మొదలుపెట్టాలని మనవి చేస్తున్నాను. మంత్రిగారికి ఈ విషయంలో లెటర్ కూడా ఇవ్వడం జరిగింది. దయచేసి వెంటనే పనులు మొదలుపెట్టాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోరుకంటి చందర్:- అధ్యక్షా, సింగరేణి వారసత్వ ఉద్యోగాలు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఇచ్చిన తర్వాత సింగరేణి కార్మికులు అందరూ చాలా సంతోషంగా యువకులందరూ ఉద్యోగాలు చేస్తున్నారు. మా ప్రాంతంలో ప్రత్యేకంగా మంచి నీటి విషయంలో కొంత ఇబ్బందిగా ఉన్నది. నలభై ఏండ్ల క్రితం ఒక ఫిల్టర్ బెడ్‌ను నిర్మాణం చేశారు. మిషన్ భగీరథ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఇంటింటికి స్వచ్ఛమైన నీళ్లను అందిస్తున్నారు. క్వార్టర్స్‌కు మంచి తాగు నీరు అందించాలని గతంలో విజ్ఞప్తి చేశాను. వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నాను. యాభై ఏండ్లుగా ఉన్న కొన్ని క్వార్టర్స్ పాతబడి ఉన్నాయి. ఆ క్వార్టర్స్ వెంటనే నిర్మాణం చేయాలి. చాలా క్వార్టర్స్ ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌లలో కార్మికులు కొంత మంది ఉంటున్నారు. వాళ్లకు ఆ క్వార్టర్స్‌ను ఇవ్వాలనే డిమాండ్ కూడా ఉన్నది. స్థలాల క్రమబద్ధీకరణ విషయంలో జి.ఓనెం.76ను గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇవ్వడం జరిగింది. ఆ జి.ఓ ఇవ్వడం మూలంగా అందరూ రిజిస్ట్రేషన్స్ చేయించుకుంటున్నారు. కొన్ని ఏరియాలల్లో ఇంకా తారకరామానగర్ అదే విధంగా కొన్ని ఏరియాలలో ఇంకా పట్టాలు ఇవ్వడం కోసం అడుగుతున్నారు. వాటి విషయంలో నిర్ణయం తీసుకోవాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

ఎన్‌టిపిసికి సంబంధించి కుందనపల్లి గ్రామంలో ఒక యాష్ పాండ్ ఉన్నది. అక్కడ ప్రజలందరూ ఇబ్బందిపడుతున్నారు. ఆ కుందనపల్లి గ్రామాన్ని తరలించాలని మేము కలెక్టర్‌గారికి చెప్పాము. 180ఇండ్లు మాత్రమే ఉన్నాయి. ఆ గ్రామాలను తరలించాలని కోరాము. ఎన్‌టిపిసి వాళ్లతో గౌరవ మంత్రిగారు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసి ఆ గ్రామ తరలింపు కోసం మాట్లాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

9.00 రా. **శ్రీ మల్లు భట్టి విక్రమార్క** :- ధన్యవాదాలు అధ్యక్షా, ముందుగా మీకు జన్మదిన శుభాకాంక్షలు చెబుదామని నేను ఉదయం నుంచి ప్రయత్నం చేస్తున్నాను. నాకు ఇప్పుడే మాట్లాడటానికి అవకాశం వచ్చింది. మీకు ఆయురారోగ్యాలతోపాటు ఈ సమాజానికి మంచి సేవ చేసే భాగ్యం ఆ దేవుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుతూ, మరొక్కసారి కాంగ్రెస్ శాసనసభాపక్షం నుంచి మీకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

విద్యుత్తు శాఖ మంత్రిగారు మాట్లాడిన విషయాలన్నీ విన్నాను, వారు చెప్పిన అంశాల్లో తల్లి దెయ్యం అయిందని చెప్పారు. రాష్ట్రంలో 24 గంటల విద్యుత్తు ఇవ్వడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము, కానీ కేంద్రం ప్రతి దానికి అడ్డుతగిలి, తెలంగాణ రైతాంగానికి మేము చేసే సహాయానికి అడ్డుపడుతోందని చెప్పారు. మీరు గట్టిగా పోరాటం చేయడం..... తెలంగాణ రైతాంగానికి మేము ఉన్నప్పుడు తొమ్మిది గంటల ఉచిత కరెంటు ఇచ్చాము. ఉచిత విద్యుత్తు రైతులకు ఇవ్వాలని మొదలు పెట్టింది డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రంలో మొదలు పెట్టారు. Am I right? I think yes. ఈ రాష్ట్ర విద్యుత్తు అవసరాల కోసం కావాల్సిన ప్రాజెక్టు మొదలు పెట్టింది కూడా మేమే. మీరు వచ్చి 24 గంటల కరెంటు ఇస్తాము, ఒక్క నిమిషం కూడా ఆగిపోకుండా ఇస్తున్నాము, కావాలనే కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెబుతున్నారు. మేముఎక్కడా తప్పుడు ప్రచారం చేయాలని గానీ, రైతులకు 24 గంటల కరెంటు రాకుండా ఉండాలని మేము ఎప్పుడూ కోరుకోవట్లేదు. రైతులకు 24 గంటల కరెంటు రావాలనే మేము కోరుకుంటున్నాము. కాకపోతే 24 గంటల కరెంటును మీరు ఇవ్వడంలేదనేది మాత్రం చెప్పదలుచుకున్నాము. ఇది వాస్తవం. నేను ఈ రోజే మంత్రిగారి జిల్లాకు సంబంధించిన సమాచారం మీ ద్వారా వారికి ఇవ్వదలచుకున్నాను. నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం, మర్రూరు సబ్ స్టేషన్‌ను ప్రజలు ముట్టడించారు. తిప్పర్తి రైతులు నార్కెట్‌పల్లి, అద్దంకి హైవేపై ధర్నా చేస్తూ కూర్చున్నారు. మీ సొంత జిల్లాలోనే చాలా మంది రైతులు వారు వేసే పంటలు ఎండిపోతున్నాయని సబ్ స్టేషన్లు ముట్టడిస్తూ కరెంటు కోసం ఆందోళనకు దిగారు. అన్ని జిల్లాల్లోనూ జరుగుతున్నాయి, మీరు ఆ జిల్లాకు సంబంధించినవారు కాబట్టి ఈ సమాచారం ఇచ్చాను. మీరు 24 గంటల కరెంటు ఇవ్వడంలేదు దయచేసి ఇవ్వడంకోసం ప్రయత్నం చేయండి, మీరు చెప్పిన మాట మీద నిలబడండి.

కరెంటు తీగలు ఇళ్ల మీద పోతున్నట్లు సమాచారం ఉంది, మిగతా గౌరవ శాసనసభ్యులు మాట్లాడారు, నేను కూడా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. చాలా గ్రామాలలో కొత్తగా కట్టుకున్న ఇళ్లలో, కాలనీలలో ఆనాటి ప్రభుత్వాలకు కట్టించిన ఇళ్లపై నుంచి వైర్లు షిఫ్టింగ్ చేయాలంటే ఆ గ్రామ పంచాయతీలు డబ్బులు కట్టలేకపోతున్నాయి, ఇళ్లలోని ప్రజలు కూడా కట్టలేకపోతున్నారు. దయచేసి మీరు ఒక ప్రత్యేకమైన ప్రణాళిక తీసుకొని గతంలో ఒకసారి ఇదే విషయం మీ దృష్టికి తీసుకువస్తే సబ్ ప్లాన్ నిధులు ఖర్చు పెట్టి అవసరమైతే కాలనీలను షిఫ్ట్ చేద్దామన్నారు, కానీ చేయలేదు. జనరల్‌గా ఉన్న కాలనీలలో షిఫ్ట్ చేయాలంటే ఆ గ్రామ పంచాయతీలు కట్టలేకపోతున్నాయి కాబట్టి ప్రభుత్వపరంగా చేస్తామన్నారు, అవి కూడా చేయట్లేదు. దయచేసి ఈ సంవత్సరమైనా మేము కొన్ని రెప్రజంటేషన్స్ ఇస్తాము షిఫ్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మున్సిపాలిటీస్‌లో యుటిలిటీస్ షిఫ్టింగ్ కోసం సబ్ స్టేషన్స్ కానీ, పోల్స్ షిఫ్టింగ్ కోసం కానీ ఆయా మున్సిపాలిటీస్‌కు సంబంధించిన వాళ్లు చెక్స్ ఇస్తే, లోకల్ బాడీస్ చెక్స్ ఇస్తే వాటిని విద్యుత్తు శాఖ వాళ్లుతీసుకోవడంలేదు. ఈ ప్రభుత్వానికి

సంబంధించిన చెక్కులే ఇస్తుంటే వాటిని మీరు తీసుకోకపోతే ఎట్లా, మీ గవర్నమెంటు చెక్కును మీరే స్వీకరించడంలేదు. ఉదాహరణకు మధిర, ఖమ్మం మున్సిపాలిటీలో కూడా ఉన్నాయి. మీరు కావాలంటే వెరిఫై చేయండి, ఆదేశాలు ఇవ్వండి. ఇది చాలా దారుణమైన అంశం తప్పనిసరిగా చేస్తారని, చేయాలని కోరుతున్నాను.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! سب سے پہلے میں منسٹر صاحب کا شکریہ ادا کرنا چاہتا ہوں۔ ہماری پارٹی کی جانب سے جو جو مسائل اٹھائے گئے تھے منسٹر صاحب نے سب چیزوں سے اتفاق کیا ہے۔ اس کے لئے منسٹر صاحب کا بہت بہت شکریہ۔ دوسری اہم بات یہ ہے کہ آئندہ مہینہ 23 مارچ 2023ء سے رمضان شروع ہو رہا ہے جس میں ہم لوگ ایک مہینہ روزے رکھتے ہیں۔ مارچ اور اپریل میں شدید گرمی رہتی ہے۔ ہر سال رمضان سے پہلے ٹی ایم ایل ایز کی محکمہ برقی کے عہدیداروں کے ساتھ ایک میٹنگ منعقد کی جاتی ہے۔ میں اس میٹنگ کو منعقد کرنے کے لئے گزارش کرتا ہوں۔ دوسری اہم بات یہ ہے کہ رمضان کے مہینہ میں موبائل ٹرانسفارمر کی ضرورت پڑتی ہے جیسے summer action plan ہے اس میں آپ لوگ ٹچ کیبل سپلائی کرتے ہیں اس وقت ہم آپ سے گزارش کر رہے ہیں کہ آپ ہر حلقہ اسمبلی کے لئے دس دس کلومیٹر کے فاصلہ پر ایک ٹچ کیبل فراہم کریں تو آپ کی بڑی مہربانی ہوگی۔ ہماری پارٹی نے جو بھی مسائل اٹھائے ہیں، آپ نے ان کا نہ صرف اچھی طرح جواب دیا بلکہ ہم کو درکار تیقن بھی دیا۔ اس کے لئے ہم آپ کا تہہ دل سے شکریہ ادا کرتے ہیں اور اسپیکر صاحب کا بھی شکریہ ادا کرتے ہیں۔

శ్రీ దాసరి మనోహర్ రెడ్డి :- మీ ద్వారా గౌరవ మంత్రిగారికి మున్సిపల్ పరిధిలోగానీ, గ్రామ పంచాయతీ పరిధిలోగానీ పాత లైన్లు ఉన్నా కూడా, కొత్త లైన్లు వేసేటప్పుడు కూడా మినిమమ్ రోడ్ విడ్త్ లేకుండా కొత్త లైన్లు వేయడం జరుగుతుంది. లైన్లు వేసేటప్పుడు కాంట్రాక్టర్లకు ఇస్తే వాళ్ల పని కావాలనే తొందర్లో రోడ్ల మీద కూడా స్తంభాలను పాతి లైన్లు వేయడం జరుగుతుంది. రోడ్ వెడల్పు చేసేటప్పుడు మున్సిపల్ ద్వారా మళ్లీ డబ్బులు కట్టాల్సి వస్తుంది. దయచేసి ఈ విషయంలో గౌరవ మంత్రిగారు, డిపార్టుమెంటు వారు గమనించాలని కోరుతున్నాను. కొత్త లైన్లు వేసేటప్పుడే మున్సిపల్ పరిధిలో ఉన్న రోడ్ విడ్త్‌ను అనుసరించి రోడ్లు వేయించినట్లు అయితే తిరిగి మళ్లీ డబ్బులు కట్టాల్సిన అవసరం ఉండదు. కాలయాపన జరిగే అవకాశం ఉండదు. ఈ విషయాన్ని గౌరవ మంత్రిగారు గమనించాలని కోరుతున్నాను.

శ్రీ జి.జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవసభ్యులు శంకర్ నాయక్ అడిగిన దానిని వెంటనే చర్యలు తీసుకొని ప్రారంభిస్తాము. చందర్‌గారు కూడా NTPC వారితో మీటింగ్ ఏర్పాటు చేయమని అన్నారు, అట్లాగే సింగరేణికి సంబంధించిన సమస్యను తీసువచ్చారు, చందర్‌గారు ఉంటే రేపే అసెంబ్లీకి సీఎండీ గారిని పిలుస్తాను సమస్యను పరిష్కారం చేసుకుందాము. భట్టిగారు 24 గంటలకు విద్యుత్తుకు సంబంధించి సమస్యను తీసుకువచ్చారో, వాస్తవానికి ప్రారంభంలో నేను చెప్పినప్పుడు తమరు లేనట్లు ఉన్నారు. ఆ సమస్య పరిష్కారం అయిపోయింది. 24 గంటలు కరెంటు ఎటువంటి ఆటంకం లేకుండా వస్తుంది. రెండు, మూడు రోజులుగా కొంత ఇబ్బంది వచ్చిన మాట వాస్తవం అవి కూడా ఎందుకు వచ్చాయో చెప్పాను, ఇంకా ఎవరైనా కలలు కంటే కూడా ఆ కలలు కూడా ఆవిరి అయిపోయాయి. ఎనిమిదేళ్లుగా పని లేకుండా ఉండే దీంతో కాలం గడుపుదామనుకున్నారు, కానీ వాళ్లకు పని దినాలు లేకుండాపోయాయి, ముఖ్యమంత్రిగారు మధ్యాహ్నమే వాళ్ల ఆశలమీద నీళ్లు చల్లారు. 24 గంటల విద్యుత్తు ఇవ్వద్దు అని చెప్పిన మీ పార్టీ నాయకులు మా జిల్లాలోనే ఉన్నారు, ధర్నాలు కూడా చేయించారు. నేను దానిని దృష్టిలో పెట్టుకొని చెప్పాను, వారు సంతోషపడ్డారు కానీ వారికి ఆ సంతోషం లేకుండా పోయింది. మున్సిపాలిటీస్ సంబంధించిన చెక్కులు తీసుకోవడంలేదని చెప్పారు, ఎక్కడైతే ఆ సమస్య ఉందో రాసి పంపిస్తే నేను వెంటనే చర్యలు తీసుకుంటాను. ఖమ్మం అండ్ మధిర నోట్ చేసుకొని వెంటనే దానిమీద చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది, తప్పకుండా తీసుకుందాము.

మిత్రులు జాఫర్ గారు ఏదైతే కోరారో వెంటనే దానికి సంబంధించిన సమావేశం కూడా ఏర్పాటు చేస్తాము, అది ముఖ్యమైన పండుగ కాబట్టి తప్పకుండా చిన్న అంతరాయం కూడా లేకుండా 24 గంటలు విద్యుత్తు సరఫరాకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుందాము. సమావేశం కూడా తొందర్లోనే ఏర్పాటు చేస్తామని చెప్పి వారికి తెలియజేస్తున్నాను. మనోహర్

రెడ్డిగారు చెప్పిన విషయం నా దృష్టికి కూడా వచ్చింది, నేను కూడా చూశాను. సమస్య ఏమైతుందంటే అందరూ కరెంటు కావాలంటారు, ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో ఎవరూ మా ఇంటి ముందు ట్రాన్స్‌ఫారమ్ వేయకూడదని ఒకాయన, స్తంభం పాతకూడదని ఒకాయన అంటాడు. ఈ సమస్య ఉంది, నేను ఈ సమస్యను గమనించాను, ఒకటి రెండు సందర్భాలలో మా సిబ్బందిపై కోపానికి వచ్చాను. ఆ ఇంటి వాళ్లు వేయనిస్తలేరు, ఆ బజారు వాళ్లు వేయనిస్తలేరు అంటున్నారు. దాంట్లో తప్పకుండా మన ప్రజాప్రతినిధుల బాధ్యత కూడా ఉంది మీ స్థానిక కౌన్సిలర్లు కావచ్చు, మున్సిపల్ చైర్మన్లు కావచ్చు మీ దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉంది. ప్రజాధనం దుర్వినియోగం అయ్యే అవకాశం ఉంది కాబట్టి మళ్లీ రేపు ఇబ్బంది అవుతుంది. మనం బాధ్యత తీసుకుంటే తప్ప అటువంటి విషయాలు మా దృష్టికి రావు జరిగిపోయిన తరువాత వస్తాయి కాబట్టి దయచేసి ఎవరైనా గౌరవ శాసనసభ్యులు మీ దృష్టికి వచ్చినప్పుడు అక్కడ స్థానిక మున్సిపల్ చైర్మన్లు కావచ్చు, కౌన్సిలర్లకు చెప్పి దానికి సంబంధించిన చర్యలు తీసుకుంటే బాగుంటుంది. మా దృష్టికి వచ్చినప్పుడు మేము కూడా తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేస్తూ, గౌరవసభ్యులందరూ నేను ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందారని భావిస్తున్నాను. కోతలు లేకుండా ఈ పద్దును ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

9.10 రా. **MR.SPEAKER** :- Now, the last three Demands. I request the Minister for Education to give reply to the Demands for Grants i.e. School Education and the Demand Higher Education and also the Demand Technical Education.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి(మహేశ్వరం):- అధ్యక్షా, పాఠశాల విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్య పద్దులపైన చర్చించిన గౌరవ శాసనసభ్యులు శ్రీధర్‌బాబు గారికి, అక్బరుద్దీన్ ఓవైసీ గారికి, ఈటల రాజేందర్‌గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఈ రాష్ట్రంలో విద్యా రంగాన్ని మరింత పటిష్టపరచడానికి శాసనసభ్యులందరం కలిసి కృషి చేద్దామని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

జాతి భవిత తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని, విద్య అనేది వ్యక్తి వికాసానికి, సమాజ పురోగతికి, దేశ అభి వృద్ధికి ఒక శక్తివంతమైన ఆయుధంగా మలిచే సాధనమని నమ్మిన నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు. నాణ్యమైన విద్య అందరికి అందినప్పుడే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయని గౌరవ ముఖ్యమంత్రిగారు భావిస్తూ, వినూత్నమైన మార్పులు చేస్తూ 'కేజీ టు పీజీ' వరకు ఉచిత విద్యనందించడానికి విద్యాశాఖకు దిశానిర్దేశం చేస్తున్నారు. పేద విద్యార్థులకు విద్య భారం కాకూడదని, విద్యార్థులందరూ భవిష్యత్తులో అంతర్జాతీయ అవకాశాలు అందిపుచ్చుకోవాలనేది ముఖ్యమంత్రిగారి ఆకాంక్ష. అందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారిది. వారి సంకల్ప బలంతో విద్యా రంగంలో గురుకులాల ఏర్పాటు, ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధన, "మన ఊరు-మన బడి", "మన బస్తీ-మన బడి"కార్యక్రమంతో గుణాత్మకమైన మార్పు తీసుకొని రావడం జరుగుతున్నది. కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దాలని పేద పిల్లల అభివృద్ధికి బాటలు వేయాలన్నది ముఖ్యమంత్రిగారి ఆలోచన.

అందులో భాగంగా ఇంగ్లీషు మీడియంలో బోధన అనేది సమాజంలో హోదాకు చిహ్నంగా మారింది. ఇంగ్లీషు మీడియంలో చదివితే ఉద్యోగాలు వస్తాయనే భావన సమాజంలో ఉంది. పోటీ ప్రపంచంలో ఇంగ్లీషు మీడియంలో బోధన తప్పనిసరైంది కాబట్టి రెక్కాడితే కానీ డొక్కాడని కష్ట జీవులు కూడా తమ పిల్లలను ఇంగ్లీషు మీడియంలో చదివించడానికి ప్రైవేట్ పాఠశాలల బాట పట్టడం జరుగుతున్నది. ఇది గమనించి గౌరవ ముఖ్యమంత్రిగారు మన గురుకులాలల్లో ఎస్సీ,ఎస్టీ, బిసీ, మైనారిటీలకు సంబంధించిన విద్యార్థులు ఏ విధంగానైతే అద్భుతాలు సృష్టిస్తున్నారో అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో కూడా ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

వారి ఆదేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీషు మీడియంలో భోదన చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది ఒక సామాజిక బాధ్యతగా ఈ ప్రభుత్వం భావించిందని మనవి చేస్తున్నాను. అందులో భాగంగా ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు ఇంగ్లీషు మీడియంలో ఈ సంవత్సరం విద్యా బోధన చేయడం జరుగుతుంది. 2023-24 అంటే వచ్చే సంవత్సరంలో తొమ్మిదవ తరగతికి కూడా ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధనను చేపట్టడం జరుగుతుంది. దానికి సంబంధించిన టీచర్లందరూ క్వాలిఫై అయి ఉన్నా కూడా వాళ్లందరికి అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయ సహకారంతో 80వేల మంది టీచర్లకు ఇంగ్లీషు మీడియంలో బోధించడానికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధన ప్రవేశపెడుతున్నప్పుడు బైలింగ్వెల్ బుక్స్ ఉండాలన్న ఉద్దేశంతో ద్విభాషా పుస్తకాలు అంటే ఇంగ్లీషుతోబాటు తెలుగు, ఇంగ్లీషుతోబాటు ఉర్దూ పుస్తకాలను ముద్రించి ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరంలో రెండు కోట్ల పది లక్షల పుస్తకాలను ముద్రించడం జరిగింది.

2021-22వ సంవత్సరంలో ఈ బుక్స్ ప్రింట్ చేయడానికి రూ.56కోట్లు ఖర్చు పెడితే, 2022-23 సంవత్సరానికిగాను రూ.132కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం రూ.192కోట్లు బైలింగ్వెల్ బుక్స్ ప్రింట్ చేయడానికి ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది. ఈ పాఠశాల విద్యలో ప్రాథమిక విద్య అనేది పునాది వంటిది. కరోనా సమయంలో చాలా మంది పిల్లలకు లెర్నింగ్ లాస్ ఏర్పడింది. వాళ్ల సామర్థ్యం కూడా పెంచుకోవాల్సిన అవసరం ఉందని "తొలిమెట్టు" అనే కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఇందులో టీచర్లందరూ బాగా ఇన్వాల్వ్ అయి శ్రద్ధగా చేస్తున్నందుకు వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి పిల్లల సామర్థ్యాన్ని పెంచే దిశగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్న సందర్భంలో టీచర్లందరూ చాలా బాగా ఆసక్తిగా పని చేసినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

విద్యాశాఖ మరియు సంక్షేమ శాఖల పరిధిలోని పాఠశాలలను కెజిబివిలు, మోడల్ స్కూల్స్, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు ఈ విధంగా మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 29,497 పాఠశాలల్లో 27,79,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అందులో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికి యూనిఫామ్స్ కోసం రూ.137కోట్లు ఖర్చు చేయడం జరుగుతున్నది. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం 467 భవిత కేంద్రాలను ఏర్పాటు చేశాము. అందుకు గానూ రూ.17కోట్లు సంవత్సరానికి ఖర్చు చేయడం జరుగుతున్నది.

గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారి ఆలోచన నుంచి వచ్చిన మరొక కార్యక్రమం "మన ఊరు-మన బడి", "మన బస్తీ-మన బడి" కార్యక్రమం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా మౌలిక వసతులు కల్పించాలి, అన్ని హంగులతో అన్ని సౌకర్యాలు ఉండేటట్లు చూడమని ఒక సబ్‌కమిటీ వేస్తూ, సుదీర్ఘంగా చర్చించి పాఠశాలల్లో ఏ విధంగా మార్పు రావాలన్నది ముఖ్యమంత్రిగారు ఆలోచించి ఈ కార్యక్రమం తీసుకొని రావడం జరిగింది. ప్రభుత్వ పాఠశాల పిల్లలందరూ ఎక్కువగా పేదవాళ్లే ఉంటారు. నిజంగా పాఠశాలల్లో మన భాగస్వామ్యం కొంత ఉంటే బాగుంటుందని ప్రతి గౌరవ శాసనసభ్యుడు అనుకుంటున్న సందర్భంలో ఒక మంచి కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది. దీని వల్ల కచ్చితంగా పాఠశాలల్లో మార్పు వస్తుందనేది మనందరం గమనించాలి. దాదాపు ఇరవై ఆరు వేల అరవై అయిదు పాఠశాలలు ఉంటే మూడు సంవత్సరాలలో మూడు దశలల్లో రూ.7,289కోట్లతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొదటిదశలో 9,123 పాఠశాలలను, రూ.3497కోట్లతో పన్నెండు అంశాలలో అభివృద్ధి చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో 14,71,684మంది విద్యార్థులు చదువుతున్నారు. అంటే అత్యధిక సంఖ్య విద్యార్థులు ఉన్న మండలాన్ని యూనిట్‌గా తీసుకోవడం జరిగినందున ఈ 14,71,684మంది విద్యార్థులకు బెనిఫిట్ కావడం జరుగుతుంది. రెండవ దశలో

9,123 పాఠశాలలు రూ.2,516కోట్లతో చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఈ రెండవ విడత పూర్తయితే 6,81,000మంది విద్యార్థులకు బెనిఫిట్ కావడానికి అవకాశం ఉంది. మూడవ దశలో 7,819 పాఠశాలల్లో దాదాపు రూ.1,275కోట్లతో పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. ఇందులో 12 కాంపోనెంట్స్‌గా ఇప్పటికే మనందరం గత వారంలో ఇనాగురేషన్ చేసుకోవడం జరిగింది. ఈ 12 కాంపోనెంట్స్‌లలోని పాఠశాలల్లో టాయిలెట్స్ ఉన్నా రన్నింగ్ వాటర్ లేనందుకు నిర్వహణ అనేది ఎప్పుడూ ఇబ్బందిగా ఉండేది. భవిష్యత్తులో ఆ సమస్య రాకుండా ఉండేట్లు టాయిలెట్స్ విత్ రన్నింగ్‌వాటర్ ఏర్పాటు చేయడం జరిగింది. క్లాస్ రూములలో ఎలక్ట్రికల్ వైర్లు అంతా ఊడిపోయి కొంత ఇబ్బంది ఉన్న చోట్ల ఎలక్ట్రిఫికేషన్ చేయడం జరిగింది.

మూడవది.. డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రతి పాఠశాలలో ఉండాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఫర్నిచర్‌ను స్టూడెంట్స్‌కి, స్టాఫ్‌కి ఇవ్వడం జరిగింది. మొత్తం పాఠశాలలన్నింటికి పెయింటింగ్ వేయాలని, మేజర్, మైనర్ రిపేర్స్ ఏమన్నా ఉంటే వాటిని రిపేర్ చేయాలని, గ్రీన్ చాక్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని, కాంపౌండ్ వాల్స్ పూర్తిగా ఉండాలని, కిచెన్ షెడ్స్ ఏర్పాటు చేయాలని, న్యూ క్లాస్ రూమ్స్ అంటే శిథిలావస్థలో ఉన్న క్లాస్ రూమ్‌లు ఎక్కడైనా ఉంటే న్యూ క్లాస్ రూమ్స్ తీసుకోవాలనే భాగంగా "మన ఊరు-మన బడి" కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో 4,394క్లాస్ రూమ్స్ తీసుకున్నాము. హైస్కూల్స్‌లో డైనింగ్ హాల్స్, డిజిటల్ క్లాస్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దాదాపు 5,390 ప్రైమరీ స్కూల్స్ తీసుకున్నాము. అప్పర్ ప్రైమరీ 997 స్కూల్స్, 2,736 హైస్కూల్స్ తీసుకోవడం జరిగింది. వీటన్నింటికి ఆన్‌లైన్ లోనే మంజూరు ఇవ్వాలన్న ఉద్దేశంతో పారదర్శకంగా ఉండేటట్లు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా రెండు క్వాలిటీ కంట్రోల్ టీమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నాము. ఏదైనా సలహాలు కావాలన్నా ఇవ్వడానికి ఒక రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్‌ను నియమించడం జరిగింది. వర్క్ చేయడంలో జాప్యం కాకుండా ఉండడానికి 30లక్షలలోపు అయితే విద్యా కమిటీ ఛైర్మన్ల ద్వారా చేయించాలని, 30లక్షల పైచిలుకు అదనంగా ఎంత ఉన్నా టెండర్ పిలవాలనుకున్నాము. నాలుగుసార్లు టెండర్ పిలిచినా ఎవ్వరూ రాకపోతే అవి కూడా విద్యా కమిటీ ఛైర్మన్ల ద్వారానే చేయించాలని ఇచ్చిన దాంట్లో గౌరవ శాసనసభ్యులు చొరవ తీసుకుని పూర్తి చేయించాలని మనవి చేస్తున్నాను. వీటితోపాటు 12 కాంపోనెంట్స్ అనుకున్న దాంట్లో గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు మరోమాట చెప్పారు."మన ఊరు-మన బడి" కార్యక్రమంలో భాగంగా ఒక క్లాస్ రూమ్‌లో నాలుగు లైట్లు, నాలుగు ఫ్యాన్లు పెడుతున్నప్పుడు విద్యుత్తు సమస్య ఉండకూడదంటే మీరు ఇంకా ఏమైనా ఆలోచించండని అన్నప్పుడు సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నాము.

9.20 రా. దాదాపు రూ. 32 కోట్లతో 1521 ప్రభుత్వ పాఠశాలల్లో సోలార్ ప్యానెల్స్ ఫిట్ చేస్తున్నాము. అందులో ప్రాథమిక పాఠశాలలు 199 కాగా, ప్రాథమికోన్నత పాఠశాలలు 79, 1243 ఉన్నత పాఠశాలలు కాగా మొత్తం కలిపితే 1521 పాఠశాలల్లో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఇప్పటికే 101 పాఠశాలల్లో ఈ సోలార్ ప్యానెల్స్ ఫిట్ చేయడం జరిగింది, వినియోగంలోకి వస్తున్నాయి. ఇంకో కాంపొనెంట్ ఏమిటంటే గ్రౌండ్‌ను లెవలింగ్ చేయాలని ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అలాగే, ప్రతి పాఠశాలలో లైబ్రేరీ ఉండాలని ఆదేశాలివ్వడం జరిగింది. దాంతో 10,000 పాఠశాలల్లో లైబ్రేరీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా ఇప్పటికే 600 పైచిలుకు పాఠశాలల్లో లైబ్రరీస్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఒకరోజు గౌరవ మంత్రివర్యులు కెటిఆర్ గారి నియోజకవర్గంలో ఒక పాఠశాల ప్రారంభోత్సవానికి వెళ్లడం జరిగింది. కెజి టు పిజి ఉచిత విద్యను ఒకే క్యాంపస్‌లో అందించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఏదైతే కల గన్నారో, ఆవిధంగా మున్సిపల్ మంత్రి గారి నియోజకవర్గంలో కెజి టు పిజిని ఒకే కాంపౌండ్ వాల్‌లో కట్టిన సందర్భంలో గౌరవ మంత్రివర్యులకు ప్రత్యేకమైన

అభినందనలు. వారు చాలా శ్రద్ధ తీసుకొని వారి నియోజకవర్గంలో కట్టించడం జరిగింది.

అదేవిధంగా, మన ఊరు–మన బడిలో భాగంగా మిగతావన్నీ కూడా పూర్తి చేయడానికి గౌరవ శాసనసభ్యులు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, నిధులకు కొరత లేదు. శాసనసభ్యులుగా మనం కొంత చొరవ తీసుకొని స్పీడప్ చేస్తేనే క్రింది లెవల్‌లో కూడా స్పీడప్ అవుతుంది. కాబట్టి, ఈ మొదటి దశలోనివి వీలైనంత తొందరగా పూర్తి చేసుకుంటే, రెండవ దశకు కూడా ముఖ్యమంత్రి గారు నిధులు అలాట్ చేశారు. కాబట్టి, గౌరవ శాసనసభ్యులు మొదటి దశలో తీసుకున్న పాఠశాలల పనులు తొందరగా పూర్తయ్యేందుకు చొరవ తీసుకోవాలని మరొక్కసారి విజ్ఞప్తి చేస్తున్నాను. శాసనసభ్యులు ఏదైనా కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లోకి వెళ్తున్నప్పుడు విధిగా ఈ పాఠశాలలను సందర్శించేందుకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, మనం వాటిని సందర్శించినప్పుడు అక్కడ ఇంకా ఏమైనా సమస్యలుంటే తెలిసే అవకాశం ఉంటుంది. అలాగే గ్రామ పంచాయతీ వారు మెయింటనెన్స్ చేయాలి కాబట్టి, వారి సహకారం అందుతుందా? లేదా అనేది పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మనకు తెలిపే అవకాశం ఉంటుంది. కాబట్టి, ప్రజాప్రతినిధులుగా గౌరవ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, ఎంపీలు, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు గానీ, ఎవరైనా విధిగా పాఠశాలల సందర్శన చేద్దామని మీద్వారా ప్రజాప్రతినిధులందరినీ కోరుతున్నాను. గౌరవ మున్సిపల్ శాఖా మాత్యులు వారు చేసిన పనులకు సంబంధించిన ఫొటోలు చూపించారు. అన్ని నేను తీసుకురాలేదు కానీ, నాకు కూడా అనుమతిని ఇస్తే నేను కూడా ఒక నాలుగు చూపిస్తాను. మన ఊరు – మన బడిలో భాగంగా బాగు చేసుకున్న ఇదొక(ఫొటోలు ప్రదర్శించడం జరిగింది) పాఠశాలవి ఈ ఫొటోలు. ఫర్నీచర్, లైటింగ్, గ్రీన్ చాక్‌బోర్డ్ అన్నీ కూడా ఇందులో వచ్చాయి. డైనింగ్ హాల్స్ ఎంతో బాగున్నాయి అధ్యక్షా, ఈ క్రెడిట్ అంతా కూడా మా మంత్రి గారు కెటి రామారావు గారికి ఇవ్వాలి. కమిటీలో చర్చించుకున్నప్పుడు డైనింగ్ హాల్స్ వద్దంటే, లేదు ఖచ్చితంగా డైనింగ్ హాల్స్ ఉండాలని మమ్మల్ని ప్రెజర్ చేసి డైనింగ్‌హాల్స్ కూడా తీసుకోవాలన్నారు. ఇది ఒక డైనింగ్ హాల్(డైనింగ్ హాల్ ఫొటోను ప్రదర్శించడం జరిగింది). అలాగే, పిల్లలకు రన్నింగ్ వాటర్‌తో కూడిన టాయిలెట్స్(ఫొటోలు ప్రదర్శించడం జరిగింది). కొంతమంది కలెక్టర్లు చాలా శ్రద్ధ తీసుకొని చేపిస్తున్నారు. గ్రీనరీ విషయంలో గానీ, ఇతరత్రా అంశాల్లో చాలా శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారిని కూడా అభినందిస్తూ మిగతావి కూడా అలాగే పూర్తి చేయాలని కోరుతున్నాను.

పేదపిల్లలు పాఠశాలలకు వచ్చినప్పుడు వారు మానసికంగా, శారీరకంగా ఎదగడానికి గానీ, హాజరు శాతాన్ని పెంచడానికి గానీ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం జరుగుతోంది. అధ్యక్షా, ఇది కేంద్ర ప్రాయోజిత పథకం అయినా కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రత్యేక శ్రద్ధవల్ల రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని, ఒక్కో విద్యార్థికి వారానికి మూడు గ్రుడ్ల చొప్పున అదనంగా అందించడం జరుగుతోంది. దేశం మొత్తంమీద ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుంటే, మన రాష్ట్రంలో తొమ్మిది, పదవ తరగతి పిల్లలకు మన రాష్ట్ర నిధులతోనే మధ్యాహ్న భోజన పథకాన్ని అందించడం జరుగుతోంది. ఈ పథకం ద్వారా ఈ సంవత్సరం రూ.376.40కోట్ల ఖర్చుతో 20,99,000 మంది పిల్లలకి మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నాము. వారానికి మూడు గ్రుడ్లు అందజేయడం వల్ల సంవత్సరానికి అదనంగా రూ.199కోట్లు రాష్ట్రప్రభుత్వం భరిస్తోంది. అదేవిధంగా సన్నబియ్యానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.240కోటు భరిస్తోంది. అదనంగా తొమ్మిది, పదవ తరగతికి సంబంధించిన 4,27,000 మంది పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించడం వల్ల అదనంగా రాష్ట్రప్రభుత్వం రూ.158కోట్లు భరిస్తోంది.

గతంలో cook cum helpersకి గౌరవ వేతనంగా నెలకి వెయ్యి రూపాయలు అందించడం జరుగుతుండేది. కానీ, గత శాసనసభ సమావేశాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు వారి గౌరవ వేతనాన్ని ప్రస్తుతం మూడు వేలకు పెంచడం జరిగింది. వారందరి తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. అందులో భాగంగా 54,201మంది cook cum helpersగా పని చేస్తున్నారు. దీనికి అదనంగా రూ.130కోట్లు ఖర్చు వస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు హానరోరియమ్ పెంచిన సందర్భంలో అక్కడ చదువుతున్న పిల్లలకి భోజనంలో ఎక్కడా ఇబ్బంది కాకుండా మంచి నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా చొరవ తీసుకోవాలని తమరి ద్వారా ఈ cook cum helpers ఎవరైతే ఉన్నారో వారికి ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. పిల్లలకు మంచి భోజనం పెడితే, ఇదే మనం గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలిపినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను.

ఇలా ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలకి మధ్యాహ్న భోజనానికి రూ.376కోట్లు, రూ.119కోట్లు గుడ్లకి ఖర్చుపెడుతున్నాం. రూ.240కోట్లు సన్న బియ్యం కొరకు ఖర్చు చేస్తున్నాం. రూ.158కోట్లు తొమ్మిది, పదవ తరగతి పిల్లలకి ఖర్చు చేయడం జరుగుతోంది. రూ.130కోట్లు cook cum helpersకి ఖర్చు పెడుతున్నాం. మొత్తంగా రూ.1,024కోట్లు ఖర్చు అవుతుంటే, ఇందులో కేంద్రం భరించేది కేవలం రూ.228కోట్లు మాత్రమే. మిగతాది అంతా కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందని సభ ద్వారా సభ్యులకి అదేవిధంగా రాష్ట్రప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఇందులో ఎక్కడా రాజీ పడకుండా సన్న బియ్యంతో పెట్టాలని, ఖచ్చితంగా గుడ్లు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలివ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను.

కస్తూర్బా గురుకుల పాఠశాలలు :

ఎవరైతే మధ్యలో చదువు ఆపేస్తారో, ఆ పిల్లలందరికీ దీంట్లో చదువు చెప్పించడానికి తెలంగాణ రాకముందు దాదాపుగా 391కస్తూర్బా గురుకుల పాఠశాలలు ఉంటే, తరువాత 84కి మంజూరు తీసుకోవడం జరిగింది. ఈ పాఠశాలల్లో పదవ తరగతి వరకే ఉంటుంది. కాబట్టి, వాటిని అప్‌గ్రేడ్ చేయాలని రిక్వెస్ట్ చేస్తే 475 కస్తూర్బా పాఠశాలలు ఉంటే, వాటిలో 245 పాఠశాలలను మాత్రమే అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఎందుకంటే ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన స్కీమ్స్ కాబట్టి, వీటిలో 60శాతం కేంద్ర ప్రభుత్వం భరిస్తే, 40శాతం రాష్ట్రప్రభుత్వం భరిస్తోంది. ఈ పాఠశాలల్లో దాదాపుగా 1,10,000 వంది పిల్లలు చదువుకొంటున్నారు. వాటిపై సంవత్సరానికి రూ.650కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది. అయితే, మొత్తం అన్ని పాఠశాలలని ఒకటేసారి అప్‌గ్రేడ్ చేయాలని రిక్వెస్ట్ చేయడం జరుగుతుంది. ఎందుకంటే ఇందులో అమ్మాయిలు ఎక్కువమంది ఉంటారు. కాబట్టి, బాల్య వివాహాలు జరగకుండా ఉంటాయని సామాజిక అంశాలను దృష్టిలో పెట్టుకొని వాటికి అడ్డుకట్ట వేయవచ్చని, బాలికల విద్యను ప్రమోట్ చేస్తూ, డ్రాపవుట్స్ తగ్గించవచ్చని ఆలోచించి అప్‌గ్రేడ్ చేయాలని ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినా స్పందించడం లేదు. మరి బేటీ బచావో-బేటీ పడావో అనే నినాదం మాటలకే పరిమితం అయిందని ఇది చూస్తే అర్థం అవుతుంది.

మోడల్ స్కూల్స్ :

194 మండలాల్లో మోడల్ స్కూల్స్ ఉంటే, ఇందులో దాదాపుగా 1,28,000 పిల్లలు ఇందులో చదువును అభ్యసిస్తున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ మోడల్ స్కూల్స్‌ని మంజూరు చేసినా, మోదీ గారి ప్రభుత్వం రాగానే, వీటి నిర్వహణ నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకోవడం జరిగింది. మోడల్ స్కూల్స్‌కి మేము నిధులు మంజూరు చేయము, మీరు ఆపివేస్తే ఆపివేయండి అని కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పుడు పేద పిల్లలకు సంబంధించిన మోడల్ స్కూల్స్‌ని ఖచ్చితంగా కంటిన్యూ చేయాలని, ఖర్చు ఎంతైనా ఫరవాలేదు వాటిని మాత్రం ఆపవద్దని గౌరవ ముఖ్యమంత్రి గారు మాకు ఆదేశాలివ్వడం జరిగింది.

9.30 రా. మోడల్ స్కూల్స్ నిర్వహణ కోసం ప్రతి సంవత్సరం 442 కోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది. అంటే ఒక రకంగా ఈ 194 స్కూల్స్‌ని కూడా కొత్తగా మనమే

మొదలు పెట్టుకున్నట్లు. కేంద్రప్రభుత్వం వారు మధ్యలో వదిలేసినా మనం ఖర్చుకు వెనక్కిపోకుండా ముఖ్యమంత్రిగారు ఈ స్కూళ్ళను కంటిన్యూ చేయడం జరిగింది. వాటిలో ఒక వంద మంది విద్యార్థులు ఉండే విధంగా హాస్టళ్ళను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. తొమ్మిదవ తరగతి నుండే మార్కెట్లో డిమాండు ఉండే వొకేషనల్ కోర్సులను కూడా ఈ స్కూళ్ళలో ప్రవేశపెట్టడంలో భాగంగా టూరిజం, హాస్పిటాలిటీ, బ్యూటీ అండ్ వెల్‌నెస్, బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, వ్యవసాయం మార్కెటింగ్, ఐ.టి., ఐ.టి.ఇ.ఎస్ లాంటి కోర్సులను కూడా ప్రవేశ పెట్టడం జరిగింది. ఇందులో విద్యార్థులు మంచి ఫలితాలను కూడా సాధిస్తున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో 9 మందికి, అగ్రికల్చర్ విభాగంలో 14 మందికి సీట్లు రావడం జరిగింది. పదవతరగతిలో 97 శాతం, ఇంటర్మీడియట్‌లో 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో పనిచేస్తున్న వారికి ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు సర్వీసు రూల్సుని కూడా ఫ్రేం చేయడం జరిగింది. అన్ని స్కూళ్ళలో జెఇఇ., ఐఐటి, నీట్ కోసం కోచింగ్ కూడా ఇవ్వడం జరుగుతుంది.

తెలంగాణ గురుకుల విద్యాలయాలు – తెలంగాణలో దాదాపు 35 రెసిడెన్షియల్ స్కూళ్ళు, గురుకులాలు ఉంటాయి. వీటిలో దాదాపు 22,000 మంది పిల్లలు చదువుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ 32 స్కూళ్లను అప్‌గ్రేడ్ చేస్తూ ఇంటర్మీడియట్ వరకు పెట్టడం జరిగింది. అన్ని గురుకులాల కన్నా మంచి ఫలితాలు ఇందులో వస్తుంటాయి. అన్ని గురుకులాలలోని విద్యార్థులకు ఏవిధంగా అయితే అన్ని సదుపాయలను అందజేస్తున్నామో, ఈ సంవత్సరం నుంచి ఈ గురుకులాలలో ఉన్న పిల్లలకు అన్నీ సదుపాయాలను అందజేయాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

గడచిన ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర సగటు ఉత్తీర్ణత శాతం కన్నా, ఇతర గురుకుల సంస్థల కన్నా పదవ తరగతిలో, ఇంటర్మీడియట్‌లో మంచి ఫలితాలను సాధించారు. పదవ తరగతిలో వందకు వంద శాతం ఫలితాలు వచ్చాయి. ఇంటర్మీడియట్‌లో 97 శాతం ఫలితాలు రావడం జరిగింది. ఈ సంవత్సరం గురుకులాలలో చదువుకున్న విద్యార్థులలో 15 మందికి ఎం.బి.బి.ఎస్‌లో సీట్లు రావడం జరిగింది. బి.డి.ఎస్‌లో ఒకరికి, ఐఐటిలో ముగ్గురికి, ఐఐఐటిలో ముగ్గురికి, నీట్‌లో ఏడుగురికి అడ్మిషన్లు రావడం జరిగింది. వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారి మానస పుత్రిక లాంటి గురుకులాలలో ఫలితాలు ఏ విధంగా వస్తున్నాయో మనందరం చూస్తున్నాము. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 293 గురుకులాలు ఉంటే ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు ఎస్.టి, ఎస్.సి, బి.సి., మైనారిటీలకు కూడా గురుకులాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పాతవి, కొత్తవి అన్ని గురుకులాలు కలిపితే 1002 గురుకులాలు ఏర్పాటయ్యాయి, వాటిలో దాదాపు 5,59,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

రాష్ట్రం ఏర్పడిన తొలి నాళ్ళలో గురుకులాలకి రూ.744 కోట్లు ఖర్చుచేస్తే, ఈరోజు రూ.3,400 కోట్లను గురుకులాల మీద ఖర్చు చేస్తున్నాము. నిజంగా బడుగు, బలహీన వర్గాల వారి పిల్లలకు మంచి విద్యను అందించాలనే సంకల్పం ముఖ్యమంత్రిగారిలో కనిపిస్తుంది. వీటిలో ఎస్.టి, ఎస్.సి, బి.సి., మైనారిటీ, దివ్యాంగుల విద్యార్థులకు బోధన రుసుము, ఉపకార వేతనాలకు నిధులను పెంచడం జరిగింది.

బిసి ఉపకార వేతనాలకు 1568 కోట్ల రూపాయలు, ఎస్.సి సంక్షేమ శాఖలో రూ.605 కోట్లు, ఎస్.టి సంక్షేమ శాఖకు రూ. 349 కోట్ల రూపాయలు, మైనారిటీ సంక్షేమ శాఖలో రూ.306 కోట్లు, అంటే మొత్తం 2849 కోట్ల రూపాయలను ఉపకార వేతనాల రూపంలో ఈ గురుకులాలకు అందిస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ గురుకులాలలో చదువుతున్న దాదాపు 3049 మంది విద్యార్థులు ఐఐఎం., ఐఐటి, ఎం.బి.బి.ఎస్‌లలో మంచి మంచి సీట్లను పొందడం జరిగింది.

దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్.టి, ఎస్.సి, బి.సి., మైనారిటీ విద్యార్థులకు ఓవర్ సీస్ స్కాలర్‌షిప్స్.. నిజంగా విదేశాలకు వెళ్ళి చదువుకోవడం అనేది పేదవారికి కలగానే ఉండేది. కానీ గౌరవ ముఖ్యమంత్రిగారి నిర్ణయం వల్ల పేద విద్యార్థులు కూడా విదేశాలలో చదువుకొనగలరు అనే భరోసా కల్పించారు. ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ ద్వారా ఒకొక్కరికి అందిస్తున్న 20 లక్షల రూపాయలతో 6651మంది విద్యార్థులు ఇప్పటివరకు విదేశాలకు వెళ్ళి చదువుతున్నారనే గొప్ప విషయాన్ని మీ ముందుకు తీసుకువస్తున్నాను అధ్యక్షా. నిజంగానే ఆ పేద విద్యార్థి కలలో కూడా ఊహించి ఉండడు.

దీనితోపాటూ మధ్యలోనే చదువు ఆపేసిన దళిత గిరిజన ఆడపిల్లలను ఖచ్చితంగా చదివించాలనే ఆలోచనతో ఎస్.సి., ఎస్.టి ఆడపిల్లల ఉన్నత చదువులకోసం గురుకులాలలో 53 మహిళా డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశారు. ఇది ఆడపిల్లల పట్ల ముఖ్యమంత్రిగారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. ఐదు డిగ్రీ కాలేజీలలో పి.జి కోర్సులను కూడా ప్రవేశ పెట్టారు. 53 గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఐదు డిగ్రీ కాలేజీలలో పిజి కోర్సులను ప్రారంభించారు. ఎస్.సి., ఎస్.టి విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన విద్యాసౌకర్యాలను అధ్యయనం చేయడానికి 14 రాష్ట్రాల ప్రతినిధులు మన రాష్ట్రాన్ని సందర్శించారని గొప్పగా తెలియజేస్తున్నాను. మన రాష్ట్ర గురుకుల సంక్షేమ విద్యావిధానం ద్వారా సాధించిన గుణాత్మకమైన మార్పును హార్వర్డ్ యూనివర్సిటీ ఒకకేస్ స్టడీగా తీసుకోవడం జరిగింది. ఇది తెలంగాణ గురుకులాలు సాధించిన ఘనత, ఇది కేసీఆర్ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం అధ్యక్షా. గురుకులాలలోని 116 గురుకులాలను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేశాము. మోడల్‌స్కూల్స్, గురుకులాలు మొత్తం 116 స్కూళ్ళను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది.

ఇంటర్మీడియట్‌కి సంబంధించి – రాష్ట్రంలో 407 ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజీలు ఉన్నాయి. 2016–17 సంవత్సరంలో ఆ కాలేజీలలో 1,63,000 మంది విద్యార్థులు ఉంటే, ఈరోజు ఆ విద్యార్థుల సంఖ్య 1,97,000కు పెరగడం జరిగింది. ఇందులో రెండు కారణాలు ఉన్నాయి అధ్యక్షా. ఒకటి జూనియర్ కాలేజీలలో ఉచితంగా విద్యను ప్రవేశపెట్టడం, రెండవది పాఠ్యపుస్తకాలను ఉచితంగా విద్యార్థులకు అందించడం. ఈ రెండిటివల్ల కూడా అడ్మిషన్లు పెరగడం జరిగింది. జూనియర్ కాలేజీలలో పాఠ్యపుస్తకాలను అందించడానికి ప్రతి సంవత్సరం 26 కోట్ల రూపాయలను ఖర్చుపెడుతున్నాము. అదేకాకుండా తెలంగాణ ఏర్పడక ముందు జూనియర్ కాలేజీలలో 5000 పోస్టులు మాత్రమే ఉంటే, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వాటిని 6656కు పెంచడం జరిగింది. అంటే ఇంచుమించు 1600 పోస్టులను అదనంగా ఇచ్చాము. దానివల్ల కాలేజీలలో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుందనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు జూనియర్ కాలేజీలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి .. ఈ అంశాన్ని ఉదయం గౌరవ సభ్యులు ఈ సభలో ప్రస్తావించారు., ముఖ్యమంత్రిగారు వాటికి కూడా మంజూరు ఇవ్వడం జరిగిందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇదే కాకుండా విద్యార్థులు పరీక్షల సమయంలో టెన్షన్ పడకుండా, వాళ్ళు ఒత్తిడికి లోను కాకుండా ఉండటానికి 2500 మంది స్టూడెంట్ కౌన్సిలర్లను కూడా నియమించాము. వాళ్ళకు ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగింది. పరీక్షల సమయంలో ఇంటర్మీడియట్ బోర్డులో కూడా ఐదు మంది మానసిక నిపుణులను అందుబాటులో ఉంచడం జరుగుతుంది. స్టూడెంట్లు ఎక్కడైనా ఒత్తిడికి లోనైతే ఆ మానసిక నిపుణులు అందుబాటులో ఉంటారు అధ్యక్షా.

ఇంటర్మీడియట్ లో 22 వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. ఇది రెండు సంవత్సరాల కోర్సు. దాదాపు 49,000 మంది విద్యార్థులు ఈ కోర్సులలో ఉన్నారు. వారికి ఉద్యోగ మేళాలను నిర్వహించడంతో పాటూ 40 స్వల్ప కాలిక వృత్తి విద్యాకోర్సులను కూడా నిర్వహించడం

జరిగింది. మార్కెట్లో డిమాండు వున్న కోర్సులనే ప్రవేశ పెట్టండని గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు చెప్పారు.

9.40 రా. అధ్యక్షా, అందులో భాగంగా ఒక ఆరు కోర్సులను కొత్తగా ప్రవేశపెట్టాము. అదే కాకుండా హైదరాబాద్, హన్మకొండ, నల్గొండ, మహబూబ్ నగర్, ఫలక్‌నుమా, కూకట్‌పల్లిలో వొకేషనల్ జూనియర్ కళాశాలల్లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లను తీర్చిదిద్దడం జరిగింది. వీటిలో కంప్యూటర్ సైన్సు, ఎలక్ట్రానిక్స్‌కి సంబంధించిన కోర్సులను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. దానితోపాటు సిలబస్ మార్చుకోవడానికి Centurian Universityతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. కామర్స్ తరహా కోర్సులను మార్చుకోవడానికి Institute of Chartered Accountants of Indiaతో కూడా ఒప్పందం చేసుకున్నాము. గత సంవత్సరంలో జూనియర్ కాలేజీలలో చదువుతున్న పిల్లలకి ఎంసెట్, నీట్, జేఇఇ వంటి ప్రవేశ పరీక్షలకు 20 కేంద్రాలలో ప్రత్యేక శిక్షణ ఇచ్చాము. ఇరవై వేల మంది విద్యార్థులు అటెండ్ అయినారు. 2665 మంది ఉత్తమ ర్యాంకులు సాధించారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు– చదువు చెప్పడమే కాదు, వారికి ఉపాధి దొరికే విధంగా వారికి కావలసిన దారి కూడా చూపించాలని మాకు తరచు చెబుతుంటారు. మేము ఆ దిశగా ప్రయత్నం చేస్తున్నాము.

పాలిటెక్నిక్ కాలేజీలకి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత 12, ఈ మధ్యన 2 మొత్తం 14 పాలిటెక్నిక్ కాలేజీలకు అనుమతి ఇవ్వడం జరిగింది. అందులో చదువుతున్న పిల్లలందరికీ పారిశ్రామిక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్, దానిని బాసర ట్రిపుల్ ఐటి అని పిలుస్తాము. దీనికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. బోధనలో ఇన్ఫర్మేషన్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీని విరివిగా ఉపయోగించుకుంటూ దేశంలో మొట్టమొదటిసారిగా గ్రామీణ ప్రాంతానికి ప్రాధాన్యత ఇస్తున్న యూనివర్శిటీ అధ్యక్షా. ఇది ఒక ప్రత్యేక విద్యా నమూనా కలిగి, విద్యారంగంలో ఒక ఆదర్శవంతమైన ధోరణి కలిగి ఉంది. దీనిని బాసరలో ఏర్పాటు చేసుకున్నాము. ప్రత్యేకంగా పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన గ్రామీణ విద్యార్థులను మాత్రమే ఇందులో తీసుకోవడం జరుగుతుంది. గతంలో, తెలంగాణ రాకముందు వెయ్యి అడ్మిషన్లు ఉంటే, నేడు గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో అవి 1500కి పెరిగింది. దేశంలో వెయ్యి యూనివర్శిటీలలో దీనికి 36వ ర్యాంకు లభించింది. ఇందులో పిల్లలు అంత బాగా చదువుతున్నారు. బోధన ఉత్తమ స్థాయిలో ఉంటుంది. ఈ మూడు, నాలుగు నెలల్లో ప్రత్యేకంగా యాభై కోట్ల రూపాయలు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ యూనివర్శిటీకి మంజూరుఇచ్చారు. ఆ పిల్లలందరి తరఫున ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. అక్కడ డైరెక్టర్ మరియు వి.సి.గారిని అపాయింట్ చేసిన తరువాత వాళ్లు చొరవ తీసుకుని విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కావచ్చు, వారి సంక్షేమం కావచ్చు, కెరియర్ కావచ్చు, ప్రత్యేకమైన శ్రద్ధ వహించడం జరుగుతుంది. వారి ఆరోగ్యం విషయంలో కూడా కేర్ తీసుకోవడం జరుగుతున్నది. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెంటర్‌ను ఏర్పాటుచేయడం జరిగింది. ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

1200 మంది పిల్లలకు కళ్లజోళ్లను, ఎల్.వి.ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ వారి సహకారంతో ఇవ్వడం జరిగింది. వారికి ధన్యవాదాలు. ప్రతి విద్యార్థికి ఆరోగ్య బీమా కల్పించాము. వాళ్ల ప్రొఫైల్ కూడా తయారుచేసి పెట్టాము. దాదాపు 16 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, పరిశ్రమలతో టై అప్ చేసుకోవడం జరిగింది. ట్రిబుల్ ఐటి, ఐఐటి-హెచ్, జెఎన్‌టియు, హైదరాబాద్ మొదలైన వాటితో అవగాహన ఒప్పందం చేసుకున్నాము. వాటిలో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌తో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యలో సంస్కరణలు తీసుకురావడానికి వేరే విద్యా సంస్థలతో కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఇందులో ప్రత్యేకంగా కెరియర్

విషయంలోగాని, మిగిలిన విషయాలలోగాని గౌరవ ఐటి, పరిశ్రమల శాఖ మంత్రిగారు కూడా ప్రత్యేకమైన శ్రద్ధ వహించినందుకు వారికి ధన్యవాదాలు. అదేగాక మున్సిపల్ శాఖ తరఫున అక్కడ ఎకో పార్కుని ఏర్పాటుచేయడం,క్యాంపస్ సుందరీకరణ కాని, అక్కడ ఉన్న లేక్ బ్యూటిఫికేషన్ విషయంలోగాని ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నందుకు మంత్రిగారికి మా అందరి తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు.

చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా యూనివర్శిటీలకి గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.500 కోట్లు కేటాయించారు. వారికి ప్రత్యేకంగాధన్యవాదాలు. తెలంగాణ మహిళా యూనివర్శిటీకి కూడా ఒక వంద కోట్ల రూపాయలు కేటాయించారు. దాంతోపాటు జెఎన్‌టియు, సుల్తాన్‌పూర్ క్యాంపస్‌ను కూడా ఫార్మా యూనివర్శిటీగా తీర్చిదిద్దబోతా ఉన్నాము. ఉస్మానియా యూనివర్శిటీకి గత సంవత్సరం రూ.414 కోట్లు కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.457 కోట్లు కేటాయించడం జరిగింది. తెలంగాణ రాకముందు 2014లో రూ.219 కోట్లు మాత్రమే వాళ్ల బడ్జెటు. దానికి రెట్టింపు చేసిన విషయం గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటికే రెండు ఇంజనీరింగ్ కాలేజీలు గౌరవ ముఖ్యమంత్రిగారు మంజూరు ఇవ్వడం జరిగింది. ఒకటి సిరిసిల్లలో, మరొకటి వనపర్తిలో. ఇంకా రెండు ఇంజనీరింగ్ కాలేజీలు ఒకటి మహబూబాబాద్, మరొకటి కొత్తగూడెంలో త్వరలో ఏర్పాటుచేయబోతున్నామని సభ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

అదే విధంగా స్కాలర్ షిప్స్ మరియు డైట్ చార్జీలకు సంబంధించి, యూనివర్శిటీలలో 2022-23లో రూ.4,960 కోట్లు ఇవ్వగా, ఈ సంవత్సరం రూ. 5,609 కోట్లు ప్రతిపాదించుకోవడం జరిగింది. వాటిని కూడా పెంచడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో, ప్రత్యేకించి విద్యారంగంలో ప్రతిభ కనబరుస్తున్నది. దేశవ్యాప్తంగా గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 27.3 ఉంటే, తెలంగాణ గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 39.1 ఉంది. ఇది నిజంగా చాలా గొప్ప విషయమని తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా, ప్రతి లక్ష జనాభాకు ఉన్నత విద్యాసంస్థల పరంగా చూస్తే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రెండవ స్థానంలో ఉంది. ఇది గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకుంటున్న చర్యలకి ఉదాహరణ అని తెలియజేసుకుంటున్నాను. ఇదే కాకుండా మరొక ముఖ్యమైన అంశాన్ని కూడా మేము తీసుకోవడం జరిగింది. డిగ్రీ కాలేజీల్లో దోస్త్ ద్వారా ప్రవేశాలు జరిపిస్తున్నాము. రెండవది ఎక్కడ చూసినా నకిలీ సర్టిఫికెట్లు కనిపిస్తున్నాయి. అటువంటివి జరగకుండా తెలంగాణ ఉన్నత విద్యామండలి ద్వారా స్టూడెంట్ అకడమిక్ వెరిఫికేషన్ ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. ఇది దేశంలోనే ప్రత్యేకమైనది. నకిలీ సర్టిఫికెట్ల బెడదను నివారించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రపంచంలో ఎక్కడినుండైనా సర్టిఫికెట్లను క్షణాల్లోనే వెరిఫై చేసుకునే అవకాశం కలుగుతుందని కూడా తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా ఉద్యోగాలకి సంబంధించిన నోటిఫికేషన్ ఏదైతే ఉందో దానికి సంబంధించి అన్ని యూనివర్శిటీల్లో కూడా ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఎంబిబిఎస్, బిడిఎస్, బి.టెక్ లేదా మరేదైనా గ్రాడ్యుయేట్ విద్యార్థులకు పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, హిస్టరీ, ఎకనామిక్స్ వంటి కోర్సులలో చేరేందుకు అవకాశం ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థులు విదేశాల్లో తమ క్వాలిఫికేషన్లను మెరుగుపరచుకోవడానికి జర్మనీ, జపనీస్, స్పానిష్, చైనీస్ కోర్సులను కూడా గ్రాడ్యుయేషన్‌లో చేర్చాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మార్కెట్‌లో డిమాండ్ అధికంగా ఉన్న డేటా సైన్స్‌గాని, లేదా బ్యాచిలర్ ఆఫ్ డిజిటల్ సైన్స్‌గాని, పబ్లిక్ పాలసీ, గవర్నెన్స్, బయో ఇన్ఫర్మాటిక్స్, లాజిస్టిక్స్ వంటి కోర్సులను కూడా గ్రాడ్యుయేషన్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి ఉస్మానియా యూనివర్శిటీగాని, జేఎన్‌టియు గాని, కాకతీయ యూనివర్శిటీ గాని అంతర్జాతీయ స్థాయిలో ఇతర యూనివర్శిటీలతో టైఅప్ చేసుకోవడం జరిగింది. దీని వల్ల విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయి. విదేశాలలో ఉన్న

యూనివర్శిటీలలో వారు చదువుకోవడానికి వీలు కలుగుతుంది.

గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చేముందు గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ఎనిమిది సంవత్సరాలలో విద్య మీద ఎంత ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టారంటే దాదాపుగా అనేక సందర్భాలలో పాఠశాలలు మూసివేయడం గురించి చెబుతున్నారు. స్టూడెంట్సు ఉన్నచోట ఎక్కడా కూడా స్కూల్స్ మూసివేయడం జరగలేదు. అసలు ఒక్కస్టూడెంటు కూడా లేని చోట ఏం చేయాలో అర్థం కాక, టీచర్‌ను ఇతర పాఠశాలలకు పంపిస్తున్నాము తప్పిస్తే క్లోజ్ అన్నది ఎక్కడా చేయడం లేదు. నలుగురు పిల్లలు ఉన్నచోట కూడా టీచర్స్ వెళుతున్నారు, పదిమంది ఉన్నా కూడా టీచర్లు పాఠశాలకు వెళుతున్నారు. కాని గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత కేజీ టు పీజీ అనే వారి కల ఏదైతే ఉందో దాన్ని నిజం చేయాలని ఆలోచన. కేజీ టు పీజీ ఉచితంగా చదివించాలని వారి సంకల్పం. ముఖ్యంగా అమ్మాయిలకు కూడా ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని వారి ఆలోచన. ఈ విషయాలన్నీ ఒక్కసారి వెనుకకు తిరిగి ఆలోచిస్తే 194 మోడల్ స్కూల్స్ ఏవైతే ఉన్నాయో అవి కేంద్ర ప్రభుత్వం ప్రారంభిస్తే వాటిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తున్నది. ఈ 194 పాఠశాలలను కూడా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఇంటర్మీడియట్ వరకు ఏర్పాటుచేయడం జరిగింది. అలాగే 84 కేజీబివిలను కొత్తగా తీసుకోవడం జరిగింది. 245 కేజీబివీలను కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. ఇది గతంలో లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేజీబీవిలను 245 జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది.

తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ 33 ఉంటే వాటన్నింటిని అప్‌గ్రేడ్ చేసుకోవడం జరిగింది. గురుకులాలు అన్నీ కూడా ఈరోజు జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసుకున్నాము. ఒక 68 గురుకులాల్లో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేసుకున్నాము. ఒక ఐదు కాలేజీలలో పి.జీ. కాలేజీలు, రెండు గురుకులాల్లో లా కాలేజీలను కూడా ఏర్పాటు చేసుకున్నాము. మరొక 14 పాలిటెక్నిక్ కాలేజీలు, నాలుగు ఇంజనీరింగ్ కాలేజీలను ఏర్పాటు చేసుకున్నామని చెప్పడానికి చాలా సంతోషిస్తున్నాను.

పైన చెప్పిన వన్నీ లెక్కిస్తే, 200 వరకు విద్యాసంస్థలు అవుతున్నాయి. మొత్తం కలిపి 2500 విద్యాసంస్థలు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఏర్పాటు చేసుకున్న గొప్ప విషయాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. వాటిలో 919 స్కూల్స్ అయితే 1499 జూనియర్ కాలేజీలుగా ఏర్పాటు చేసుకున్నాము.ఇవన్నీ గురుకులాల్లో, మోడల్ స్కూళ్లలో మరియు కస్తూర్బా పాఠశాలలతో కలిపి అధ్యక్షా. 68 డిగ్రీ కాలేజీలు కూడా గురుకులాల్లో నడుస్తున్నాయి. ఐదు పీజీ కాలేజీలు కూడా గురు కులాల్లో ఉన్నాయి. వీటన్నిటిలో కూడా అక్కడక్కడా ఇంకా పది శాతం వరకు సీట్లు ఖాళీగా ఉంటున్నాయి.

9.50 రా. వచ్చే విద్యా సంవత్సరానికి ఆ విధంగా ఖాళీ లేకుండా ఉండేటట్లు గౌరవ శాసనసభ్యులందరూ చొరవ తీసుకుని ఆ ఖాళీలు పూరించే విధంగా చూసుకుంటాము. కొంతమంది ప్రతిపక్షాల సభ్యులు విద్య మీద ఖర్చు తక్కువగా చేస్తున్నారని మాట్లాడుతుంటారు. ఎక్కడ కూడా విద్య మీద ఖర్చు తక్కువ చేయడం లేదు. అగ్రికల్చరల్ యూనివర్శిటీలకు సంబంధించి రూ.565కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతున్నది. బీసీ వెల్ఫేర్‌లో రూ.2,615కోట్లు ఖర్చు పెడుతున్నాము. ములుగులో ఉన్న ఫారెస్ట్ కాలేజీకి రూ. 106కోట్లు ఖర్చు పెడుతున్నాము. హెల్త్ ఎడ్యుకేషన్‌లో 2,820కోట్లు , హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించి రూ.3,000కోట్లు, మైనారిటీ వెల్ఫేర్ రూ.1,217కోట్లు, సెకండరీ ఎడ్యుకేషన్‌కి సంబంధించి రూ. 1,690కోట్లు, సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించి రూ. 2,086కోట్లు, ట్రైబల్ వెల్ఫేర్‌కు సంబంధించి రూ.1,109కోట్లు మొత్తం కలిపితే రూ.29,611కోట్లు. గత సంవత్సరం రూ.25,000కోట్లు అయితే ఈ సంవత్సరం రూ.29,611కోట్లు. మనం బడ్జెట్‌లో చూసినా 10.20 శాతం అంటే గత సంవత్సరం కంటే ఇప్పుడు బడ్జెట్ పెరిగిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీధర్‌బాబుగారు మాట్లాడుతూ రెండు, మూడు విషయాలు చెప్పారు. ప్రైవేటు స్కూళ్లకు సంబంధించిన తిరుపతిరావు కమిటీ సిఫారస్సులు ఉన్నాయి కదా ఏమి చేశారన్నారు. తిరుపతిరావు కమిటీ సిఫారస్సులతోపాటు ఇతర రాష్ట్రాలలో అనుసరిస్తున్న విధానాలను గానీ అదే విధంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ దగ్గర సలహాలు తీసుకుని, ఆ కమిటీలో కూడా సలహాలు తీసుకున్నాము. సంబంధిత డ్రాఫ్ట్‌ను ప్రిపేర్ చేయడం జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. సర్వీసులకు సంబంధించి కూడా వారు అడిగారు. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి మరో విషయంలో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. టీచర్లకు ప్రమోషన్లకు, ట్రాన్స్‌ఫర్స్ విషయంలో ముఖ్యమంత్రిగారు అవకాశం కల్పించారు. వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గతంలో ఎప్పుడూ టీచర్ల పోస్టులు భర్తీ కాలేదని మాట్లాడుతుంటారు. కానీ ,2018వ సంవత్సరంలో టీచర్ల నియామకం చేసుకోవడం జరిగింది. దాదాపు 7,857 మంది టీచర్ల నియామకం చేపట్టడం జరిగింది. ఖాళీ ఉన్న 10,000పోస్టులకు మంజూరు ఇవ్వడం జరిగినందున వాటిని త్వరలో భర్తీ చేయడం జరుగుతుంది. ఇవి ఒక ఎత్తు అయితే ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకులాలలో 18,323మంది టీచింగ్‌కు సంబంధించిన నియామకాలు చేపట్టడం జరిగింది. 14,312 మంది నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియామకం చేసుకోవడం జరిగింది. గురుకులాలలోనే దాదాపు 32,000వేల మందిని నియామకం చేసుకోవడం జరిగింది. దాదాపు ఎనిమిది వేల మందికి ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతున్నది. ఇక్కడ కూడా మధ్యలో ఎవరూ రాకుండా మాన్యువల్ లేకుండా ఆన్‌లైన్‌లోనే ట్రాన్సఫర్స్, ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతున్నది. 317లో డిస్టబ్ అయిన వాళ్లు, ఎవరైతే ప్రక్క జిల్లాకు వెళ్లారో వాళ్లకు కూడా ట్రాన్స్‌ఫర్ చేసుకోవడానికి అవకాశం కల్పించడం జరిగింది. పాత జిల్లాలో ఉన్న సర్వీసును దానికి కౌంట్ చేయడానికి కోర్టు ఇచ్చిన ఇంటెరిమ్ ఆర్డర్ ఏదైతే ఉన్నదో దానిని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశంతో అమలు చేస్తున్నాము.

భాషాపండితుల సమస్య ఏదైతే ఉన్నదో అది న్యాయస్థానం పరిధిలో ఉన్నది. దాని పర్మిషన్ కోసం కూడా ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా సర్వీసులకు సంబంధించి సుప్రీమ్‌కోర్టులో కేసు ఉన్నది కాబట్టి దానిని ఎవరి వింగ్‌లో వాళ్లకు ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతుంది. పిఇటి పోస్టుల గురించి సభ్యులు అడిగారు. అవి కూడా భర్తీ చేయడం జరుగుతుంది. మంథనిలో డిగ్రీ కాలేజీకి సంబంధించి అదనపు నిధులు కావాలని సభ్యులు అడిగారు. దానిని తప్పకుండా పరిశీలిస్తాము. పాలిటెక్నిక్ కళాశాలలో డిమాండ్ ఉన్న కోర్సులు పెట్టమన్నారు. తప్పకుండా దానిని కూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. యూనివర్శిటీలకు సంబంధించిన నియామకాల గురించి మనందరికి తెలుసు. సంబంధిత ఫైల్ గౌరవ గవర్నర్‌గారి వద్ద ఉన్నందున గౌరవనీయులైన గవర్నరుగారి ఆమోదం కోసం వెయిట్ చేస్తున్నాము. ఇది పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అంశం కాబట్టి త్వరలోనే ఈ విషయాన్ని క్లియర్ చేయాలని మరొక్కసారి గౌరవ గవర్నర్‌గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. యూనివర్శిటీలలో ఉన్న టీచింగ్ పోస్టులన్నీ కూడా ఆ విధంగా పెండింగ్‌లో ఉన్నాయి. మంజూరు ఇచ్చినా ఎదురుచూడాల్సిన అవసరం వస్తున్నది. దయచేసి ఈ విషయాన్ని కన్‌సిడర్ చేయమని గౌరవనీయ గవర్నర్‌గారిని కోరుతున్నాను.

శ్రీధర్‌బాబుగారు చెప్పిన మన ఊరు-మన బడికి సంబంధించి వాళ్ల దగ్గర 333 పాఠశాలలు ఉన్నాయి. 117 పాఠశాలలను ఫస్ట్ ఫేజ్‌లో తీసుకున్నాము. ఇంచుమించు రూ.42కోట్లు ఒక్కవారి నియోజకవర్గంలో మన ఊరు-మన బడి క్రింద ఖర్చు పెడుతున్నాము. సెకండ్ ఫేజ్‌కు సంబంధించిన పాఠశాలలు కూడా త్వరలోనే మొదలుపెట్టబోతున్నందున, ఫస్ట్ ఫేజ్‌లో ఉన్న వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేసుకుందామని మరొక్కసారి గౌరవ శాసనసభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను. అక్బరుద్దీన్ ఓవైసీగారు మాట్లాడుతూ, కొన్ని విషయాలు చెప్పారు. వారు చెప్పినట్లు ఖాళీలన్నింటికి శాంక్షన్ తీసుకున్నాము. త్వరలోనే నియామకాలు చేయబోతున్నాము. వారు అడిగిన మరో

విషయానికి సంబంధించిన ఫైలు గవర్నరుగారి వద్ద పెండింగులో ఉన్నది. త్వరలోనే ఆఫైలు వస్తుంది. వారు ఒక చిన్న సమావేశాన్ని ఏర్పాటు చేయమన్నారు. వారితో చర్చించి తప్పకుండా ఏర్పాటు చేస్తాము. ముఖ్యంగా స్కూల్స్ adoptionsకి ఇవ్వాలన్నారు. తప్పకుండా చర్చించడం జరుగుతుంది. గౌరవనీయులు ఈటల రాజేందర్‌గారు మాట్లాడుతూ, యూనివర్శిటీలలో మెస్ ఛార్జీలు పెంచమన్నారు. తప్పకుండా ఈ విషయంలో ప్రత్యేకంగా దృష్టిపెట్టి పెంచడం జరుగుతుందని వారికి తెలియజేస్తున్నాను. గౌరవ శాసనసభ్యులందరికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏవైనా కట్‌మోషన్లు ఉంటే వాటన్నింటిని దయచేసి విత్‌డ్రా చేసుకుని పద్దులని ఆమోదించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :- మంత్రిగారు చాలా క్లియర్‌గా సమాధానం చెప్పారు. భట్టిగారూ, ఇంకా క్లారిఫికేషన్ కావాలా? She has explained everything.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్. దీనికోసమే నేను ఉదయం నుంచి ఇప్పటిదాకకూర్చున్నాను. Education is very important. ప్రత్యేకంగా స్పీకర్‌గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు కొంచెం మాట్లాడానికి అవకాశం ఇవ్వాలి. మేము సలహాలు, సూచనలు మాత్రమే చెబుతాము. ఎక్కువ రోజులు సభను నిర్వహించమని అడిగితే మీరే ఎన్నిగంటలైనా మాట్లాడండి ప్రాబ్లమ్ లేదని చెప్పారు.

మీ ద్వారా మంత్రిగారిని నేను కొన్ని రిక్వెస్ట్‌లు చేయదలచుకున్నాను. మంత్రిగారు మాట్లాడుతూ, ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం రెండింటిలో పాఠాలు చెబుతున్నాము, ఎనిమిదవ తరగతి వరకు మొదలుపెట్టామని చెప్పారు. ఇది నిజమే, నేను కూడా కొన్ని స్కూల్స్‌కి వెళ్లి క్లాస్‌రూమ్స్‌లో కూర్చున్నాను. మీ ద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, ఇది మంచి ఉద్దేశమే అయినప్పటికీ క్లాసులో 45నిమిషాలలో సగం అంటే 25 నిమిషాలు తెలుగులో చెబుతున్నారు, మరో 20 నిమిషాలు ఇంగ్లీషులో చెబుతున్నారు. ఆ పాఠాలు కూడా ఒక టీచరే చెబుతున్నారు. ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం వాళ్లను ఒకే క్లాసు రూమ్‌లో కూర్చోపెట్టి ఒక టీచరే సగం పీరియడ్ తెలుగులో మరో సగం పీరియడ్ ఇంగ్లీషులో చెప్పడం మూలంగా వాళ్లు వీళ్లు ఇద్దరూ గందరగోళంలో పడుతున్నారు. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఇంగ్లీషు మీడియం వాళ్లకు ఇంగ్లీషు మీడియం పీరియడ్ ఏర్పాటు చేసి సంబంధిత టీచర్లను నియామకం చేసి స్పెసిఫిక్‌గా ఇంగ్లీషులోనే చెప్పించండి. తెలుగు మీడియం వాళ్లకు ఫుల్‌గా 45 నిమిషాలు సమయం కేటాయించి చెప్పించండి. లేకపోతే మనం అనుకున్న లక్ష్యాలను చేరలేము.

నేను కూడా చాలా పాఠశాలలో మన ఊరు-మన బడి కార్యక్రమానికి అటెండ్ అయ్యాను. Education teaching evolutionలో చాలా మార్పులు వస్తున్నాయి. ఇసుకలో అ,ఆ లు నేర్పే దగ్గర నుంచి పలకలలో ఆ,ఆలు నేర్పారు తర్వాత బ్లాక్ బోర్డుల వరకు తీసుకొచ్చారు. ప్రస్తుతం గ్రీన్ బోర్డును తీసుకొచ్చారు. కె.టి.రామారావుగారు లాంటి వాళ్లు దావోస్ దాక తిరిగి వచ్చి, మొత్తం వరల్డ్ అంతా తిరిగి వచ్చారు కాబట్టి వారికి ఇంకా బాగా తెలుసు. ఎడ్యుకేషన్ అనేది ఇప్పుడు డిజిటల్ క్లాస్ రూమ్స్‌కి వెళ్లిపోయింది. మన ప్రభుత్వం ఏలాగో స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నందున డిజిటల్ క్లాస్ రూమ్స్‌గా మార్చేస్తే పెద్దఎత్తున ఉపయోగకరంగా ఉంటుందని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మొదట హైస్కూల్స్‌లో మొదలుపెడతామన్న ఆలోచన వారు చెప్పారు. ప్రైమరీ స్కూల్స్‌లో కూడా మొదలుపెడితే బాగుంటుంది. లెర్నింగ్ ప్రాసెస్ అక్కడే ఎక్కువగా ఉంటుంది కాబట్టి విద్యార్థులు త్వరగా గ్రహించడానికి అవకాశం ఉంటుంది కాబట్టి అక్కడ మొదలుపెట్టమని చెబుతున్నాను.

10.00 రా. అట్లాగే మన ఊరు - మన బడికి సంబంధించిన పాఠశాలలన్నీ పాతవి. అవన్నీ మేము కట్టిన బడులే. మీరు వచ్చిన తర్వాత కొత్తగా గవర్నమెంట్ స్కూల్స్ ఏమి కట్టలేదు. ఇది వాస్తవమే కదా? మీరు వచ్చిన తర్వాత

రెసిడెన్షియల్ స్కూల్స్‌లో శాంక్షన్ చేశారు. కాని ఉన్న ఎగ్జిస్టింగ్ స్కూల్స్ అన్నీ మేము కట్టినవే కదా. కొత్తగా మీరేమి కట్టలేదు. నేను ఏమంటున్నానంటే....(మైక్ కట్)

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- సార్, భట్టి గారికి ఈ సందర్భంగా నేను చెప్పేది, ఆన్ రికార్డ్ సార్. ఈ రాష్ట్రంలో ఉన్న పాత స్కూల్స్‌ను వాళ్లు కట్టారో, ఎవరు కట్టారో కట్టారు. కాని రాష్ట్రంలో ఈ 8 సంవత్సరాల కాలంలో ప్రతి గ్రామంలో 1, 2, 3, 4, 5, 10, 15 క్లాస్ రూమ్‌లు కట్టబడినవి. మొత్తం అప్పుడు కట్టిన పాత స్కూల్సే ఉన్నాయనడం తప్పు సార్. చాలా స్కూల్స్ శిథిలమైపోయాయి. కొత్త స్కూల్స్ కట్టాం. మేము ఏమి కట్టలేదని వాళ్లు ఎట్లా మాట్లాడుతారు సార్? I stand by my word. నేను నా మాట మీద నిలబడి ఉన్నాను. నేను ఆ స్కూళ్లను చూపిస్తాను, వారు దేనికి సిద్ధమో అడగండి. ప్రతి గ్రామంలో కొత్తగా క్లాస్ రూమ్‌లు కట్టబడినాయి.

మిస్టర్ స్పీకర్ :- ప్లీజ్ కన్‌క్లూడ్ భట్టి గారు. ఇంత రాత్రి అయింది, చర్చలు అవసరమా?

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సార్, నేను అనేది ఏమిటంటే, స్కూళ్ల గురించి, స్కూళ్లో ఉన్న తరగతి గదుల గురించి కాదు. స్కూళ్లు పెట్టింది మేము, వాటి లోపల టాయ్‌లెట్లు మీరు యాడ్ చేసి ఉండొచ్చు.....

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- సార్, ఆయన మళ్లీ అదే మాట్లాడుతున్నాడు. ఉదాహరణకు నా సొంత వెల్పూరు గ్రామం ఉంది, అక్కడ పెద్ద స్కూల్ ఉండేది. పాత జమానాలో ఎప్పుడో కట్టారు. అది ఇప్పుడు మొత్తం పాతబడి పోయింది. దాంట్లో 22 తరగతి గదులు కట్టుకొని ఇప్పుడది మొత్తం కొత్త స్కూలే అయింది, పాత స్కూల్‌ను వాడటం లేదు. అట్లా చాలా గ్రామాలలో ఉన్నాయి. ఆ విషయం వారికి తెలియాలి.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, అప్పటి పాత స్కూలే బాగాలేదు మేము యాడ్ చేస్తున్నామని వారు కనీసం ఒప్పుకున్నారు, చాలా సంతోషం. మీకు ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ :- భట్టీ గారు, మైక్ ఇస్తే ఇట్లా మాట్లాడుతారు, ఇవ్వకపోతే బాధపడుతారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అట్లాగే మన ఊరు - మన బడికి సంబంధించి నేను మంత్రి గారికి రిక్వెస్ట్ చేసేదేమిటంటే, అందులో టీచింగ్ స్టాఫ్ కూడా ఉండాలి. DSCకి సంబంధించి 2012 సంవత్సరంలోనో, 2013 సంవత్సరంలోనో ఎప్పుడో రిక్రూట్ చేశారు. రాష్ట్రం వచ్చిన తర్వాత ఇంతవరకు రిక్రూట్‌మెంట్ జరగలేదు. హైస్కూల్స్, ప్రైమరీ స్కూల్స్, జూనియర్ కళాశాలల్లో శాంక్షన్ స్టాఫ్ ఎంత? ఇప్పుడు అందులో ఎంతమంది స్టాఫ్ పని చేస్తున్నారు? ఖాళీలు ఎన్ని? ఎప్పటికల్లా మీరు రిక్రూట్ చేస్తారో ఒకసారి సభకు చెప్పవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నేను మొన్న వెళ్లిన స్కూల్‌లో ఒక టీచర్ మాత్రమే ఉన్నారు. ఐదు తరగతుల వరకు ఆయనే చెప్పాలి, 3, 4 తరగతులకు నాలుగో, ఐదో పీరియడ్‌లు ఉంటాయి.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :- (మైక్ లేకుండా)దాంట్లో పిల్లలు ఎంతమంది ఉన్నారు?

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- పిల్లలు ఎంతమంది ఉన్నా ఐదు క్లాస్‌లు ఉన్నాయి. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు పిల్లలున్నారు. ఒక విద్యార్థి ఉన్నా పాఠమైతే చెప్పాలి కదా. 5వ తరగతి చదివే వాడిని 1వ తరగతిలో కూర్చోబెట్టి చదువు చెప్పరు కదా. ఆయనకు సపరేట్‌గా చెప్పాల్సిందే, ఈయనకు సపరేట్‌గా చెప్పాల్సిందే. మీరు అట్లా లెక్కేస్తే ఆ ఒక్క టీచర్ రోజుకి ఒక 37 గంటలో ఎన్ని గంటలో చెప్పవలసి ఉంటుంది. కాబట్టి అది సాధ్యమయ్యేది కాదు. అందుకే నేను అంటున్నాను, రిక్రూట్‌మెంట్ అత్యంత ప్రధానమైనది. నేను చెప్పిన దానికి వారు తప్పనిసరిగా సమాధానం చెబుతారని ఆశిస్తున్నాను. అట్లాగే యూనిఫామ్స్ అండ్ బుక్స్.

మిస్టర్ స్పీకర్ :- ఎంత సేపండీ, ఇది స్పీచ్ అయిపోతుంది? ఇప్పటికే ఎన్నో ప్రశ్నలు వేశారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సభాపతి గారూ, నేను. అడిగేవన్నీ ప్రశ్నలే, నేనేమి ఉపన్యాసం చెప్పడం లేదు. స్కూళ్లు

ఎప్పటి నుంచి స్టార్ట్ అవుతాయో క్యాలెండర్ ప్రకారం మనందరికీ తెలుసు. కాని విద్యార్థుల పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ విద్యా సంవత్సరం చివరిలో అందుబాటులోకి వస్తున్నాయి. దయచేసి ఈ విధమైన ఆలస్యాన్ని నివారించి సకాలంలో వాటిని పిల్లలకు అందించే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. (మైక్ కట్)

మిస్టర్ స్పీకర్ :- ఎప్పటి వరకు చెబుతారు? ఎన్ని చెబుతారండి? There is a time. భట్టి గారూ, ఒక్క నిమిషం వినండి, రెసిడెన్షియల్ మరియు మోడల్ స్కూల్స్‌లో ఎన్ని ఖాళీలు భర్తీ చేశారో ఇప్పటికే మంత్రిగారు ఒక గంటసేపు వివరంగా చెప్పడం జరిగింది. దాన్నే మీరు మళ్లీ రిపీట్ చేస్తున్నారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- జెఎన్‌టియు ఇంజనీరింగ్ కాలేజీకి సంబంధించి నేను ఒకటి రిక్వెస్ట్ చేశాను. కరీంనగర్ జిల్లాలో ఆల్‌రెడి రెండున్నాయి. ఇంకో మూడవ కాలేజీ సిరిసిల్లకు ఇచ్చారట. మా ఖమ్మంలో ఏవీ లేవు. దయచేసి మా మధిరకి ఒక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కాలేజీని శాంక్షన్ చేయండి. యూనివర్శిటీలు పాత జిల్లాల్లోని అన్ని జిల్లాలో ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో యూనివర్శిటీ లేదు కాబట్టి యూనివర్శిటీ శాంక్షన్ చేయండి. అట్లాగే ఐఐఐటి ఒక్కటే ఉంది, దయచేసి వాటిని పెంచండి. టెక్నికల్ ఎడ్యుకేషన్ కావాలి కాబట్టి మూడో, నాలుగో శాంక్షన్ చేయండి, రాష్ట్ర వ్యాప్తంగా పెట్టండి. అలాగే జూనియర్ కాలేజీల భవనాల పరిస్థితి బాగోలేదు, కూలిపోయే పరిస్థితుల్లో ఉన్నాయి. నేను ప్రధానంగా, స్పష్టంగా చెబుతున్నాను, మధిరలో ఉన్న జూనియర్ కాలేజీ పూర్తిగా కూలిపోయే పరిస్థితిలో ఉంది, అందులో విద్యార్థులెవ్వరూ కూర్చునే పరిస్థితి లేదు. బనిగెళ్లపాడులో ఉన్న జూనియర్ కాలేజీలో కూడా కూర్చునే పరిస్థితి లేదు. అంటే నేను ఉదాహరణగా కొన్ని చెబుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా కూడా అలాగే ఉన్నాయి. దయచేసి ఆ భవనాలన్నీ కట్టే విధంగా చూడండి. అట్లాగే teachers spouse case లకు సంబంధించి టీచర్లందరినీ spouse case పరిగణనలోకి తీసుకొని నడిపించమని చెప్పండి.

కేజి టు పీజిని ఈ మధ్యనే ఎక్కడో ఇనాగ్యురేషన్ చేశారని చెప్పారు, if I am right అది కూడా కేటీఆర్ గారి నియోజకవర్గ ప్రాంతంలోని సిరిసిల్లలోనే అయి ఉంటుంది. సార్, మా దగ్గర కూడా ఒక కేజి టు పీజి వరకు ఉండే విధంగా ఒక స్కూల్‌ను ఏర్పాటు చేయాలి. అట్లాగే విద్యా వాలంటీర్లకు రూ.5కోట్లు రిలీజ్ చేశారు. కాని అది ట్రెజరీ నుంచి రిలీజ్ కావడం లేదట. 10.10.2022 నాడు ఇచ్చిన honorarium వాళ్లకి ట్రెజరీ అకౌంట్స్ నుంచి రిలీజ్ కావడం లేదు. దయచేసి ఆ డబ్బులు విడుదల చేయించి, ఇచ్చే విధంగా చూడండి, థాంక్యూ.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): صاحب! سب سے پہلے میں منسٹر صاحبہ کا شکریہ ادا کرنا چاہتا ہوں۔ ہماری پارٹی کے فلور لیڈر جناب اکبرالدین اویسی صاحب نے کہا تھا کہ آپ نے ہمارے سارے ہی مطالبات کو قبول کیا۔ اس کے ساتھ ساتھ آپ نے میٹنگ منعقد کرنے کی بات کی ہے۔ آپ اس میٹنگ کو جلد سے جلد بلائیے۔ میڈم ایک چیز بھول گئی ہیں۔ اکبرالدین اویسی صاحب نے بہادر پورہ میں ایک جونیئر اور ڈگری کالج کے لئے آپ سے گزارش کی تھی۔ دوسری چیز یہ ہے کہ میرے حلقہ میں ایک پی جی آر ڈگری کالج تھا۔ وہ وہاں سے منتقل ہو کر دوسری جگہ چلا گیا ہے۔ ہم نے نمائندگی کی تھی کہ ہمارے حلقہ میں ایک ڈگری کالج کی ضرورت ہے۔ اس کے لئے بھی آپ کو غور کرنے کی ضرورت ہے۔ جونیئر کالج اور اقامتی اسکولس کے لئے MOM کے نام سے مرکزی حکومت کی ایک اسکیم آئی تھی جس کا ایک لیٹر بھی آیا تھا۔ میرے حلقہ میں لڑکیوں کے جونیئر کالج اور ہاسٹل کے لئے میں منسٹر صاحبہ اور متعلقہ عہدیداروں سے گزارش کی تھی۔ اگر اس اوی جاری کیا جاتا ہے تو ہم بازار گھاٹ میں لڑکیوں کا ایک جونیئر کالج اور ہاسٹل بنائیں گے۔ ایسے ہی وجئے نگر کالونی میں ایک سرکاری اسکول ہے۔ وہاں پر بہت ساری جگہ خالی ہے۔ اس کے لئے بھی ہم نے لیٹر دے کر اس اوی جاری کرنے کی گزارش کی تھی، لیکن وہ کام ابھی تک نہیں ہوا۔ صاحب! میں آپ کے ذریعہ ایک لیٹر منسٹر صاحبہ کو بھیج رہا ہوں۔ مجھے امید ہے کہ لڑکیوں کے جونیئر کالج کے لئے منظوری دی جائے گی جس کی ہمیں پوری پوری امید ہے۔ بہت بہت شکریہ۔

10.10 రా. **శ్రీ కోరుకంటి చందర్** :- ధన్యవాదాలు అధ్యక్షా, మాది సింగరేణి మైనింగ్ ఏరియా రామగుండం నియోజకవర్గం. చాలా రోజుల నుంచి మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజీ కావాలని డిమాండు ఉంది. అదేవిధంగా పాలిటెక్నిక్ కాలేజి కూడా కావాలని డిమాండు ఉన్నది. కాబట్టి తప్పకుండా మైనింగ్ ఇంజనీరింగ్ కాలేజి మరియు రామగుండంలో

పాలిటెక్నిక్ కాలేజి ఏర్పాటు చేయాలని గౌరవ మంత్రిగారికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. పాలకుర్తి మరియు అంతర్గామ్ మండలాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ లావుడ్యా రాములు :- ధన్యవాదాలు అధ్యక్షా, విద్యారంగం గురించి నా యొక్క విజ్ఞప్తి ఏమనగా, వైరా నియోజకవర్గం, నా సొంతమండలమైన జూలూరుపాడులో ఒకహైస్కూల్ మాత్రమే ఉంటుంది, 1972లో నేను ఎస్ఎస్సి చదువుకున్నాను. అప్పటి నుండి కూడా జూనియర్ కాలేజీ వసతి లేదు. భద్రాచలం కొత్తగూడెం జిల్లాకు సుమారు 25కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. అక్కడ మొత్తం 80శాతం గిరిజనులు, తండాలు గూడాలు ఉంటాయి. ఎవరైనా సరే అక్కడ పదవతరగతి వరకు చదువుకొని డ్రాపవుట్ అవుతున్నారు. పైచదువులకు వెళ్ల లేక కూలీలుగా తయారవుతున్నారు, ఈవిషయంలో గౌరవమంత్రివర్యులకు చాలా సార్లు పిటిషన్ కూడా ఇచ్చాను. దానికి వారు రెస్పాండ్ అవలేదు. దయచేసి తమరిద్వారా మంత్రిగారిని కోరేదేమంటే, గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యా రంగంలో విశిష్ట కృషి చేస్తున్నారు. దయచేసి నా సొంత జూరుపాడు మండలానికి ఒక జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బాల్క సుమన్ :- ధన్యవాదాలు అధ్యక్షా, మా చెన్నూరు నియోజకవర్గంలో మందమరిలో ఒక డిగ్రీ కళాశాల కావాలని రెండు దశాబ్దాలుగా డిమాండు ఉంది. అలాగే మిగతా నియోజకవర్గాలలో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు గురించి కొన్ని డిమాండ్స్ ఉన్నాయి. గౌరవ మంత్రిగారు దీనికి సంబంధించి ఏమి చెప్పలేదు. కొత్త కళాశాలల ఏర్పాటుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం ఏమైన ఆలోచన చేస్తుందా అనే విషయాన్ని గౌరవ మంత్రిగారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా మరొక విషయం. గువ్వల బాలరాజుగారి నియోజకవర్గంలో, ఇతర అనేకమంది శాసనసభ సభ్యుల నియోజకవర్గాలలో, రామాయంపేటలో డిగ్రీ కళాశాలలు కావాలనే డిమాండు ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ఏమైనా ఆలోచన చేస్తుందా అనే విషయాన్ని మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను. మంత్రి గారు పద్దుల మీద మాట్లాడిన మొత్తం విషయాలు విన్నాము. మంత్రిగారు ఏం చెప్పారంటే యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన ఫైల్ గవర్నర్ గారికి పంపించాము గవర్నర్ గారు దాన్ని క్లియర్ చేస్తే మేము రాష్ట్రప్రభుత్వం తరపున తొందరగా రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ మొదలుపెడతామని చెప్పారు. ఒకవేళ గవర్నర్ గారు అదేవిధంగా ఫైల్ పెండింగ్ పెడితే మన రాష్ట్ర ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది? యూనివర్సిటీ విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ అంతా ఆశగా ఎదురుచూస్తున్నారు. దీనికి సంబంధించి ఎప్పటివరకు సానుకూల స్పందన గవర్నర్ గారి నుండి వస్తుందో గౌరవ మంత్రి గారు సమాధానం చెబితే బాగుంటుందని భావిస్తున్నాను.

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి :- అధ్యక్షా, చందర్ గారు రామగుండం మైనింగ్ కాలేజి గురించి ఏదైతేచెప్పారో దాని గురించి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కమిటీ వేశాము. అది ప్రాసెస్‌లో ఉంది. ఖమ్మం వెళ్లినపుడు ముఖ్యమంత్రి గారు ఖమ్మం జిల్లాలో ఇంజనీరింగ్ కాలేజి గురించి కూడా చెప్పారు, దానికికూడా కమిటీ వేశాము, అది కూడా ప్రాసెస్‌లో ఉంది.

జూనియర్ కాలేజీల గురించి గౌరవ ఎమ్ఐఎమ్ శాసనసభ్యులు ప్రస్తావించారు. జూనియర్ , డిగ్రీ కాలేజీల గురించి బాల్కసుమన్ గారు, చందర్ గారు, రాములు నాయక్ గారు ప్రస్తావించారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక డైరక్షన్ ఇచ్చారు, రాష్ట్రంలో ఉన్న మొత్తం నియోజకవర్గాలు బేస్ చేసుకొని గురుకులాలు చాలా వచ్చాయి. ప్రతి గురుకులంలో జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ అప్‌గ్రేడ్ చేశాము. ఇప్పుడు అందులోనే సీట్లు ఖాళీగా ఉన్నాయని నేను రిక్వెస్ట్ చేశాను. 10శాతం సీట్లు ఖాళీ ఉంటున్నాయి దాని గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఓవరాల్‌గా నియోజకవర్గాల వారీగా చేసుకొని ఒక మ్యాపింగ్ చేయమన్నారు. ఎక్కడ జూనియర్ కాలేజీలున్నాయి, ఎక్కడ డిగ్రీ కాలేజిలున్నాయి, ఎక్కడ

అవసరమని ఒక మ్యాపింగ్ చేయమన్నారు. విషయం, మ్యాపింగ్ అల్‌రెడీ చేశాము. దాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఎక్కడ కళాశాల అవసరమో అక్కడ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంటాము. అదేవిధంగా గౌరవ ఎమ్ఐఎమ్ శాసనసభ్యులు చెప్పిన విజయనగర్ కాలనీ స్కూల్ , కాలేజ్ హాస్టల్ గురించి త్వరలోనే మీటింగ్ పెట్టి, డిస్కస్ చేసి వెంటనే నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

భట్టి విక్రమార్క గారు ఇంగ్లీషు మీడియం, తెలుగు మీడియం ఒకటే దగ్గర బోధిస్తున్నారని అన్నారు. ఇంగ్లీషు మీడియంలో బోధిస్తుంటే ఎవరైతే తెలుగు మీడియం చదువుతున్నారో వాళ్లు కూడా ఇంగ్లీషు నేర్చుకోవడానికి ఆస్కారం ఉంటుందని ఆవిధంగా పెట్టాము. మొదటగా పెట్టాము కాబట్టి, ఈ అకడమిక్ ఇయర్ ఎలా ఉంటుందో చూసి వచ్చే అకడమిక్ సంవత్సరానికి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఒక క్లాస్ రూమ్ కూడా ఇవ్వలేదని అన్నారు. నేను మొదట్లోనే చెప్పాను. మన ఊరు– మన బడి మొదటి విడతలోనే నాలుగు వేల పైచిలుకు క్లాస్ రూమ్స్‌కు శాంక్షన్ ఇచ్చాము.

అలాగే యూనిఫార్మ్స్, బుక్స్ గురించి చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే మనం బుక్స్, యూనిఫార్మ్స్ ఎలాగు ఇస్తున్నాము కాబట్టి పిల్లలకు స్కూల్స్ మొదలయ్యాక ఇచ్చే బదులు, పిల్లలు మొదలు స్కూల్స్‌కి రాగానే వాటిని ఇచ్చేటట్లు ప్లాన్ చేసుకోమన్నారు, ఈ అకాడమిక్ ఇయర్‌కి సంబంధించి ఇప్పటికే మేము ఇచ్చేశాము. నెక్స్ట్ జూన్‌లో పిల్లలు క్లాస్ రూమ్‌కి రాగానే బుక్స్, యూనిఫార్మ్స్ ఇస్తాము. ఇప్పటికే ఆర్డర్ ఇచ్చాము. రూ. 192కోట్లను బుక్స్‌ప్రింటింగ్‌కి ఇచ్చాము. యూనిఫామ్‌కి సంబంధించి ఇప్పటికే క్లాత్ ఇవ్వడం జరిగింది. అకాడమిక్ ఇయర్ ప్రారంభం కాగానే ఇస్తాము. అకాడమిక్ ఇయర్ ప్రారంభ సమయానికి మన ఊరు –మన బడి పాఠశాలలు పూర్తి అయ్యే విధంగా గౌరవ శాసనసభ్యులందరి మీద బాధ్యత ఉంటుంది. ఎందుకంటే అన్నీ మంజూరు ఇచ్చాము కాబట్టి వాటిని చూసుకోవాల్సిన బాధ్యత సభ్యులందరిపై ఉందని మనవి చేస్తున్నాను.

స్పౌజ్ కేసులన్నారు, స్పౌజ్ కేసులనేవి గతంలో ఎప్పుడు లేవు, గౌరవ ముఖ్యమంత్రి గారు మానవీయకోణంతో భార్యభర్తలు ఇద్దరు ఒక దగ్గర ఉండాలని, స్పౌజ్ కేసులు ట్రాన్స్‌ఫర్‌ను అలా చేయండని అన్నారు. మా డిపార్ట్‌మెంట్లోనే టీచర్స్‌కి సంబంధించి నాలుగు వేల పైచిలుకు అప్లికేషన్లు వచ్చాయి. ఇబ్బంది లేనివి ఈ మధ్య రెండువేల పైచిలుకు ముందే ఇచ్చాము, ఇంకా కూడా మిగతా 13 డిస్ట్రిక్ట్‌లు ఏవైతే ఉన్నాయో 600 నుండి 700 మంది ఇబ్బంది లేకుండా ఎక్కడైతే అవకాశం ఉందో అక్కడ చేస్తున్నాము. కానీ స్పౌజ్ కేసు సంబంధించిన కేసులు మానవీయకోణంతో ఆలోచించమని ముఖ్యమంత్రి గారు చెప్పారు. అందుకు వారికి ఏదో ఒక విధంగా హెల్ప్ చేయడం జరుగుతుంది. డిజిటల్ క్లాస్‌ల గురించి ఆలోచించమని చెప్పారు. తప్పకుండా భవిష్యత్తులో ఆలోచిస్తామని చెపుతున్నాను.

క్లాస్‌రూమ్స్ గురించి చర్చ వచ్చినప్పుడు నాకు ఒక విషయం గుర్తుకు వచ్చింది. యూనివర్సిటీలలో గతంలో కంటే ఎక్కువగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద నిధులను ఖర్చు చేయడం జరిగింది. పాలమూరు యూనివర్శిటీలో పదికోట్ల రూపాయలు ఖర్చు పెట్టి అకాడమిక్, పరిపాలనా భవనాన్ని నిర్మించుకున్నాము. 12కోట్ల రూపాయలతో గద్వాల్‌లో హాస్టల్ భవనాన్ని నిర్మించుకున్నాము, పన్నెండు కోట్ల రూపాయలతో కొల్లాపూర్‌లో పీజి సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నాము. తెలంగాణ యునివర్సిటీలో పన్నెండు కోట్ల రూపాయలతో సైన్స్ బ్లాక్ ఏర్పాటు చేసుకున్నాము. 250కోట్ల రూపాయలతో సిరిసిల్ల జెఎన్‌టీయులో, వనపర్తిలో 250కోట్ల రూపాయలతో ఒక ఇంజనీరింగ్ కాలేజీకి సంబంధించిన నిధులు మంజూరు తీసుకోవడం జరిగింది. ఒక యాభై కోట్ల రూపాయలతో వాళ్ల క్యాంపస్‌లో ఒక బిల్డింగ్ కట్టడం మొదలు పెట్టాము. కాకతీయ యూనివర్సిటీలో ఎస్‌సి హాస్టల్‌ను రెండు కోట్ల రూపాయలతో నిర్మించాము. యాభైకోట్ల రూపాయలతో కె–హబ్ ఏర్పాటు చేయడం జరిగింది. పన్నెండు కోట్ల రూపాయలతో రీసెర్చ్ ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నాము, రిపేర్స్‌కి సంబంధించి 14 కోట్ల రూపాయలు ఖర్చు చేశాము,

మొదటి సారి నిజాం కాలేజి చరిత్రలోనే గ్రాడ్యుయేషన్ చదువుతున్న అమ్మాయిల కోసం 10కోట్ల రూపాయల ఖర్చుతో గౌరవ మంత్రి కేటిఆర్ గారు శ్రద్ధ తీసుకొని ఈ హాస్టల్ బిల్డింగ్ కట్టించడం జరిగింది. ఫస్ట్ టైమ్ అక్కడ గ్రాడ్యుయేషన్ చేసే పిల్లలకు హాస్టల్ వసతి కల్పించడం జరిగింది. నిజాం కాలేజీలో పీజీ చదువుతున్న పిల్లలకు కూడా 10కోట్ల రూపాయలు మంజూరు చేశాము, ఉస్మానియా కాలేజీలో కూడా 500బెడ్ల హాస్టల్‌ను నలభై కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నాం. 34 కోట్ల రూపాయలతో ఒక భవనాన్ని నిర్మిస్తున్నాం . 35 కోట్ల రూపాయలతో 500 బెడ్ల హాస్టల్‌ను ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల కోసం నిర్మించబోతున్నాము. సిటీ కాలేజీలలో కూడా 10కోట్ల రూపాయలతో ఒక భవనాన్ని ఏర్పాటు చేస్తున్నాము. యూనివర్సిటీలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఖర్చు పెట్టడం జరిగింది. కాబట్టి ఓవరాల్‌గా విద్యా శాఖకు సంబంధించి విద్యారంగం మీద గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధతో వినూత్నమైన మార్పులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్న సందర్భంలో మనమందరం కూడా వారికి సహకరిద్దాం. ఒక యజ్ఞంలా చేస్తున్న విద్యా యజ్ఞంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నాను. ఈపద్దులను ఆమోదించాల్సిందిగా, కట్ మోషన్స్‌ను విత్‌డ్రా చేసుకోమని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

10.20 రా. **MR.SPEAKER** :- Second day reply by Hon'ble Ministers on Demands for Grants for the year 2023-24 is over. Now, voting on Demands for Grants.

DEMAND No. XIX - INFORMATION AND PUBLIC RELATIONS

MR. SPEAKER:- The question is:

55. To reduce the allotment of Rs. 1088,17,98,000/- for Information and Public Relations by Rs. 100/-

Hundreds of crores of rupees of Public Money is being spent towards advertisements by the I & P.R. Department. There is no accountability for the amount spent.

56. To reduce the allotment of Rs. 1088,17,98,000/- for Information and Public Relations by Rs. 100/-

I & PR Department is showing lot of discrimination in according Government Advertisements to the small News Papers.

57. To reduce the allotment of Rs. 1088,17,98,000/- for Information and Public Relations by Rs. 100/-

Some of the authorities of I & PR Department are indulging in corrupt practices while according Government Advertisements.

58. To reduce the allotment of Rs. 1088,17,98,000/- for Information and Public Relations by Rs. 100/-

Large Scale Irregularities have took place in according accreditation to the Journalists in the State.

DEMAND No. XXXVI - INDUSTRIES AND COMMERCE

59. To reduce the allotment of Rs. 2490,07,21,000/- for Industries and Commerce by Rs. 100/-

నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చర్యలను తీసుకోనందుకు.

60. To reduce the allotment of Rs. 2490,07,21,000/- for Industries and Commerce by Rs. 100/-

బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయంలో వైఫల్యం చెందుతున్నందుకు.

61. To reduce the allotment of Rs. 2490,07,21,000/- for Industries and Commerce by Rs. 100/-

కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో కేంద్రంపై వత్తిడి చేయడంలో విఫలం అయినందుకు.

62. To reduce the allotment of Rs. 2490,07,21,000/- for Industries and Commerce by Rs. 100/-

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి చర్యలను తీసుకోనందుకు.

63. To reduce the allotment of Rs. 2490,07,21,000/- for Industries and Commerce by Rs. 100/-

గ్రామీణ ప్రాంతాలలో ప్రచ్ఛన్న నిరుద్యోగతను తగ్గించేందుకు ఆ ప్రాంతాల్లో పరిశ్రమల స్థాపనకు చర్యలను తీసుకోనందుకు.

DEMAND No. XXXIX- INFORMATION TECHNOLOGY, ELECTRONICS AND COMMUNICATIONS

64. To reduce the allotment of Rs. 365,54,46,000/- for Information Technology, Electronics and Communications by Rs. 100/-

The Centre's decision to scrap the much anticipated Information Technology Investment Region (ITIR), proposed to establish in Hyderabad ruling Telangana Rasthtra Samithi (TRS) and the has completely lost due to differences between the ruling Telangana Rashtra Samithi (TRS) and the Union Government.

65. To reduce the allotment of Rs. 365,54,46,000/- for Information Technology, Electronics and Communications by Rs. 100/-

Government promised to provided Internet access for 45 minutes daily in Hyderabad. But failed to provide internet access.

66. To reduce the allotment of Rs. 365,54,46,000/- for Information Technology, Electronics and Communications by Rs. 100/-

Government has failed to prevail upon the IT sector firms in providing jobs to local candidates.

67. To reduce the allotment of Rs. 365,54,46,000/- for Information Technology, Electronics and Communications by Rs. 100/-

Government has failed to protect the women/ female IT employees, who are severally abused, some of them have committed suicides due to work pressure. No action taken by the Government.

DEMAND No. XVII- MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT

68. To reduce the allotment of Rs. 11082,50,78,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

Musi River in Hyderabad has been encroached both sides of the river, the Government is also according the door numbers to houses constructed in the river causing lot of problems.

69. To reduce the allotment of Rs. 11082,50,78,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

Several important roads in almost all the Municipalities are in most dilapidated condition there by the general people are facing lot of problems.

70. To reduce the allotment of Rs. 11082,50,78,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

Large number of illegal Buildings have been constructed in Hyderabad and in other Municipalities, without taking the proper safety measures, there by fire accidents are taking place and innocent people are loosing their lives.

71. To reduce the allotment of Rs. 11082,50,78,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

In several Municipalities including GHMC, several people lost their lives and hundred were admitted in hospitals for treatment due to drinking the contaminated water which is supplied by Municipal authorities.

72. To reduce the allotment of Rs. 11082,50,78,000/- for Municipal Administration and Urban Development by Rs. 100/-

Large scale irregularities and deviations took place in the proposed Regional Ring Road which is to be established around the Hyderabad city.

DEMAND No. XX- LABOUR AND EMPLOYMENT

73. To reduce the allotment of Rs. 542,19,58,000/- for Labour and Employment by Rs. 100/-

భగీరథ కార్మికులకు కనీస వేతనం అమలు చేయనందుకు.

74. To reduce the allotment of Rs. 542,19,58,000/- for Labour and Employment by Rs. 100/-

భగీరథ కార్మికులకు నిబంధనల మేరకు పని గంటలను అమలు పరచనందుకు.

75. To reduce the allotment of Rs. 542,19,58,000/- for Labour and Employment by Rs. 100/-

పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు సకాలంలో వేతనాలను చెల్లించనందుకు.

76. To reduce the allotment of Rs. 542,19,58,000/- for Labour and Employment by Rs. 100/-

అనేక మంది బీడీ కార్మికులకు ఆసరా పింఛన్లను అందించనందుకు.

77. To reduce the allotment of Rs. 542,19,58,000/- for Labour and Employment by Rs. 100/-

వ్యవసాయ పనుల్లో కౌమార దశ వారిచేత పని చేయిస్తున్న ఘటనలను నియంత్రించలేకపోతున్నందుకు.

DEMAND No. XXVI-ADMINISTRATION AND RELIGIOUS ENDOWMENTS

78. To reduce the allotment of Rs. 414,45,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

Huge amount of lands pertaining to various Temples in Telangana have been encroached. Government has failed to protect these lands.

79. To reduce the allotment of Rs. 414,45,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

Government intended to provide Dhoopa - Deepa Naivedyam to small temples are not reaching properly and regularly.

80. To reduce the allotment of Rs. 414,45,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

Poor Archakas working in small Temples are not getting the minimum Salary to meet their lively hood. Government failed to provide suitable salary to the Archakas.

81. To reduce the allotment of Rs. 414,45,27,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

Thousands of ancient Temples are in most dilapidated condition. Government has failed to sanction required budget in restoring/renovating these ancient Temples.

DEMAND No. XXIX- FOREST, SCIENCE, TECHNOLOGY AND ENVIRONMENT

82. To reduce the allotment of Rs. 1471,34,32,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-

అటవీ భూముల హక్కు చట్టం - 2006ను అమలు చేయడంలో విఫలం అవుతున్నందుకు నిరసనగా.

83. To reduce the allotment of Rs. 1471,34,32,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక అటవీ ప్రాంతాలలో అక్రమంగా జరుగుతున్న చెట్ల నరికివేత ఘటనలను అరికట్ట లేకపోతున్నందుకు నిరసనగా.

84. To reduce the allotment of Rs. 1471,34,32,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-

హరితహారం పథకం కింద నాటిన మొక్కల పరిరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

85. To reduce the allotment of Rs. 1471,34,32,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-

అటవీ ప్రాంతాలలోని వన్యప్రాణుల సంరక్షణకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

86. To reduce the allotment of Rs. 1471,34,32,000/- for Forest, Science, Technology and Environment by Rs. 100/-

అటవీ ప్రాంతాలలోని అనేక గూడేలలో వౌలిక సదుపాయాల పెంపుకు సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

DEMAND No. III-ADMINISTRATION OF JUSTICE

87. To reduce the allotment of Rs. 1414,31,08,000/- for Administration of Justice by Rs. 100/-

Thousand of case are pening in all most all the courts in the state for years together without solving. The poor and general people are facing lot of problems.

88. To reduce the allotment of Rs. 1414,31,08,000/- for Administration of Justice by Rs. 100/-

Most of the Court Buildings in the state are in dilapidated condition. There by proper administration could not be done.

89. To reduce the allotment of Rs. 1414,31,08,000/- for Administration of Justice by Rs. 100/-

The Hon'ble High Court has to take immediate action on the state Government officials who have failed in attending and responding for contempt of the Court cases.

90. To reduce the allotment of Rs. 1414,31,08,000/- for Administration of Justice by Rs. 100/-

Advocate welfare fund which is collected from the advocates is not been sent towards welfare of advocates and there is no accountability for the amount collected.

91. To reduce the allotment of Rs. 1414,31,08,000/- for Administration of Justice by Rs. 100/-

Junior Advocates and newly law graduated Advocates are badly treated, not encouraging and also this Jr. Advocates are not paid the stipend, to meet the minimum needs.

DEMAND No. XXXV- ENERGY

92. To reduce the allotment of Rs. 9486,92,13,000/- for Energy by Rs. 100/-

Government is charging ADC and putting additional burden on the poor, middle class people and collecting crores of rupees.

93. To reduce the allotment of Rs. 9486,92,13,000/- for Energy by Rs. 100/-

Government has announced and also supplied 24 x 7 power supply in the state. But Government has failed to continue power supply @ 24 x 7, causing great hardships.

94. To reduce the allotment of Rs. 9486,92,13,000/- for Energy by Rs. 100/-

Huge power pilferage taking place especially in south part of Hyderabad. Government has failed to control the pilferage there by every month Rs. 200 crores of loss is incurring to the department.

95. To reduce the allotment of Rs. 9486,92,13,000/- for Energy by Rs. 100/-

Government is purchasing power at higher prices from other states there by indulging in corrupt practices. As such government/ electricity department is thrown into debts.

96. To reduce the allotment of Rs. 9486,92,13,000/- for Energy by Rs. 100/-

Government is due to the DISCOM's with an amount of Rs.60,000 crores. There by Government is forcing the Discom's Into loss and in turn trying to privatize the Electricity Department.

DEMAND No. XII- SCHOOL EDUCATION

97. To reduce the allotment of Rs. 16050,40,70,000/- for School Education by Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులన్నింటిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నందుకు నిరసనగా.

98. To reduce the allotment of Rs. 16050,40,70,000/- for School Education by Rs. 100/-

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న తెలుగు, హిందీ భాషా పండితుల పోస్టులన్నింటిని భర్తీ చేయనందుకు నిరసనగా.

99. To reduce the allotment of Rs. 16050,40,70,000/- for School Education by Rs. 100/-

రాష్ట్రంలోని అనేక ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్ సంఖ్యను తగ్గించడంలో సరైన చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

100. To reduce the allotment of Rs. 16050,40,70,000/- for School Education by
Rs. 100/-

అనేక ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీరు, క్రీడా ప్రాంగణాల సౌకర్యాలను కల్పించనందుకు నిరసనగా.

101. To reduce the allotment of Rs. 16050,40,70,000/- for School Education by
Rs. 100/-

పాఠశాలల ఏకీకరణ నెపంతో పలు ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తునందుకు నిరసనగా.

DEMAND No. XIII- HIGHER EDUCATION

102. To reduce the allotment of Rs. 2541,74,84,000/- for Higher Education by
Rs. 100/-

Private Engineering and Medical Colleges are charging heavy fee structure from the students. Government has completely failed to regulate the Fee structure.

103. To reduce the allotment of Rs. 2541,74,84,000/- for Higher Education by
Rs. 100/-

Higher Education Department authorities have failed is issue Notification for Common Ph.D. Notification. There by the students are facing lot of problems.

104. To reduce the allotment of Rs. 2541,74,84,000/- for Higher Education by
Rs. 100/-

Hundres of posts in Higher Education Departments are lying vacant. The duties are being performed by the in charges. Government has failed to recruit the regular staff.

105. To reduce the allotment of Rs. 2541,74,84,000/- for Higher Education by
Rs. 100/-

Hostels in Osmania University and other Universities are in most worst condition. University authorities are not taking necessary measures in this regard.

106. To reduce the allotment of Rs. 2541,74,84,000/- for Higher Education by
Rs. 100/-

Government has failed to implement the Reservations in Higher Education while recruiting the professors Associate Professors, Assistants Professors etc.

DEMAND No. XIV- TECHNICAL EDUCATION

107. To reduce the allotment of Rs. 459,25,75,000/- for Technical Education by
Rs. 100/-

Government had putdown an end to Grant-in-Aid and closing down Diploma Courses in Kamala Nehru Polytechnic Women's college in Hyderabad. High Court has directed to reconsider, but ignoring the High Court directions Government has not taken any action.

108. To reduce the allotment of Rs. 459,25,75,000/- for Technical Education by
Rs. 100/-

Huge demand in there for the Polytechnic courses but there are very shortage of seats there by the interested students are facing of lot of problems.

109. To reduce the allotment of Rs. 459,25,75,000/- for Technical Education by
Rs. 100/-

Government is not sanction the required funds for establishing the modern labs in various institutions under Technical Education. There by the students are not able to get hands on experience by learning and doing.

110. To reduce the allotment of Rs. 459,25,75,000/- for Technical Education by
Rs. 100/-

There are number of contract lectures working in various colleges like polytechnic and others under Technical Education have been removed from service. Authorities of several colleges are requesting for regulating their services. No action from the Government.

111. To reduce the allotment of Rs. 459,25,75,000/- for Technical Education by
Rs. 100/-

Government has failed to implement Economically weakers section reservations in providing admission into various courses in Technical Education like Polytechnic courses.

The question is:

"That the Cut Motion Nos. 55-111 are before the House."

(PAUSE)

The Motion was negatived and the Cut Motions were lost.

I shall now put the Demands for Grants for voting.

The question is:

"That the Government be granted a sum not exceeding Rs. 1088,17,98,000/- under Demand No. XIX (19) – Information and Public Relations."

"That the Government be granted a sum not exceeding Rs. 2490,07,21,000/- under Demand No. XXXVI (36) – Industries and Commerce."

"That the Government be granted a sum not exceeding Rs. 365,54,46,000/- under Demand No. XXXIX (39) – Information Technology, Electronics and Communications."

"That the Government be granted a sum not exceeding Rs. 11082,50,78,000/- under Demand No. XVII (17) – Municipal Administration and Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs. 542,19,58,000/- under Demand No. XX (20) – Labour and Employment."

"That the Government be granted a sum not exceeding Rs. 414,45,27,000/- under Demand No. Demand No. XXVI (26) – Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs. 1471,34,32,000/- under Demand No. XXIX (29) – Forest, Science, Technology and Environment."

"That the Government be granted a sum not exceeding Rs. 1414,31,08,000/- under Demand No. III (3) – Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs. 9486,92,13,000/- under Demand No. XXXV (35) – Energy.

"That the Government be granted a sum not exceeding Rs.16050,40,70,000/- under Demand No. XII (12) – School Education."

"That the Government be granted a sum not exceeding Rs.2541,74,84,000/- under Demand No. XIII (13) – Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.459,25,75,000/- under Demand No. XIV (14) – Technical Education" are before the House.

(PAUSE)

The Motions are adopted and the Demands are granted.

Now, Bill. I request the Minister for Municipal Administration to please move the Motion.

SRI K.T. RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):- Speaker Sir, I beg to move:28

"That the Rules 97, 98 and 2nd proviso to 99 of Rules of procedure and conduct of business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said rules for the time being in its application to the Telangana Municipality (Amendment) Bill, 2023, L.A. Bill No.3 of 2023 listed in the supplementary agenda for today, the 10th February, 2023 for its consideration and passing."

MR.SPEAKER :- Motion moved. The question is:

"That the Rules 97, 98 and 2nd proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said rules for the time being in its application to the Telangana Municipality (Amendment) Bill, 2023, L.A. Bill No.3 of 2023 listed in the supplementary agenda for today, the 10th February, 2023 for its consideration and passing."

(PAUSE)

The Motion was carried and the Rules 97, 98 and 2nd proviso to 99 was suspended for the time being in its application for the aforesaid Bill.

Now, I request the Minister for Municipal Administration and Urban Development to move the motion for taking into consideration the Telangana Municipality (Amendment) Bill, 2023.

SRI K.TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):- Speaker Sir, I beg to move:

"That the Telangana Municipalities (Amendment) Bill, 2023", be taken into consideration."

MR.SPEAKER:- Motion moved. Now, I request the Minister for Municipal Administration and Urban Development to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ కె.తారక రామారావు :- అధ్యక్షా, ఈ బిల్లు చాలా సింపుల్ బిల్లు. దీంట్లో మీ అందరికీ తెలుసు గతంలో శాసనసభలో ఏ కొత్త మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలన్నా, కొత్త గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలన్నా, మున్సిపల్ పరిధిలో నుంచి ఏదైనా కొన్ని గ్రామాలు, ఏరియాలు తొలగించాలన్నా ఆ విశేష అధికారం మన శాసనసభకు కట్టబెట్టడం జరిగింది. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంగా ఉన్న ఆసిఫాబాద్ పట్టణము ప్రస్తుతం గ్రామ పంచాయతీగా ఉంది, ఒక గ్రామ పంచాయతీ జిల్లా కేంద్రంగా ఉండడం సబబు కాదు. ఎందుకంటే ఒక జిల్లా కేంద్రం అన్నప్పుడు, దానిని డెవలప్ చేయాలన్నప్పుడు కొంత ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలు జరగాలి కాబట్టి ఆసిఫాబాద్‌ను కొత్తగా మున్సిపాలిటీగా ప్రస్తావిస్తూ 16,597 జనాభాతో, అదేవిధంగా ఆసిఫాబాద్ జనక్‌పూర్ మరియు గోడవెల్లి గ్రామాల విలీనం ద్వారా 20 వార్డులను ఏర్పాటు చేస్తూ ఒక కొత్త మున్సిపాలిటీ ఏర్పాటును ప్రతిపాదిస్తున్నాము.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

అదేవిధంగా నాగర్‌కర్నూలు జిల్లాలో కొల్లాపూర్ మున్సిపాలిటీ ఉంది. ఆ కొల్లాపూర్ మున్సిపాలిటీలో గతంలో రెండు గ్రామాలను చేర్చడం జరిగింది. బోయలపల్లి నర్సింగరావుపల్లి మరియు తాళ్ల నర్సింహాపురం గ్రామాలు ఈ రెండింటిని మినహాయిస్తూ.. అంటే ఆసిఫాబాద్‌ను కొత్త మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తూ, కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి నుండి రెండు గ్రామాలు మినహాయిస్తూ ఈ బిల్లును తీసుకొనిరావడం జరిగింది, ప్రజల విజ్ఞప్తుల దృష్ట్యా దయచేసి ఈ బిల్లు ఆమోదించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- అధ్యక్షా, బిల్లుకు సంబంధించి ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలానికి సంబంధించి మూడు గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్నదానిపై ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రజలు భద్రాచలం హెడ్ క్వార్టర్‌లో నిరసన తెలియజేస్తున్నారు. శాసనసభ్యులు పోడెం వీరయ్య కూడా అక్కడ చేసిన ధర్నాలో పాల్గొని వాళ్లందరూ ఆశించిన మేరకు మంత్రిగారిని కలిసి రిప్రజంటేషన్ చేయడం జరిగింది. భద్రాచలం అనేది చాలా ప్రాశస్త్యం కలిగిన ప్రాంతం, ఇప్పటికే దాని చుట్టుప్రక్కల ఉన్న మండలాలన్నీ పోయి ఇబ్బందిపడుతోంది. మళ్లీ ఉన్న గ్రామ పంచాయతీని మూడు భాగాలుగా చేస్తే దీని ప్రాశస్త్యం ఇంకా తగ్గిపోతుంది, దయచేసి చేయొద్దు, ఒకటే గ్రామపంచాయతీగా ఉంచాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. దాన్ని ఆ శాసనసభ్యులు ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువచ్చారు. మీ ద్వారా ప్రభుత్వాన్ని నేను వేడుకుంటున్నాను, విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే నేను కూడా ఉమ్మడి జిల్లాకు చెందిన వ్యక్తిగా భద్రాచలం చాలా ఇంపార్టెంట్ ప్లేస్, దానిని విభజించకుండా ఉంటే మంచిదనేది మా అందరి ఉద్దేశం. ఒకటే గ్రామ పంచాయతీగా ఉంచాలనేది మా ఉద్దేశం, ఇప్పటికే గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు భద్రాచలం అభివృద్ధి కోసం, దేవాలయాల అభివృద్ధి కోసం కొన్ని వందల కోట్ల రూపాయలు ప్రకటించారు. ఆలయం అభివృద్ధికి, గ్రామ పంచాయతీ డెవలప్‌మెంటు కోసం వందల కోట్లు ప్రకటించారు, వాటిని ఇంతవరకు ఖర్చు పెట్టలేదు, దయచేసి వాటిని ఖర్చు పెట్టండి అలాగే వెయ్యి కోట్ల రూపాయలు రిలీజ్ చేయించి ఒకటే గ్రామ పంచాయతీగా ఉంచాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని మరీ మరీ విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్ శాసనసభా పక్షం తరుపున ఈ బిల్లు వద్దని పూర్తిగా వ్యతిరేకిస్తూ మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.తారక రామారావు :- నేను పెట్టిన కొత్త మున్సిపాలిటీ ఏర్పాటు బిల్లును వారు వ్యతిరేకిస్తున్నారా? నాకు అర్థం కాలేదు, ఆసిఫాబాద్ మున్సిపాలిటీని వ్యతిరేకిస్తున్నారా? భద్రాచలం ఇందులో పెట్టనేలేదు మేము. అది పంచాయతీరాజ్‌వాళ్లు రేపు తెస్తున్నారు. ఈ రోజు పెట్టిన బిల్లు మీరు చూడలేదు. దయచేసి ఒక్కసారి వినండి, ఈ రోజు పెట్టిన బిల్లు పురపాలక శాఖ తరఫున మేము పెట్టిన బిల్లు కేవలం జనక్‌పూర్‌ను విలీనం చేసుకుంటూ ఆసిఫాబాద్‌ను కొత్త మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ :- భద్రాచలం ప్రస్తావన ఇందులో లేదు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- ఆసిఫాబాద్‌కు సంబంధించి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఇచ్చినటువంటి పేపర్‌లో By mistake చదివి భద్రాచలం అనుకొని చెప్పాను. దయచేసి ఆసిఫాబాద్ మీద We don't have any objection.

MR.SPEAKER :- Reply by the Minister is over. The question is:

"That the Telangana Municipalities Amendment Bill, 2023 be taken into consideration."

(PAUSE)

The Motion was carried and the Bill was considered.

CLAUSE 2 CLAUSE 1 ENACTING FORMULA AND LONG TITLE

There are no amendments to Clause 2 Clause 1 enacting formula and long title and they are before the House. The question is:

"That the Clause 2 Clause 1 enacting formula and long title do stand part of the Bill."

(PAUSE)

The Motion was carried and Clause 2 Clause 1 enacting formula and long title were added to the Bill.

Now, I request the Minister for Municipal Administration and Urban Development to move the motion for passing the Bill.

SRI K.TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT) :- Speaker Sir, I beg to move: "That the Telangana Municipalities (Amendment) Bill, 2023 be passed."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Municipalities Amendment Bill, 2023, be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

10.30 రా. **శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి** :- అధ్యక్షా, నిన్న కూడా ఈ బిజేపి సభ్యుల వ్యవహారం గురించి సభ దృష్టికి, సభ ద్వారా ప్రజల దృష్టికి తీసుకువచ్చాము. సభ జరుగుతున్న సమయంలో బిజెపి పార్టీకి చెందిన శాసనసభ్యులు ఒక్కరు కూడా సభలో ఉండడం లేదు. బిజెపి పార్టీ నుంచి ఉన్నదే ఇద్దరు శాసనసభ్యులు, వారికి ఎంత సమయం కావాలంటే అంత సమయాన్ని మీరు ఉదారంగా ఇస్తున్నారు. వాళ్లు తమరు ఇచ్చిన సమయాన్ని వాడుకుంటున్నారు, మళ్లీ ప్రభుత్వం రిప్లై ఇచ్చినప్పుడు ఒక్కరు కూడా సభలో ఉండడం లేదు. ప్రజల సమస్యల పట్ల ఏమాత్రం కన్‌సర్న్ వాళ్లు చూపెట్టడంలేదు. వారికి ఎంతసేపు ప్రగతి భవన్‌ను బాంబులు పెట్టి పేల్చాలా లేదంటే తెలంగాణ రాష్ట్రంలో శుభమా అని కొత్త సెక్రటేరియట్‌ను నిర్మించుకుంటుంటే దాని గుమ్మటాలు పేల్చేయాలనే విధంగా మాట్లాడటానికే వాళ్లకు సమయం సరిపోవడం లేదు. సభలో ప్రజల సమస్యలు ప్రస్తావించి, సమస్యలను పరిష్కారం చేసుకునే విధంగా ప్రయత్నం చేద్దామనే ఆలోచన చేయడం లేదు, వాళ్లు సభలో ఉండడం లేదు. ఇవ్వాళ కూడా బిజెపి సభ్యులు ఒక్కరు కూడా సభలో లేరు. ప్రజలంటే వాళ్లకు చులనక భావమో ఏంటో తెలియదు గాని ప్రజలు మాత్రం వారి గురించి ఆలోచన చేయాలని మీద్వారా నేను కోరుతున్నాను.

MR.SPEAKER :- Now, the House is adjourned to meet again on Saturday, the 11th February, 2023 at 10.00 a.m.

(The House then adjourned at 10.32 PM to meet again on Saturday, 11th February, 2023).

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."